(b) what action had been taken by the Government for checking and preventing such accidents; and

(c) whether the Government consider to prohibit the lorry driving between 1 a.m. and 5 a.m. for checking and preventing such accidents ?

A :—

| (a) Year | Total number of accidents | Number of accidents which proved fatal. |
|---|---|---|
| 1960-61 | 860 | 247 |
| 1961-62 | 856 | 239 |
| 1962-63 | 928 | 264 |

(a) All possible steps are being taken for the prevention of accidents. High standard of efficiency is being insisted upon in conducting driving tests. Such high standard is also being insisted upon in respect of the

mechanical condition of the vehicles in order to enforce the provisions of the Motor Vehicles Act and the rules rigidly. Traffic signs prescribed in the Motor Vehicles Act are being erected for the guidance of drivers and pedestrains. Safety first weeks are being organised by the Police Department. To impress upon the public and drivers the needs to adhere to the traffic regulations to avoid accidents, it has been decided to exhibit placard in stage carriage explaining the elementary principles of road sense in English and regional languages to inculcate the traffic sense. One way traffic system is being introduced in congested areas.

(c) Government are considering this question.

*Houses for the R. T. C. Workers.*

257—

3150 Q.—*Sri G. C. Kondaiah* :-Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether the Government have constructed houses in the State for the Road Transport workers, Drivers, Conductors, etc.,

(b) if so, the names of places in which they have been constructed together with the number of Houses constructed so far at each place ;

(b) the amount of expenditure so far incurred for the construction of said houses; and

(c) the basis on which the said houses are being alloted to the workers ?

A :—

(a), (b), (c) and (d) A statement is laid on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

(a) The Corporation has provided quarters to its employees at three different places in the cities of Hyderabad and Secunderabad, Viz., (1) Industrial Area, Azamabad (2) Kachiguda, Hyderabad and (3) Chilkalguda, Secunderabad.

| (b) | Place. | Class of Quarters. | Number of quarters. |
|---|---|---|---|
| 1. | Industrial Area, Hyderabad. | 2 Room Tenements. | 300 quarters for class III (subordinate) staff including drivers and conductors. |
| 2. | Kachiguda. Hyderabad | „ B type | 99 for class III and IV Staff. |
| | do | „ C type | 13 for Class III (subordinate) staff (including drivers and conductors). |
| | do | „ D type | 3 „ „ |
| | do | „ E type | 3 for supervisory staff. |
| | do | „ H type | 3 for supervisory staff. |
| | | | 121 |
| 3. | Chilkalaguda Secunderabad. | Single Room Tenement A type | 4 for Class IV Staff. |
| | do | Two room Tenements B type | 16 for Class III and IV Staff. |
| | do | „ C type | 5 for Class III Staff. |
| | do | „ E type | 3 for supervisory staff. |
| | | | 28 |

4. The number of quarters provided at Mofussil depots in Telangana area is as follows:—

| | | |
|---|---|---|
| (a) | Devarakonda | 16 |
| (b) | Nirmal | 34 |
| (c) | Kammam | 30 |
| (d) | Wanaparthy | 10 |
| (e) | Karimnagar | 23 |
| (f) | Kothagudem | 23 |
| (g) | Hanumakonda | 12 |
| (h) | Narkatpalli | 22 |
| (i) | Mahaboobnagar | 24 |
| (j) | Nizamabad | 12 |
| (k) | Medak | 6 |
| (l) | Vijayawada | 53 |
| | | 265 |

(c) The amount of expenditure so far incurred on construction of these quarters is Rs. 20,37,203-00 (approximately)

(d) The basis of allotment is that applications are registered and allotment is made generally according to the date of application. In the case of Mushirabad blocks, quarters are reserved for allotment to the Traffic, Mechanical and Administrative Staff in apportion to the number working in the city area.

*City Buses in Visakhapatnam.*

258—

2553 Q.—*Sri P. V. Ramana* :—Will the Hon. Minister for Labour and Transport be pleased to state :

(a) the number of city buses plying in Visakhapatnam;

(b) whether the city buses carry lugagge also ;

(c) whether the motor vehicle rules restricting the luggage upto 10 lb. per head is being enforced; and

(d) how many of the buses have top carriages ?

A :—

(a) There are 40 city buses plying in Visakhapatnam town.

(b) The answer is in the affirmative.

(c) Luggage weight upto 10 lbs. per head is not being strictly enforced for want of weighing equipment.

(d) Excepting for three, all the busses have top carriages.

*Committee to deal with cases of Inter Union Rivalry.*

259—

2955 Q.—*Sri P. Satyanarayana* :— Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) the names of the members of the Committee constituted to deal with cases of inter-union rivalry under code of conduct; and

(b) the number of cases that have been referred to the above committee and the number of them that have been disposed off ever since its constitution?

A :—

(a) and (b) A statement is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.

(a)

| | | | |
|---|---|---|---|
| 1. | Shri G. Sanjivareddy, | (INTUC) | Non official member |
| 2. | Shri V. Jagannadharao, | (INTUC) | do |
| 3. | Shri N. Satyanarayana Reddy. | (APTUC) | do |
| 4. | Shri J. Satyanarayana | (APTUC) | do |
| 5. | Shri M. Govindha Chari | (H.M.S) | do |
| 6. | Shri S. B. Giri, President, Nizam Sugar Factory Mazdoor Sabha | | do |
| 7. | Shri T. Mahadev, Singh, General Secretary, Vazir Sultan Tobacco Company Workers Union, Hyderabad. ... | | do |

8. Commissioner of Labour,——Official Member. The Minister for Labour is the Chairman of the Committee and the Deputy Commissioner of Labour, Evaluations and Implementation, is the Secretary.

(b) Nil

No complaints were received under the code of conduct since the formation of the Committee.

R. Grover.

*Deputy Secretary to Government.*

## *Statement made by Sri A. Balarami Reddy, Minister for Agriculture regarding sale of tobacco.*

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అధ్యక్షా, ఈ సంవత్సరంమనరాష్ట్రంలో ఈ ఎస్.ఇ.వి. టొబాకో సుమారు 80 వేల ఎకరాలు ఎక్కువగా పంటపండించినారు. అంగువల్ల యీ సరుకును తమ్ముకొనే విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నవని ప్రభుత్వదృష్టికి రైతులద్వారా వచ్చింది. దానికిగాను నేను రెండుమారులు గుంటూరు పోయాను. అక్కడ మార్కెట్‌లో కొంత కష్టమైన పరిస్థితులు ఏర్పడినవి. అక్కడ ఉన్న రైతులందరు "ఇది కొంత మెరుగు పడాలంటే ఈ ఎస్. టి. కార్పొరేషన్ వారు వచ్చి మార్కెట్‌లో ఎంటర్ అయి కొంటే. మిగతా కంపినీవారు యీ ధరలు హెచ్చు ఇచ్చే అవకాశం కలుగుతుంది" అని వారు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. దానిని పురస్కరించుకొని మేము ఢిల్లీకి పోయినాము. అక్కడ ఎస్. టి. సి వారితో మాట్లాడాలని పోయాను. దానికి సంబంధించిన మంత్రితో ఇక్కడ ఉన్న ఇబ్బందులను, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుగురించి విపులంగా చెప్పాము. కాని ఎస్. టి. సి వారు నేరుగా వచ్చి మార్కెట్‌లో ప్రవేశించి కొనేదానికి కొన్ని ఇబ్బందులు ఉన్నవి అని వారు చెప్పినారు. నిజంగానే కొన్ని ఇబ్బందులు ఉన్నవి. వారు వచ్చి, యీ పొగాకు కొని దానిని ఎక్కడకూడ స్టాక్ చేసే అవకాశం లేదు. ఈ పొగాకు అట్లాగే కొని నిలవ పెడితే చెడిపోతుంది. దానికిగాను ముఖ్యంగా రి-డయింగ్ ప్లాంట్స్ ఉండాలి. రీ-డయింగ్ చేసిన తర్వాత ప్రెక్ చేసి స్టోర్ చేసిన తర్వాత అది ఒక సంవత్సరం అయినా పెట్టేదానికి వీలుంటుంది. కాని, ఎస్. టి. సి వారికి ఇక్కడ రాష్ట్రంలో గిడ్డంగులుగాని, రి-డయింగ్ ప్లాంట్స్ కాని, సిబ్బందికాని లేని కారణంచేత ఎస్. టి. సి. కొనేదానికి వీలుండదు. కాని యీ విషయంలో మాత్రం రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదు. రష్యా ఇప్పుడే మార్కెట్‌లో ఎంటర్ అయినది. 25 వేల టన్నుల టొబాకో యీ సంవత్సరం కొనేదానికి ఇక్కడున్న వ్యాపారస్థులతో ఒడంబడిక కుదుర్చుకొన్నారు. ఇంకా ఇతర కంపెనీలు సుమారు 10 వేల టన్నులనుండి 20 వేల టన్నులవరకు కొనేదానికి మాతో సంప్రదిస్తున్నారు. కాబట్టి రైతులు ఏ విధంగాను ఆందోళన పడవలసిన అవసరం లేదు. కొంత ఓపిక పడితే వారికి హెచ్చు ధరలు వచ్చే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ఇతర కంట్రీస్‌నుండి వచ్చే ఫిగర్స్‌కూడ మాకు ఇచ్చినారు. అందువల్ల ఆ విషయంలో రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదు. కొంత ఓపిక పడితే మంచి ధర వస్తుండ నే నమ్మకం నాకుకూడ కలిగింది. నేను తిరిగి ఢిల్లీనుంచి వచ్చిన తరువాత యిక్కడ పరిస్థితులు చూస్తే కొంతవరకు ధరలుకూడ హెచ్చు అయి రైతుకు న్యాయమైన ధర గిట్టే అవకాశం ఏర్పడినట్లు గుంటూరునుంచి వార్తలు వస్తున్నాయి. అదేగాక రష్యావారు ఇంకా రెండువేల టన్నులు S. T. C. ద్వారా కొనేదానికి వారుకూడ అనుమతించినారు. S. T. C. వారు నిన్ననే నాకు telephoneలో

చెప్పినారు. వాళ్ళ representatives యిక్కడికి వస్తున్నారు. ఆ రెండువేల టన్నులు state ప్రభుత్వంయొక్క సలహా సంప్రదింపులతో కొనే దానికి ఒప్పుకొన్నట్లుగా నిన్న తెలిసినది. బహుశః వారు ఈ రోజో రేపో రావచ్చు. ఇదేకాకుండా జపాన్, జెకొస్లేవికియా వగైరా దేశాలకుకూడ మార్కెట్‌లో enter అయ్యే అవకాశం కల్గింది. అందువల్ల ఏ మాత్రం యిబ్బంది ఉండదని రైతులు కొంత ఓపిక పడితే, ధరలు హెచ్చే అవకాశం సంపూర్ణంగా ఉన్నదని నాకు నమ్మకం కలిగిందని మనవి చేస్తున్నాను. కాని మేము ఢిల్లీలో international tradeకు సంబంధించిన మంత్రిగారితో ఈ వివరాలు చెప్పినప్పుడు ప్రతి సంవత్సరం రైతులు ఎదుర్కొనే సమస్యలు వారికి చెప్పినప్పుడు, ముఖ్యంగా high grade t baccoలో వచ్చేటటువంటి ఇబ్బందులు వారిదృష్టికి తెచ్చినప్పుడు వారు కొన్ని సూచనలు చేసినారు.

(*Mr. Deputy Speaker in the Chair.*)

ప్రతి సంవత్సరంయిది యిక్కడ వచ్చే సమస్య కాబట్టిదీనికి ఒక working groupను ఏర్పాటుచేస్తాము. దీనిలో మామినిస్ట్రీ, Finance departmentవారు, Planning Commissionలోని top officialsతో ఒక teamను ఏర్పాటు చేస్తాము. మీ రాష్ట్రప్రభుత్వంలో ఉండే top officialsను కూడ ఒకరిద్దరిని దానిలో చేర్చండి, వారు శాశ్వత పరిష్కార మార్గం ఒకదానిని కనిపెట్టేదానికి మనదేశంలో అన్ని ప్రాంతాలలోకి పోయి, అదేగాకుండా అవసరం ఉంటే యితర మార్కెట్‌లోకి పోయి అక్కడ study చేసి దీనికి శాశ్వత మార్గానికి కావలసిన సిఫారసు చేయవలసిందిగా working groupను ఏర్పాటు చేస్తామని వారు చెప్పినారు. అంతే కాదు. ప్రభుత్వానికి ఉండే యిబ్బందులుకూడ వారికి చెప్పినాము. ఇక్కడ రాష్ట్రంలో ఉండే tobacco trade పైన రాష్ట్రప్రభుత్వానికి ఏ విధమైన control లేదు. Minimum export prices, Government of India ఏర్పాటు చేసినారు. కాని దానిని పురస్కరించుకొని న్యాయమైన ధర రైతులకు గిట్టడం లేదు. దానిని control చేయాలంటే వ్యాపారస్థులపైన ఒత్తిడి తెచ్చి న్యాయమైన ధర రైతులకు గిట్టాలంటే రాష్ట్రప్రభుత్వానికి ఏమీ అధికారం లేదు అన్నప్పుడు వారు ఒక సూచన చేసినారు. దీనిని Essential Commodities Act క్రిందికి తెస్తే రాష్ట్రప్రభుత్వానికి దీనిపైన కొంత control ఉంటుంది కాబట్టి మీరు అటువంటి proposal పంపిస్తే దానిని పరిశీలనచేసి మా concurrance కూడ యిస్తాను అనే అభిప్రాయం వెలిబుచ్చినారు కాని దానిని పరిశీలన చేయవలసి ఉంటుంది. దానివల్ల రైతులకు లాభం ఉంటుందో లేదా అనే విషయంకూడ మీరు

పరిశీలన చేయండి, మీ proposals వస్తే మేముకూడ సానుభూతితో పరిశీలిస్తాము అని వారు చెప్పినారు. అన్ని countries enter అయినతరువాత కూడ యింకా ఒకవేళ సరుకులు నిలబడిపోయి రైతుకు నష్టాలంలో అమ్ముకొనే దానికి వీలు లేని పరిస్థితులు ఏర్పడినప్పుడు మనకు State Ware Housing Corporation ఉన్నది. Central Ware Housing Corporation ఉన్నది. ఈ రెండు Corporations వారుకూడ పొగాకును వాళ్ళ godownsలో పెట్టుకొని దాని పైన బ్యాంకులద్వారా advance యిచ్చేటటువంటి ఏర్పాటు యిప్పుడు లేదు. అటువంటి ఏర్పాట్లుకూడ చేస్తామని ఒప్పుకొన్నారు. దానికికూడ మేము ఈ proposals పంపిస్తున్నాము. వారు ఒప్పుకున్న తరువాత అన్ని countries మన మార్కెట్‌లోకి enter అయి ఉంటే పొగాకునంతా వారు ఖరీదు చేస్తారనే గట్టి నమ్మకం నాకు ఉన్నది. ఒకవేళ అంతా నిలబడిపోతే దీనిని Ware Housing Corporationలో పెట్టుకొని రైతుకు 100కి 60, 70 రూపాయలు అప్పుగా యిచ్చి మార్కెట్ వచ్చేవరకు నిలవ పెట్టుకొనేదానికి వీలు ఉండే పరిస్థితులు చేస్తామని వారు చెప్పినారు. దానికికూడ మేము proposals పంపిస్తున్నాము. 61-62 సంవత్సరానికంటె 62-63 సంవత్సరంలో మన దేశంనుంచి F. C. V. పొగాకు 4-1/2 కోట్ల రూపాయలు నిలువచేసేది ఎక్కువగా యితర దేశాలకు ఎగుమతి చేసుకున్నాము ఇప్పుడు exportపై ఉండే restrictions కేంద్రప్రభుత్వంవారు సడలించినందున ఈ సంవత్సరం యింకా హెచ్చుగా యితరదేశాలు కొనే అవకాశం ఉన్నది కాని ముఖ్యమైన యిబ్బంది ఏమిటంటే– అన్ని దేశాలుగాని, మన దేశంలో ఉండే I. L. T. D వారుగాని high grades tobacco మాకు వద్దు low grades పైనే మేము ఎక్కువగా కొంటాము. అని ఆ విధంగా వారి purchasing pattern కొంత మార్చుకొన్నారు. దానికి మనం ఏమి చేయాలి అనే విషయం ఇప్పుడు నేను చెప్పేదానికి వీలులేదు. దానికిగాను వారు working group ఏర్పాటు చేస్తామన్నారు. అది వచ్చినతరువాత మన ప్రతినిధులు, మన అసెంబ్లీ సభ్యులు కూడ వారితో కలుసుకొని మాట్లాడేదానికి వీలు ఉంటుంది. మనం అన్ని సూచనలు చేసినతరువాత దీనికి శాశ్వత పరిష్కారమార్గం ఒకటి కనిపెట్టేదానికి వీలుంటుందని నేను ఆశిస్తున్నాను. కాని రైతులు ఒకటి రెండు సెలలముందు ఆందోళన పడిన విధంగా యిప్పుడు ఆందోళన పడనవసరం లేదు. ఇతర countries enter అవుతున్నాయి, Marketలో న్యాయమైన ధర వచ్చే అవకాశం ఉన్నది. కొంత ఓపిక పట్టవలసిందిగా మీ ద్వారా రైతులనుకూడ కోరుతూ నేను శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మంత్రిగారు కొంత హామీయిచ్చారు కొంత ప్రయత్నము చేసినందుకు సంతోషమే. ఓపికపట్టి ఉండేటట్లయితే ధర వస్తుంది అన్నారు. Government loans, Government cess అంతా కూడ వచ్చి మొత్తంకూడ attach చేసి తీసుకుంటున్నారు. కనుక బాగాకు ఉన్న వాళ్ళు 4 రోజులు ఓర్పు వహించాలి అంటే గవర్న మెంటుకూడ ఓర్పు వహించేటటు వంటి సంగతి, రెవెన్యూ డిపార్టుమెంటువారికి మన మంత్రిగారు recommend చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—నేను ఏమి చెప్పేదానికి లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీనికి సంబంధం లేదు అది.

## PAPERS LAID ON THE TABLE

*G. O. Ms. No.* 1104, *Panchayat Raj* (*Establishment*) *dated* 20-11-'63 *under the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act.* 1959.

*The Minister for planning and Panchayat Raj* (*Dr. M. Chenna Reddi*):—Mr. Deputy Speaker, Sir, I beg to lay on the Table under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of G. O. Ms. No. 1104, Panchayat Raj (Establishment) dated 20—11—1963 made under sub-section (1) of section 69 of the said Act and published in Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dated 5—12—1963.

*Mr. Deputy Speaker.*—Paper laid on the Table.

*Copy of Audit Report of the Andhra Pradesh State Ware Housing Corporation for the year* 1961-62.

*The Minister for Agriculture* (*Sri A. Balarami Reddy*).—Sir, I beg to lay on the Table a copy of the Audit Report of the Andhra Pradesh State Warehousing Corporation for the year 1961-62 as required under sub-section (11) of section 31 of the Warehousing Corporations Act, 1962 (Central Act No. 58 of 1962).

*Mr. Deputy Speaker.*—Paper laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— దీనిపైన ఎప్పుడు discussion జరుగుతుంది. మనకు chronicగా నష్టం తప్పితే ఎప్పుడూ లాభం వచ్చినట్లు అవు పడలేదు. క్రిందటి సంవత్సరము నష్టము అన్నారు. ఈ సంవత్సరము నష్టము అన్నారు. ప్రతి సంవత్సరము నష్టము అంటున్నారు. ఏదైనా discuss చేస్తే ఉపయోగమేమో అది arrange చేస్తారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— తమరు notice యిచ్చారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Tableపైన పెట్టనిదే నేను ఎట్లా notice ఇవ్వను ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు వచ్చినది. Notice యిస్తే Business committeeలో చూసుకుందాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—5 వేల రూపాయలు నష్టం వచ్చినది అన్నారు. మళ్ళీ ఒక లక్ష రూపాయలు నష్టం వచ్చినది అన్నారు. వరసన నష్టమే లెక్కయిస్తున్నారు.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964-65-VOTING OF DEMANDS FOR GRANDS.

### *Demand No. XXVIII – Welfare of Schedule Tribes, Castes and other Backward Classes – Rs.4,19,50,800.*

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖ విషయమై మాట్లాడే ముందు ఒక విషయం చెప్పవలసి ఉన్నది. అస్పృశ్యతను ఎంత వరకు నివారించినామో ఆనే విషయాన్ని మన మందరముకూడ ఆలోచించాలి. మన దేశంలో సాంఘిక సమానత్వం చాల అవసరం. ఆర్థిక సమానత్వంతోపాటు సాంఘిక సమానత్వంకూడ కావాలి. ఆర్థికంగా ఎంత ముందుకు వచ్చినాకూడ సాంఘిక అసమానత్వం ఉన్నప్పుడు ఎంతగా నలుగు కృంగి పోతుందో అందరికీ తెలిసినటువంటి విషయమే. ఆఫ్రికాదేశములోకూడ మన భారతీయులు ఆర్థికంగా ఆఫ్రికా ఖండ వాసులకంటెకూడ చాల బాగా ఉన్నప్పటికి వారు సాంఘికంగా వెనుకకు త్రోయబడడంవల్ల వారు ఎంతగా కృంగిపోతున్నారో మనం అర్థం చేసుకున్న విషయమే. కాబట్టి సాంఘికంగా అసమానత్వం ఈరోజుకూడ కీలులేదు. ఇది శాస

నాలద్వారా పిలయ్యేది కాదని ప్రభుత్వం చెప్పినా, ప్రభుత్వం మూలకంగా, దీనికి సంబంధించిన ప్రోద్బలం ప్రోత్సాహం ప్రచారం చాల సన్నగిల్లిపోయిందని చెప్పడానికి విచారిస్తున్నాను. సాంఘిక అసమానత్వం తొలగించేదానికి కావలసిన ప్రచారం చేయించేదానికి ప్రయత్నం చేయాలి. ప్రోద్బలం చేయాలి. అంతేకాదు. అన్ని పార్టీలవారుకూడ ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటేనేగాని అస్పృశ్యతను తొలగించడానికి పిలుకాదు. అస్పృశ్యత ఎంతవరకు ఉంటుందో అంతవరకు భార తీయులందరికికూడ ఒక విధమైన మచ్చ ఉండే తీరుతుంది. ఎంతవరకు ఒక్క హరి జనుడైనా సరే బైట పెట్టబడతాడో అంతవరకుకూడ మనమందరము సర్వమానవ సమా నత్వం పొందినాము అనడానికి పిలు లేదు. ప్రభుత్వం ఎక్కువగా ప్రోత్సాహం యిచ్చి అన్ని పార్టీలను కలుపుకొని అస్పృశ్యతను తొలగించడానికి గట్టిగా ప్రయ త్నముచేయాలని నేనుకోరుతున్నాను. Agency ప్రాంతాలను అభివృద్ధి పరచేడానికి శ్రీ లచ్చన్నగారు మంత్రిగా ఉండేటప్పుడు ఒక corporation నియమించినారు Corporation ఏర్పాటుచేసినతరువాత ఆది కొంత పని చేస్తూనే ఉన్నది. కాని ఆ పని చాలడం లేదు. అక్కడవారికి సౌకర్యం కల్పించడానికి అటవీ సహకార సంఘాలు పెడుతున్నాం అని చెప్పారు. ఇది సరియైనదీ, అభివృద్ధి దాయకమైన మార్గమే. అయితే, ఈ అటవీ సహకార సంఘాలను ఏర్పాటు చేసేటప్పుడు ఒక విషయం గుర్తుంచుకోవాలి. నేనుకూడా, వ్యక్తిగతంగా ఈ సంఘాలు కొన్ని పెట్టాను. ఎరుకలవారికి, యితరులకు బాంబూ సొసైటీ మొదలైనవి. మేనేజిమెంటు సరిగా లేకపోవడంతో యివి exploitationకు మరొక మార్గంగా ఉపయోగపడు తున్నాయని అనుభవం వలన తెలుస్తున్నది. కాబట్టి యీ సహకార సంఘాలను ఏర్పాటు చేసేటప్పుడు ఎటువంటి exploitationకు అవకాశం యివ్వకుండా, ఎవరి నుద్దేశించి మనం వీటిని ఏర్పాటు చేయాలనుకుంటున్నామో, వారికి ఉపయోగ పడే టట్లుగా రూపొందించాలి. మేనేజిమెంటు క్రిందనే అంతా సక్రమంగా జరిగేటట్లు చూడాలి. అలాగాక middlemenను, ప్రెసిడెంటు, సెక్రటరీలుగా పెడితే, వారు తప్పకుండా exploit చేస్తారు. కాబట్టి అలాంటిదేమీ లేకుండా చూడాలని నేను కోరుతున్నాను.

గిరిజనులకొరకు కుటీర పరిశ్రమలు పెడుతున్నాం అన్నారు. కాని, ఎక్కడ చూసినా యివి వారికేమాత్రం ఉపయోగపడేటట్లుగా వుండడం లేదు. నేను కొన్ని చోట్లు చూశాను. వారిని ఏ మాత్రంకూడా ఆకర్షించే విధంగా యివి వుండడంలేదు. బయట పనిచేస్తే ఒక రూపాయి వస్తే ఈ కుటీర పరిశ్రమలలో రెండణాలు వస్తుంటే వారి దృష్టి యీ పరిశ్రమవైపుకే పోదు. అందువలన బయటకంటే కుటీర పరిశ్రమ

లలోవారికి హెచ్చు ఆదాయం వచ్చేట్లుగా చూడాలి. అప్పుడే వారి అభివృద్ధికి కూడా మనం పాటుబడినట్లవుతుందని విన్నవిస్తున్నాను. ఈ విషయమై శ్రద్ధ వహించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాకి, ఈ cottage industries యొక్క patternనుకూడా మార్చవలసిందిగా నేను కోరుతున్నాను. పోడు వ్యవసాయమునేది వున్నది. ఇది గిరిజనులకు సంప్రదాయ సిద్ధంగా వస్తున్నది. దీనిని ఆరికడితే నేలప్ప ఆడవులు బాగుపడవనే అభిప్రాయం ప్రభుత్వంలోని కొంత మందికి వున్నట్లుగా కనపడుతున్నది. అందుకు వారిని నిర్బంధించడంవల్ల ప్రయోజనం లేదు. ఆ వ్యవసాయం మానేస్తే వారి జీవనే పోతుంది. అక్కడ సాగుకు లాయకీ అయిన భూమిని తీసుకుని వారికి అక్కడ పునరావాసం కల్పించివ్యవసాయం చేయిస్తాం అంటున్నారు. దానిలో ఒక చిక్కు వున్నది. దానినికూడా పరిశీలించమని నేను మంత్రిగారిని కోరుతున్నాను. గిరిజనులు ఒక ప్రత్యేకమైన సంప్రదాయం సంస్కృతి కలిగినటువంటివారు. వారి సంస్కృతి నిలిచేట్లుగా చూడాలి మనం. ఆధునిక పద్ధతులు ప్రవేశపెడితే వారి సంస్కృతి దెబ్బతింటుందేమోనన్నే భయం వున్నది. కనుక వారి సంస్కృతికి ఏ మాత్రం దెబ్బతగలని మరొక మార్గాన్నేదయినా కనుగొనవలసిందిగా నేను కోరుతున్నాను

ఇక, మెడ్యాల్డు కాస్టును, మెడ్యాల్డు ట్రైబ్స్‌కి స్కాలర్ షిప్పు యిచ్చే అధికారం కలెక్టర్సుకు యిచ్చారు. సంతోషకరమైన విషయం. ఇంతకుముందు నేరుగా ప్రభుత్వమే స్కాలరు షిప్పులను యివ్వవలసి వచ్చేది, డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ ఫేర్ ద్వారా. ఇప్పుడు కలెక్టర్సు యిస్తారనడంలో కొంత సౌలభ్యం ఏర్పడుతుంది. ఆ పద్ధతినే కొనసాగించమని నేను కోరుతున్నాను.

గవర్నమెంటు హాస్టల్సు వున్నాయి. వీటిలో ఒక్కొక్కరికి 15 రూపాయల కంటే ఎక్కువగా యిస్తున్నట్లుగా నాకు తెలియదు. ఎంత ఖర్చుపెడుతున్నారో తెలియదు. కాని, ఏ హాస్టలుకు వెళ్ళినా, తమకు పెడుతున్న భోజనం చాలడంలేదని వారు చెబుతున్నారు. దీనిని 15 రూపాయలకంటె హెచ్చు చేయాలి. ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. పెరిగే ధరలలో యీ 15 రూపాయలు ఏ మాత్రం చాలవు ఇందులో వుండి చదువుకునేవారంతా బీదవారు. కష్టపడి పని చేసే కుటుంబాలనుండి వచ్చినవారు. బాగా తినగలిగినవారు. వారికి పుష్టిగా ఆహారాన్ని పెట్టి చదువుకోమంటే బాగోదుంది. కనీసం 25 రూపాయలవరకైనా చేయాలని నేను కోరుతున్నాను. అలాగే హాస్టల్సుకూడా ఈ గ్రాంట్సు, సబ్సిడీలు యిచ్చేటప్పుడు ఒక్కొక్క హాస్టలుకు ఒక్కొక్క పద్ధతి వుంటున్నది. కొన్నిహాస్టల్సు ఎన్నో ఏళ్లక్రితం ఏర్పడి పనిచేస్తున్నవి. కొన్నిటికి వర్మనెంటు గ్రాంట్సు వున్నవి.

వాటిని కాదనడం లేదు. కొత్తగా పెట్టేవాటికి యీ సౌకర్యం లేదు. కొన్ని జిల్లాలలో చైతన్యంగల వుత్సాహవంతులు ముందుకువచ్చి హాస్టల్సు పెడుతున్నారు. ఉదాహరణకు నెల్లూరుజిల్లాలోని ఒకొక్కదానికి హాస్టలుకు 15,000 పర్మనెంటు గ్రాంటు వున్నది. చిత్తూరుజిల్లాలోని ఏ హాస్టలుకూ ఆ సౌకర్యం లేదు. ఇదివరకే ఏర్పడి పని చేస్తున్న హాస్టల్సుకు ఆ సౌకర్యం వుండనివ్వండి. అందుకు అభ్యంతరం లేదు. ఆ యా జిల్లాలలోని హాస్టల్సు యావరేజిన లెక్కవేసి సమానంగాయిస్తే మంచిదని నేను అభిప్రాయ పడుతున్నాను. దానివలన ఆన్ని హాస్టల్సుకు న్యాయం చేకూరుతుంది

హరిజనుల ఇళ్ళస్థలాలనుగూర్చి యీ సందర్భంలో కొంత చెప్పవలసి వున్నది. ఇంతకుముందు లాండ్ ఎక్విజిషన్ వ్యవహారాలు సెల్ ఫర్ ఆఫీసర్స్ చూస్తుండేవారు. జిల్లాపరిషత్తుకు సంబంధం లేదు. ఎప్పుడైతే జిల్లాపరిషత్తులక్రింద వెల్ ఫేర్ ఆఫీసర్సును పెట్టారో, యీ ఎక్విజిషన్ వ్యవహారాలు delay అయిపోవడం ప్రారంభమైనది. కావాలంటే మంత్రిగారు ఆ లెక్కలను తెప్పించుకొని చూడవచ్చు. ఎప్పుడు త్వరగా పని జరిగినదీ వారికి తెలుస్తుంది. అక్కడకక్కడ పంచాయితీ సమితి అధ్యక్షులు అడ్డుపడుతుండడం వలన హరిజనులకు సక్రమంగా ఇళ్ళ స్థలాలు రావడం లేదు. ఈ లాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించినంతవరకు జిల్లాపరిషత్తులప్రాధాన్యాన్ని యిందులో లేకుండా చేయమని నేను కోరుతున్నాను.

ఇళ్ళు కట్టుకోడానికి 250 రూపాయలతో ఒక స్కీము పెట్టారు. కంట్రాక్టరు కొంత కట్టుకోవాలి. అలాగే 750 రూపాయలతోమరొక స్కీము వున్నది. ఒకటి రాష్ట్రానిది, మరొకటి కేంద్రానిది. ఆ సౌకర్యాన్ని యీ నాడు రద్దు చేశారు. ఎందుకంటే, హరిజనులు కట్టుకోలేక కంట్రాక్టర్సుకే యివ్వడం, వారుతీసేసి సరిగా కట్టకపోవడంచేత అవి పడిపోతుండడంచేత దానిని రద్దుచేశారు. రద్దుచేయడం వలన వారికా సౌకర్యం ఏర్పడుతుందనుకోకూడదు. హరిజనులకు కట్టుకునే శక్తి లేకపోయినట్లయితే వారికాశక్తి కల్పించాలి. బోయీలు మొదలైనవారు 200 రూపాయలతో, మట్టితో యిళ్ళు కట్టుకుని పూరి పాకలాగ వేసుకుంటున్నారు. చుట్టూ కాంపౌండు కూడా పెట్టుకుంటున్నారు. వంద రూపాయలు వారికి యిస్తామన్నారు. అది చాలకపోవచ్చు. పెంకుటిళ్ళు, మిద్దెలు మనం ఎలాగూ ప్రతివాకిరి కట్టి యివ్వలేము కాబట్టి, కనీసం 200, 300 రూపాయలతో వారివిధంగా పూరిపాకలుగానైనా వేసుకుని జీవించడానికి అవకాశం కల్పిస్తే బాగుంటుంది. కంట్రాక్టర్సువే ఆధారపడకుండా వారే చేసుకొనడానికి అవకాశం వుంటుంది. ఈ విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించవలసిందిగా నేను కోరుతున్నాను. కొన్ని వేలమందికి

యిచ్చినట్లయితే ఆ ఉద్యోగులు ఇళ్ళు కట్టుకోలేకుండా వున్నారు కాబట్టి వెంటనే యీ స్కీము తేవడానికి మంత్రిగారు ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ సి. రంగారెడ్డి :—అధ్యక్షా, గౌరవనీయులు మంత్రిగారు ప్రవేశపెట్టిన సాంఘిక సంక్షేమ పద్దును హృదయపూర్వకముగా బలపరచడమేకాక వారిని యీ సందర్భంలో అభినందిస్తున్నాను. గత సంవత్సరం సోషల్ వెల్ఫేర్‌కు 3 కోట్ల చిల్లర రూపాయలు కేటాయిస్తే యీ సంవత్సరం – 64-65కు 4 కోట్ల చిల్లర కేటాయించడం అభినందీయమైన విషయం. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు గురించి కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. స్టేటు వెల్ఫేరు ఆఫీసు, జిల్లా వెల్ఫేర్ ఆఫీసుగురించి ఒక చిన్న విషయం చెప్పాలి. 63-64 బడ్జెటులో యీ హవుసులో స్టేట్ సోషల్ వెల్ఫేర్ డైరెక్టరు ఆఫీసు గురించి హరిజన ఎం. ఎల్. ఏలు ఆందోళన వ్యక్తపరచడం ప్రభుత్వానికి తెలిసినవిషయమే. అప్పట్లో యిబ్బందులు, పరిస్థితులు ఆవిధంగా వుండేవి. కాని, అప్పటి ముఖ్యమంత్రిగారి చర్యమూలంగా అయితేనేమి, సోషల్ వెల్ఫేర్ మంత్రిగారి కృషి ఫలితం అయితేనేమి ఆవన్నీ చక్కబడి స్టేటు సోషల్ వెల్ఫేర్ డైరెక్టరు ఆఫీసు అభినందనీయమైన విధంగానే పనిచేస్తోందని నేను చెప్పక తప్పదు. అనేక అవక తవకలు కలిగించే డిపార్టుమెంటు మంత్రిగారు తీసుకున్న చర్యల వలన, వేయబడ్డ డైరెక్టరుగారివలన సక్రమమైన పంథాలో నడుస్తోంది. అందువల్ల ఆ డైరెక్టరు ఆఫీసు అభినందీయమైనదని అభిప్రాయపడుతున్నాను. హరిజనులు, వెనుకబడిన తరగతులవారు, పేదస్థితిలో వున్నవారు, విముక్తజాతులు, అస్పృశ్యులు – ఇవన్నీ సార్థక నామాలుగానే చెప్పుకొంటున్నారు. విముక్తజాతులకు విముక్తి కలిగించే రోజులు యింకా రాలేదని నా అభిప్రాయం. జాతీయ ప్రభుత్వం వచ్చినతరువాత యీ జాతి అభివృద్ధికోసంచేస్తున్న విషయాల్ని మరచిపోలేము. అయితే, అనుకున్నంతగా అభివృద్ధి జరగడం లేదని నా అభిప్రాయం. గత బడ్జెటులో స్టేటు మొత్తంమీద నివేశన స్థలాలకు 6 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారు. ఈ సంవత్సరం 20 లక్షల రూపాయలు కేటాయించారు. బాగానే వుంది. కాని అది ఏమూలకూడ చాలదని నా అభిప్రాయం. 20 జిల్లాలున్నాయి, 20 లక్షలంటే జిల్లాకు ఒక లక్ష మాత్రం వచ్చింది. తూర్పు గోదావరి జిల్లాలో ఎకరం భూమి, 8 వేలు, 10 వేల్ల వుంది. అటువంటప్పుడు లక్ష రూపాయలకు పదహారు ఎకరాల భూమిమాత్రం వస్తుంది. అంటే ఒక్క కుటుంబానికి 5 సెంట్లుచొప్పున 320 ఇళ్ళకు మాత్రమే వస్తుందని నేను అభిప్రాయపడుతున్నాను. తూర్పుగోదావరిజిల్లావంటి జనసమ్మర్దంగల ప్రాంతాలకు ఎక్కువ డబ్బు వుండడం లేక

సరం. ఇంత మాత్రంతో హరిజనుల అవసరాలు తీరవని, లక్ష రూపాయల కేటాయింపు సమంజసంగా లేదని, ఏ మాత్రంకూ చాలదని నా అభిప్రాయం. ఇది ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. హరిజనవాడలన్నీకూడ ఊరికి కొద్ది దూరంలో వుంటున్నాయని వేరే చెప్పనక్కరలేదు. వాటికి మార్గాలులేక యిబ్బందులు పడుతున్నారు. తరతరాల నుంచి వస్తున్న పెద్ద యిబ్బందులలో ఇది ఒకటి. పంచాయితీరాజ్ - జిల్లాపరిషత్తుల నుంచిగాని, మునిసిపల్ ఏరియా అయితే మునిసిపాలిటీగాని యీ మార్గాలు కల్పించే విషయం చూడడం లేదు. సోషల్ వెల్ఫేర్ ప్రత్యేకంగా వుంది. మార్గాలు వగైరాలన్నీ వారే చూడాలి అని ఆక్కడ సాకులు చెప్పడం, మాఖ మార్గాలు ఏర్పడక పోవడం జరుగుతోందని విన్నవిస్తున్నాను. స్టేటు మొత్తంమీద సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు వున్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 120 సోషల్ వెల్ఫేర్ స్కూల్సు వున్నాయి. మా జిల్లాలోనే అనాతారంలో మాధ్యమిక పాఠశాలను సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు నడుపుతోంది. మంత్రిగారిచ్చిన రిపోర్టులో పశ్చిమ గోదావరిజిల్లా అన్నారు. అది కాదు, తూర్పుగోదావరి జిల్లా అని మనవి చేస్తున్నాను స్కూలు హరిజన పేటలలోనే వున్నాయని వేరే చెప్పక్కరలేదు. ఆపాఠశాలలకు ఆటలులేవు సరికదా, వాపాలుకూడ లేక చెట్లక్రిందనే వుంటున్నాయి. చెట్లక్రిందనే సోషల్ వెల్ఫేరు పాఠశాలలలో చదువు సాగుతోందని విచారంతో చెప్పవలసివస్తోంది.

శ్రీ జి. వెంకటేశ్వర్లు .—ఆధ్యక్షా, సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నారు. ఈ సంవత్సరం బడ్జెటులో యీ పద్దుకు 4,19,50,800 రు.లు కేటాయించడం చాలా అనుకూలంగా లేకపోయినా, కొద్దిమాత్రం అనుకూలంగా వుందని చెప్పడానికి సందేహం లేదు 1963-64లో యీ పద్దుకు 3,33,86,700 రులు వుంటే యీ సంవత్సరం పెచ్చు 86,54,100 రు.లు. ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డు ట్రయిబ్స్ జనాభా 13,24,368. షెడ్యూల్డు కులాల జనాభా 42 లక్షలు. అయితే షెడ్యూల్డు జాతుల జనాభా 13,24,368 వుండగా 90,397 వేలు కేటాయించడంవలన చాలక యిబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఆంధ్ర ప్రాంతంలో ప్రయివేటు హాస్టల్సు 888 వున్నాయి. ఇందులో షెడ్యూల్డు జాతుల వారి హాస్టల్సు 45 మాత్రమే వున్నాయి. షెడ్యూల్డు కులాలవారికి 843 హాస్టల్సు వున్నాయి. వారికి వుండకూడదని కాదు. షెడ్యూల్డు జాతులవారికికూడ ఎక్కువగా హాస్టల్సు యిచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేయాలి. షెడ్యూల్డు కాస్ట్సు కంటే షెడ్యూల్డు జాతులవారు వెనుకబడివుండడంవల్ల వారికి హాస్టల్సు ఎక్కువగా

యిచ్చినట్లయితే, పిల్లలు విద్య అభ్యసించి, ఉద్యోగాలలో ప్రవేశించి, ముందుకు వెళ్ళడానికి అవకాశం వుంటుంది. అందువల్ల వారికి ఎక్కువగా హాస్టల్సు పెట్టే ఏర్పాటు చేయాలి. గిరిజనులకు ఇళ్ళు కట్టించడానికి దాదాపు అందయిళ్ళకు మాత్రం ప్రభుత్వం కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం అందయిళ్లకు కేటాయిస్తే కూడులేక, గుడ్డలేక మలమల ఎండలో మాడుతూ, గుడిసెలుకూడ లేకుండా వున్న కులాలవారికి జిల్లాకు 5 చొప్పున యిస్తే ఎట్లా సరిపోతుంది? కృష్ణా జిల్లాలో 24 బ్లాకులు వుండేవి. యిప్పుడు 16 వున్నాయనుకోండి. బ్లాకుకు ఒకటి, రెండుకూడ లేకపోతే గిరిజనుల అభివృద్ధి ఎట్లా వస్తుంది? ఈ విషయం ఆలోచించి ప్రతి సంవత్సరం జిల్లాకు కనీసం 50 యిళ్ళు చొప్పున కట్టించని పక్షంలో అభివృద్ధి చెందడం ఎట్లా? కృష్ణాజిల్లాకు 5 యిళ్ళు యిచ్చారంటే ఎక్కడో ఒకచోట కట్టితే అభివృద్ధి కావడం కష్టం. ప్రభుత్వంవారికి మనుష్యుల అభివృద్ధి చేయాలనే ఆలోచన వుంటే జిల్లాకు కనీసం 50 యిళ్ళు అయినా కట్టిస్తే రానురాను ప్రజాళికలలో అభివృద్ధి చెందడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. హరిజనుల ఇండ్ల స్థలాలుగా కుటుంబం ఒక్కింటికి అయిదు సెంట్లు చొప్పున ప్రభుత్వంవారు ఇస్తున్నారు. ఈ స్థలం హోల్డు ఇనస్పెక్టరు సర్టిఫై చేయాలి; రిసెన్యూ అధికారులు వెరిఫై చేయాలి; జిల్లా పరిషత్తు వారు ఆమోదించాలి. ఇంతకముందు బ్లాకువారుకూడా ఆమోదించాలి. ఇది అంతా జరిగేసరికి ఇల్లుకట్టుకోడానికి ఆరు సంవత్సరాలు పడుతుంది. సరాసరి Welfare department ద్వారా వే acquire చేయించి హరిజనులకు ఇప్పించే ఏర్పాటు కాని రిసెన్యూ డిపార్టుమెంటుద్వారా ఇప్పించే ఏర్పాటు కాని చేస్తే హరిజనులకు నివేశన స్థలాలు సరఫరా చేయడానికి వీలుంటుంది. షెడ్యూల్డు ట్రైబ్సు విషయం ముఖ్యమైనది. ఇంతకుముందు ప్రజాళికల మంత్రిగారితో చెప్పుకొన్నాము. గిరిజనులు వెనుకబడ్డవారు; పంచాయతీలలో షెడ్యూలు కులాలవారితో పోటీ పెట్టకండి. వారితోపాటు జనాభా ఉండదు. షెడ్యూల్డు ట్రైబ్సు అయిన ఎరుకల, యానాది, లంబాడీలు 50, 100 మంది ఉన్నా రిజర్వేషన్ ఇవ్వాలని అడిగితే ఇవ్వలేదు. బ్లాకులోకాని పరిషత్తులలోకాని 5% జనం షెడ్యూల్డు ట్రైబ్సు వుంటేనే రిజర్వేషన్ అన్నారు. ఇది చాలా తీరని లోటు. పదేపదే కోరుకున్నా ఆ అవకాశం కల్పించలేదు. గిరిజనులకు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో పదకొండు స్థానాలు 1957 సెన్సస్ లెక్కల ప్రకారం కేటాయించారు. పదకొండుమందిలో ఒకరు కమ్యూనిస్టు పార్టీ వారు వచ్చారు, మిగిలిన పది మంది కాంగ్రెసువారం వచ్చాము. ఈ పంపకంలో కృష్ణాజిల్లాలో జగ్గయ్యపేటలో ఒక సీటు ఇచ్చారు. గుంటూరు జిల్లాలో మాచెర్లకు ఒక సీటు, నెల్లూరు జిల్లాలో కావలికి ఒకసీటు ఇచ్చారు. అవంతపురం జిల్లాలో కదిరిలో ఒక సీటు ఇచ్చారు. ఇది

1957 సెన్సస్ లెక్కలప్రకారం. అయితే 1961 సెన్సస్ లెక్కలప్రకారం డిలిమిటేషన్ కమిటీని వేసి దానిద్వారా పైన చెప్పిన నాలుగు జిల్లాలలోని సీట్లను రద్దు చేయడం మన జనాభాకు తీరని నష్టం. వెంటనే సాంఘిక సంక్షేమమంత్రిగారు ముఖ్యమంత్రిగారు ఆందోళనచేసి మోక తప్పకుండా కృష్ణా, గుంటూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాలలో గిరిజనులకు సీట్లు ఉండేటట్లుచేసి ప్రాతినిధ్యం కల్పించి మా జాతులను అభివృద్ధిచేసే అవకాశం కల్పిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఇ. సుబ్బారావు :—అధ్యక్షా, మంత్రిగారు ఈ డిమాండును ప్రవేశపెడుతూ ఒక మాట చెప్పారు.

"It is the firm policy of this Government that within forseeable future every one in our State is made free of the taint of any special handicaps arising out of his birth; .."

చాలా బాగానే ఉంది వాక్యం. వారు చెప్పిన ప్రకారమే షెడ్యూల్డు ట్రైబ్సుకు బడ్జెటులో ఒక లక్ష రూపాయలు ఇండ్ల స్థలాలకు గ్రాంటు ఇస్తున్నామని అన్నారు. పోయిన బడ్జెటులో ఒక లక్ష గ్రాంటు చేశారు. 1961 సెన్ససు ప్రకారం దాదాపు 13,24,368 మంది షెడ్యూల్డు ట్రైబ్సుకు చెందినవారున్నారని చెప్పారు. దాదాపు అయిదుగురు ఒక కుటుంబానికి మెంబర్లు అనుకుంటే వారికి 2,64,873 ఇండ్లు కావలసి ఉంటుంది. లక్ష రూపాయలు ఖరు చేసి 1963–64లో 200 ఇండ్లు, 25 బావులు త్రవ్వించామని అంటున్నారు. ఈ ప్రకారంగా వారందరికి ఇండ్లు provide చేసే సరికి 1324 సంవత్సరాలు పడుతుంది. వెయ్యి సంవత్సరాల ప్లాన్ ప్రకారం అప్పటికి ఇండ్లుచేకూరుస్తామనే ఉద్దేశంతో మంత్రిగారు చెప్పారేమో అర్థంకావడం లేదు. తొందరలో ఇండ్ల వసతి కల్పించే పద్ధతి చూడాలి. మనం ఎంతో సౌమ్య ప్రజలనురిడిలోన్సు float చేస్తున్నాము. కేంద్రంనుంచిహుడ్ లోన్సు తీసుకుంటున్నాము. స్వతంత్ర భారత్ కనీసమైన కోరికలతో ఉండడానికి ఇండ్లు లేనివారికి ఇండ్లు కల్పించడానికి వెయ్యి సంవత్సరాలు పడితే ఇండ్లులేక గొడ్లలాగ, పశువులాగ వుండే పరిస్థితి ఉన్నది. కేంద్రప్రభుత్వంనుంచి loans తీసుకునేకాని ప్రజలనుంచి loans float చేసేకాని తక్షణమే ఇండ్ల వసతి కల్పించాలని మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే మంత్రిగారైనా సదాల్ గారు తిరుపతిలో మాట్లాడుతూ చెప్పారు. తిరుపతిలో పలికిన పలుకులలో తాను మాలగారు, మాదిగకాదు, తోటి జాతి అని, మాల మాదిగలలో విభేదం గలదని తనకు మాత్రం కులాభిమానం కలదని వచించారు. 5–2–64

తేడీని ఆంధ్ర ప్రభలో పడింది. రాజ్యాంగం ప్రకారం వారుతీసుకున్న swearingను బట్టి — మూడవ షెడ్యూలులో ఉంది– కుల మత తత్వాలు లేకుండా పరిపాలన చేస్తామని swearing చేశారు. మంత్రులే ఈ విధంగా కుల మత తత్వాలు మాట్లాడితే ప్రజలలో కుల మత తత్వాలు రక రకాలుగా బలపడతాయి. ఇది చాలా సీరియస్ allegation. ఒకసారి ముఖ్యమంత్రిగారు విచారిస్తారని తగు న్యాయం ప్రజలకు కలుగచేస్తారని మనవి చేస్తున్నాను. వీరందరు సాంఘికంగా పైకి రావాలంటే ముఖ్యంగా ఎడ్యుకేషన్ కావాలి. ప్రయివేటుగా నడుస్తున్న హాస్టల్సులో ఒక్కొక్కరికి రు. 15 మాత్రమే సెలవు గ్రాంటు చేస్తున్నారు. అదికూడ పది సెలలు మాత్రమే. చదువుకునే విద్యార్థులకు సక్రమంగా ఆహారం వుండేటప్పు చదువు అబ్బదు. అడుక్కునేవాడికి ఏదో బిచ్చం ఇచ్చినట్లు ఎనిమిదణాలు ఇస్తే అడుగున ఉన్న కులాలవారిని పైకి ఎట్లా తెస్తాము? ఆంధ్ర యూనివర్శిటీలో హరిజనులకు స్కాలర్ షిప్పులతోబాటు ట్యూషన్ ఫీజు కూడా గ్రాంటు చేస్తున్నాము. ఈ సంవత్సరం ఎందుచేతనో యూనివర్శిటీకి అప్లికేషన్లు పంపగానే ట్యూషన్ ఫీజు గ్రాంటు చేయలేదు. వారికి శాంక్షన్ చేసిన స్కాలర్ షిప్పులనుంచే యూనివర్శిటీవారు మినహాయించుకున్నారు. హరిజన స్టూడెంట్సుకు అన్యాయం జరిగింది. ఈ మాదిరుగా అన్యాయం జరిగితే యూనివర్శిటీలో చదువుకునే విద్యార్థులకు అవకాశం, ప్రోత్సాహం లేకుండా పోతుంది. యూనివర్సిటినుంచి అప్లికేషన్లు రావప్పటికి ప్రభుత్వమే call for చేసి ట్యూషన్ ఫీజు గ్రాంటు చేయకపోతే అన్యాయం జరుగుతుంది. ఇదికూడా చేయాలని మనవి చేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలలో రెండు మూడింటిలో డొనేషన్లు కట్టాలి. అందుకు డబ్బు కావాలి. డొనేషన్లు భాగ్యవంతులే కట్టగలరు కాబట్టి వారికే సీట్లు దొరుకుతాయి. మిగిలిన గవర్నమెంటు కాలేజీలలోకూడా డబ్బున్నవారి కిరస్టన్ను దారితీసి డబ్బులుకట్టి మార్కులు సంపాదించుకోవడంవల్ల గవర్నమెంటు కాలేజీలలో పేదవారికి సీట్లు రాకుండా పోయే దుర్దశ పట్టింది. మొన్న సెనేటులో వైస్ ఛాన్సలర్ గారి దృష్టికికూడ తెచ్చాము. మా దృష్టికికూడ వచ్చిందనీ శ్రద్ధ తీసుకుంటామని వారు అన్నారు. మెడికల్ కాలేజీలలో పేదవారికి అవకాశం లేకుండా పోతోంది. దానినిగురించి ప్రభుత్వం సరియైన చర్య తీసుకోకపోతే విద్యారంగంలోను సాంఘిక రంగంలోను హరిజనులకు గిరిజనులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఆర్థికంగా వారు పైకి వస్తే తప్ప హరిజనులకుకాని గిరిజనులకుకాని సంఘంలో సరియైన స్థానం లభించే పద్ధతి లేకుండా ఉన్నది. అందువల్ల హరిజనులు గిరిజనులు వెనుకబడిన జాతులవారికి భూమియిస్తే తప్ప సంఘంలో సరియైన స్థానాన్ని పొందే అవకాశం లేదు. అందుచేత ఉన్నటు

వంటి బంజరు ాములను హరిజనులకు కేటాయించితే వైకి లేగలు మనే సోషల్ వెల్ఫేరు ఉద్దేశం నెరవేరుతుంది. లేకపోతే ఆ ఉద్దేశానికి దెబ్బ తగులుతుంది. అందువల్ల తప్పకుండా హరిజనులకు భూ వసతి కల్పించి, ాంజరుభూములను వెంటనే ఇచే సి సంఘంలో సరియైన స్థానం వారికి ఏర్పరుస్తారని నమ్ముతూ విరమిస్తున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :—అధ్యక్షా, ఈ పద్దుగురించి కేవలం ఈ జాతులకు సంబంధించిన శాసనసభ్యులపైన ప్రత్యేకి బాధ్యత ఉంది. తమరు ఏడేసి నిముషాలు యిస్తున్నారు. అది చాలదు. పది నిముషాలు, పదిహేను నిముషాలు యివ్వకపోతే సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ బజ్జెటులో ఏమీ చెప్పుకొనడానికి వీలులేదు. తమరు ఈ సభలో అవకాశం యివ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నాకు వచ్చిన చిక్కులనుకూడా తమరు గమనిస్తే బాగుంటుంది. Chief Whip గారినుంచి ప్రతిపక్షంనుంచి 14-15 పేర్లు వచ్చినవి. ఉన్న సమయం మూడు గంటలు. అందరికీ అవకాశం యివ్వాలి కదా. Chief Whip గారితో మాట్లాడి నాకు సహాయం చేస్తే బాగుంటుందని నేనుకూడా అనుకుంటాను.

శ్రీ టి. వి. రాఘవులు :—తమరు arthimetic గురించి చెబుతున్నారు. కాదనడం లేదు. ఉన్న సమయాన్ని 300 చేత భాగించే ధోరణి కాకూడదు. ఈ పద్దుయొక్క ప్రాముఖ్యత గుర్తించాలని నా మనవి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—తమరుచెప్పింది గుర్తించాను. కాని ప్రతి వారు మాట్లాడాలంటే కానేకాదు.

శ్రీ టి. వి. రాఘవులు :—నామట్టుకు నేను drop చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —తమ పేరు వచ్చినప్పుడు మాడవచ్చును.

శ్రీ టి. వి. రాఘవులు :—ఎందుకు రాలేదు ? Chief Whip గారికి నేను నిన్న పేరు యిచ్చాను. Chief Whip గారు కొన్ని పేర్లు వదిలిపెడితే కొరడా నోటికి బిరడా అవుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఉన్న సమయమే చాలా తక్కువ. మనం ఈ విధంగా మాట్లాడుతూ ఉంటే ఆ సమయంకూడా గడచిపోతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— హరిజనుల, గిరిజనుల గ్రీవెన్స్‌స్ చెప్పుకొనడానికి టైము చాలడం లేదు. తమరు చెప్పినది అర్థం చేసుకున్నాను. వారి బాధకూడా అర్థం అయింది. అందుచేత స్పీకరుగారితో మాట్లాడి ఈ పద్దుపై చర్చ మరి రెండు గంటలు పొడిగించాలని కోరుతున్నాను.

శ్రీ జె మల్లారెడ్డి :—శ్రీ రాఘవులుగారు చెప్పినది, దృష్టిలో ఉంచుకుని ఒక సభ్యుడు మాట్లాడిన పాయింట్ను విడిచిపెట్టి క్రొత్త పాయింట్లు కొద్దికాలంలో చెబితే బాగుంటుంది.

శ్రీ ఆర్. ఏసుపాదం (చింతలపూడి) :—అధ్యక్షా, సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నా అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నాను. 130 కోట్ల బడ్జెటులో నాలుగు కోట్లు సంక్షేమ శాఖకు ప్రత్యేకించడం అనేది చాలా బాధాకరమైన విషయం ఎంగుచేతనంటే సంక్షేమశాఖను ఏ జాతి అభివృద్ధి కొరకు అధికారం యిచ్చారో ఆ జనాభా చూస్తే కనీసం సగం ఉండవలసినది. 130 కోట్లలో ఏ ratio ప్రకారం నాలుగుకోట్లు యిచ్చి మంత్రిగారిని పంచిపెట్టమన్నారో. దానివల్ల మాకువచ్చే అభివృద్ధి ఏమిటని ఆలోచించుకుంటే పాడు కళ్ళం జ్ఞాపకానికి వస్తున్నది. సంవత్సరం అంతా కష్టపడిన పాలేరుకు భూస్వామి ధాన్యం అంతా తీసుకుని పాడుకళ్ళం విడిచిపెట్టేవారు. సాయంకాలం వరకు కొట్టుకుంటే 10 మరకాలు ధాన్యం చేరితే దానితో సంతృప్తిపడి ఇంటికి వెళ్ళేవాడు. ఆ దళ జ్ఞాపకం వచ్చింది. ఇక ఇండ్లస్థలాల విషయం చూస్తేనే వారికి ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి? ఎన్ని సంవత్సరాలలో పరిష్కారం చేస్తారు? వీటికి ప్రణాళిక ఉన్నదా? ఏమిటో కేటాయిస్తున్నామని పని జరుగుతున్నట్లు కనిపించడం లేదు. అందుచేత సాంఘిక సంక్షేమ శాఖామాత్యులకు సాలుగుకోట్లు యిచ్చి, హరిజనులు, గిరిజనులు, వెనుకబడినజాతులకు స్కూల్స్ లేవు, స్కూల్లు ఇండ్లస్థలాలు యిమ్మంటే ఆయన ఎక్కడనుండి తెచ్చి యిస్తారు. 20 సంవత్సరాలక్రితం ఎప్పుడో ఇతర ప్రభుత్వంలో శాంక్షనయిన అప్లికేషన్లుకూడా యింకా పెండింగులోనే ఉన్నాయి. క్రొత్తగా అప్లికేషన్లు పెడితే ప్రయారిటీ లిస్టు ప్రకారం చూస్తే ఇంకా 15 సంవత్సరాలకు వస్తుంది. 15 సంవత్సరాలు వారు ఎక్కడ ఉండాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం కనీసం next budgetలోనైనా సాంఘిక సంక్షేమానికి కేటాయించే డబ్బు వారి జనాభాకు చాలినంత ఉండాలని గుర్తించాలి. వెనుకబడిన జాతులవారికి హరిజనులకు ఆదనంగా యిచ్చి రక్షిస్తున్నామని చెబుతున్నారు. ఆదనంగా యిచ్చేది లేగు సరికదా మా quota కూడా గుటకాయిస్వాహా చేసి ఈ బడ్జెటులో సంతృప్తిపడవలసినదంటే హరిజనులకు వెనుకబడిన జాతులకు సంతృప్తి కలగడం లేదు. ఇండ్ల

స్థలాలగురించి ఒక సాదృశ్యం చెబుతాను. ఏలూరు దగ్గర ఖుషుడపోలు పేట వంద ఇండ్లుగల హరిజన పేట. భూస్వామి స్థలంలో ఉన్న వంద సంవత్సరాల క్రితంనుంచి ఉన్నవారిని వెళ్ళకొట్టించినట్లయితే వాళ్ళకి తలదాచుకొనడానికి స్థలం లేదు. రోడ్డు ప్రక్కన పందిళ్ళువేసి కాపురం ఉంటున్నారు. వేసవికాలం కాబట్టి సరిపోయింది. నాలుగు సంవత్సరాలనుండి స్థలాలు యిప్పించండి అంటే ఇవ్వలేదు. D. D. proposals వెళ్ళడం Health Department చూడడం వగైరా అయేసరికి పది సంవత్సరాలు పడుతుంది. పందెళ్ళక్రింద ఎన్నాళ్ళుంటారు? ఒకరు ఇద్దరు అయితే సత్రంలోకి పోవడానికి అవకాశం ఉంటుంది. వంద కుటుంబాలున్నాయి, ఏమండీ వెళ్ళేరు ఆఫీసుగు వీరి సంగతి ఏమిటి ప్రత్యేక caseగా స్వయముగా చూసి ఏమయినా యిస్తారా కలెక్టరుగారు అంటే ప్రయారిటీ లిస్టు ఉంది అంటారు కలెక్టరుగాని లేకపోతే పరిష్కారం అంటారు. అందుచేత వారి సమస్య పరిష్కారం కాకుండా ఈ బజ్జెటుతో సంతృప్తి పడాలంటే ఎట్లానో అర్థం కాలేదు. అది కష్టతరమైనది హాస్టల్సునివిషయంమాద్దాం ఒక్కప్రక్క గవర్నమెంటు manage చేస్తున్నది. కనీసం మనిషికి 40 రూపాయలు ఖర్చు పెడుతున్నది. గవర్నమెంటు మనిషికి 40 రూపాయలు ఖర్చుపెట్టి ప్రయివేటువారికి 15 రూపాయలు యిస్తే మేనేజరు లాభం తీసుకుంటే విద్యార్థి ఏమితింటున్నాడు ఏమి చేస్తున్నాడు అనేది ప్రభుత్వదృష్టికి వచ్చినట్లు లేదు, మహాశయా. అందుచేత 15 రూపాయలనేది ఏ అంచనా? ఎప్పటి అంచనా? అప్పటి రేట్సు ఏమిటి? రేటును enhance చేయండి. లేదా హాస్టల్సును గవర్నమెంటు తీసుకుని 40 రూపాయల చొప్పున ఖర్చుపెట్టి కూడు, గుడ్డ పెట్టండి. Backward classesను సంక్షేమ శాఖకు అప్పచెప్పారు. ఎన్నో కులాలున్నాయి. కాపులకుకూడ చేర్చారు. ఎన్నో రకాల కులాలవారు కాపులని చెప్పుకుంటారని జగద్విఖ్యాతమే. కాపులందరు కలిస్తే ratio ప్రకారం ఎంత డబ్బు పెంచారు. డబ్బు పెంచకుండా స్కాలర్షిప్పులు ఎంతమందికి ఇవ్వగలుగుతారు? డబ్బు లేకపోతే మంత్రిగారు మటుకు ఏమి చేస్తారు? Backward classesలో 5% మందికి మాత్రమే యివ్వగలిగారు. చాలామంది మిగిలిపోయారు అందుచేత additional grant యిచ్చి సహకరిస్తారని ఆశిస్తున్నాను Colonization schemes ఎక్కడో యిస్తున్నారు. కోయగూడేలు అక్కడక్కడ ఉన్నాయి. వారిస్థితి ఏజన్సీ ఏరియాకంటే నికృష్టమైనది. చిన్న చిన్న గుడిశలలో ఉంటున్నారు. వారికి Colonization scheme ఎవరు ప్రవేశపెడతారు? ఎవరు చూస్తారు? అగ్రీ ఇంప్రూవుమెంటుకి వారికి వదుళ్ళు కాదుకదా? వారిగురించి ఏ ఆఫీసరు వచ్చి enquiry చేసిన పాపాన పోలేదు. అందుచేత వారికి ఏజన్సీప్రాంత సౌకర్యాలు యివ్వమంటున్నారు. కోయ మనుష్యులది ఒక్కొక్కస్థితి. వారిది చలి

ప్రాంతమని గుర్తించాలి. దానిని ఏజన్సీగా డిక్లేరుచేసి ఏజన్సీ ప్రజానీకానికి ఉన్న సౌకర్యాలు వారికికూడా యివ్వాలని మనవి చేస్తున్నాను. శ్రీ సంజీవయ్య పెట్టారు. హరిజనవాడలలో కనిపించడం లేదు. శ్రీ సంజీవయ్య హరిజనవాడలలో తెచ్చిన పాపాన పోలేదు. ఆది ప్రత్యేకంగా ఉన్నత జాతుల కోసమే ఉద్దేశింప బడినదాన్ని దానిని హరిజన సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటుకు attach చేశారంటే గర్విస్తున్నాము. ఆటువంటి మాకు నామ రూపాలు లేకుండా పోతున్నది. శ్రీ సంజీవయ్య హరిజన స్త్రీలకు పనికివచ్చే విధానంలో ప్రవేశపెట్టి కృషి చేయాలని మనవి చేస్తున్నాను పందిర్లక్రింద ఉన్న వారి నికృష్టస్థితి గుర్తించి ప్రయారిటీ లిస్టు అని పెట్టి 15 సంవత్సరాలు పట్టించకుండా త్వరగా సహాయపడాలి. పూర్వము labour department వారు హరిజన వెల్ఫేర్ వారి subject కాకపోయినా చూసేవారు. ఇక బంజరు భూములలో ఇళ్ళు కట్టుకొన్న cases వున్నవి. అవి గవర్నమెంటు రెనెన్యూ బంజరు భూములు మల్కాపుర, కొమరవోలు వగైరా ప్రాంతాలలో గ్రామ కంఠాలలో ఇళ్ళు కట్టుకొన్నారు. కరణాలు పెనాల్టీలువేసి వాచ్చు డబ్బును హరిజనుంచి వసూలు చేస్తున్నారు. దరఖాస్తు పెట్టుకొనడానికి ఆ భూమి నంబరు వారికి తెలియదు. వారికి ఆ సమర్థత లేదు. Welfare Officerను అడిగితే ఆయనకు సంబంధము లేదంటాడు. తహశీలుదారును అడగమంటాడు. రెవిన్యూ పోరంపోకులు గవర్నమెంటుకు డబ్బు కట్టనక్కరలేదు. Acquisition proposals అక్కరలేదు. రెవిన్యూ పోరంబోకులకు పట్టాలిచ్చి ఇళ్ళు కట్టుకొనడానికి వీలుగా సంక్షేమ శాఖకు ప్రత్యేక సూచనలు ఇచ్చి, తను ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. వచ్చే బడ్జెటులో అయినా ఎక్కువమొత్తాన్ని కేటాయించి ఇళ్ళ స్థలాల సమస్య, మంచినీటి సమస్య, హాస్టల్సు సమస్య పరిష్కరిస్తారని ఆశిస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూశలవు తీసుకొంటున్నాను.

శ్రీ పెంచలయ్య :—అధ్యక్షా, ఎక్సైజు మినిస్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ హరిజన, గిరిజనుల సమస్యలను మనవి చేయదలచుకున్నాను. ఇదివరలో హరిజనులకుగాని, గిరిజనులకుగాని ఓటింగు హక్కు లేదు. కాంగ్రెసు ప్రభుత్వము ఓటింగు హక్కు కల్పించినది. ఓటు అవగాహనలో ఒక భాగము అధికారము. గిరిజనులు అనగా యానాదులు, చెంచాలు, ఎరుకలు, యానాదుల గురించి మనవి చేయదలచాను. ఆంధ్రరాష్ట్రములో 4,29,579 మంది గిరిజనులున్నట్లు వారిలో 2,05,281 యానాదులు ఉన్నారు. నెల్లూరులో 1,17,504 మంది వున్నారు. ఏ కాలువ గట్టునో, ఏ రైలు గట్టునో, ఏ రెడ్డిగారి దొడ్డిలోనో గుడిసెలు

వేసుకొని నానా బాధలు పడుతూ కూలి నాలి చేసుకొంటూ వుంటున్నారు. కాంగ్రెసు ప్రభుత్వము వచ్చినతరువాత ఇళ్ళు కట్టుకోడానికి 5 సెంట్లు భూమి, ఒక ఎకరము మాగాణి, 3 ఎకరముల మెట్ట ఇచ్చారు. 1958లో చిత్తూరుజిల్లాలో మేల్చూరు, గొల్లపల్లి, పురపాక గ్రామాలలో ఇళ్ళస్థలాలు ఇచ్చి, forest areasలో కొన్ని వందల ఎకరాలుకూడ ఇచ్చారు. కో-ఆపరేటివ్ సొసైటీలుపెట్టి, దాని ద్వారా వ్యవసాయ ఖర్చులు, బండ్లు, ఎద్దులు ఇచ్చి వారిని బాగుపరిచారు. నెల్లూరుజిల్లాలో శ్రీహరి కోటలో 380 ఇళ్లు కట్టించి ఇచ్చారు. కోవూరు తాలూకా సిద్ధిపురములో 1-1/2 లక్షలు ఖర్చుపెట్టి ఇళ్ళు కట్టించి ఇచ్చారు. తరుణవాయిలో ఇళ్లు కట్టించి ఇచ్చారు. కొత్త వంగల్ దగ్గర కట్టించి ఇచ్చారు. నెల్లూరు తాలూకాలో అనికేపల్లి, గొలగమూడి, వెంకన్న పాలెంలోను, కావలి తాలూకాలో అలిగమడుగు యానాది సంఘానికి 1–1/2 లక్షల ఖర్చుతో ఇళ్ళు కట్టించి ఇచ్చారు. బండ్లు, ఎద్దులు ఇచ్చారు. కోళ్ళ పెంపకానికి సహాయం చేశారు. చిరుచాపల అల్లకానికి కొన్ని ఏర్పాట్లు చేశారు. ఇవన్నీ చేసినది కాంగ్రెసు ప్రభుత్వమే. చాపల అల్లకానికి 10 వేల రూపాయలు కేంద్రము ఇచ్చినది. గొలగమూడిలో పోయిన నెలలో స్టేటు గవర్నమెంటువారు multipurpose society క్రింద 10 ఎకరాలు ఇళ్ళ స్థలానికి, 14 ఎకరాలు మాగాణి ఇచ్చారు. ఇది అంతా చేసినది కాంగ్రెసు ప్రభుత్వమే. మా యానాదులలో 1000 మందికి ఒకరైనా చదివినవారు లేరు. 1927లో night school ఏర్పాటు చేసినారు. 1936లో వెన్నెలగంటి రాఘవయ్యగారితోను, జిల్లా కలెక్టరు వారి భార్య అయిన వుడ్సన్ దొరసానిగారితోను సంప్రతించి కొన్ని సంఘాలు ఏర్పాటు చేశాము. 1936లో యానాది హాస్టలుకు 14 మంది పిల్లలను తీసుకొనివచ్చి చదివించాను. ఇప్పుడు 120 మంది పిల్లలు చదువుతున్నారు. ఆడపిల్లలు 40 మంది చదువుతున్నారు. కావలి, కందుకూరు ప్రాంతాలలో హాస్టల్సు ఏర్పడినవి. చాలమంది చదువుతున్నారు. చాలమంది యానాది పిల్లలకు స్కాలర్‌షిప్పులు ఇస్తున్నారు. వారిలో కొంతమంది ఇంజనీర్సుగాను, రేంజి ఆఫీసర్లుగాను, హెడ్ కాన్‌స్టేబుల్సుగాను వున్నారు. ఆడవారుకూడ చదివి V. L. Ws.గా work చేస్తున్నారు. Health Visitorsగా పని చేస్తున్నారు. అయ్యవారు పోయి పిల్లలను బడికి పంపించండి అంటే అదిగో అక్కడ ఆడుకొంటున్నారు పిలుచుకొనిపో అని అంటారు. తల్లి దండ్రులకే శ్రద్ధ లేనపుడు అయ్యవారికి ఏమి శ్రద్ధ వుంటుంది. అందువల్ల కొంత వెనుకబడి వున్నాము. Compulsory education systemని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మదు తహశీల్ :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమ పద్దును గురించి ప్రధానముగా గిరిజన వ్యవహారమునుగురించి మనవి చేయాలనుకొంటున్నాను. గిరిజన ప్రాంతాలలో ఏమీ అభివృద్ధి జరగలేదు అంటే అది అతిశయోక్తి కాదని అనుకొంటాను. స్వతంత్రం రాకపూర్వము విద్య విషయములోను, ఆర్థికముగాను, ఎంత వెనుకబడి వున్నారో ఈనాటికి అంతే వెనుకబడి వున్నారనీ చెప్పక తప్పదు. గ్రామ ప్రాంతాలకు వెళ్ళిచూస్తే కలిగే అభిప్రాయము అదే అని మనవి చేస్తున్నాను. సంవత్సరానికి ఒక కోటి రూపాయలు బడ్జెటులో ప్రొవిజన్ చూపించి హరిజను అభివృద్ధి కొరకు ఖర్చుచేస్తున్నాము. ఒక్కసారిగా అభివృద్ధి అయ్యే సమస్య కాదు. మంత్రదండము ప్రయోగిస్తే జరిగే పని కాదు. క్రమేపీ జరుగుతూ పోతుందనుకొంటే, ఇదే విధానము అవలంబిస్తూ పోతే వంద సంవత్సరాల తరువాతకూడ ఇప్పుడు ఎక్కడయితే వున్నారో అక్కడే వుంటారని నా అభిప్రాయము. గ్రామాలకు ఉద్యోగులను పంపించడముగాని, మంత్రులు పర్యటనలకు వెళ్ళినపుడు పరిశీలన చేయడముగాని జరిగితే గ్రామాలు ఏ విధముగా వున్నవీ తెలుస్తుంది, ప్రస్తుత తరగతివరకే చదువుకొనడము జరుగుతోంది. హైస్కూల్సుకుకాని, కాలేజీలకుగాని వెళ్ళడానికి సాధ్యపడ్డములేదు. 13 లక్షలమంది గిరిజనులు వున్నారు. కాలేజీలలో ఎంతమంది చదువుకొంటున్నారో లెక్కలు తీయించండి. కష్టమైన పని కాదు. సమాచారం తెప్పించుకోవాలంటే కాలేజీలనుంచి వారంరోజులలో తెప్పించుకోగలరు. ఒక్క గిరిజనుడుకూడ కాలేజీలో చదివేవారు వుండరని మనవి చేస్తున్నాను. హైస్కూల్సులో చదువుకొంటున్నవారు చాల తక్కువ. హాస్టలు సౌకర్యాలు వుండడము లేదు. మిగిలిన విద్యార్థులతో పోల్చిచూసినపుడు వీరు వెనుకపడి వుంటున్నారు. తెలివితేటలు తక్కువగా వుండుట వల్ల పరీక్షలు సరిగా pass కాలేక 1, 2 సంవత్సరాలు వెనుకకు పోయే పరిస్థితులు వున్నవి. వ్యవసాయంలో ఎంతమంది అభివృద్ధి అయ్యారు, ఎంతమంది బాగా తింటున్నారు, ఎంతమంది హాయిగా బ్రతుకుతున్నారు అని చూస్తే వారు బాగుపడ లేదు. వేయికి ఒకరు బాగుపడ్డారేమో. వ్యవసాయకంగా కూడా ఎవరూ బాగుపడలేదు. పొలాలకు పట్టాలు లేవు. వారి భూములకు గ్యారంటీ లేదు. వారి పొలాలను అభివృద్ధి చేసుకోవాలంటే అప్పులు దొరకటం లేదు. సబ్సిడీ బాపులకుకూడా లోన్ ఇవ్వటం లేదు. ఇన్ని ఇబ్బందులు వుండటంవల్ల వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోలేకుండా వున్నారు. 1953వ సంవత్సరంలో మలయప్పన్ కమిటీని వేశారు, తమ రిపోర్టులో చెప్పిన ప్రకారం ఆచరిస్తే ప్రతి పది ఎకరాలు మాగాణిక్రింద మారుతుందని వారు చెప్పారు. చెబువులను త్రవ్వాలని వారు తమ రిపోర్టులో చెప్పారు అవేమీ పాటించకుండా ఆ రిపోర్టును బుట్టదాఖలు చేశారు. ఏజన్సీ ప్రాంతాలలో

వృద్ధి కార్యాలంటే మలయప్పన్ కమిటి రిపోర్టులో వున్న విషయాలను అమలు పర చాలి. ఒక వంద రూపాయలు అప్పు కార్యాలంటే తాలూకా ఆఫీసుచుట్టూ అనేక సార్లు తిరగవలసి వస్తున్నది. అక్కడ 5, 10 రూపాయలు ముడుపు చెల్లించవలసి వస్తున్నది. ఇంకా 20 రూపాయిల వరకూ ఇతరవిధంగా ఖర్చు పెట్టవలసి వస్తున్నది. చివరకు నికరంగా 40, 50 రూపాయలే చేతికి దొరుకుతున్నవి. అలాకాక ఆఫీసర్ నేరుగా జీపుమీద ప్రతిగ్రామంవెళ్ళి రైతులను కలుసుకొని ఎవరికి ఎంత భూమి వుంది, ఎవరికి ఎంత అప్పు కావాలో అక్కడికక్కడ లిస్ట్ తయారుచేసుకొని అక్కడి కక్కడే డబ్బు ఇవ్వాలి. వారికి 50, 100 రూపాయల కంటె ఎక్కువ అవసరం వుండదు. మిగిలిన వర్గాలవారికి వేల కొలదీ అవసరమయితే కావచ్చు కాని ఈ హరిజనులకు, గిరిజనులకు ఎక్కువ భూమి వుండదు. ఒక అరక పెట్టుకొంటే వంద రూపాయలకంటె ఎక్కువ అవసరం కాదు. అటువంటప్పుడు అక్కడికక్కడే వారికి వంద రూపాయలు ఇస్తే వడ్డీ వ్యాపారుల వద్దకుపోయి ఎక్కువ వడ్డీకి తెచ్చుకొని బాధ పడే పరిస్థితి వారికి వుండదు. వడ్డీ అంటే కేవలం డబ్బేకాక మీనుగులు పాసలు మొద లైనవిహడ వారికి ఇస్తూ వుండాలి. అందువల్ల ప్రభుత్వమే ఆఫీసర్లను వారివద్దకు పంపి నేరుగా వారికి కావలసిన 50, 100 రూపాయలు అప్పు ఇప్పిస్తే వారు తమ వ్యవ సాయాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతారు కనుక ప్రభుత్వం దీనినిగురించి ఆలోచించా లని మనవి చేస్తున్నాను. గిరిజనుల అభివృద్ధికోసం మైసూర్లో కార్పొరేషన్ పెట్టారు. వాళ్ళు చేసిన ఫలసాయం అంతా కార్పొరేషన్ వారికే ఇవ్వాలి. కార్పొ రేషన్ మార్కెటు రేటు కంటె తక్కువ రేటు వారికి ఇస్తున్నది. చింతపండు బయట 1-8-0 వుంటే వీరు 0-12-0కే కొంటారు. పోనీ ధర ఎక్కువగా వస్తుందికాబట్టి బయట అమ్ముకొందామంటే అమ్ముకోనివ్వరు. ఇలా వారిని నిర్భంధం చేయటం కార్పొరేషను బాగు చేయటానికా లేక వీజన్స్ ప్రాంతాలలోని వారిని బాగుచేయ డానికా ? వారికి సరైన ధర రావాలని కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తే కార్పొ రేషన్ వీరిని దోచుకొనడం ప్రారంభిస్తే వారిగోడు వినేది ఎవరు ? వారు కోర్టుకు పెడితే కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చే హీన పరిస్థితికి మనం ఎందుకు దిగజారిపోవా లని మనవిచేస్తున్నాను. వారికి రావలసిన న్యాయమైన ధర వచ్చే విధంగా గవర్న మెంటు గట్టి చర్య తీసుకొని ఆ ప్రాంతంవారికి నష్టం లేకుండా చేయాలి. కార్పొ రేషన్ అవసరం లేదని నేను అనటం లేదు. కార్పొరేషన్ అవసరమే. అయితే వారు అవలంబించే విధానం సరైనది కాదు. దానిలో మంచి మార్పులు తీసుకువచ్చి ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈనాడు మైక్రోబల్ బ్లాక్స్ పెడుతున్నారు. ఒక్కొక్క బ్లాకుకు పది లక్షలు అదనంగా ఫండ్స్ కేంద్ర

ప్రభుత్వం ఇస్తుంది. ఆ ఫండ్స్ ఎవరికి ఉపయోగించాలి ? ట్రైబల్ పీపుల్‌కు ఉపయోగించాలి. వారి వారి పేరు చెట్టి మిగిలినచోట్ల ఉపయోగించడం సరైనది కాదు. నా అనుభవం బట్టి చెబుతున్నాను. భద్రాచలంలో ట్రైబల్ బ్లాకులలో ఆవిధంగా జేశారు. అక్కడ ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. అక్కడ వారికి త్రాగటానికి మంచినీటి బావులుగాని, వ్యవసాయం చేసుకొనటానికి అప్పులుగాని దొరకటం లేదు. అక్కడి గిరిజనులు స్పాన్సర్ గా మేమే ఆ పనులు చేసుకొంటామని చెప్పినా ప్రభుత్వం వినకుండా మేము ఇతరులను నియమిస్తాం అనే మొండి వైఖరి తీసుకోవటం సరైనది కాదు. అందుచేత ముందుకు వచ్చిన గిరిజనులకు అలాంటి అవకాశం ఇవాల్సిన అవసరం వుంది. రోడ్లు వేయించేటప్పుడు వారికి మీరు పనిచేయండి, మీకు కావలసిన వస్తువులు, ఉప్పు, మిరపకాయలు మేము కొని ఇస్తాము అనే పద్ధతి తీసుకువస్తున్నారు. గిరిజనులు మేము పనిచేసిన రోజుకు ఆ రోజు కూలీ మాకు ఇచ్చేయండి అని కోరినా అలా ఇవ్వటానికి ఒప్పుకోవటం లేదు. దీనిని కూడ మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి. చెలుమల మరమ్మతు అనే పేరుతో కొన్ని అవకతవకలు చేయటం వల్ల క్రింద వుండే గిరిజనుల భూములు మునిగిపోతున్నాయి, ఫలసాయం గిరిజనేతరులు పొందుతున్నారు. వారికి వున్న భూములు వారికి దక్కేటట్లు, వారికి ఫలసాయం వచ్చేటట్లు చేయాలని చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది. 4, 10 ఎకరాలు సేద్యంలోనికి వస్తుందంటే గిరిజనులకు ఉపయోగకరంగా వుండే విధానాలను అవలంబిస్తేనే ట్రైబల్ బ్లాకు ఉపయోగం వుంటుంది. లేకపోతే ట్రైబల్ బ్లాకు వున్నా ఒకటే లేకపోయినా ఒకటే. అందుచేత ట్రైబల్ పీపుల్‌కు మేలు కలిగే విధంగా, వారిని అభివృద్ధి పరచే విధంగా ఆఫీసర్లకు తగు ఉత్తర్వులు పంపాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. జానకిరాం :—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వెనుకబడినవారిని అభివృద్ధిలోనికి తీసుకురావలసిన, ఆర్థికంగా, విద్యలో వారిని పైకి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వమీద వుంది. మన గ్రామాలలో ఎంతోమంది హరిజనులు వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వారికి భూములు కావాలంటే వారికి బంజరుభూములు ఇవ్వాలి. ఈ బాధ్యత సాంఘిక సంక్షేమశాఖవారి మీద వుంది. వారికి విద్యా సౌకర్యాలు కలిగించాలి. వారికొరకు ఆశ్రమ పాఠశాలలు ఎన్ని కట్టించినా చాలుంటుంది. విద్యావంతులైనవారికి ఉద్యోగాలు కల్పించాలి. వారికి ఉద్యోగాలు దొరకనందువల్ల నిరుద్యోగం ఎక్కువవుతున్నది.

జిల్లాలవారీగా చూచుకుంటే చాలమంది విద్యార్థులు నిరుద్యోగులుగా ఉంటారు. ఇంకా ఈ ప్రభుత్వం మనకు 4 కోట్లపైన ఈ సంవత్సరం కేటాయించినది. అట్లనే ప్రతిసంవత్సరం కోట్లకొలదిడబ్బు కేటాయిస్తున్నది. కాని దానిని వియోగాలలో దుర్వినియోగం జరుగుతున్నదా సద్వినియోగం జరుగుతున్నదా అనే పరిశీలన ఎవరూ చేయడంలేదు. మనప్రభుత్వంకూడ చర్యతీసుకోవడం లేదు. వేరే మన మంత్రులు కూడ దానిపైన శ్రద్ధతీసుకోవడం లేదని తెలుస్తున్నది. ఒక ఉదాహరణ మా కరీం నగరుజిల్లాలో ఎన్నో లక్షలకొలదిడబ్బు దుర్వినియోగం కాబడుతున్నది. దానిపైన ఏలాంటి చర్యలేదు, ఇంకాపిరి అభివృద్ధి కొరకు మనంమొత్తం బడ్జెటులో 18% ఖర్చుపెట్టాలన్నారు. కాని ప్రభుత్వం దానిమీద ఎలాంటిచర్య తీసుకోవడంలేదు. దానిని పరిశీలిస్తే 18% ఖర్చుపెట్టుతున్నారో లేదో తెలుస్తుంది. మేము జిల్లాపరిషత్తులో చూస్తే ఆ పద్దులను ఏపద్దుల పైన ఖర్చుపెట్టాలని అదికూడ సూచించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఈ విధంగా కోట్లకొలదిడబ్బు ఖర్చు అవుతున్నది కాని అభివృద్ధి కార్యక్రమాలు ఈ విధముగా కాదు దీనికొరకు ఒకప్యాకేజ్ స్కీమును పెట్టుకొని ప్రతి జిల్లావారీగా దీనిని ప్యాకేజ్ క్రింద పెట్టుకొని అభివృద్ధి చేస్తేనే బాగుంటుంది. ఇంకా ఈ hostels ఉన్నాయి. హాస్టల్సులో ప్రతివిద్యార్థికి 15 రూపాయలు చొప్పున ఇంతకుముందు ఉండేది. ఇప్పుడు ప్రభుత్వఉద్యోగులవి, మన MLA లవి కూడ కొద్దిగా ఎలవెన్సులు పెంచుకున్నాము. కాని వారికి అయితే 15 రూపాయిలు ఉంచినామా. చాలవిచారకరమైన విషయం. వారికికూడ కొద్దోగొప్పో పెరిచితే బాగుంటుందని నానూచన. ఇంకాచెప్పాలని చాలఉన్నది. కాని టైములేనందువల్ల వివరాలలోకి పోను.

అధ్యక్షా, జిల్లాపరిషత్తులో సెలెక్ట్ కమిటీ ఉన్నది. ఈ హరిజనుల ఉద్యోగాల కొరకై చూచుటకు ఒక సెలెక్ట్ కమిటీ ఉన్నది. దానిలో హరిజనసభ్యుడు లేనందువల్ల వారికి ఎలాంటి representation జరుగుటలేదు. అధ్యక్షా, తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:—ఇంకా time ఉన్నది. తమరు చెప్పవచ్చు. చెప్పేది ఎక్కువఉన్నదని చెప్పారుకూడ.

ఇంకొకవిషయం, అధ్యక్షా, ఈ విధముగా డబ్బు ఖర్చుపెట్టడంవల్ల లాభములేదు. ఒక పంచవర్ష ప్రణాళిక వేసుకొని హరిజన విద్యార్థులను నిపుణులుగా మరివిద్యావంతులుగా చేయిస్తేనే హరిజనోద్ధరణ పూర్తిఅగలదని నానమ్మకము. ఏవిధముగా

వైతే క్రైస్తియనులు స్కూల్సు పెట్టి విద్యార్థులను విద్యావంతులుగా చేసి పూర్తిబాధ్యత వారిపైన తీసుకుంటూంటే ఆదేవిధముగా మనప్రభుత్వం కూడ తీసుకుంటే బాగుంటుంది.

అధ్యక్షా; తమరు ఈ అవకాశం ఇవ్వించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

*Mr. Deputy Speaker* :—Very good.

శ్రీమతి సుమిత్రా దేవి :—అధ్యక్షా, ఈనాడు సాంఘిక సంక్షేమ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ మీద్వారా కొన్ని సూచనలు మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. మొట్టమొదట ఈ సమస్య ఏమిటంటే పిల్లలకు– హరిజన విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్‌ల విషయం. చాలమంది పిల్లలు ఇప్పుడు ఈ దశలో మా హరిజనుల పిల్లలు చదువుకునే స్థితిలో ఉన్నారు. అన్నిస్కూల్సులో కూడ అందరము జీత బత్తాలు ఇవ్వాలి, విద్య కావాలి అని ఒక తీర్మానం మన ప్రభుత్వమువారు చేశారు. పై ప్రభుత్వం మనముకూడ పేపర్లలో పెద్దపెద్ద హెడ్డింగులలో వ్రాసుకుంటున్నాము. ఇంక స్కాలర్ షిప్ హరిజనులకు ఇవ్వాలని, ఒక సమస్యగా దానిని పెట్టుకున్నాము. పెట్టుకొని దానిని సెరవేర్చడంకూడ మన బాధ్యత. దానిని సక్రమంగా సెరవేర్చాలి. ఇంతకుముందలు మంత్రిగారికి మనవి చేశాను. ఒక స్కూలులో 10 మంది పిల్లలుంటే ఒక్కొక్క– స్కూలును దృష్టిలో పెట్టుకుంటే ఆ 10 మంది పిల్లలకు ఫారములు డిపార్ట్‌మెంటుకు పంపకుండా 3 సంవత్సరములుగా పిల్లలకు జీతభత్యాలు దొరకకుండా ఉన్నాయి అధ్యక్షా; వారినిపోయి ఏమిటయ్యా; మా హరిజన పిల్లలకు గవర్నమెంటు ఇస్తుంటే మీరు ఎందుకు పంపలేదు forms అంటే ఏమి చేయమంటావమ్మా, మాపనే మాకు సరిపోతుంది. Social Welfare Department వాళ్ళు ఒక clerkను పెట్టి చేసుకోమను, ఈ పనిని మేము ఏమి చేయాలి, ఈ బాధ్యత అంతా మా నెత్తిన ఎందుకు, education వారిది కాదు కదా అని జవాబు చెప్పడంకూడ జరుగుతున్నది. ఇలాంటివి జరిగితే ఒక మంచిగా చదువుకునే పిల్లవానికి డబ్బు ఎంత నష్టమో, ఆ డబ్బు వచ్చినట్లైతే పుస్తకాలకు; వానికి ఇంకా వేరే విషయాలకు పనికివస్తుంది. కాబట్టి తమద్వారా మినిస్టరుగారికి నేను జ్ఞాపకానికి తేవడం ఏమిటంటే ఇలాంటి లోపం ఈ హైస్కూల్సులోగాని, ఈ collegesలోకాని జరగకుండా ఎక్కడైనా జరిగినట్లైతే అక్కడ హెడ్మాస్టర్ బాధ్యుడని ఒక ఉత్తర్వును జారీచేసి ఒక G. O. జారీ చేయగలరని ఆశిస్తున్నాను.

అధ్యక్షా; రెండవది; హాస్టల్ విషయము. ఇంతవరకు కొందరు సోదరులుకూడ చెప్పారు. రు.15 అంటే రోజుకు 0-8-0 అధ్యక్షా; రు. 0-8-0 అణాలు మనం

ఒకసారి బయట్నుకు పోతే ఆయిపోతాయి అధ్యక్షా; ఒక కాలేజి విద్యార్థికి 0-8-0లతో భోజనం. ఆ గిన్నెతో కొలచి అన్నం పెడతారు. ఆ పప్పునీళ్ళు పైన పోస్తారు, మినిష్టరుగారుకూడ చూచి చాల విచారపడ్డారు. నిజంగా ఈ 15 రూపాయలతో ఏమి తింటారు ఈ పిల్లలు. ఈ విద్యార్థుల దళ ఏమిటని వారుకూడ మనస్సుకు చాల కష్టపెట్టుకున్నారు. అయినా నేను దానిని ఏర్పాటు చేసేపద్ధతి చేస్తాను నా చేతనైనంత మటుకు దానిని నేను ఎక్కువ చేసేటటువంటిపరిస్థితిలో నేను ఉన్నాను అన్నారు. వారిమనస్సుకూడ నొచ్చింది అధ్యక్షా;ఎవరికైనా నొయ్యాల్సినదే. ఒక B. Sc.విద్యార్థి ఒక B. A. విద్యార్థి ఉంటే వయస్సు పిల్లగాడు ఉంటాడు. 25 ఏళ్ళు, 24ఏళ్ళ వయస్సు. వాడు ఆ కడివెడు అన్నం తిని ఎట్లా ఉంటాడు అధ్యక్షా; బీదవాడికి ఇల్లు విడిచిపెట్టొచ్చి హాస్టలులో ఉండేటప్పుడు వాడికి ఇంటినుంచి డబ్బుకూడ తెచ్చుకొని తినడానికి ఉండదు. కాని మినిష్టర్‌గారు తలుచుకొన్న కార్యాన్ని తమ ఆధ్వర్యంలో తమరు చేసినట్లుగా ఇన్ని సంవత్సరాలుగా కాదు కదా. ఇప్పుడు మినిష్టరుగారు చేసినారని వారి ఆధ్వర్యంలో ఈ పనిని వారు సెరవేర్చేందుకు దీక్ష పూనుతారని ఆశిస్తున్నాను.

మూడవసంగతి భూములను కొనుట. హరిజనుల ఇండ్లకు భూములను కొనుట సమస్య. మనకు రెండవ పంచవర్ష ప్రణాళికలో చాల డబ్బు ఉండేది. అప్పుడు కావలసినటువంటి భూములు డిపార్టుమెంటు కొని హరిజనులకు, ఇండ్లకు, వ్యవసాయానికి తోళ్ళ కార్ఖానాలు కట్టుకొనడానికి చాల సహాయం చేసినారు. అది మేము మరవని మాట. కాని ఈనాడు ఎందుకో పై ప్రభుత్వంవారు హరిజనులమీద దయమాలినట్లున్నది. ఆ డబ్బు వాళ్ళు తక్కువ చేశారు. స్టేటుకు పరిస్థితి ఎంత ఉన్నదో అంతే కేటాయించడం జరుగుతున్నది. ఆ డబ్బు లేక పోయినందువల్ల మరి చాలడబ్బు తగ్గిపోయింది; కార్యక్రమాలు తగ్గిపోయినాయి. ఎడ్లు ఇప్పించడం, పనిముట్లు ఇప్పించడం మరి ఇండ్లు ఇప్పించడం, ఇండ్లు కట్టించడం జరిగేడిది. ఇండ్లు కట్టుకోడానికి 1957లో ఒక్కొక్కరికి 500 రూపాయలుకూడ ఇచ్చేవారు ఒక బావిత్రవ్వడానికి రాయి పడినదంటే 2000ల దాకాకూడ డిపార్టుమెంటు ఖర్చుపెట్టేది. కాని ఈనాటి పరిస్థితులులో డబ్బు తక్కువ కావడం ఏమిటి. రెండవది జిల్లా పరిషత్తులకు ఒప్పచెప్పడం అయినది. ఎవరికి అధికారం ఉంటే వాళ్ళు చేసుకుంటారు. ఈనాడు జిల్లాపరిషత్తులకు ఒప్పచెప్పినందున మినిష్టరుగారు శ్రద్ధ తీసుకొని ఒక కమిటీవేసి జిల్లా పరిషత్తులకు వచ్చినతరువాత, welfare కార్యక్రమాలలో ఎంత మార్పు వచ్చినదో, ఇంతకుముందు డిపార్టుమెంటు చేసేటప్పుడు ఎంత పని చేసినారో దానిని ఒక్కసారి పరిశీలిస్తే బాగుంటుందని వారితో నేను మరీ మరీ ప్రార్థన చేస్తున్నాను. ఆసలే

బావులు లేవు, డబ్బు మనకు చాల తక్కువ ఉన్నది ఈ ప్రభుత్వంలో. ఇప్పుడు ఈ మీద పంచవర్ష ప్రణాళికలో ఆ వచ్చిన డబ్బునుకూడ సక్రమంగా ఖర్చు పెట్టుకోకుండా దానిని లాప్స్ చేసేయడం దానిని ఆసలు వాడకపోవడం ఏమి, హరిజనులు అంటే బావులు లేవయ్యా మేము మురికి కాలవలలో నీరు త్రాగుతున్నాము, మాకు బావులు కావాలి. మేము పుళ్ళుగో బాధ పడుతున్నాము, కడుపులో నెప్పులతో బాధ పడుతున్నాము అంటేకూడ అక్కడ చూసేవాళ్ళు లేరు. అధ్యక్షా; సర్పంచ్‌లు ఏమి చేయమంటావమ్మా, కంట్రిబ్యూషన్ ఎక్కడనుంచి తేవాలి; అయ్యా మేము తోడుకుంటామయ్యా – తోడినబావులు ఒక్క సంవత్సరాలుగా పిల్లలు పడి చచ్చిపోతూ ఉంటేకూడ ఆ బావిని కట్టించే పరిస్థితిలో లేరు అధ్యక్షా; మేము ఎవరికి చెప్పాలి, ఎవరిదగ్గరకు పోవాలి, మినిస్టరుగారి దగ్గరకు పోతే నిజంమాట డిపార్ట్‌మెంటును అడగమంటారు. డైరెక్టరుగారు ఏమి చేయమంటావమ్మా జిల్లాపరిషత్తులో కదా అంటారు. ఒక్కొక్కరు మనకు గొళ్ళెం గొలుసులాగానే ఉన్నది అధ్యక్షా. మరి అది ఎక్కడ ఉన్నదో అయ్యా తాళం పెట్టాలని, మినిస్టరుగారు కాస్త గొళ్ళెం పెట్టి తాళం వేసేటట్లు చేస్తే బాగా ఉంటుంది అధ్యక్షా. హరిజన welfare కార్యక్రమాన్ని మనం ముందు పెట్టుకున్నప్పుడు సక్రమంగా నడిపించుకుంటే ఇంకా ఎందుకు ఆ కార్యక్రమం అని మాకు అనిపిస్తుంది. కాబట్టి వాళ్ళి హరిజన సంక్షేమం అనుకున్నప్పుడు అధ్యక్షా దానిని పూర్తిగా నెరవేర్చుకొనే టటువంటి కంకణం officers కాని, మినిష్టర్లు కాని, మేముకాని అంతరుకూడ M. L. A.లు కాని దానిని మరచిపోకుండా నెరవేర్చుకోవాలి అధ్యక్షా.

ఇంకొకటి ఉన్నది హరిజన welfare నెంబడి. Women Welfareకూడ ఒకటి ఉన్నది. సరే ఒప్పుకున్నాను నేను దానికి. ఉండవలసినదే. ఎందుకంటే ఈ పరిస్థితులలో, ఈ జమానాలో మొగడు చచ్చిపోయిన ఆడవాళ్ళకంటే మొగుడు విడిచిపెట్టిన ఆడవాళ్ళసంఖ్య చాల ఎక్కువ ఉన్నది అధ్యక్షా. ఆలాంటప్పుడు Women Welfare ఉండవలసినదే. మేము ఎప్పుడో మా చిన్నప్పుడు మొగుడు విడిచిపెట్టినాడు అంటే, 'ఆ ఎట్లా విడిచిపెట్టినాడు ఆ దుర్మార్గుడు ఆనే' వాళ్ళు. ఇప్పుడైతే easy అయిపోయింది, అధ్యక్షా, మొగుడు విడిచిపెట్టడం. ఈవేళ చేసుకోవడం, రేపు విడిచిపెట్టడము జరుగుతున్నది. ఆలాంటప్పుడు మన women welfare చాలా సహాయపడుతుంది. ఒక్కొక్క women welfare homeలో 50 మంది, వంద, రెండువందలమంది స్త్రీలకు ఒక్కడ ఏదో కట్టుపనో లేక ఇంకొక పనో నేర్పించి, వాళ్ళ కాళ్ళమీద వాళ్లు నిలబడి, వాళ్లి పిల్లలను పోషించుకొనేటటువంటి భాధ్యత

women welfare తరఫున మన గవర్నమెంటు కలిగిస్తున్నది. అది చాలా సంతోషకరమైన విషయము. ఇప్పుడు ఒక సోదరుడు, హరిజనవాడలో women welfare లేదన్నాడు. బహుశా వారు లోపలికిపోయి చూడకుండా వుండవచ్చు. ఇది వాడలలో పోయేటటువంటి స్కీము కాదు. ఎక్కడనో ఒక scheme పెట్టి, ఎక్కడనో ఒక Training Centre పెట్టి అక్కడ నిరక్షరాస్యులకు 2, 3 సంవత్సరాలు మాస్టర్లుపెట్టి విద్య, దానితోపాటు ఏదైనా వృత్తిపనులు నేర్పించి, ఒక కోర్సు పూర్తిచేయించిన తర్వాత ఆయనికి Department trainingలకు ఎక్కడైనా పంపించేటటువంటి స్కీము అది. కాబట్టి ఇది వాడ వాడలలోకి పోదు. అవసరమైతే మనము దానిని కనుక్కొని అక్కడికి ఆడవాళ్లను పంపించి, అప్పుడు మనము కూడా పోయి చూడాలి. అక్కడ ప్రత్యేకంగా హరిజన స్త్రీలకే కాదు. అన్ని జాతుల స్త్రీలు, బాధపడేటటువంటి, దిక్కులేనటువంటి స్త్రీలందరికీకూడా అక్కడ అవకాశం ఉన్నది. మన పట్టం చెరువులో ఒక Children Home నడిపిస్తున్నారు. ఆది తల్లిదండ్రులులేని పిల్లవాళ్ళకు, బీద పిల్లవాళ్ళకు, విద్య చెప్పించలేని స్థితిలో ఉన్నటువంటి వాళ్ళకు Home ఉన్నది. కాని, నేను వినడం ఏమిటంటే చాలా బాధ్యత గలవాళ్ళు చెప్పుతున్నారు. తల్లిదండ్రులు ఉన్నటువంటి వాళ్ళకు, ధనవంతుల పిల్లలకు అక్కడ అవకాశం ఉన్నది గాని, బీద పిల్లలకు అవకాశం లేదని వింటున్నాను. ఇది నేను వినటమేగాని, చూసినమాట కాదు. కనుక అదేమిటో కాస్తా డైరెక్టరుగారు అన్నుగారు, దానిని విచారించి, అక్కడ బీదపిల్లవాళ్ళకు అవకాశము లభించేటట్లుచూడాలని కోరుతున్నాను. రెండవది ఈ మధ్య అక్కడ చాలా అల్లరులు జరుగుతున్నాయి. మగపిల్లవాళ్లు ఆడపిల్లలను కొట్టారని, అదికూడ మంచము కిందవేసి ఒళ్ళు అంతా దద్దులు లేచేటట్లుకొట్టారని తెలిసింది. కలెక్టరుగారు, డైరెక్టరుగారు వచ్చి విచారించారని తెలిసింది, మరి ఆవిధంగా అక్కడ జరుగుతున్నప్పుడు, department ఏమి చేస్తున్నది, ఆ ఆఫీసరు ఏమి చేస్తున్నారు, అక్కడ వున్న వార్డెను ఏమి చేస్తున్నది? ఈ విధంగా జరగడానికి అవకాశం ఎట్లు ఏర్పడింది? అసలు మగపిల్లవాళ్ళు ఆడపిల్లల దగ్గరకు, వాళ్ళబోలికి ఎట్లా పోగలిగారు? అక్కడ వార్డెను లేరా? ఎట్లా జరిగింది ఇది? కనుక, అధ్యక్షా, ఈ విధంగా జరిగింది నిజమే అయితే, దీనిని తప్పకుండా వెంటనే పరిశీలించి తగు చర్య తీసుకోవాలి. ఈవిధంగా జరిగినప్పుడు, డిపార్టుమెంటు ఎందుకు ఊరికే ఉన్నది? ఇటువంటి విషయాలలో ఆ డిపార్టుమెంటు, ప్రభుత్వము బాధ్యత తీసుకొని గట్టిచర్యలు తీసుకొనవలసిన అవసరం ఉన్నది. ఇకనుండు అటువంటిది జరగకుండా గట్టి ఏర్పాటు చేయాలని మంత్రిగారితో మనవి చేస్తున్నాను. ఈ హరిజన సంక్షేమం గురించి అయి

దేశంనుంచి పాడించే పాడరా పాసుపళ్ళ దాసరి అన్నట్లు, దీన్నిగురించి ప్రతి సంవత్సరం పాడడమేగాని, ఇంతవరకు మార్పు ఏమీ రాలేదు. అందువల్ల Cabinetలో ఈ విషయాలు చర్చించి తమ ఆధ్వర్యంలో మార్పు తీసుకరావాలని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. పెద్దయ్య (జేవరకొండ):—అధ్యక్షా, ఈ డిమాండు దాదాపు 4 కోట్ల పైచిల్లరగా మంత్రిగారు ప్రవేశ పెట్టారు. కాని ఇంతటితో మేము సంతృప్తి పడడంలేదు. కొంతమంది తృప్తిపడవచ్చు ఎందుకంటే, ఇంత పెద్ద మొత్తము కేటాయించారు గతసంవత్సరం కంటె ఎక్కువగా ఉన్నదని. కాని ఈ బడ్జెటు జిల్లా level సమితి level లో పోయేటప్పటికి, ఆ గ్రామాలలో ఉండే పేద హరిజనులకు గాని, లంబాడి వాళ్లకుగాని, ఎరుకలు, ఏనాదివాళ్ళకు గాని, ఇలాంటి తక్కువ జాతుల వారికి గాని ఇది అందడంలేదు. నక్కకు, నాగలోకానికి ఎంతదూరమో, ఆ బీద వాళ్ళకుకూడా ఇది అంతదూరముగా ఉంటున్నది. ఎందుకంటే దీంట్లో పైరవీకార్లు ఎక్కువమంది ఉన్నారు ఇక్కడ బడ్జెటు sanction కాగానే, పైరవీకార్లు Social Welfare వాళ్లు పీరంతా దానిని కాజేస్తూ ఉంటారు. మా సమితిలో Industrial Extension Officer గారిని కలిసి ఈ సంవత్సరం ఈ Social Welfare Department నుంచి మా సమితికి ఎంతవచ్చింది, ఏమైన ఇస్తున్నారా అంటె, 65 రూపాయలు వచ్చింది. ఈ సంవత్సరం ఎవరికో ఒకరికి ఏదో ఒకపరిశ్రమ కొరకు ఇస్తామని అన్నారు. అంటె ఇక్కడసుమారు 5 కోట్లు sanction చేస్తే, ఆసమితి levelకు వచ్చేటప్పటికి ఏ 65 రూపాయలో వందరూపాయలో వారికి ముట్టుతుందన్న మాట ఈ లోపల దాన్ని ఎవరో కాజేస్తున్నారు. ఇది నామకహా మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. లెక్కలు మాత్రము, reports మాత్రం వస్తూఉంటాయి. బీదవాళ్ళకు ఇది అంతా ఇచ్చినట్లు ఈవిధంగా అయితే 5 కోట్లేకాదు, పదికోట్లవరకు పెంచినాకూడ, పది సంవత్సరాలకు కూడ ఆ పేదవారు కొంతవరకైన సమాజంలో కలిసిరావడానికి అవకాశములు కల్పించలేదని నేను మనవిచేస్తున్నాను. అసలు ఈ hostels లో పిల్లలకు నెలకు 15 రూపాయలు చొప్పున ఇస్తున్నారు మొన్న ఒకసారి 2 నెలల క్రితం, డైరెక్టరు గారితో ఈ 15 రూపాయలు చాలవు, కనీసం 20 రూపాయలకైన పెంచాలని మేము హరిజన సెంబర్లను అంతా సమావేశమై చెప్పాము పెంచడానికి బాగానే ప్రయత్నం చేస్తామని వారు అన్నారుగాని ఏమీజరగలేదు. 15 రూపాయలే ఇచ్చినప్పటికీ. కొన్ని కొన్ని private hostels లో పిల్లలకు తొమ్మిది నెలలవరకే ఇస్తున్నట్లు నాకు information వచ్చింది. మరి 10 నెలలవరకు ఇస్తారని మంత్రిగారు ఇక్కడ

చెప్పినారు. అక్కడేమో వాళ్ళు 9 నెలల వరకేనని చెప్పుచున్నారు. ఒకసారి hostels June లో start అయితే. April వరకు కూడా చేరకుండా ఉంటారు. ఆ విధంగా కొంత దుర్వినియోగం అవుతున్న దేమోనని అనుకొంటున్నాను అక్కడపిల్లలు చాలా బాధపడుతున్నారు. సరి అయినటువంటి వసతులు అక్కడలేదు. అక్కడ వాళ్ళకు తీసుకువచ్చే ధాన్యం బాగలేక ముగ్గినది ఉంటుంది. అది తింటేపిల్లలకు జబ్బులు వస్తూఉంటాయి. కొంతమందికి కళ్ళుపచ్చ అయి వివిధజబ్బులకు గురిఅవుతూ ఉంటారు. ఈ విధమైన పరిస్థితులు ఉంటున్నట్లు నేను 2, 3 hostels లో విన్నాను. ఆవిధంగా అక్కడ జరగకుండా చూడాలని నేను కోరుతున్నాను. ఈగ్రామాలలో ఉండే వేదజనులకు ఏలాంటి పని దొరకక • ఏదోనాలుగు రోజులు కూలినాలి చేసుకొని బాధ పడుతూ ఉండేటటువంటి time లో, ఆ గ్రామాలలో పెత్తనందార్లు పెట్టుబడిదార్లు వాళ్ళకు రకరకాలుగా ఇస్తూ ఉంటారు; వాళ్లు నెలకు తూముడు గింజలు చొప్పున ఇస్తే, కనీసం రోజుకు 1½ సేర్లు ధాన్యం పడుతుంది. ఇది ఒక జిల్లాకుగాని, ఒక తాలూకాకుగాని, కాదు. మొత్తము మన State లో ఉన్నట్లుగా నేను అనుకొంటున్నాను. నెలకు తూముడు వడ్లు ఇస్తే, రోజుకు 1½ శేర్లు పడుతుంది. దానితో వారు రెండుపూటల భోజనం చేయాలికదా అయితే three-fourth seer చొప్పున పడుతుంది. ఇంక ఉప్పు మిరపకాయ, పట్ట ఇవన్నీకొనాలి. ఈ విధంగా బాధపడే వాళ్ళు చాలామంది ఉన్నారు. ఒకవేళ రూపాయలైతే సంవత్సరానికి 120, 130 ఇస్తారు. గింజలైతె 2 సార్లు ఇస్తారు. వాళ్ళకు రాత్రిపగలు నిద్రకూడా లేకుండా చాలా బాధపడుతున్నారు. వారిని గురించి Social Welfare Department ఉన్నది, మాకు ఏవో పరిశ్రమలు ఉన్నది. ఏదోవిధంగా గవర్న్మెంటయొక్క అండలో ఉంటె మనము బాగుపడతాము. ఆనేటటువంటి తెలివి ఇంకా గ్రామాలలో అందరికీ రాలేదని నేను మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను, ఇంకా అక్కడకూడ చదువుకున్న వారు బయటికివెళ్లిన సందర్భంలో, Mulki certificate కొరకు ఎంత వ్యవహారము చేసినప్పటికినీ, ఎన్నివిధాలుగా ఖచ్చితంగా చెప్పినప్పటికి లంచము ఇవ్వనిది కాగితము బయటికి రావడంలేదు. ఒక రూపాయ తీసుకొని తాలూకాఫీసుకు పోతే అక్కడ ఉన్నటువంటి పేష్కార్లు రెండురూపాయలు పెట్టేవరకు కాగితము ముట్టుకోడు. ఇలాంటి లంచగొండితనం ఖచ్చితంగా అన్ని తహశీల్దార్లలో నడుస్తున్నది, తాసిల్దారు దృష్టికి తెస్తే, సరే నేనుపోయిచూస్తాను అంటాడు. ఆ సందర్భం కాస్తా పోయిన తరువాత మరల యధాప్రకారంగా ఆ పైసలు ఇచ్చేంతవరకు కాగితము బయటికి రాదు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—Mulki certificate ఎవరికో ఆ పేరు చెప్పండి. నేను చూస్తాను.

శ్రీ వై. వేదయ్య :—ఒక పిల్లవాని పేరు చెప్పడంకాదు. మొత్తము ఒకతాలూకా హాల్‌లో 10 మంది పిల్లల పేర్లు వ్రాసి ఇవ్వమంటే వ్రాసి ఇస్తాను. పేర్లు చెప్పినంతమాత్రాన ప్రయోజనంలేదు. పేప్రస్కార్సుకు లంచాలు ఇచ్చి ముల్కి-సర్టిఫికేట్సు సంపాదించిన 10 మంది పిల్లల విషయం తీసుకువచ్చి తమముందు ఇవ్వగలను.

ఇళ్ళ స్థలాలగురించి ప్రతిసంవత్సరం బడ్జెట్టులో డబ్బు కేటాయిస్తున్నారు. జిల్లాలెవెల్‌లో మొత్తం మూడునాలుగు గ్రామాలకంటె తక్కువ కాకుండా ఉన్నవి, తాసిల్దారు రిపోర్టు మంచిగాలేదని, R.D.O. రిపోర్టు మంచిగాలేదని, ఆభూమి ఆయన వప్పుకొనకపోవడం. ఈరకంగా రకరకాలుగా చిక్కులు వస్తున్నవి. పరిష్కారం కావడంలేదు. కలెక్టరు సాబ్ దృష్టికి అనేకసార్లు తెచ్చాను, తాసిల్దార్ సాబ్ దృష్టికి అనేకసార్లు తెచ్చారు. ఏమీకావడంలేదు. జిల్లాపరిషత్తునుంచి తీసేసి సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు సర్వాధికారం ఇస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందేమో ఆలోచించమని తమదృష్టికి తెస్తున్నాను.

సమిష్టి వ్యవసాయాలు చేసుకొంటున్నారు. ప్రతాపనగర్‌లో 300 ఎకరాలు మానూరాలో సర్వే చేశారు. లంబాడి, బిచ్చగాండ్లు, హరిజనులు,—ఇలాంటి వారందరూ ఆది దున్నుకున్నారు. సమిష్టి వ్యవసాయం పెట్టుతామని ఆఫీసర్సు వస్తే జంగ్లాత్ వారు అది మానూరాలో ఉన్నదని సమిష్టి వ్యవసాయానికి ఆక్షేపణ తెలుపుతున్నారు. 200, 150, ఎకరాలకంటె తక్కువఉంటే సమిష్టి వ్యవసాయం పెట్టడానికి వీలు లేదని అన్నారు. కాని అక్కడ 300 ఎకరాలు సమిష్టి వ్యవసాయం చేసుకోవటం మానూరా ఏరియాలో ఉన్నదని, దున్ననీయం అని నోటీసు ఇవ్వడం జరిగింది. మానూరాలో దున్నుటకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వాటిని తొలగించాలని కోరుతున్నాను. నిజాంసగర్‌లో, నైజాంకాలములో, 200 ఎకరాల భూమి బీదవారు హరిజనులు అందరికీ కాలవలు బావులు త్రవ్వించి, ఇచ్చారు. అక్కడ ఒకటిచరును కూడ ఏర్పాటుచేశారు. కాని బడి బిల్డింగ్ లేదు చెట్టుక్రింద కూర్చొని చదువు నేర్పాలి. ఆ పంతులు జీతం సమితికి సంబంధంలేదు, సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటునుంచి తీసుకోవాలి. అక్కడకు ఫర్నిచరు కుర్చీలు బల్లలు పంపితే బిల్డింగ్ లేదు. తీసుకుపోయి చెట్టుక్రింద వేసుకొన్నారు. ఇంకా అక్కడ లంబాడీ తండాలు

ఉన్నవి. అక్కడ న్యూక్లియస్‌లో టీచర్సుకు ఇబ్బందిఉన్నది. ఆవి సమితికి సంబంధం లేదు. అవసరం ఉంటే జిల్లాపరిషత్తుకు పోవాలి సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు క్రింద ఉన్న ఆస్కూల్సు సక్రమంగా నడిచేట్లు చూడాలి. ఆది సమితి B D.O. వారు చూడాలని కోరుతున్నాను.

చర్మకారులకు సహకార సంఘాలు 22స్థలాలలో పెట్టారు, డబ్బుకూడా ఇస్తున్నారు. కాని ఈమధ్య కొంచెం తక్కువ అయినట్లు కనబడుతోంది. ఒకదానికొకటి సంబంధంలేకుండా ఉన్నవి. ఇవికూడ చేనేత సహకార సంఘాలవలె బ్రాంచిలు పెట్టి ఒకదానికొకటి సంబంధం ఉండేట్లు అకౌంట్సు అవి ఉండేట్లు, చేయాలి. చేనేత సహకార సంఘాలవలె ఇవికూడా అభివృద్ధికి వచ్చేట్లు చేయాలని మనవి చేస్తున్నాను

అనేకరకాల కుటీరపరిశ్రమలు రకరకాల పరిశ్రమలు పెట్టినా దేనితో సంబంధం లేకుండా పోతోంది. ఇన్ని పరిశ్రమలు పెట్టి చేనేతకంటె, వారుదున్నుకునే పోరంబోకులు, బంజర్లను, హల్కాగా పట్టాలుయిస్తే వారువేరే ఆశపడకుండా ఆభూమిని ధున్నుకొని జీవిస్తారు. వేదలు, లంబాడీలు, హరిజనులు, ఎరుకలు యానాదులు, మనూరాగాని ఏదైనాగాని పట్టాలు యివ్వాలని, వెంటనే తమ మనస్సుకు తెచ్చుకొని ఒకసారి అక్కడ కలెక్టర్సుకు వెంటనే పంపాలని తక్షదృష్టికి తెస్తున్నాను. ఈ పోరంబోకులు, బంచరాయీలు, దున్నేవాకి చవిటభూములు ఉంటాయి. ఎకరాలో ఏదుం, పందుం కంటె ఎక్కువ పండదు. అటువంటి భూములకు కూడా అదనపుశిస్తు కట్టాలంటే రు. 17/-లు కట్టడానికి రు. 20/-లు కట్టవలసి వస్తోంది. ఆది వారికి చాల బాధగా ఉన్నది. అటువంటి భూములకు ఈ అదనపుశిస్తు వర్తింపకుండా మినహాయింపు చేయాలి. లేకపోతే అదనపుశిస్తు కట్టుకోలేకుండ ఉన్నారు. దాని కొరకు ఆ పేదవారి దున్నపోతులను బండ్లను, జప్తుచేస్తున్నారు; బెదిరిస్తున్నారు, ఆదిగుర్తు ఉంచుకొని అదనపుశిస్తు వారికి లేకుండా చేయాలని మంత్రిగారి దృష్టికి తెస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆధ్యక్షా, ఈ డిమాండు సందర్భంలో మొట్టమొదట ఒక విషయం మనవిచేయాలి. Anthropology లో చాల గొప్పవాడుగా ప్రపంచఖ్యాతి వహించి భారతదేశంలో వెనుకపడిన ఆటవికజాతులకు ఒక ఫిలాసఫీ create చేసి, వారితో identify అయ్యి గోండ్సులలో ఒక ఆడమనిషిని వివాహం చేసుకొని, భారతదేశంలో జాతీయసౌధ్యమంలో మమైక్య మైనటు వంటి డా॥ లివ్విన్ గారు చనిపోయినందుకు నావిచారాన్ని తెలుపవలసి యున్నది. ఆలోటు

మరొకరు తీయస్తారనే విశ్వాసం నాకులేదు. ఎన్నో గొప్పపుస్తకాలు వ్రాశారు. వారి యడల కృతజ్ఞత తెలపాలంటే వారి రచనలు ప్రభుత్వం బాధ్యత వహించి ప్రకటించాలని మనవి చేస్తున్నాను.

ఏజన్సీ ఏరియాస్‌లో హరిశోట, శ్రీహరికోట, నల్లమలై, తూర్పు గోదావరి జిల్లాలోనున్న పత్తిపాడు ఏరియాలో ఉన్న కొన్నిగ్రామాలు వాటన్నింటిని చేర్చకపోతే వారికి రావలసిన constitutional benefits ఎక్కువరావు. వాటి విషయంలో ప్రభుత్వం తప్పకుండ శ్రద్ధవహించాలి. హరిజన వెల్‌ఫేర్ మినిస్టర్ patronising attitude లో చూచినంతకాలం దానివల్ల ఏమీ ప్రయోజనంఉండదు. ఏదో ఆవును చంపి చెప్పులు దానము ఇచ్చాముకదా అనే పద్ధతిలో చేస్తూ వారిని మానవులుగా చేయకుండ ఉండే ధోరణి దురదృష్టకరమైనటు వంటిది. ఇప్పుడు ఈ డిమాండులో కేటాయించిన 5 కోట్లు చాలదని చెబుతున్నారు. కాని ఆ 5 కోట్లలో రెండు కోట్లయినా అది చేరవలసిన వారికి చేరుతున్నదా అని అడుగుతున్నాను. వారిగృహాల విషయమూ చూస్తే మొదటనుంచి చెబుతున్నాము. "ఆస్థి పెట్టాపెట్టదు, ఆడుక్కుతిన నివ్వదు." అని గవర్నమెంటు ఆ భూములు ఇవ్వలేకపోతే హరిజనులే స్థలాలు చూపిస్తాము, డబ్బుడిపాజిట్ చేస్తాము. ఇవ్వండి — అంటే అది పాలసీ కాదంటారు — వారు పందులుకన్న జుగుప్సాకరస్థితిలో నివసిస్తున్నారు. స్వరాజ్యంవచ్చి 16 సంవత్సరాలైనది. పారియందు ఉదారంగా వ్యవహరిస్తున్నామని గాంధీగారి పేరు చెప్పుకొని బ్రతకటానికి హక్కు ఉన్నదా ? అస్పృశ్యతా నివారణ చేశాము అంటున్నాము. నివారణ చేశామని, లేక ఇంకాపెంచి నూరాగ్రహంతో ఇంకా తొక్కి పారేస్తున్నామా అని అడుగుతున్నాను. బజారులోకి రావడానికివీలులేదు. తన్నుతుంటే చెప్పకునే పరిస్థితులుతేవు. చెప్పకుంటే వారిగతి ఏమవుతుందోనను కొంటున్నారు. ఇదివరకు మనకు తెలుసు కనుకుర్తిలో హరిజనులు ఇద్దరు M.B.B.S. చ్యాసయి పెండ్లిచేసుకుంటామని బజారుకు వెళ్ళితే ఊరిలో ఎవరిని పర్మిషన్ అడగాలో తెలియక అందరినీ అడిగారు. ఎమీ అభ్యంతరం లేదు. చేసుకోమన్నారు. ఎవరికి అభ్యంతరం లేదుమీ, చేసుకుంటే, ఊరిలోనైశాంగంవచ్చి ఊళ్ళగింపు ముక్కలు ముక్కలుచేసి కర్రలుపెట్టి కొట్టితే దగ్గరగాఉన్న పోలీసుస్టేషనకు వెళ్ళి చెప్పకుంటే ఇంతా దెబ్బలు తిన్నతరువాత పోలీసులువచ్చి arrest చేసి, కేసుజరిగింది. M.B.B.S. చదువుకొని ఆత్మగౌరవం కలిగినవారే వివాహం చేసుకొంటామంటే ఆ ఊరిలో పెళ్ళి చేసుకునే యోగ్యత లేకపోతే మనకు సివిల్ లిబర్టీస్‌ను పాటిస్తున్నామా దీనికిఎవరు భాష్యాలు ఆపేది చూడాలి. సంస్కరణలు చేశామని చెబుతున్నాము. జయప్రకాశ్ నారాయణ అధ్యక్షతక్రింద వేసిన కమిటీ చెప్పారు.

The state shall promote with special care educational and economic interests of the weaker sections of the people and in particular of the Scheduled Castes and Scheduled Tribes and shall protect them from social injustice and all froms of exploitation.

దీనిని బట్టి వీరికి చేరింది ఏమీ లేదని తేలుతుంది. బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి భాగు చేస్తామంటే ఆదికులతత్వం అంటారు. వైవారు కులం వాముకొని వ్యవహారం చేస్తుంటే అది కులతత్వం కాదంటారు. ఆది కులతత్వానికి అతీతమైన సిద్ధాంతం అంటారు. మనది సెక్యులర్ స్టేట్ కాబట్టి సనకబడిన కులాలను ఉద్ధరించే కులతత్వం పనికిరాదంటున్నారు. ఇచ్చినకొద్ది ఎమౌంట్ అందరికీ పంచమంటే ఎట్లావస్తుంది? డబ్బు ఎక్కడనుండి తెస్తామంటున్నారు. ప్రభుత్వం పెట్టే ఐదు కోట్ల రూపాయలు కూడా వారికి పెడుతున్నదా అంటే లేదు. ఎద్దులకొరకు, దున్నలకొరకు ఇస్తున్నారంటే—నోరు ఉన్నవారు వారి పాలేరు పేరుమీద అవి తీసుకొంటున్నారు. హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇవ్వమంటే ఇవ్వలేకుండా ఉన్నారు. చదువుకొన్నవారికి ఉద్యోగాలు ఇవ్వలేకుండా ఉన్నారు.

ఈ ఊళ్ళో ఆర్యగురుకుల్ అని స్కూలుంది. దానికి డి.ఇ.ఓ గారు ఆస్సాన్స రర్ యొక్క భర్త. ఆయనగారు సర్టిఫికెట్ ఇచ్చి వీరంతా షెడ్యూల్డ్ కమ్యూనిటీస్ అంటే, మనవాళ్లు వారికి డబ్బు ఇస్తున్నారు. దీనిని ఇంతవరకు నిచారణ చేయమంటే చేశారా?

కాలేజీలలో ఉన్న సీట్స్ హరిజనుల పేరుతో పెద్ద కులాలవారు తీసుకొంటున్నారు అని నేనుజాబితా ఇస్తే అది యూనివర్సిటీ విషయమని అంటున్నారు.

ఏజన్సీ ఏరియాలలో కార్పొరేషన్లు అని పెడుతున్నారు. అవి అక్కడి ప్రజలకు ఒక పెడదక్రింద తయారైనవి. ఓవర్ హెడ్ చార్జెస్ క్రింద 27 పర్సెంట్ వేస్తున్నాము. వారు అమ్ముకొనే ధరకన్నా తక్కువకు కొంటున్నాము. ఎక్కువ ధరకు అమ్ముతున్నాము. వారు ఇంకొకరికి అమ్ముకొంటామంటే, అమ్ముకోనివ్వకుండా చేస్తున్నాము. వారిని మనం పోషించలేకపోతే, కనీసం వారంతట వారినైనా బ్రతకనివ్వండి. ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎంతో డబ్బుదండుగ అవుతున్నది. అది పబ్లిక్ డబ్బు అయితే ఫరవాలేదు. అది ఏజన్సీ ప్రజలడబ్బు. ఆటవికజాతి బ్రతకటానికి వీలులేకుండా నిబంధనలు చేస్తున్నారు. ఇక వాళ్లెట్లా బ్రతుకుతారు? తూర్పు గోదావరి జిల్లాకోర్టు తీర్పిచ్చింది. మీరు బియ్యాన్ని చేయటానికి వీలులేదు అని. ఆ కార్పొరేషన్ ఎఫిషియంట్‌గా నడపలేనప్పుడు విడిచిపెట్టండి.

ఎరుకల వీనాదులకు బిల్డింగ్స్ ఇస్తామన్నారు. మళ్ళీ తగ్గించామన్నారు. ఆది పంచాయితి సమితికి చేండ్‌ోవర్ చేశామంటున్నారు. పంచాయితీసమితులు జిల్లా పరిషత్‌లో యీ ప్రజాస్వామ్యంలో ఉండవలసిన భాగమని నేను అంగీకరిస్తాము. కాని వీరికి యీ సమితుల ద్వారా డబ్బు ఇవ్వాలంటే, ఆ సమితి తీర్మానం చేయాలి. జిల్లా పరిషత్ తీర్మానం చేయాలి, ఆడబ్బు ఇవ్వాలి. ఇవాళ పరిషత్‌లు ఎవరిచేతిలో ఉన్నవి? దేశంలో కేప్‌ిటాలిస్ట్‌వేసే నూతనజాతి తయారైనది. అది అధికార వర్గానికి చెందినది. వారికితప్ప, ఇంకెవరికి లాభంలేకుండా ఉన్నది.

స్త్రీల సంక్షేమశాఖ ఉన్నది. స్త్రీల సంక్షేమశాఖలలో మాతృ హృదయంతో నడవవలసినటువంటి మనుష్యులు ఉంటే అది బ్రతకటానికి వీలులేదు. ఎక్కో చార్జెస్ వారిపైన ఉన్నవి. అవి విచారించారా? ఆడవారిని తీసుకొని అభివృద్ధి చేయటానికి బదులు వారు ఆడిపార్ట్‌మెంట్‌కు రావటానికి భయం పుట్టేటట్లు చేస్తున్నారు; హరిజనులకొరకు ఖర్చుపెడుతున్న డబ్బు హరిజనులకే పోతున్నదా అని సుమిత్రాదేవిగారు అడిగారు. జయప్రకాష్ నారాయణ్ కమిటీవారు హరిజనపల్లెలకు మహిళామండలులు యువజన సంఘాలు పోవటానికి వీలులేదు; ఉన్నడబ్బు అంతా వైవారు తీసుకొంటున్నారు; క్రిందివారికి చెందకుండా పోతున్నది అని చెప్పారు. ఎవరైతే వీక్ సెక్షన్ ఉన్నవో, ఎవరైతే వీక్‌వర్డ్ సెక్షన్స్ ఉన్నవో, వారికి సమాజంలో మనం తీసుకు వచ్చిన దాండ్లో మార్పులేదు.

హరిజనులు సాగుచేసుకొంటున్న భూములు హరిజనులకు ఇవ్వండని చెబుతున్నాను. బంజరుభూముల సమస్యగా నేను యీ విషయం చెప్పటంలేదు. సత్తెనపల్లి తాలూకా నెమరపూడిలో 50ఎకరాలు మూడు సంవత్సరాలనుండి చేసుకొంటుంటే వారిని వెళ్ళగొట్టారు. బోడనం అనే ఊళ్ళో ఫారెస్ట్ ఏరియాలో వెయ్యి ఎకరాలు తీసుకొని 500 కుటుంబాలు చేసుకొంటూంటే వారిని వెళ్ళగొట్టారు. వారు కో-ఆపరేటివ్స్ ద్వారా చేసుకొంటామంటే, రోజూ విచారిస్తున్నామంటారు. మీకు సంబంధించిన మనుష్యులకే ఇవ్వాలా? "మాకు సంబంధించిన వాళ్ళకే ఇవ్వాలని" పెంచలయ్యగారు చెప్పినపుడు నాకు బాధకలిగింది. నేను ఒకసారి వీనాదుల బజారుకెళ్ళినపుడు వర్షంరాగా ఒకరి ఇంటిలోకి వెళ్ళాను. ఆ వర్షంలో ఆ ఇంటిలోవున్న వెచ్చటి స్థలం ఏమిటంటే-పాయ్యి. పాయ్యిలో నా తలకాయి పెట్టుకొని, పాయ్యి చుట్టూ నాశరీరం ఉంచి ఆనాడు పడుకోవలసివచ్చింది. ఈవిధమైన స్థితిలో వాళ్ళ ఇండ్లు ఉంటే వారెట్లా బ్రతుకుతున్నారో ఆలోచించండి. ఆ జనమంతా భారతీయులా? మనం అనుభవిస్తున్న అభివృద్ధిలో వారు భాగ స్వాములుగా ఉన్నారా? కొండ జాతులవాను ఎక్కడో ఒకపూల పడిఉన్నారు. మాయప్పన్ కమిటీ సూచనలు

అమలుజరపలేరు. సుమిత్రాదేవిగారు మాట్లాడుతూ హరిజనులకు ఇస్తున్నడబ్బు సరిగా వారికే పోతున్నదో లేదో విచారించమన్నారు. అది విచారిస్తే మొత్తం విషయాలు బయటపడతాయి. బడ్జెట్‌లో చూసినపుడు, హరిజనులకోసం సంక్షేమశాఖ ఉన్నదని చూపించటానికి మాత్రం పనికివస్తున్నది. ఈ పేట్రనైజింగ్ యాటిట్యూడ్ దాటి, సద్యఃఫలితాలు కలిగేటట్లు చూడవలసిఉంది. ప్రకాశంగారి టైమ్‌లో కోటి రు.ల స్కీము వేశారు. మేము ఇప్పుడు 5 కోట్లు ఖర్చుపెడుతున్నామని ప్రభుత్వం అనవచ్చును. మూడు నాలుగు సంవత్సరములలో మొత్తం రాష్ట్రంలోని వెనకబడిన జాతులవారికి ఎంతభూమి కావలసిఉంటుందో లెక్కవేసి, ఆభూమి ప్రభుత్వం ఎక్వయిర్ చేసి వారికి ఇవ్వాలి. లాండ్ ఎక్విజిషన్ యాక్ట్రక్రింద భూమి తీసుకొని దానికి ధర కడితే ఎకరానికి 200 రు. 300 రు. ధర పడుతూంది, గజాల లెక్కన కొనాలంటే కొనలేకుండా ఉన్నారు. నా ఇంటిలో నేను చస్తాననే ఆత్మవిశ్వాసం వారికి కలిగేటట్లు వారికి ఇళ్ళస్థలాలు చూపించి, ఇళ్ళసౌకర్యం కలుగజేయండి. ఊరికే ఉన్నభూములన్నీ పెద్దరైతుల చేతుల్లో ఉంటాయి. పెద్ద రైతులు అధికారంలో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం తన అధికారం ఉపయోగించి లాండ్ ఎక్విజిషన్ యాక్ట్రక్రింద లాండ్ ఎక్వయిర్ చేసి వారికి ఇప్పించాలని కోరుతున్నాను. ఈ హరిజన సంక్షేమంలో, యీమహిళా సంక్షేమంలో జరుగుతున్నటువంటి అవకతవకలు విచారణ చేస్తున్నామని చెప్పారు. కనుక దానిని గురించి నేను మాట్లాడ దలచుకోలేదు. అస్పృశ్యతా నివారణ చట్టం సక్రమంగా అమలు జరగటంలేదు. ఇండ్లు కట్టటానికి డబ్బు తగ్గిస్తున్నా మంటున్నారు. ఎందుకు తగ్గించవలసివస్తున్నది. అది అసలువారికి వెళ్ళటం లేదనే అనుమానంతో యీ విధంగా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఎవరైతే ఇండ్లు కట్టుకొంటా మంటున్నారో వారికి డబ్బు ఇప్పించండి, ఇండ్లు కట్టుకొన్నతర్వాత కొందరు పెద్దలు కాజేస్తున్నారు. హరిజనుల తరపున వచ్చిన ఇండ్లను పది సంవత్సరములవరకు ఖాళీ చేయకూడదు అని ఒక నిబంధన పెట్టకపోతే వారిమీద పెర్సిషర్ తీసుకువచ్చి గవర్నమెంట్ ఇచ్చిన డబ్బు కాజేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం యీ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ టి. బాలకృష్ణయ్య:—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్ నేను బలపరుస్తూ కొన్ని ముఖ్యవిషయాలు మీద్వారా ప్రభుత్వ దృష్టికి తేవాలను కొంటున్నాను. మన రాజ్యాంగచట్టం వ్రాసినపుడు డైరక్టివ్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ స్టేట్ పాలసీ అని ఒక చాప్టర్ వ్రాశారు. దేశాన్ని ఏవిధంగా అభివృద్ధిలోకి తీసుకురావాలనే విషయాలు అనేకం అందులో ఉన్నవి. స్టేట్ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్ చేసినటువంటి శాసనాలలో వాటిని చాలమటుకు పాటిస్తూ వచ్చారు.

*(The Speaker in the Chair.)*

డైరక్టివ్ ప్రిన్సిపుల్స్ ఇఫ్ స్టేట్ పాలసీలో ఆర్టికల్ 46 లో

The State shall promote with special care the educational and economic interests of the weaker sections of the people and in particular of the Scheduled Castes and the Scheduled Tribes, and shall protect them from social injustice and all froms of exploitation.

అని చెప్పబడిఉంది. విద్యావ్యాప్తికిగాను కొద్ది పైకం ఇచ్చినమాట నిజమే. హరిజనులు స్వతంత్రంగా జీవించటానికి, వారిని ఆర్థికంగా బాగుచేయటానికి చేసినటువంటి చట్టాలు కొన్ని ఉన్నవి; లేకపోలేదు. అయితే అవి ఎంతవరకు సక్రమంగా అమలు జరుపుకున్నాయి అన్నది ముఖ్యమైన విషయము. మనరాష్ట్రంలో లాండ్ సీలింగ్ యాక్టు తీసుకు రావటం ప్రారంభమైనది. దీనివల్ల నిజంగా దున్ని సాగుచేసి పైరు చేసేటటువంటి కూలీలు హరిజనులు వ్యవసాయదారులు ఎంతవరకు బాగుబడ్డాడు. అనే విషయం చూస్తే యిది అనుకొన్నంత అభివృద్ధిని సాధించలేదని చెప్పకతప్పదు. ఆర్థికంగా ఎప్పుడైతే హరిజనులు, గిరిజనులు అభివృద్ధి చెందుతారో, అప్పుడే వారు ప్రభుత్వంపైన ఆధారపడకుండా జీవించడానికి వీలు ఉంటుంది. ఎన్ని సంక్షేమాలై నా ప్రభుత్వంపై ఆధారపడి ప్రభుత్వంవారు యిచ్చే సహాయంతో బ్రతకడం ఉండకూడదని నా ఉద్దేశ్యం. వారుకూడ స్వతంత్రంగా జీవించడానికి ఒక incentive ను కలుగజేయడం ప్రభుత్వం యొక్క భాధ్యత. అలాంటి incentive ను కలుగ జేయడానికి ఏమి చేయాలి అంటే – వాళ్ళు మొట్టమొదట ఆర్థికంగా అభివృద్ధి చెందాలి బంజరుభూములు assignment ban కాకమునుపు హరిజనులు సాగుచేస్తున్న భూములన్నీ వారికి పట్టాలు యిప్పించాలని కూలి వ్యవసాయం వారానికి పైన చేసేటటు వంటి హరిజనులకు ఎద్దులు agricultural implements మొదలైనవన్నీ యిచ్చి వారియొక్క ఆర్థికపరిస్థితి బాగు చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అలాంటివే యితరచోట్లకూడ చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో కూడ చేస్తున్నారు. అనేకమంది సభ్యులు మాట్లాడుతూ హరిజనులకు యిండ్లస్థలాలు యిస్తున్నారు. కొన్నిచోట్ల హరిజనవాడలు అంతా private lands లో ఉన్నాయి అన్నారు. నేను యిటీవల నే చిత్తూరు జిల్లాలో కొన్ని గ్రామాలు చూచాను. ఎక్కడకు పోయినా మాగ్రామంలో ఉండే హరిజన వాడ ఒక private land లో ఉన్నది. పనిపాటలకు వెళ్ళకుండా పోతే వాళ్ళ మడకలం ఉచితంగా దున్నకపోతే. పనులు చేయకుండాపోతే మమ్మల్ని మా యొక్కయింటినుంచి ఖాళీ చేయకుంటున్నారు. నేను ప్రభుత్వానికి అనేక పర్యాయములు అర్జీపెట్టుకున్నాగాని యిళ్ళస్థలాలను acquire చేసి

యివ్వడం లేదని అంటున్నారు. ప్రభుత్వం పీటన్నిటిని పరిశీలించి ఒక సమగ్రమైన స్కీమ్, సమగ్రమైన plan వేసి దానిని effective గా implement చేసి వారిని అన్ని నిధాల అభివృద్ధికి తీసుకువచ్చినప్పుడు బాగుపడుతుందని అనుకుంటున్నాను. దేశంలో ఉన్న జనాభాలో 10 కోట్లమంది హరిజనులు ఉన్నారు. మన రాష్ట్రంలో 3,50,00,000 మందిలో హరిజనులు 50 లక్షలమంది ఉన్నారు. గిరిజనులు 5, 6 లక్షలమంది ఉన్నారు. జనాభాలో 6వ వంతు ఆర్థికంగాను, విద్యావిషయంగాను, సాంఘికంగాను, రాజకీయంగాను, వారు వెనకబడిఉంటే మనం చేయవలసిన పని అంతా వీరికే ఎక్కువగా చేయవలసి ఉన్నదని నా ఉద్దేశ్యం. అందుచేత వీరికి ఒక ప్రత్యేకమైన plan ఉండాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇటీవల నెహ్రూగారు ఒక సమావేశంలో మాట్లాడుతూ it is shame to hear that inspite of our 16 years of rule the lot of Harijans has not been improved. అన్నారు. ఎవరు దీనికి బాధ్యులు ప్రభుత్వమా? ప్రభుత్వ బాధ్యత వహించేటటువంటివాళ్ళా? ఎవరివల్ల ఈలోటు అనేది మనం విచారించాలని నేను మనవిచేస్తున్నాను. రాజ్యాంగచట్టం ప్రకారం గ్రామపంచాయితీ వీర్పడాలి సమితులు ఏర్పడాలి. అధికార వికేంద్రీకరణ కావాలి. అందరికి అధికారాలు కావాలని మాత్రం అన్నాము. దానికి కావలసినచట్టాలన్నీ మనం తయారు చేశాము. సమితులు జిల్లా పరిషత్‌లు ఏర్పడినాయి.పంచాయితీలకు సమితులకు జిల్లా పరిషత్‌లకు అధికారాన్ని అప్పజెప్పాలనే ఉద్దేశ్యంతో Social Welfare వారికి అప్పజెప్పారు. చాలమంచిది. అక్కడ హరిజనులు, శాసనసభ్యులుగా ఉండేవారు. యితరులుకూడ ఉంటున్నారు. కాబట్టి వారికి కావలసిన సౌకర్యాలు వారే చేసుకోవచ్చునే ఉద్దేశ్యంతో చేశారు. కాని ఈ సమితులు ఎంతవరకు దీనిని సక్రమంగా అమలు పరుస్తున్నవనేది తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను.

What is the allotment and expenditure under different schemes in various Samithies in Chittoor District for the year 1961–62 and 1962–63 and what is the actual amount spent in Chittoor District out of the above for the benefit of Scheduled Castes and Tribes ?

అని నేను ఒక ప్రశ్న వేశాను. దానికి సమాధానం యిచ్చారు. సమితిలో అనేక మైన schemes ఉన్నాయి. అది అందరికీ తెలిసిన విషయమే.

Statement showing the allotment and expenditure under restoration of abundant sources అన్నిసమితులలో nil

except Puttur. 2,400 రూపాయలు ఖర్చు పెట్టారు. Statement showing expenditure particulars block-wise under R. A S. for 1962-63. Except Puttoor Samithi, no Samithi has spent a pie. Again, statement showing the allotment and expenditure under normal maintenance and repairs. No Samithi has spent a pie for both Scheduled Castes and Scheduled Tribes. Again statement showing the expenditure particulars block-wise under M.R. for 1962-63: No pie has been spent by any Samithi.

దీనిలో బాపులపాడు, వాళ్ళకు తప్పనిసరిగా యివ్వవలసి ఉన్నది. కాబట్టి రెండువేల రూపాయలు, 1000 రూపాయలు, 1500 రూపాయలు, కొన్ని సమితులలో మాత్రమే చేశారు. కాకినాడ నగరం, నగరి, చిత్తూరు మొదలైన కొన్ని సమితులలో వాళ్ళు చేయలేదు. Statement showing the allotment and expenditure for new well subsidy scheme for 1961-62. Subsidy యిచ్చిన amount ఎంత ? రు. 11,53,500 లకుగాను రు. 93,750 లు మాత్రమే ఖర్చు పెట్టారు. Statement showing the allotment and expenditure for new well susidy scheme for 1962-63. They spent about 9% Statement showing the expenditure particulars block-wise : Local development works దీనిక్రింద 3% మాత్రమే ఖర్చుపెట్టారు. Only 3% మాత్రమే. Under L.D. works. ఈ item క్రింద ఎన్నో పనులు చేయవచ్చు కాని చేయలేదు. ఎందుకనిచేయలేదు, ఏంలేదు మేము ఏమి చేసేది అంటారు అలాగే

Statement showing expenditure particulars block-wise under Local Development Works for 1962-63. They spent only 9% out of the total amount granted for scheduled castes. Statement showing the expenditure particulars block-wise for the year 1962-63 under C. D. funds, rural health and sanitation. దీనిలో 20% ఖర్చుపెట్టారు. Statement showing the particulars of expenditure incurred under equalization grants : 8% they spent. Statement of the expen-

diture particulars under roads, village plan etc. They spent 16%. Samithies non-Samathies కు కూడ ఒక statement యిచ్చారు ఎవరెవరికి ఎంత డబ్బు కేటాయించినదని. నాన్ సమితులలో మాత్రం యిచ్చిన డబ్బును సక్రమంగా ఖర్చుపెట్టినట్లుగా. దానికి కావలసిని భోగట్టాలన్నీ యిచ్చారు. 20 సమితులలో report is awaited. Allotment and expenditure related to scheduled castes & scheduled tribes అని వాస్తున్నారు. కొన్నే సమితుల వాళ్ళు report కూడ, వేసిన ప్రశ్నను పంపలేదు అని మనవి చేస్తున్నాను. దీనినిబట్టి సమితులలో జిల్లా పరిషత్ లలో non-officials గా ఉన్నటువంటివారు ఈ విషయంలో interest తీసుకొని సక్రమంగా జేయటంలేదని తెలుస్తున్నది. కొన్ని సమితులలో మాత్రం చదువు కొన్నటువంటి శాసనసభ్యులు, హరిజనులు ఉన్నారు. కొన్నిచోట్ల చాల ఆమాయకమైనవారు సభ్యులుగా ఉండటంచేత ఏమి జరుగుతున్నదోకూడా వారికి తెలియదు. ఇచ్చిన డబ్బును ఎందుకు సమితులు సక్రమంగా ఖర్చుపెడ్డడంలేదు. ఎందుకు జిల్లా పరిషత్‌లు ఖర్చుపెట్టలేదు. ఎందుకు ఈ మొత్తం lapse అవుతున్నదని ప్రభుత్వం ఏమైనా విచారిస్తుందా ? Schedule Tribes, Schedule Castes కమిషన్ వారు 1961-62వ సంవత్సరంలో యిచ్చిన నివేదికలో ఏమి చెపుతున్నారంటే ప్రతి State లో కూడ evaluation. schedule castes యొక్క- tribes యొక్క- అభివృద్ధిని ఎంతవరకు మనం సాధించాము. ఏ విషయంలో ఎంత అభివృద్ధిని సాధించాము అనే విషయాన్ని గురించి పరిశీలింపడానికి ఆ విషయాన్ని అంతా సేకరించడానికి వాళ్ళకు కావలసిన సహాయాన్ని చేయడానికి ఏ ఏ institutions ఈ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకున్నాయో అవి ఎందుకు చేయలేదని పరిశీలించడానికి కూడ evaluation committee ఒకటి ఉంటే బాగాఉంటుందని వారుకూడ సూచించారు, ఆ నివేదికలో అనేకమైన సూచనలు చేశారు. ఎన్ని రాష్ట్రాలు ఎంతవరకు వాటిని అమలులోకి తెస్తున్నాయో ఆ కమిషన్ యొక్క report చూచారా ? ఏ ఏ recommendations చేసినారు. దానిని గురించి మనం ఏమిశ్రద్ధ తీసుకోవాలనేది కూడ ప్రభుత్వం దీర్ఘంగా యోచించి మంత్రిగారు తగిన చర్య తీసుకోవాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అంటరాని తనాన్నిగూర్చి చాలామంది మాట్లాడారు. ఇది పోతుందా; పోవాలంటే ఏమి చేయాలి ? ప్రభుత్వంవారు ఎక్వయిర్ చేసినటువంటి house sites గ్రామానికి ఒకటి, రెండు మైళ్ళదూరంలో ఉంటున్నాయి. అక్కడ cheapగా

దొరుకుతుంది అని. దానివలన ఆక్కడ ఇంకొక మాలపల్లి, మాదిగపల్లి తయారవడం తప్ప యింకేమీ కాదని మనవి చేస్తున్నాను. ఈ చేరులు, ఈ మాదిగపల్లి, మాల పల్లిలలో అబాలిష్ చేస్తేతప్ప యీ untouchability– పోదు. లేకపోతే గ్రామా నికి దూరంగా పీరికి యిళ్ళ స్థలాలు చూపిస్తూ మండ మాలపల్లి, మాదిగపల్లి తయారు జేయడం తప్ప యింకొకటి కాదని మరోసారి మనవిజేస్తున్నాను తరువాత, కో–ఆప రేటివ్ సొసైటీస్, హౌసింగ్ స్కీముక్రింద 1/3 షెడ్యూల్సు తలాలవారికి యివ్వాలని వున్నది దానికి సంబంధించిన జి. ఒ.లో ఆరకంగా కాలనీలలో ఒక్క హరిజనుడికైనా యిల్లు యిచ్చారా అని అడుగుతున్నాను. ఆ విషయాన్ని ప్రభుత్వం ఎందుకు పరిశీ లించకూడదు? అలాచేసినప్పుడే యీ అంటరానితనం పోతుంది. లేకపోతే ఆర వంలో చెప్పినట్లుగా—నాటుకి నల్లదు వండాలం

తోటకి పిల్లి సమికి పోరాదు"

ఆలా తయారవుతుంది. ఎవరు పరిపాలన చేసినా వారి fate ఆలానే వుంటుంది. ముందు హృదయపరివర్తన రావాలి. వారిలోకూడా చైతన్యమున్నవారు వున్నారనే విషయం గ్రహించాలి. ఆరకంగా ప్రభుత్వం గుర్తించినప్పుడే వారికి ఎకనామిక్ జస్టిస్, సోషల్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్ జరుగుతుందని మనవిజేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— అధ్యక్షా, నేను మూడు విషయాలపై మాట్లాడటానికి మీ సెలవు తీసుకుంటున్నాను. మీ అనుమతి కోరుతున్నాను. ఒకటి– sites for Harijans. ఇప్పుడే గౌరవసభ్యులు ఒకరు చెప్పారు. Difficulties చాలా వున్నాయని చెప్పారు. 7, 8 ఏళ్ళయి పెట్టిన అప్లికేషన్సు యింకా అలానే వున్నాయి. ఈలోపల జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు వొచ్చాయి. అయినప్పటికి ఆ అప్లికేషన్స్, యిళ్ళ స్థలాలకొరకు, అదే స్థితిలో వున్నాయి. నా నియోజకవర్గంలోని విషయం నాకు బాగా జ్ఞాపకం. విజయరామరాజు పేట, బుమ్మరావు పేట, మేడివాడ మొదలైనచోట్ల హరిజనులు అప్లికేషన్స్ యిస్తూ వుంటారు జిల్లా పరిషత్తులలోని పెద్ద ఆఫీసర్స్‌కి నేను వాటిని యివ్వడం మామూలుగా ఉన్నది. నేను చూసినప్పుడు, గౌరవంగా వారు మాట్లాడుతుండటంవలన, తప్పకుండా వారు ఈ పనులు చేస్తారనే నమ్మకం నాకు ఎప్పుడూ కలుగుతూ వుండేది. అవిధంగా వారు వుండేవారు. కాని, 7 సంవత్సరాలయి నేనిచ్చిన అప్లికేషన్స్‌పై ఎటువంటి చర్య తీసుకోలేదు. స్థలాలు లేకవారు, గ్రామాలు అంటువని, పంటభూములప్రక్కన గ్రామాన్ని సట్టుకుని గబ్బిలాలలాగ వ్రేలాడుతున్నారు. సమితి, పరిషత్తు ఆఫీసర్సు యీ విషయంలో ఏమీ చేయలేదని చెప్పడానికి నాకు చాలా విచారంగా వున్నది. ఎందుకు ఈ విధంగా జరుగుతున్నదని? ఇప్పటికీ మొట్టమొదటిన ప్రతి సభ్యుడు తో విష

యాన్ని చెప్పారు. ప్రభుత్వం ఆఫీసర్సుకు వదిలివెయ్యడం కాకుండా ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని చూడవలసినదని మనవిజేస్తున్నాను. వారుకూడ మనలాగ దైవం యొక్క బిడ్డలు, మనలాగ ఓటింగుహక్కు వున్నవారు. వారికి ఇళ్ళస్థలాలు కేటాయించడంలో మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తైకొంటారని ఆశిస్తున్నాను. దీనికి సంబంధించిన మిగిలిన వివరాలు అనేకమంది సభ్యులు చెప్పారుకాబట్టి ఆ వివరాలలోనికి నేను వెళ్ళడం లేదు

ఇంకొక విషయం చెప్పి, తర్వాత కాఫీ స్కీములోనికి వెడతాను. షెడ్యూల్డ్ కైబ్స్‌కు సంబంధించి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దానియొక్క సంస్థాపన విషయంలో నాకు కొంత ప్రసక్తి వుండేది. అయితే మేము చెప్పిన ఉద్దేశం ఒకటి, అయినది మరొకటి. ఇండియాలోని మొనాపాలిస్టు కంటె హెచ్చు అయిన మొనాపాలిస్టుక్రింద యిది తయారయినది. గిరిజనుల కష్టాలను నివారించడానికి యిది వుద్దేశింపబడినప్పటికి, చివరకి వారి కష్టాలను హెచ్చుచేసే విధంగా, సామాన్యమైన వర్తకవ్యాపారస్థులకంటెకే నష్టంవచ్చే విధానాలను వీరు అవలంబిస్తున్నారు. చెప్పిన కొద్ది, సంవత్సరానికి సంవత్సరం వారి మోటార్లు, కార్లు, బస్సులు, లారీలు హెచ్చు కావడంతప్ప అంతకంటె ఏ విధమైన లాభం కనిపించడం లేదు. మొదటి వుద్దేశానికే యిది పూర్తిగా వ్యతిరేకంగా వున్నదని మనవిజేస్తున్నాను. ఆ విషయం చెప్పడానికి నాకు ఎంతో విచారంగా ఉన్నది. గిరిజనుల సంక్షేమంకోసం కార్పొరేషన్ ఆరంభిస్తామన్నప్పుడు సెంట్రల్ గవర్నమెంటువారు ఈ స్కీము బ్రహ్మాండంగా వున్నది అని పొంగిపోయారు. తీరా ఆచరణలోకి వచ్చేప్పటికి అది యింకో పద్ధతిలోకి మారిపోయింది. మొనాపాలీ పద్ధతిలో మారడం మంచిది కాదని మనవిజేస్తున్నాను. మొనాపాలీ వాలిడా; ఇన్ వ్యాలిడా అనే విషయమున్నది. మొనాపాలీ accept చేసే అమెరికాదేశంలోనే invalid అన్నారు. డెమాక్రసీ అనుకునే ఇండియాలో యిది యిట్లా జరగడం సరి కాదు. మొనాపాలీ క్రియేట్ చేయడం పొరపాటని మనవిజేస్తున్నాను. మామూలుగా ఇతరులకిచ్చే ధరకంటె గిరిజనులకు వారు తక్కువ ధర యిస్తున్నారు. ఏజన్సీ ప్రాంతాలలోకొని అక్కడనుండి plain ప్రాంతానికి రాకముందే 27% లాభం కలిపి అక్కడనే అమ్ముతున్నారు. చింతపండు యితర వస్తువులగూర్చి వీరరాఘవరావుగారు చెప్పారు. ఇది ఎంత తప్పో ఆలోచించండి. అంతేగాదు, వారుచెప్పిన యింకో విషయాన్నిగూర్చి ఆలోచించండి హెడ్‌లోడ్స్ నెత్తుతున్నప్పుడు మనిషిని పట్టుకొని చేతులు విరగకట్టి ఆ చింతపండు యితర వస్తువులు తీసుకుని యింటికి పంపిస్తున్నారు. ఈ 1964వ సంవత్సరంలో నాగరికసమాజంలో యీవిధంగా జరుగుతున్నదని చెబితే యిదేదో కట్టుకథా అనిపిస్తుంది. కాని వాస్తవంగా అక్కడ యిటువంటి దౌర్జన్యం జరుగుతున్నది. అలాగే యీఔధ్య

మొనాపొలీపై ఒక జడ్జిమెంటుకూడా వచ్చింది. అది 13-4-64 పేపర్లో పడింది. మొనాపొలీ వాలిడ్ కాదని. గిరిజనులకు ఇది లాభకరంగా వుండాలి. వీరు పెద్ద పెద్ద భూములను అన్యుతూ గిరిజనులకు ధరకిట్టనివిధంగా బలవంతంగా తీసుకొనడం న్యాయం కాదు. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

నేను చెప్పదలచుకొన్న మూడవ విషయం కాఫీ స్కీమునుగూర్చి. మనదేశంలో బ్రహ్మాండమైన ఫారెస్టు ఏరియా చాలా వున్నది. ఈ ఫారెస్టు ఏరియాలో — coffee suitability ఉన్నదా అని కొన్ని సంవత్సరాలక్రిందట కొంతమంది ఆఫీసర్సునుపంపి చూపించడం జరిగింది. మన ప్రాంతంలో అరకు, చింతపల్లి, సాదువ, రంపచోడవరం, ప్రదేశాలలో రెండు లక్షల ఎకరాలవరకు వున్నది. Export drive క్రింద 8, 9 కోట్ల coffee వెడుతూవుండేది. అందులో 7, 8 కోట్ల విలువైన కాఫీ సప్లయ్ చేయడానికిగాను Coffee Board వారిని అడిగారు. Coffee Board తరపునుండి మేము ప్రొడక్షన్ చాలదు కాబట్టి హెచ్చుచేయాలని, చెప్పాము. ఎక్కడ హెచ్చుచేయాలి అంటే, నేను ఆంధ్రప్రాంతంనుండి వచ్చినవాడిని కావడంవల్ల, ఏజన్సీప్రాంతం నాకు కొంత తెలియడంవల్ల, ఆంధ్రదేశంలో రెండు లక్షల ఎకరాలున్నది, ఒరిస్సాప్రాంతంలో లక్ష ఎకరాలు, అస్సాంలో 5 లక్షల ఎకరాలు వున్నది. ఆంధ్రదేశంలో నాకు తెలిసిన, ప్రభుత్వంలో సన్నిహితులు మిత్రులు చాలమంది వున్నారు. కాబట్టి వారు సాయంచేస్తే అగ్రికల్చర్ డిపార్టుమెంటు, వారి కంబైన్డు మాన్ పవర్ డిపార్టుమెంటుక్రింద ప్రొడ్యూస్ చేస్తే, 7, 8 కోట్ల విలువైన కాఫీ ప్రొడ్యూస్ చేయడమేకాకుండా export చేసి foreign exchange సంపాదించడానికి వీలవుతుందని చెప్పాను. దానిపైన సెంట్రలు గవర్నమెంటువారు తప్పకుండా సహాయం చేస్తామని ఒప్పుకున్నారు. కాఫీబోర్డు ఒక స్కీము తయారుచేసింది. అందులో 13 సంవత్సరాలలో సెంట్రలు గవర్నమెంటు 22 కోట్లరూపాయలు మనప్రభుత్వానికి యివ్వడం, 6 సంవత్సరాలనుంచీకూడ 2కోట్లు 3 కోట్లు, 7 కోట్లవరకుకూడ డబ్బు తెచ్చుకుంటూ పదమూడు సంవత్సరాలలో 22 కోట్లుకూడ తిరిగి వడ్డీతోపాటు యివ్వడానికి ఏర్పాటు వుంది. మన ప్రభుత్వం యివ్వవలసినది భూమితప్ప మరొకటి లేదు. పనిచేయవలసిన ఆఫీసరులను కేటాయించడం భూమిమీద ఒప్పుకోవడంతప్ప ధనమంతా సెంట్రలు గవర్నమెంటే యిస్తుంది. ఇదే ఎక్స్‌పోర్టు డ్రైవ్ క్రింద వారుచేసిన స్కీము. ఇక్కడకు వచ్చినతరువాత ఏ కారణం చేతనో అది మిక్స్ అప్ అయిపోయింది. ఆ స్కీము వదలిపెట్టి కేవలం గిరిజన స్కీము

క్రింద— చిన్న స్కీమ్ క్రింద చేశారు. 200, 300 వేయి ఎకరాలు అని చెబుతున్నారు. కాఫీకి వేయి, రెండు వేల ఎకరాలు అంటే ఎందుకూకూడా పనికిరాని స్కీము అని మనవి చేస్తున్నాను. కాఫీ ప్రొడక్షన్ను అయినతరువాత క్యూర్ చేస్తే నేతప్ప రుచికరమైన కాఫీ రాదు చెన్నపట్టణంలో మనమంతా వున్న స్థాయి ప్లాంటేషన్ ఎ. కాఫీ. అది రావాలంటే ప్రొడక్షన్ను అయినతరువాత క్యూర్ చేయాలి. క్యూరింగ్ వర్క్స్ కావాలి. క్యూరింగ్ వర్క్స్ మాంగళూరులోను, కోయంబత్తూరులోను వున్నాయికాని అటువైపు లేవు. అందుచేత తయారైన కాఫీని క్యూర్ చేసుకోడానికి యిబ్బంది అవుతోంది. చిన్న చిన్న పల్పింగ్ మెషీన్స్ పెట్టి పల్స్ తీసేసి కోయంబత్తూరు వెళ్ళి క్యూర్ చేసుకుందామని— ఇప్పుడున్న ఏర్పాటుపైన చేస్తే కాఫీ రుచిపోయి, వాల్యూ పోయి, మార్కెట్లో ధర రాక ఆంధ్రకాఫీ స్కీమంతా ఫెయిలు అయిపోయిందని చెప్పడానికి పనికివస్తుంది. గిరిజన స్కీము అన్నా, లేక నేనుచెప్పిన పెద్దస్కీము అన్నా గాని, సంవత్సరానికి మూడువేలటన్నుల కాఫీ ప్రొడక్షన్ను వచ్చేటట్లు చేసినట్లయితేనే ఆ కాఫీస్కీము సక్సెస్ అవుతుంది కాని లేకపోతే కాదు. మూడువేల టన్నులు ఎందుకు అంటే క్యూరింగ్ కావాలని మనవి చేశాను. క్యూరింగ్ వర్క్సుకు ఇకనామిక్ యూనిట్ చేయాలంటే మూడువేల టన్నుల కపాసిటీ వున్నప్పుడే సాధ్యమవుతుంది. మూడువేల టన్నులు రావాలంటే అధమం ఆరేడువేల ఎకరాలుండాలి. ఆరేడువేల ఎకరాలు రెండేళ్ళలో క్లియర్ చేసినట్లయితే 5-6 ఏండ్లు అయినతరువాత తప్పకుండా 3-4 వేల టన్నుల కాఫీ వస్తుంది. ప్లాన్టేషన్ ఎ కాఫీ— దానిని వాష్డు కాఫీ అంటారు. దానిని అమ్మితే లండను మార్కెట్లో కళ్ళకు అద్దుకొని కొంటారు. టన్నుకు 5000, 5,500 రూ.లు కూడ తప్పకుండా వస్తుంది. పెట్టుబడి 1250 రు.లు అవుతుంది. పోచ్చు అయిన ప్రాఫిట్ వస్తుంది. దేశానికి ఫారిన్ ఎక్స్చేంజి వస్తుంది. పైదేశాలలో ఇండియన్ కాఫీ కొంత పేరు సంపాదించింది. కాని ఇండియన్ కాఫీక్రింద ఎక్కడాకూడ అమ్మడం లేదు. పోచ్చు అయినా క్వాంటిటీలో కాఫీ దొరకకపోతే, ఇండియన్ కాఫీ బజారులో పెట్టడానికి సరుకు లేదని అక్కడి మర్చంట్స్ ప్లేవర్తోకూడిన మన కాఫీని ఇతర కాఫీలతో కలిపి అమ్ముకుంటున్నారు. ఇండియా పేరుతోకూడ చలామణి కావాలంటే మనం ప్రొడక్షన్ను పోచ్చు చేయాలి. రెండు మూడేండ్లలో ఫారెస్టు ఏరియా క్లియర్ చేసుకొని ఏడెనిమిది వేల ఎకరాలు ఏర్పాటు చేసినట్లయితే మనకు శుభ్రమైన కాఫీ రావడమే కాకుండా, తప్పకుండా టన్నుకు 5000 రు.ల రాబడి వస్తుంది. గిరిజనులకు సంక్షేమం అవుతుంది, స్టేటుకు లాభం అవుతుందని మనవి చేస్తున్నాను. ఈ విషయమై ప్రత్యేక మైన శ్రద్ధ మంత్రిగారు తీసుకోవలసిందని మనవి చేస్తున్నాను. నేను వేరే మంత్రి

గారితో మాట్లాడినప్పుడు తప్పకుండా చేస్తామన్నారు. ఆ కారణంచేతనే నేను యిప్పుడు కొంత కాలహరణంచేసి యీ విషయం మాట్లాడాను. ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవలసిందని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రాజమల్లు :—అధ్యక్షా, ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ డిమాండు మొత్తం దేశంలోవున్న వేద ప్రజానీకానికి సంబంధించింది. 4 కోట్ల రూపాయల చిల్లర ఖర్చుచేసి యీ ప్రజానీకానికి ఎంత సహాయం చేయగలుగుతారు అనేది పెద్ద సమస్య. Backward classes, గిరిజనులు, హరిజనులు అంతా కలిసి రమారమి 2కోట్ల జనాభా వుంటుంది. వారికి రోజు ఒక్క నయా పైసా అయినా ఖర్చు కాదు. ఈ మాదిరిగా వున్నప్పుడు వీరి సంక్షేమం ఎట్లా చేయగలుగుతాము ? కొంతమంది శాసనసభ్యులు మాట్లాడుతూ మంత్రిగారు పాతపాటే పాడుతున్నారన్నారు. కాని పాత పాట లేదు. వారిస్పీచ్‌లో కొన్ని కొత్త మాటలుకూడ వున్నాయి. Socialist Pattern of Society అని- చమత్కారంగా మాటలు వాడడం జరిగింది.

It is the firm policy of this Government that within foreseeable future every one in our State is made free of the taint of any special handicaps arising out of his birth; in short to promote equality of opportunity, right for self-respect and dignity of Man as Man, among the vulnerable sections of the people It may not be possible to effect this transformation at the stroke of the pen or by waving of the magic wand. But it is the constant endeavour of this Government to plod on this long upward path to secure social equality with determination, zeal and enthusiasm and correct entries of neglect.

ఈ phrasesకు ఈ కాలంలో అర్థం లేకుండా పోయింది. శ్రమపడి కొన్ని మా ముందు పెట్టారుగాని అవి అందరూ నాడినపదాలే. ప్రభుత్వంలో వున్నవారు, లేనివారు సహాయం చేసేవారు, చేయలేనివారు బయటివారు, అన్ని పార్టీలవారు అందరూ యీ పదాలు వాడారు. వాడగా వాడగా వాటిలో సారం లేకుండా పోయింది మంత్రిగారి speechలో మాత్రం ఏమీ మార్పులేదు. గత 4 సంజు

నుంచీకూడ అదే speech. అదే language, comma, full stop– అంతా ఒకటే. కొన్ని figures మాత్రం మార్పు చేశారు. క్లీమిగతాది మక్కీకి మక్కీ కాపీ కొట్టారు. గత సారి మంత్రిగారి స్పీచ్‌లో allot చేసిన amounts యీ సారి లేవు. క్రిందటి సంవత్సరం బడ్జెటులో చూపిన డబ్బు ఖర్చుచేయడం జరగలేదు. ఉదాహరణకు education. ఇందులో మార్పు లేదు, establishment of 3 Ashram schools with a strength of 25 students each at Krishnadevipeta as it isగా వుంది. Opening of four boarding houses, 28 mid-day meal centres– ఇవన్నీ పెట్టారు. 63–64కు 4,85,000 రూ.లు చూపించారు. ఆ డబ్బు ఖర్చుకాలేదు. ఎందుకు ఖర్చు చేయలేదు, దానికి బాధ్యులెవ్వరు అనేది మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇదే రిపోర్టులో Second Plan Period 317·4 lakhs, Third Plan Periodలో 330·72 lakhs వున్నది. ఈ సంవత్సరం బడ్జెటురిపోర్టులో మంత్రిగారు కోటికూపాయలుమార్చారు. ఎందుకుమార్చారో బోధపడటంలేదు. రెండవప్రణాళిక periodలో 317.04 లక్షలు కరెక్టుగానే ఉంది. మూడవ ప్రణాళికలో పోయిన సంవత్సరం రిపోర్టుకు ఈ సంవత్సరం రిపోర్టునకు 96 లక్షల 11 వేలు తక్కువ చూపించారు. మూడవ ప్రణాళికలో 234.61 లక్షలు ఉన్నది. ఇది ఎందుకు తక్కువ చేయబడింది ? కేంద్రప్రభుత్వం అలాట్ చేసినది. పోయిన సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఎందుకు తగ్గించారో మంత్రిగారే సమాధానం చెప్పాలి. ఎక్స్యూకేషన్‌లో establishment, free books, opening boarding schools అన్నీ చెబుతూ మూడు ఆశ్రమ్ స్కూల్సుకు 10.85 లక్షలు ఖర్చు చెప్పారు. అవే స్కూల్సు, అవే ఆశ్రమ్స్ ఉన్న తరువాత ఈ సారి in addition to opening 16 mid-day meals centres ఏర్పాటు చేశామన్నారు. పోయిన సంవత్సరం చెప్పినవి opening చేయాలనే; లేక అవికాక ఇవి వేరేనా ? లేక, open చేసిన తరువాత ఈడబ్బు ఎందుకో మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఆగ్రికల్చరు విషయంలో పోయిన సంవత్సరం. The scheme of supply of plough bullocks has been dropped for 1963–64. Drop చేశాము అన్నారు. ఈ సంవత్సరం ఎక్కువ ఖర్చుచేసేబదులు 50 వేలు పోయిన సంవత్సరంకంటె తక్కువ ఖర్చు చేశారు. 1.20 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. పోయిన సంవత్సరం 1.70 లక్షలు ఉంటె ఈ సారి పంచాయతీలకు అవ్వగించాము కాబట్టి drop చేశాము అన్నారు. పంచాయితీలకు పట్టాభూములు లేవు. అంటే పూర్తిగా ఈ సదవ

కాశం కొట్టేసినట్లే అన్నమాట. ఆ అవకాశం హరిజనులకు పోయినట్లే. పోయిన సంవత్సరం అగ్రికల్చరు డిపార్టుమెంటులో

It has been proposed to start in the Third Plan a new scheme, viz, Forest Co-operative Societies of Bombay pattern in the scheduled areas. For this purpose, a ceiling of Rs. 20,36 lakhs has been provided for the Third Plan Period by the Government of India under the Central Sector.

ఇది చేసినారు. డబ్బుకూడ అలాట్ చేసినారు.

These societies will be started during 1963-64 at a cost of Rs. 3.52 lakhs.

ఈ సారి ఏమి చేశారు ? ఆ డబ్బు ఖర్చు చేయలేదు. ఊరికే శాంపిల్ చేయడం జరిగింది. కేంద్రప్రభుత్వం అలాట్ చేసిన 20.36 లక్షలు మార్పుచేసి 18.18 లక్షలు అని ఉంది. మిగతా 2.18 లక్షలు డబ్బు ఏమైనది, ఎక్కడకు పోయింది మంత్రిగారు రిప్లై చెప్పాలి. Cottage industries విషయం తీసుకుందాము. పోయిన సంవత్సరం చెప్పిన మాటలలో పదింటిలో ఒకటికూడా ఆమలులో పెట్టనందుకు విచారిస్తున్నాను. కఠినంగా మాట్లాడుతున్నందుకు నాకు విచారంగా ఉంది. Cottage industries గురించి పోయిన సంవత్సరం 2.41 lakhs have been provided ఖర్చుచేసినది 1.71 లక్షలు. మిగతా 70 వేలు మొత్తం తక్కువ ఖర్చు చేశారు. ఎందుకు తక్కువ ఖర్చు చేశారో మంత్రిగారు చెప్పాలి. Cottage industriesలో 1964-65లో పోయిన సంవత్సరంకంటె 11 వేలు రూపాయలు తక్కువ అలాట్ చేశారు. One by one ఎందుకో ప్రతిదానిలోను amount తక్కువ చేశారు. ఎక్కడ అభివృద్ధి ? ఏమి అభివృద్ధి ? కాలనైజేషన్ స్కీములు క్రింద పోయిన సంవత్సరంకంటె ఈ సంవత్సరం 25 వేలు తక్కువ పెట్టారు.

For the colonisation schemes started during the Second Plan Period at Aminabad, Gujjumamidivalasa and Tanjangi a sum of 1,50 lakhs have been provided during 1954-65

కాలనై జేపనుకు 1.75 lakhs have been provided. కాని ఖర్చుచేసినది 1.50 లక్షలే మాత్రమే. డబ్బు ఖర్చుచేసినతరువాత ఇంకా అక్కడ ఎందుకు ఖర్చు చేస్తున్నారు. What is the progress for the amount spent on the schemes. అందులో లేదు. Provided అన్నారే కాని ఖర్చుచేస్తే మరు ఎందుకు ఖర్చు చేస్తున్నారో దానినిగురించి మంత్రిగారు రిప్లైలో చెప్పాలి. కాఫీ ప్లాన్ లేమన్నుగురించి విశ్వనాథంగారు చెప్పారు. అది వృధాఅని పనికిరాదని చెప్పారు. 300 ఎకరాలకు 1962–63లో 9.59 లక్షలు, 1963–64లో 8.32 లక్షలు ఖర్చు చేశారు. 1964-65లో 50 లక్షలు పెంచారు. అభివృద్ధిలేనిదే ఎందుకు పెంచారు ? ప్రతి సంవత్సరం డబ్బు ఖర్చు చేస్తూనే పోతున్నాము. Returns లేవు. ఎందుకు ఖర్చుచేస్తున్నారో దాని విషయమై మంత్రిగారు సమాధానం చెప్పాలి. Water supply క్రింద 1962–63లో 1.50 లక్షలు ఖర్చు చేశారు for 37 wells. 1964–65లో ఒక లక్ష ఎన్ని wells గురించో వ్రాయలేదు. 1962–63లో 1.50 లక్షలు ఖర్చు చేస్తే 37 wells, 1963–64లో ఒక లక్షకే 37 wells చేశారు. ఇని ఎట్లా అవుతాయో అనుమానాస్పదంగా ఉంది మంత్రిగారు clarify చేయాలి. పబ్లిక్ హెల్తుకు పోయిన సంవత్సరంకంటె 65 వేలు తక్కువ ఖర్చుచేస్తున్నారు. అంతా healthyగా ఉన్నారనుకుని డబ్బు ఖర్చుచేయవలసిన అవసరం లేదనుకున్నారేమో తెలియదు. మెడికల్ క్రింద

The provision made for the year 1963–64 is Rs. 0.91 lakh, ten thousand more than the provision for the year 1962-63. 10 వేలు more అన్నారు. నిజానికి 10 వేలు less అని ఉండాలి. ఎట్లా అంటే 1963–64లో 91 లక్షలు allot చేస్తే ఖర్చు అయినది 71 వేలు మాత్రమే. పోయిన సంవత్సరం allot చేసిన డబ్బును ఖర్చుచేయకుండా ఇటువంటి వంకరటింకర figures ఇస్తే బాధగా ఉంది. Housing అనేది పెద్ద problem; దానిని సీరియస్‌గా ఆలోచించడం లేదు. జనరల్‌గా ఒకమాట చెప్పి కూర్చుంటాను. ప్రభుత్వం ఖర్చుచేసే డబ్బువల్ల వెనుకబడ్డ జాతులు, షెడ్యూల్డు క్లాసులు, వైబ్రిబ్స్, ఆర్థికంగా వైకి రావాలంటే ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించాలి. ఏదైనా పథకం వేయాలి. డెమాక్రటిక్ సోషలిజం మాటలు ప్రతిచోట వినిపిస్తున్నాయి. ఇందులో కాస్త అయినా ఉంటాయనిచూస్తే ఏ పేజీలోను డెమాక్రేటిక్ సోషలిజం లేదు. 65% ప్రజలను neglect చేస్తే మన దేశంలో డెమాక్రసీకి లక్షణం లేదు. ప్రభుత్వం

డీ ఫ్లంగా ఆలోచించి వారికి తగిన డబ్బు allot చేయాలి; అలాట్ చేసిన డబ్బు సద్వినియోగం అవుతున్నదో లేదో కూడ చూసే బాధ్యత కేవలం ఆఫీసర్లమీదనే తోసే మంత్రులపైకూడా ఉంది. Inauguration ఓ opening ceremonies ఓ మాత్రమే మంత్రులు పోవాలని లేదు.

As a workman, he must go to the village and wherever the amount was allotted, he must visit surprisingly and must satisfy for himself that the money was spent properly.

నా ఉద్దేశం ఇది. మంత్రిగారు అలాట్ అయిన కొంచెమైనా హరిజనుల బాగోగులను ఖర్చు అయ్యేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్):—అధ్యక్షా, గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సారి వారు 85,54,100 రూపాయలు గత సంవత్సరము కంటె ఎక్కువగా చేపినందుకు అభినందిస్తున్నాను. కాని ఈడబ్బు ఈశాఖకు ఏమాత్రం సరిపోదని చెబుతున్నాను. మనదగ్గర హరిజనులు, గిరిజనులు సాంఘికంగా వెనుక బడిన జాతులు అనేకంగా ఉన్నాయి. వారు చాలమంది ఉన్నారుకాబట్టి ఈ డబ్బు అందరి సంక్షేమం కొరకు ఖర్చుపెడితే చాలతక్కువగా ఉంది. వారు spirit మాత్రం కనపరచినారు. వారిని బాగుచేయాలని ఉంది. ఇది మన రాజ్యాంగ చట్టంలో విధించిన ఆ దేశమని చెప్పారు. అయినప్పటికీ మన రాష్ట్రంలో అందరిపైన ఖర్చుపెట్టే విషయం చాల తక్కువగా ఉందని మనవిచేస్తున్నాను. వచ్చేపంచవర్ష రానికైనా ఎక్కువ మొత్తాన్ని కేటాయించాలని కోరుతున్నాను. అయితే ఈ జాతు అను బాగు చేయాలనే అభిప్రాయం ఉన్నప్పటికీ, ఈ spirit మాత్రం గ్రామాలకు పోయి fail అవుతుందను కుంటాను. సక్రమమైన కార్యక్రమంలేదు. ఇక్కడ కార్యక్రమాలు తీసుకొని పనిచేస్తున్నారు గాని ప్రతిగ్రామంలోని హరిజనులను వెనుక బడిన జాతులను ఎట్లా బాగుచేస్తాం అనే కార్యక్రమం తీసుకొనలేదు. సోషల్ వెల్ఫేరు ఆఫీసరు డిస్ట్రిక్టులో ఉంటారు. వారు గ్రామాలలోకి పోవడానికి భయపడ తారు. ఎందుకొరకంటే హరిజనుడు ఏమిఅడుగుతాడో ఏమో, పనిచేయలేదని బాధ ఉంది. ఈ విధముగా ప్రభుత్వం చేయాలంటే ఎంతయినా తక్కువనే అవుతుంది. ప్రభుత్వంచేయలేదు కాబట్టి ఈశాఖకొక ప్రభుత్వ ప్రత్యేకంగా సోషల్ వర్కర్సును గ్రామాలలో ఏర్పాటుచేయాలి క్రిస్టియన్ కమ్యూనిటీ మనకోళంలో కొందరిని బాగు చేసినారంటే సోషల్ వర్కర్సు ద్వారా బీదవారిని educate చేయడంద్వారా వారి

బాగుపరచినారే కాని కేవలం డబ్బు కేటాయించి బాగుచేయలేదని తెలుపును. హరిజనులను గిరిజనులను educate చేయడానికి సాధన ఇదివరకు ఉంది. ఆ spirit ఆ సెంబ్లీలోను మంత్రివర్గంలోను ఉంది. అక్కడఉంటే సరిపోదు. దేశం అంతటా సోషల్ అర్జనైజర్సును ఏర్పాటు చేయాలి. గ్రామాలలో తిరిగి బ్లాకులో రిపోర్టు చేస్తుండాలి జిల్లా వారు పర్యవేక్షణ చేస్తేనే ఇది ఉపయోగపడుతుంది. లేక పోతే కాదు. గ్రామాలలో హరిజనులలో గిరిజనులలో బాల్య వివాహాలు, దానికి సంబంధించిన విడాకులు ఉన్నవి. బాల్య వివాహాల వ్యతిరేక చట్టం మనదగ్గర ఉంది. అచట్టమును ఏ మాత్రం అమలు జరపడంలేదు. ఒకబాల్య వివాహమునయినా యిప్పటి వరకు చక్కబెట్టబడలేదు. పల్లెటూర్లలో హరిజనులలో గిరిజనులలో ఎన్నో వివాహాలయినవి. మేజరు వివాహం ఒకటిలేదు. అన్నీ బాల్య వివాహాలే బాల్యవివాహాల అనర్థాలను గురించి దాని చట్టం గురించి సోషల్ వర్కరు ఎవరైనా బోధించిన పాపాన పోలేదు. ఇక ఆఫీసరైనా పోయినారని మంత్రిగారు జవాబు చెప్పవచ్చును. తెలంగాణాకు సంబంధించి సంతవరకు ఏఆఫీసరూ ప్రచారంలోకి తేలేదు. డైవర్సుకి సంబంధించిన విషయం ఉంది. చిన్నతనంలో పెళ్ళిల్లు అవుతాయి కాబట్టి యిష్టంలేని పెళ్లిల్లు డైవర్సు అవుతాయి. డైవర్సు జరుగుతూ ఉంటే వాటికి దిక్కులేదు. వాటిని క్రమబద్ధం చేయాలంటే శాసనంలేదు. జిల్లా మేజిస్ట్రేటు దగ్గరకపోయి చెప్పాలంటే కానటువంటివని సోషలు వర్కర్సుద్వారా రావాలి డిపార్టుమెంటు బాగా పనిచేయాలి. శాఖామాత్యులు ప్రకటించినప్పుడేమి చెప్పినారంటే ఆబ్కారి మద్యనిషేధమంత్రి అన్నారు. మద్యనిషేధం జరుగుతున్న దన్నారు, కాని మద్యపానం జరుగుతున్నది. అంతవరకు సార్థకమైనది. కాని తెలంగాణా అనుభవ రీత్యా మద్యపానమే జరుగుతున్నది కాబట్టి పేరు మార్చాలి మద్య నిషేధ మద్యపాన శాఖామాత్యులని చెబితే బాగుంటుందని ఈ సందర్భంలో సూచిస్తున్నాను. సంక్షేమ కార్యక్రమానికి సంబంధించినంతవరకు రాష్ట్రప్రభుత్వ పక్షాన ట్రయంబల్ రిసెర్చి ఇన్స్టిట్యూటు పెట్టారు. అందులో పని చాలా చక్కగా జరుగుతోందనీ డైరెక్టరు, ప్రిన్సిపాలు చాల చురుకుగా సమర్థతలో పనిచేస్తున్నారని వింటున్నాం. అయితే వారి కృషిఫలితాలు ఏమిటో మాకు చెప్పాలి. Family planning శ్రీమంతులకు భాగ్యవంతులకు పెట్టుకుంటే సరిపోదు. మనదగ్గర ఒక సామెత ఉంది. దరిద్రులకు సంతానం ఎక్కువ. అని, హరిజనులు, గిరిజనులు చాలా దరిద్రులు. ఈ కులాలలో సంతానం బాగా కనబడుతోంది. వీరు పట్టణాలకు, జిల్లాకేంద్రాలకు రాలేరు. కాబట్టి mobile family planning units ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఏర్పాటు చేస్తున్నారని. వింటున్నాం Mobile limits ఏర్పాటు చేసినప్పుడు విరివిగా

సోషలు వర్కర్సుద్వారా డిపార్టుమెంటుద్వారా ప్రచారం చేసి family planning sterilization operation, సూత్రాలు వారికి బాగా వచ్చేటట్లు ప్రచారంలోకి వచ్చేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. గృహ వసతులు బాగాలేవు. ఏ గ్రామంలో గిరిజనులకు భూములు ఉన్నాయో లేవా పట్టికి ఒకటి ఉండాలని ప్రశ్నిస్తున్నాను. మనం కేవలం ఈ శాఖ పనిచేస్తున్నదని చెబుతూ పోతున్నాం గాని నిజమైనవని జరగడంలేదు. అంగుకని మనరాష్ట్రంలో వారికి భూవసతి ఇండ్లవసతి బావులవసతి ఏ గ్రామాలలో నేను ప్లానింగు శాఖద్వారా సమితుల ద్వారా పరిషత్తుల ద్వారా కోరి పట్టీలు తెప్పించి మంత్రిగారు మంచినీటి సౌకర్యం గురించి శ్రద్ధచేయాలని మనవి చేస్తున్నాను. Land assignment గురించి రివిన్యూ మంత్రిగారితో పదే పదే చెబుతున్నాము. చాల అన్యాయం జరుగుతోంది. ఏ కొద్దిపాటి భూమికూడా లంచాలుయిచ్చి కొనుక్కోవడం జరిగింది. లంచాలు యిచ్చుకోవలసి వచ్చింది. ఈ కార్యక్రమం అంతా సౌలభ్యముగా జరిగిపోలేదు. సోషల్ కల్చరు డిపార్టుమెంటు వారు తగినశ్రద్ధ తీసుకొనకపోవడం గ్రామాలతో సంబంధం పెట్టుకోక పోవడంవల్ల checkup కాలేదని మనవిచేయడానికి సాహసిస్తున్నాను. అధ్యక్షా, ఒకరూపంలో వెట్టిచాకిరిఉంది. ఆంధ్రప్రాంతంసంగతి తెలియదుగాని తెలంగాణాలో వెట్టిచాకిరి ఉంది. వెట్టిచాకిరి కూడదని రాజ్యాంగ చట్టంలో చెప్పుకున్నాం గాంధీగారుచెబుతూ ఉండేవారు. మనదేశంలో వెట్టిచాకిరి పోయినప్పుడే దేశం అంతా బలవంతులు, జ్ఞానవంతులు, సుభిక్షవంతులు అవుతారని చెప్పినవిషయం మరచి పోతున్నాం. ఆ విషయం ప్రచారంలో జరగలేదు. సాంఘికన్యాయం జరగడంలేదు. దానికి అనేకమైన కారణాలున్నాయి. పెత్తనం కలిగినవారి ఒత్తిడిఉంది. పేదవారి బలహీనత ఉంది. దారిద్రం ఉంది. వెట్టిచాకిరి నిర్మూలనకు మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. Midday meals గురించి శ్రద్ధ తీసుకోవాలి. స్కూళ్ళలో భోజనవసతి ఏర్పాటుచేయడంలేదు. Midday meals కొన్నాళ్లు దొరుకుతున్నవి కొన్నాళ్ళు దొరకడంలేదు. వెనుకబడిన జాతుల పిల్లలకు సహాయం ఇప్పించడానికి ఏర్పాట్లు విరివిగా చేయాలని మనవిచేస్తున్నాను. నాకీ అవకాశం ఇచ్చిన తమకు కృతజ్ఞతలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఇ. బసప్ప (మదూర్):–అధ్యక్ష మహాశయా, సాంఘిక సంక్షేమశాఖ యొక్క డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని అనుకొంటున్నాను. భారతరాజ్యాంగం యొక్క సూత్రాన్ని అనుసరించి హరిజన గిరిజన తదితర వెనుక బడిన తరగతులకు అభివృద్ధి తీసుకు రావాలనే ప్రతీ

పదిశాతాన్ని దీనికి ప్రత్యేకంగా ఒక డిపార్టుమెంటును ఏర్పాటుచేసి సోషలు వెల్ఫేరు ఆనే పేరుతో ఈ కార్యక్రమం సాగిస్తున్నారు కాని నా అభిప్రాయంలో ఈ విధముగా డిపార్టుమెంటు పేరుపెట్టుకొని కార్యక్రమం సాగించేబదులు దీనిని విడదీసి తహసీలుకి ఆర్. డి. ఒకి. కలెక్టరుకి include చేస్తేబాగుంటుంది. ఎందుచేతనంటే హరిజనులకు house sites కావాలంటే తహసీల్దారుకి, R. D. O.కి అప్లికేషను పెట్టుకోవాలి. Land రెవెన్యూ ధనం చెల్లించాలంటే సోషలు వెల్ఫేరు డిపార్టుమెంటుకు చెల్లించాలి.. వారు రికమెండు చేయాలన్నా తహశీల్దారు రికమెండు చేయాలన్నా ఎవరు తొందరగా చేస్తారు. ఆనే అయోమయ స్థితి సంవత్సరాలకొలది నిడచిపోతున్న విషయాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చిన సంగతి అందరికీ తెలిసినదే. హరిజనుల ఆర్థిక పరిస్థితిని బాగుచేయడానికి బంజరు భూములను ఇవ్వాలనే అభిప్రాయమువుంది. కొంతవరకు బంజరు భూములను పంచిపెట్టడము జరిగింది. మనదేశముపైన చైనా దాడి జరిపిన తరువాత మిగిలిన బంజరు భూములను పంచక ఆపివేయడము జరిగింది. మానడము జరిగింది. సైనికులకు పట్టాలు ఇవ్వాలనే ప్రభుత్వ దృక్పథము వంచిదే. సాగు చేసుకొంటున్న హరిజనులను పట్టాలు ఇవ్వకపోతే వారికి పట్టాలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. హరిజనులకు 18 శాతము reservation వుండాలి అని ప్రభుత్వ ఆర్డరు వున్నప్పటికి వారికి ఉద్యోగాలు లభించని సమస్యలు ఎన్నో ఉన్నవి. ఒక ఉదాహరణ ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలని అనుకొంటున్నాను. గత సంవత్సరము ఏప్రిల్ జూన్ నెలలో మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తులో interviews జరిగినవి 10, 12 మంది S S L C. pass అయినవారు L. D. cs posts కి అప్లికేషన్లు పెట్టుకొన్నారు. ఒక్కరూ కూడ sclect కాకపోవడము వారికి చాలదుఃఖము కలిగించినది. దానిని అనుసరించి జిల్లాపరిషత్తుకు ఒక ప్రశ్నను పంపాను నా ప్రశ్నకు మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తువారు సమాధానము ఇలా చెప్పారు.

As desired in your letter cited, the particulars of the andidates selected for the posts of L. D. Cs. by the D.S.C., held on 16—4—1963 and 22-7-1963 are as follows.

14 candidates have been selected by D. S. C., to the posts of L. D. C. clerks. No Harijan candidate was selected out of the 14 candidates. 5 already have deen working in Zilla Parishads and Panchayat Samithis. Candidates

selected by P. S. C. will be placed at the reduction by Government as per rules. As Harijan candidates who appeared for interview were very poor in English, they were not selected by the P. S. C.

15 candidates were selected by P. S, C. on 22-7-1963 for the post of lower Division Clerks. Out of 15 candites, backward classes candidates were 6 and the candidates temporarily working were 5. 9 candidates had applied and 7 were unqualified for recruitment. The two candidates eligible were very poor of calibre and were not selected by the P. S. C. though the vacancies were kept reserved for Harijan candidates.

14. 15 ఖాళీలకు మొత్తము సెలక్ట్ అయిన తరువాతహరిజన అభ్యర్థులకు మరల, reservation వుంచాము అని చెప్పేదానిలో ఎంత నిజాయితీ వుందో ప్రభుత్వము ఆలోచన చేయాలని కోరుతున్నాను. మహాత్మా గాంధిగారు హరిజన నామకరణము మనకు ఇచ్చారు. చాల సంతోషము హిందూ సంస్కృతి ప్రకారము ఏదైన పండుగ చేయ్యాలంటే దేవునికి పూజచేసిన తరువాత భోజనము చేస్తాము, అదే విధముగా మహాత్మాగాంధి ఇంతపెద్ద నామకరణము వుంచారేమో అని అనిపిస్తుంది. అభివృద్ధి కార్యక్రమాలకు హరిజనులకు ముందు కేటాయింపు జరిగిన తరువాత ఇతర జాతులకు కేటాయింపు జరుగుతుంది అనే భావన వుంది. కాని పొగ పొగ నీవంతు, భక్ష్యాలు భక్ష్యాలు మా వంతు అనేదోరణిని తీసుకొని వచ్చాము. వారువందలకొలది సంవత్సరాలనుంచి వెనుక పడి వున్నారు వారికి యిచ్చిన 10 సంవత్సరాల గడువులో ఎంత డబ్బు అవసరమైతే అంత డబ్బు ఖర్చుపెట్టి అభివృద్ధి చేస్తేతప్ప లేకపోతే హరిజన జాతి ముందుకురాదు. ప్రతి సంవత్సరము 3, 4 కోట్లు ఈ జాతిపైన ఖర్చుచేసినా అభివృద్ధికి వచ్చే అవకాశములేదు. అందువల్ల ప్రభుత్వము తగుశ్రద్ధతో ఆలోచనచేసి కావలసినంత డబ్బు కేటాయించి అభివృద్ధి చేయగలరని ఆశిస్తూ శలవు తీసు కొంటున్నాను.

శ్రీ కె. బుచ్చయ్య (బూర్గంపాడు):— అధ్యక్షా, సంక్షేమశాఖ పద్దును చూస్తూవుంటే ఒక కథ జ్ఞాపకము వస్తున్నది. బ్రాహ్మణుడ్లకు నక్క- కాపలా కూర్చున్నట్లుగా కేటాయింపు ఎక్కువగా జరుగుతుంది. గిరిజనులు, హరిజనులు బాగు

పడతారు అని ఎదురు చూశాము. షెడ్యూలు తెగలవారు అడవులలో వుంటూ, దుంపగడ్డలు, ఇప్పపువ్వు, ఇప్పకాయ తింటున్నారు. ఇప్పకాయ గింజలతో పిండిని తయారు చేసుకొనడము, ఆ గింజలనుంచి నూనె తీసి, దీపాలకు ఉపయోగించుకొంటున్నారు. తాళింపుకూడ వాడుకొంటున్నారు. వీటన్నిటిపైన మన ప్రభుత్వమువారు పన్నును వేశారు. సైజాము కాలములో పన్ను వుండేది కాదు. ఇది వారి అభివృద్ధి. ఇళ్ళు కప్పుకొనేదానికి చీపురుగడ్డి, మంచాలకు నులక తెచ్చుకుంటూ వుంటే వాటిపైన కూడ పన్ను వేశారు. ఈ సోషల్ వెల్ ఫేర్ జేనికి వచ్చినదో ఆర్థము కావుండా వుంది. మా జిల్లాలో సోషల్ వెల్ ఫేర్ ఆఫీసు ఇదివరకు ఇల్లెందు తాలూకా కోయలగూడెములో వుండేది. గోజువచ్చి కోయలు గూడవ చేస్తూ వుంటారని, ఆక్కడ ఆ ఆఫీసు వుండకూడదని ఖమ్మంలో పెట్టారు. ఖమ్మం అంటే 50 మైళ్ళ దూరము పోవాలి. అందువల్ల కొత్తగూడెములో పెట్టాలని 2 సంవత్సరాలనుంచి చెపుతున్నారు. కాని అక్కడనుంచి మార్చలేదు. ఆ ఆఫీసులో వున్న వారికికోయలు ఎట్లా వుంటారు వారి పద్ధతులు ఏమిటి ? వారి తిండి ఏమిటి అనేది ఏమీ తెలియదు. అలాంటి ఆఫీసర్లను అక్కడ వేయడము అంటే కోయలను బాగుచేస్తారని కాదు. ఆ ఆఫీసర్లను పోషించాలనే ఉద్దేశముతప్ప మరొకటి నాకు కన్పించడము లేదు. నాకు తెలిసినంతవరకు ఖమ్మం జిల్లాలో ఒక నయాపైస పని కాలేదని గట్టిగా చెప్పగలను. వడ్డీ నాగుల విషయం చూస్తే నాలుగు బస్తాల ధాన్యంతోబాటు 3 బస్తాల నాగులుకూడ ఇవ్వాలి. ఇక వడ్డీ వ్యాపారుల నుండి 100 రూపాయలు కావాలంటే ముందే 10 రూపాయలు ఆ వడ్డీ వ్యాపారులు మినహాయించుకొని 90 రూపాయలే చేతికి ఇస్తారు. మళ్లీ నెల ఆయ్యాక తిరిగి ఇచ్చేటప్పుడు 150 రూపాయలుయివ్వాలి. అలా ఇవ్వకపోతే ఆవు, గేదె, వున్నభూమి గిరి పెట్టాలి. ఆవిధంగా కోయల చేతులోవున్న భూమి అక్కడవున్న వ్యాపారులు లాక్కొన్నారు. ఆవిధంగా పోయిన 100 ఎకరాల భూమికోసం అర్జి పెట్టుకొన్నారు. నేను ఎసంబ్లీలో చెప్పాను. కోయలనుండి తీసికొన్న భూమి ఎవరివద్ద వున్నాదానిని ఎవరూ కొనకూడదని, ఎవరూ అమ్మకూడదని శాసనం వుంది. కాని కోయలకు ఆ భూములు దక్కటం లేదు. వున్న వారినికూడ బేదఖలు చేస్తున్నారు పైబ్రిబల్ పీపుల్ కొరకు ఖమ్మం జిల్లాలో ఒక ఎడ్వైజరీ కమిటి వేశారు. నేను పైబ్రిబల్ పీపుల్ ప్రతినిధి అయినా నన్ను ఆ కమిటీలో వేయలేదు. ఆ కమిటి ఏమి చేస్తుందో నాకు తెలియదు. దానిగురించి వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

*(Mr. Deputy Speaker in the Chair.)*

కోయప్రాంతాలలో వుండేవి దుబ్బ భూములు, పర్ర భూములు, చెలకలు. వారికి 2, 3 ఎకరాలకంటె ఎక్కువ భూమి వుండదు. ఈ సంవత్సరం ఎంత పంట వచ్చిందని ఆడిగితే 2, 3 బస్తాలకంటే ఎక్కువ లేదని అంటారు. దుబ్బ భూములలో 50 శేర్ల పంటపండినాకూడా 10 రూపాయల శిస్తు కట్టవలసి వస్తున్నది. వాస్తవంగా వున్న భూమి తక్కువ అయినా, పట్వారీ దొంగ లెక్కలవల్ల ఆసలు కట్టవలసింది 2 రు.లు, 5 రూపాయలు అయితే 10 రూపాయలు వసూలు చేస్తున్నారు. రెవెన్యూ మినిష్టరుగారు అభివృద్ధి కార్యక్రమాలకోసం పన్నులు ఎక్కువచేయాలని చెబుతారు. మా జిల్లాలోని సైర్బిబల్ ఏరియాలో రాళ్ళపాడు అనే ప్రాజక్టు వుంది. దాని విషయంలో 52నుండి ఇంతవరకు ఎలాంటి పని చేయలేదు. బూర్గంపాడు తాలూకాలో తుమ్మల చెఱువు వుంది. దాని విషయంలో ప్రజలనుండి మెమొరాండం వచ్చింది. దాని మరమ్మతుగురించి ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసికోలేదు. తూములు మరమ్మతు చేయకపోవటంవల్ల నీరు వృధాగా పోతున్నది. మా ప్రాంతంలో భీముని గుండం అనే కాలవ వుంది. దానిని మరమ్మతుచేస్తే కోయప్రాంతంలో 800, 900 ఎకరాలు సాగులోకి వస్తాయి. కాని దాని మరమ్మతు ఇప్పటివరకు జరగలేదు. మా ప్రాంతంలో వున్నవే రెండు చెఱువులు. వాటిగురించి ప్రతిసంవత్సరం చెబుతూనే వున్నాము. కాని వాటిగురించి ఏమీ చేయలేదు. ఏమీ చేయకపోయినా కోయప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు అభివృద్ధి అయ్యాయని పుస్తకాలలో వ్రాశారు. సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటువారికి కావలసిన పనులు ఏవి చేస్తున్నదో నాకు తెలియదు. అసలు మా కంభం జిల్లాలో కోయప్రాంతాలు ఎక్కడెక్కడ వున్నాయో గవర్నమెంటుకు తెలుసా అని అడుగుతున్నాను. గవర్నమెంటుకు తెలియని కొన్ని గ్రామాలే వున్నాయని చెబుతున్నాను. రోడ్లు ఎక్కడ వేశారో తెలియదు. ఏటూరునాగారం, బూర్గంపాడు రోడ్డు ములుగునుండి వేయాల. ఆ రోడ్డు ప్రారంభం అయిందని పుస్తకంలో వ్రాశారుకాని పని జరగటం లేదు. అలాగే ఆలపళ్ళగుండాల వుంది. అక్కడినుండి ఇల్లెందు రావాలన్నా, కొత్తగూడెం రావాలన్నా 50, 40 మైళ్ళు తిరగవలసివస్తున్నది. ముఖ్యమైన రోడ్లను కలుపుతూ కోయప్రాంతాలకు రోడ్లు వేయాలి. అలా వేయాలని ప్రభుత్వానికి మెమొరాండం ద్వారా తెల్పటం జరిగింది. జిల్లా పరిషత్తులలో చెప్పటం జరిగింది. యిక్కడ అసెంబ్లీలో చెప్పడం జరిగింది. కాని ఏమీ పనులు చేయకపోగా చేశామని చెబుతున్నారు. కోయలను, లంబాడీలను, గిరిజనులను అభివృద్ధిలోనికి తీసుకురావటానికి ఈ డిపార్టుమెంటు పెట్టారో లేక ఉద్యోగులకు జీవనాధారం కలుగచేయటానికి

పెట్టారో అర్థం కావటం లేదు. నిజంగా వారిని అభివృద్ధిలోనికి తీసుకు రావాలనే ఉద్దేశ్యమే ప్రభుత్వానికి వుంటే వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్గుతున్నాయో లేవో మంత్రిగారు స్వయంగా పరిశీలించాలికాని కేవలం కాగితాలమీద వ్రాసినంత మాత్రాన, ఖానూన్‌లు చేసినంత చేసినంత మాత్రాన ఏమీ జరగలేదని వారు అలాగే అభివృద్ధి కాకుండా వుంటారని, మేము అలాగే చెబుతూ వుంటామని మనవి చేస్తున్నాను. కనుక మంత్రిగారు స్వయంగా అన్ని ప్రాంతాలు తిరిగి వారికి కావలసిన సౌకర్యాలు కలుగచేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ సి. హెచ్. మల్లికార్జున :—అధ్యక్ష మహాశయా; మంత్రిగారు ఈ సారి సాంఘిక సంక్షేమ పద్దును ప్రవేశ పెట్టినారు. ఇందులోఈ సాంఘిక సంక్షేమం కోసం హెచ్చు ప్రభుత్వ ధనాన్ని మనం విరివిగానే ఖర్చు చేయుతున్నాము. 1956-57 సంవత్సరపు బడ్జెటు కంటె ఈ సంవత్సరం బడ్జెటులో 2-1/2 రెట్లు పెరిగిందని చెప్పవచ్చు ప్రభుత్వ స్థాయిలో తీసుకోవలసినటువంటి శ్రద్ధ తీసుకుంటూనే ఉన్నది. కాని ఈ సంవత్సరం చాల జటిలమైన సమస్య. ఇది ఒక నాటితోకాని లేక ఏదో కొంతి బడ్జెటు పద్దులను కేటాయించినంత మాత్రంచేతగాని పంపకారం అయ్యే సమస్య కాదు. ఇది సాంఘికంగా ఉన్నటువంటి దురాచారం. తరతరాలనుంచివస్తున్నటువంటి వ్యవహారం ఇది. ఇది కాలక్రమేణ ప్రజలలో జరుగుతున్నటువంటి జాగృతినిబట్టి తొలగవలసినదే-తప్ప ఇది ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టినంతమాత్రాన పరిష్కారం అయ్యే సమస్య కాదు. అయితే ఈ సాంఘిక సంక్షేమ విషయంలో ఈ పతితజాతులను ఉద్ధరించాలనేటటువంటి కార్యక్రమం మనం ఒక పవిత్ర కార్యక్రమంగా తీసుకొని మనం చాల కాలంగా కృషి చేస్తున్నాము. కాని, రాను రాను ఇది ఒక పాత కాలపు పాటగ్రింద పడిపోయింది. ఇప్పుడు ప్రభుత్వ స్థాయిలో కానివ్వండి. బయట ప్రజా ఉద్యమములో కానివ్వండి ఈ విషయంలో కనపరచవలసినటువంటి శ్రద్ధ ప్రస్తుతకాలంలో కనిపించలేదని చెప్పక తప్పదు. మంత్రిగారు తమ వివరణలో చెప్పినట్లుగా ఒక కలంపోటుతో ఈ వ్యవహారం పరిష్కారం అయేటటువంటిది కాదు. దీనికి ఇంకా తీవ్రమైనటువంటి కృషి జరుగవలసినటువంటి అవసరం ఉన్నది. ఇటు ప్రభుత్వ స్థాయిలో కానివ్వండి అటు ప్రజా ఉద్యమాల స్థాయిలో కానివ్వండి సంస్కరణ రూపంలో కానివ్వండి మరే రూపంలో కానివ్వండి ఇంకా తీవ్రమైనటువంటి కార్యక్రమాలు మనం జరుపవలసినటువంటి అవసరం ఉంది. హరిజనుల ఇండ్లస్థలాలకోసం దేశవ్యాప్తంగా అందోళన ఉన్నది. గ్రామాలకు పోయి చూచినప్పుడు ఇండ్లస్థలము లకు హరిజనులు చాల బాధ పడుతున్నారు. ఇది ప్రతిసంవత్సరం ఏదేటా బడ్జెటు

ఉపన్యాసాలలో కానివ్వండి తరువాత ఇతర సందర్భాలలో కానివ్వండి ఎప్పుడూ వస్తున్నటువంటి ఒక ఆక్షేపణగానే కన్పిస్తున్నది అంతేకాని ఇది ఒక నాటికీ పరిష్కారం అయినట్లు కనపడడం లేదు; చాలమంది సభ్యులు ఈ సభలో ఈ విషయం చాల ఆందోళనతో మాట్లాడినారు. హరిజనులు ఇండ్లస్థలములులేక ఏ విధముగా బాధ పడుతున్నది ఇక్కడ జిల్లా పరిషత్తుల స్థాయిలో కానివ్వండి పంచాయతీ సమితుల స్థాయిలో కానివ్వండి ఈ ఇండ్లస్థలములకోసం సరైనటువంటి కార్యక్రమాలు తీసుకోవడం లేదని తరువాత land acquisition వగైరా వ్యవహారాలు చాలా జాప్యం అవుతూ వున్నాయని ఆ కారణంచేత హరిజనులకు కలగవలసినంత ప్రయోజనం కలగడం లేదని ప్రతి సంవత్సరం కావలసినంత బడ్జెటుధనం laps అవుతున్నదని చెప్పి చాల ఆక్షేపణలు వినవస్తున్నాయి. ప్రభుత్వంవారు దానిని శ్రద్ధగా గమనించి ఇండ్లస్థలం సమస్య అయినా కనీసం పరిష్కారంచేస్తే చాల బాగుంటుంది. అది ఎంతో సేవ చేసినట్లుగా అవుతుంది. ఈ పతితజాతుల ఉద్ధరణకోసం ముఖ్యంగా చేయవలసినది మనం ఈ పద్దులక్రింద ఎంత ఖర్చుపెట్టినప్పటికిని వాళ్ళకు కావలసినటువంటి చదువు, ప్రతుకు తెరువుల సమస్య. ఈ రెండూ ప్రధానమైన విషయాలు. మనం చదువు విషయంలో ఇంకా కొంచెం grant పెంచినట్లైతే చాల బాగుంటుంది. ఇప్పుడు ఉన్నటువంటి గ్రాంటు సరిపోవడం లేదు. మన బడ్జెటు 419 వేలు ఉన్నప్పటికిని దానిమీద పద్దులక్రింద విభాగం చేసేవరకల్లా వాళ్ళకోసం మనం ఆశించినంత పెద్ద మొత్తం నిగలడం లేదు. చాలభాగం ఇతరత్రావాటికోసం ఉద్యోగస్థు establishment కోసం చాలభాగం ఖర్చు అవుతుంది. వాళ్ళ విషయంలో మనం ఆశించినంత అభివృద్ధి మనం సాధించలేక పోతున్నాము. అధ్యక్షా, నేను ఇంకో విషయం మనవి చేయదలచుకున్నాను. ఈ అడవిజాతుల ఈ మన్యప్రాంతములలో ఉన్నటువంటి ప్రజలకోసం మనం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము. కాని ఈ కార్యక్రమాలు ఎన్ని చేసినప్పటికిని వాళ్ళ స్థితిగతులలో మనం అనుకున్నంత మార్పు రావడం లేదు. దానికి కారణం ఏమిటంటే మనం తీసుకున్న కార్యక్రమాల ధోరణి ఎలా ఉన్నదంటే వాళ్లను అడవిప్రాంతాలలోనే ఉంచి అక్కడ ఏదోకొంత పరిశ్రమలకు అవకాశం కల్పించి కొంత విద్యా అవకాశాలు కల్పించి ఇంకా వేరే సహకార సంఘాలుద్వారా అయితేనేమి ఇతరత్రా అయితేనేమి ఏవో కొన్ని వృత్తులుకల్పించి అక్కడనే వాళ్ళను ఉద్ధరించాలనే ఒక పద్ధతిలో మనం పోతున్నాము. కాని, కాస్త మనము అనుసరిస్తున్నటువంటి పద్ధతిని ఒకపర్యాయం పునఃపరిశీలిస్తే బాగుంటుందని నాకు తోస్తూ ఉన్నది. ఎందుకంటే ఎంతవరకైతే ఈ ప్రజలు అడవులలో ఎక్కడో ఒక 10 గుడిసెలో, 5 గుడిసెలో వేసుకుని ఉన్నతకాలం వీళ్ళ విషయంలో మనం

ఎంత తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నా మార్పు ఏమీ రాదు. వాళ్ళను సామాన్య నాగరిక ప్రజలతో కలిపినప్పుడు వాళ్లు తొందరగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మన కార్యక్రమాలు ఒక పర్యాయం పునఃపరిశీలిస్తే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఇప్పుడు గ్రామాలమధ్య అక్కడక్కడ కోయగూడాలు, లంబాడీ గుడిసెలు ఉంటాయి. మనం అక్కడ ఏదో వాళ్ళ ఇండ్లు కట్టిస్తుంటాము, లేకపోతే పరిశ్రమలకోసం కొంత డబ్బు వగైరా కేటాయించి ఏదో పరిశ్రమలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోటే వాళ్ళకు వృత్తి కల్పించాలనే ఉద్దేశంతోటి కొన్ని కార్యక్రమాలు చేపడతాము. కాని ఆధ్యక్షా ఆ కార్యక్రమాలు విజయవంతముగా కొనసాగడం లేదు. ఇండ్లు వగైరా కట్టించినప్పటికిని వాళ్ళు నాగరిక ప్రజలకుదూరంగా ఉండి ఏదో జీవనంగడుపుతున్నారు కాని వాళ్ళలో మార్పు కాని నాగరికతగాని పెరగడం లేదు. కాబట్టి వీళ్ళను అడవులలో ఉంచి ఆ కార్యక్రమాలు అడవులలో అమలు జరపాలనే పద్ధతిని మనం మానివేసి సాధ్యమైనంతవరకు మనం వీళ్ళను గ్రామాలకు బస్తీలకు పెద్ద పట్టణాలకు ఆకర్షించే పద్ధతిని అమలు జరిపితే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇప్పుడు కొత్తగూడెంలాంటి industrial places ఉన్నాయి. మరి విశాఖపట్టణంలాంటి పారిశ్రామిక కేంద్రాలున్నాయి. ఈ పరిశ్రమలలో ఎక్కువగా ఆటవిక ప్రజలు ఉన్నారు. కొత్తగూడెందగ్గర సుమారు 40, 50 మైళ్ళ పరిధివరకు కోయవాళ్లు, లంబాడీలు, ఇతర ఆటవికజాతులవారు ఉన్నారు. ఆ పరిశ్రమలలోపల proportionateగా వాళ్ళకు ఆవకాశాలు కల్పించినట్టైతే వాళ్ళ జీవిత స్థాయి చాలా మారిపోతుంది. వాళ్ళు బస్తీలకువచ్చి ఉండగలుగుతారు. దానివల్ల బస్తీలలో ఉండేటటువంటి ఇతర నాగరిక ప్రజలతోబాటుగా వాళ్ళుకూడా అభివృద్ధి పొందటానికి చాల అవకాశం ఉంటుంది, ఇప్పుడు సాధారణంగా మనం చూస్తున్నాము. గ్రామాలమధ్య ఉన్నటువంటి ఈ చిన్నచిన్న పల్లెలలోపల చిన్న చిన్న లంబాడీ గుడిసెలు కోయగూడాలలోపల ఎన్నో మార్పులు తేవాలని ప్రయత్నాలుచేసినా అక్కడ స్పష్టంగా ఆ మార్పులు కనుపించడం లేదు. మళ్లీ ఆ పాతకాలపు పద్ధతులలోనే వాళ్ళ జీవనవిధానం కొనసాగిస్తున్నారు. కాబట్టి ఈ అడవులలోని మన్యప్రజలకోసం, వెనుకబడ్డ తరగతులవారికోసం చేసేటటువంటి కార్యక్రమములలోపల కాస్త ఈ మార్పు గమనిస్తే బాగుంటుందనిచెప్పి నేను అభిప్రాయపడుతున్నాను. అంటే నేను చెప్పడంలో ఈ 12 లక్షల ఈ ఆటవికజాతి ప్రజలను ఒకేపర్యాయం బస్తీలకు తరలించమని కాదు నేను చెప్పేది. కాని సాధ్యమైనంతవరకు వాళ్ళను ఆవిధంగా ఆకర్షిస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. బస్తీలలో జరిగేటటువంటి పరిశ్రమలలో ముఖ్యంగా

కోయప్రాంతములలో మన్య ప్రాంతములలో ఉన్నటువంటి పరిస్థితులలోపల ముఖ్యంగా ఈ కొత్తగూడెంలో విశాఖపట్టణంలోపట ఆ విధంగా వాళ్ళకు ఉద్యోగవసతి కల్పిస్తే బాగుంటుంది. అయితే ఇప్పుడు వీళ్లలో చదువు సంధ్యలు, విద్యావివేకాలు లేవు కాబట్టి వాళ్ళను వరం technical labourగా రీసుకోలేము. కాని కనీసం manual labourగా అన్నా మనం వాళ్ళకు ఉద్యోగవసతి కల్పించినట్లైతే 3వ, 4వ వంతు వారికి ఆ విధంగా manual labourగా వీళ్ళకు అవకాశం కల్పించినట్లైతే వాళ్ళుకూడ ఈ నగరప్రాంతములలోచేరి ఇతర ప్రజలతోబాటుగా వీళ్లు అన్ని సౌకర్యాలు అనుభవిస్తూ వీళ్లు అభివృద్ధి కావడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఈ విధంగా మనం దీనిని కాస్త ఆలోచిస్తే బాగుంటుందని నేను ప్రభుత్వంవారికి విన్నవిస్తున్నాను.

దానితరువాత అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలోపట ఈ లంబాడీలను, తరువాత ఎరుకల ఏనాదివారు ఇంకా వెనుకబడిన తరగతికిందనే ఉంటున్నారు. ఆంధ్ర ప్రాంతంలో scheduled కులాలకు లభిస్తున్నటువంటి సౌకర్యాలు ఈ తెలంగాణ ప్రాంతములలో వీళ్ళకు లభించడం లేదు. అయితే రాష్ట్రప్రభుత్వం తమ లోపం లేకుండా కేంద్రానికై తే అభ్యర్థన పంపించినది కాని కేంద్రప్రభుత్వంవారు దానిని అంగీకరించినట్లు కనుపించడం లేదు. ఇప్పటికి ప్రతి సంవత్సరంకూడ బడ్జెటు ఉపన్యాసంలోపట మంత్రిగారు ఈ విషయాన్ని ఉదహరిస్తూనే ఉన్నారు కాని ఈసమస్య మాత్రం ఇంకా ఎడతెగని సమస్యగానే ఉన్నది. ఇంతవరకు ఆది పరిష్కారం కాలేదు కాబట్టి రాష్ట్రప్రభుత్వంవారు కాస్త గట్టిపట్టుబట్టి ఈ వ్యవహారాన్ని త్వరగా పరిష్కారం చేస్తారని నేను ఆశిస్తున్నాను. ముఖ్యంగా ఒక రాష్ట్రంలో ఏట రెండు ప్రాంతములవారితో ఈ విభేదాలు ఉండడం బాగుండదు. ఆక్కడ ఉన్నటువంటి లంబాడీ, ఎరుకుల, ఏనాదిలకు ఉన్న సౌకర్యాలు తెలంగాణా ప్రాంతములో ఉండే వాళ్ళకు ఈ సౌకర్యాలు లేకపోవడం చాల విచారకరమైన విషయం. ఇది రాష్ట్ర అభ్యుదయానికిగాని సమగ్రతకుగాని చాల లోటని చెప్పక తప్పను. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వంవారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని ఈ తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి లంబాడీ, ఎరుకుల, ఏనాది మొదలైనటువంటి వారికి ఆంధ్రప్రాంతంలో ఉండేటటువంటివారిలాగా సౌకర్యాలు కలుగజేయాలని నేను వారిని అభ్యర్థిస్తున్నాను.

తరువాత అధ్యక్షా; బోర్డింగ్‌లో ఉండేటటువంటిది– గవర్నమెంటు హాస్టలు, కానివ్వండి, ప్రైవేటు హాస్టల్సులో కానివ్వండి ఉండే విద్యార్థులకు ఇస్తున్న రూ. 15 ప్రతి విద్యార్థికి ఇస్తున్నారు. ఇది స్వల్పమైనదని ఇది ఏదో దయా ధర్మంలాగ్

ఇస్తున్నట్లు కల్పిస్తున్నది కాని కనీసం ఒక విద్యార్థి బ్రతకటానికి ఆరోగ్యవంతమైన తిండి తినడానికి సరిపోయినంత amount కనీసం ఇప్పుడు నేడు గ్రామాలలో బస్తీలలో ఆయినప్పటికి ఒక విద్యార్థి చదువుకోవాలంటే నెలకు రు. 50, రు. 60లు ఖర్చు అవుతుంటుంది. కనీసం ఒక 20 రూపాయలవరకైనా బోర్డింగు గ్రాంటు పెంచినట్లైతే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. దీనివల్ల ఏదో పెద్ద మొత్తం ఖర్చు అవుతుందని కాదు. ఖర్చు అయినప్పటికిని ఇది చాల అవసరం. దాదాపు ఈ 2, 3 సంవత్సరాలనుంచి చాలమంది సభ్యులు ఈ విషయాలు ప్రభుత్వం వారితో విన్నపం చేస్తున్నారు. ఈ Houseలోకూడ ఈ సందర్భంలో చాలమంది గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయం కాబట్టి ప్రభుత్వంవారు దీనిని శ్రద్ధగా పరిశీలించాల్సిందని నేను మనవిచేస్తున్నాను. దాని తరువాత ఈ హరిజన సంక్షేమనిధి ఈ పంచాయతిసమితి అధ్వర్యంలో ఉంచకుండా ప్రభుత్వ స్థాయిలోనే ఈ కార్యక్రమం నడిపిస్తే బాగుంటుందని హరిజన వర్గానికి చెందినటువంటి శాసనసభ్యులు తరువాత ఇతర షెడ్యూల్స్ తరగతులకు చెందిన సభ్యులందరుకూడ విన్నపం చేశారు. దానిని ప్రభుత్వంవారు అంగీకరిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. పార్టీ విభేదాలు లేకుండా అన్ని పార్టీలవారు ఈ విషయంలో ప్రభుత్వానికి అభ్యర్థన చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం ఉదారంతో ఈ అభ్యర్థన అంగీకరిస్తే బాగుంటుందని నేనుఆశిస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. గంగారెడ్డి (మథోల్) :— అధ్యక్షా, ఈ సాంఘిక సంక్షేమ demandను నేను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఇప్పుడు ఎందరో మిత్రులు మాట్లాడినారు. కనినవి, వినినవి, రకరకాలుగా మాట్లాడినారు. ఎక్కువభారము వాళ్ళపైనే మోపి, అది అమలులోనికి తీసుకురావాలన్నట్లుంటే, ఈ శాఖకు సంబంధించిన వాళ్ళనే ఆ ఉద్యోగాలలో వేసినట్లయితే బాగుంటుందేమోనని అనుకొంటున్నాను. ఎందుకంటె, ఈ డైరెక్టర్లుగాని, Women Welfare అధికారులుగాని, వీరందరుకూడా అదే జాతికి అదే కులానికి చెందినవారిని వేసినట్లయితే, ఎక్కువ విమర్శించడానికి అవకాశము కొద్దిగా తక్కువై పోతుందేమో. ఇప్పుడు మనము reservation చేసినాము. Tribal seats అని ఊరికే seats చేసి, ఇక్కడ వంట చేసినంతమాత్రాన వాళ్ళకు వడ్డనలోసరి అయినటువంటిది అవడంలేదు. మొత్తము reserved seatsయితే 40, 42 Harijan seats ఉన్నాయి. నాకు నా అనుభవములో చూస్తే ఎక్కువ reserved seatsలో సంబంధం ఉన్నటువంటివాడు reserved areasలో పోలు అన్నిసార్లు హరిజన ఇళ్ళలో నివాసము చేసి,

వారు ఇంటివద్ద భోజనము చేసినాను అని అడగవలసి వస్తున్నది. ఇది మాత్రము ఎక్కువ జరగడం లేదే. ఇక్కడమాత్రం చెప్పుతున్నారు, అస్పృశ్యత నివారణ కావాలని. మరి గ్రామాలలో వెళ్ళినప్పుడుమాత్రం, నా అనుభవములోచూస్తే, ఈ గొప్పజాతివాళ్ళు, రెడ్డి, రావు అనేటటువంటి వాళ్ళకు ఏరకంగా దండాలు పెట్టుకొంటున్నారో, వాళ్ళకుకూడా అదేరకంగా దండాలు పెట్టినప్పటికీ, మరి వీళ్ళు మాత్రం ఆనుకోడానికికూడా ఇష్టపడడం లేదే! మేము మా కడుపులో పెట్టినాము, దొరా గిరా అనడం మానివేయండిరా అని, అదికూడా లేని పరిస్థితి ఉన్నది. అందు కొరకు నేను కోరేది, కొంత భారము వీళ్ళమీద వేసినట్లయితే, వేసే విధంగా మనం తలచుకొని వాళ్ళపైన మోపాలన్నప్పుడే...

శ్రీ టి వి. రాధువులు :— ఈ reserved seats లో వచ్చినటువంటి వారు ఎంతమంది ఏచేరీలో పుట్టినారో, అక్కడే ఉన్నామని, ఆగుడిసెలోనేఉన్నామని ఈరోజువరకు అక్కడే భోజనము చేస్తున్నామని, ఆ గంజే తాగుతున్నారనే విషయం గౌరవసభ్యులకు జ్ఞప్తికి తెస్తున్నాను.

శ్రీ జి. గంగారెడ్డి:—ఏ విధంగా reserved area ఉన్నదో, ఆ reserved area లోపల పంచాయితీలలో కూడా, వాళ్ళకు reservation ఇచ్చి సమితులలో కూడా reservations ఇచ్చి జిల్లా పరిషత్తులలోకూడా ఇచ్చినట్లయితే మరి పోటి పోటిగా ఏవిధంగా నడచేది తెలసిపోయేది. ఏ విధంగా reservation ఉన్నాయో, ఆదేమో స్తరుగానే సమితులలోగాని, జిల్లా పరిషత్తులలోగాని reservations చేసికొన్నట్లయితే, మరి ఇంకా ఏమో స్తరుగా వారిని. బాగుచేయడానికి ఎవకాశం ఉంటుందో అదికూడ మనము చూడడానికి వీలుంటుంది. కనీసం నేను చూస్తున్నాను. అక్కడకూడ ఏదో గ్రామాలలో, ఈ నాడు సమితులలోగాని, జిల్లా పరిషత్తులలోగాని అస్పృశ్యతా నివారణ కావాలని చెప్పేటటువంటిది ఉన్నది. కాని నాకుతోచేది, ఈ అస్పృశ్యతే కాకుండా ఈనాడు ఉప అస్పృశ్యతకూడా ఉన్నది. అంటే మాలవాళ్ళు మాదిగవాళ్ళను ముట్టడానికి ఇష్టపడరు. మరి ఏదో ఈనాడు మాతోపాటు కూర్చొని భోజనము చేయడానికి ఇష్టపడుతున్నారుగాని, ఆ మాదిగ వాళ్లే వచ్చినట్లయితే దూరముగా ఉంటారు. ఆవిధంగా ఈనాడు మనము ఏదైతే అస్పృశ్యత అని అంటున్నామో దానిలోపలకూడా ఇంకొక అస్పృశ్యత ఉన్నది. ఒక గ్రామంలో రెండు మాలవాళ్ళిళ్లు, రెండు మాదిగవాళ్ళ ఇళ్ళు ఉన్నట్లయితే, మీకు రెండు బావులు కావాలనేటటువంటి వాతావరణకూడ వస్తుంది. వాతావరణమైతే అయ్యా మీకు మాత్రం అస్పృశ్యత చెల్లేటట్లుకాదు. కాని, మాకుమాత్రం చెల్లేటట్లే, కనుక

మాకు రెండుభావులు కావాలని, అంటారు. అందుచేత మనము గ్రామాలలో వెళ్ళినపుడు వాళ్ళకు నచ్చచెప్పుతూ ఉంటే బాగుపడేదేమో. నేను చెప్పేది, హరిజన వాడలకు వెళ్లాలి అనేటటువంటి, అభిప్రాయము కలిగినప్పుడు అక్కడ గ్రామాలలో పటేలుగాని, రెడ్డిగాని, ఉండే ఆ యింటిలోదిగి, మరి ఆ వాడకు పోయినప్పుడు మాత్రము అక్కడ వాళ్ళకు వారి దుఃఖము వారి కష్టసుఖాలు చెప్పుకొనేదానికి అవకాశం చిక్కదు. ఎవరైనగాని, అక్కడికిపోయినప్పుడు తనకు తాను స్వంతంగా అక్కడ ఉన్నట్లయితే, వారి కష్టసుఖాలు గురించి, స్థితిగతులుగురించి ఇంకా లోతుగా విషయాలు తెలుస్తాయి. అందువల్ల వట్టిగా చెప్పుకొన్నంత మాత్రానకాదు. మనము ఈనాడు శాసనసభలో మాట్లాడడానికి హక్కు ఉన్నది. కాని శాసనసభ విరమించుకొని ఇక్కడనుంచి వెళ్ళినప్పటికినీ, ప్రతిగ్రామానికి వెళ్ళి, ప్రతి హరిజన వాడలోను, ప్రతి backward లోను పోయి అక్కడవారు ఉండేటటువంటి కష్టాలను తీర్చేదానికి ప్రయత్నంచేస్తే. ఇంతకంటె ఎక్కువగా వారు బాగుపడేదానికి వీలవుతుందని నేను అనుకొంటున్నాను. మరి ఈనాడు పంచాయితీలలో reservation ఉన్నది. సమితులలో reservations ఉన్నవి. ఈ reservations లో ఉండేటటువంటి సభ్యులు ఎన్నోచోట్ల సమితి meetings ను attend చేయడంలేదే. ఎన్నో జిల్లా పరిషత్తు meetingsలో attend చేయడంలేదే. నా అనుభవమునుబట్టి చూస్తే వీళ్ళు ఆమాదిరిగా చేయడంలేదే. గట్టిగా శాసనసభలో చెప్పినంత మాత్రాన ఇది బాగుపడేదికాదు. ఎందుకంటె, ఈనాడు జిల్లా పరిషత్తులో ప్రతి Standing Committee లోను ఉండేటటువంటిది ఉన్నది. ఎవరైనాగాని వారికి తెలియకటువంటివారికి సలహా ఇవ్వడానికి, ఇక్కడ సహవకాశం దొరకుతుందని కాని, వాళ్ళు అక్కడ వెళ్ళడానికి సిద్ధపడడంలేదు. సరి అయినటువంటి records చూస్తే ఈనాడు సమితుల మీటింగ్సులో గాని జిల్లా పరిషత్ మీటింగ్సులోగాని, మూడు సార్లకు మించి వాళ్ళు ఆ meetings కు హాజరుకాక పోతేకూడా జరిగి పోతూ ఉన్నది. కాని ఆవిధంగా కాకుంటే, అవకాశం దొరికినప్పుడల్లా అక్కడక్కడ దీనికి పకరపట్టు పట్టి, ఆ విధంగా దీనిని సాధించినట్లయితే మనము పెట్టినటువంటి 4కోట్లురూపాయలు సద్వినియోగము చేసినవారము అవుతాము. అక్కడ సమితులలో వాదించి అక్కడ కట్టుదిట్టాలు చేయడానికి అవకాశం ఉన్నదికదా కొని ఈవేళ మాత్రం దానికి సిద్ధపడడం లేదు. పంపకం చేయబడినటువంట డబ్బు ఆవిధంగా ఖర్చు కావడంలేదేమి స్త్రీ సంక్షేమం విషయంలో పాతకాలంలో స్త్రీలకు చదువుకోడానికి అవకాశంలేదు. స్త్రీలకుగాని, హరిజనులకుగావిచదువుకోడానికి వీలులేకుండే శాస్త్రాలు ఉన్నాయని అనుకొంటున్నాను. ఈ పంచాయితీ ఎన్నికలలో స్త్రీలకు ఒక seat ఇచ్చివారు.

కాని ఎన్నో పంచాయితీలలో స్త్రీలు నిలబడక అట్లాగే ఉండేటటువంటి పరిస్థితి ఈ నాడు ఉన్నది. ఏ స్త్రీ అయినప్పటికిని, ఈ నాడు అక్కడ పాల్గొనడానికి వాళ్ళు ఇష్టపడడంలేదు. ఇప్పుడే సుమిత్రాదేవిగారు చెప్పారు. మొగడు విడిచిపెట్టినటువంటి స్త్రీలు ఉన్నారని వాళ్ళ కొరకే సంక్షేమం కావాలని అంటే అదితేలదు. ఈ నాడు భారత్ ఖానూన్‌నుబట్టి చూస్తే, స్త్రీలు విడిచిపెట్టినటువంటి మగవాళ్ళు ఎంతోనుంది తగాదాలలోపడి ఈ నాడు మళ్లీ ఇంకొక భార్యను చేసుకొనడానికి అవకాశం లేకుండా చట్టముతో బంధింపబడినటువంటివారు, విధవలైనటువంటివారు, సంక్షేమంగా ఏదైనా చేసేది ఉన్నట్లయితే బాగుంటుంది. పాపము ఈనాడు ఎంతోమంది అనాథలకు స్త్రీలు లేక, సంసార సుఖము లేకుండా ఉన్నారు. కనుక వారి సంక్షేమంకూడా చూడవలసిన అవసరం ఉన్నది. ఉట్నూరు అనేది Tribal ప్రాంతము అక్కడ వారికి మరాటీలో చెప్పుతున్నారు. మరి States Reorganisation అయిపోయి ఆంధ్రప్రాంతములో చేరినాగాని, ఇంకా ఎందుకు మరాటీలో అక్కడ చెప్పాలో నాకు అర్థంకావడంలేదు. అక్కడ తెలుగు పెట్టినట్లయితే బాగుంటుంది. లేకపోతే ఏమవుతుందో ఏమో మహారాష్ట్రం నుంచి Mulki certificate పొందనటువంటి పరిస్థితివస్తుందేమో, కనుక ఇక్కడ మరాటీ నేర్చుకోవాలనే టటువంటి పద్ధతి మారాలని నేను అనుకొంటున్నాను. తరువాత, ఈ నాడు ఒక ప్రక్కనేను అస్పృశ్యత పోవాలని అంటూ, రెండవ ప్రక్కన హరిజనులకు ప్రత్యేకంగా colonies కట్టించేది చూస్తే, మాది అదేజాతి అదే పరిస్థితిలోనే ఉండాలనేది కనిపిస్తున్నది. దీనికొరకు, గ్రామ కంఠంలోపల ఉండేటటువంటిది ఆ భూమిని ఈ హరిజనులకు ఇచ్చేటట్లయితే బాగుంటుంది. ఆ విధంగా చేసేటట్లయితే, ఈ అస్పృశ్యత దూరము పోతుందేమో అని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. చెంచయ్య (సంతనూతలపాడు):—ఆధ్యక్షా, ఈ సాంఘిక సంక్షేమ పద్దు ప్రతిసంవత్సరం ఏదో ఒకరకంగా ఈ డిమాండు తేవాలికాబట్టి తీసుకువస్తున్నారు. అయితే ఈ సంవత్సరం కొంత పెరిగిందని చాలమంది సభ్యులు చెప్పారు. మొత్తంగామాస్తే గత 16 సంవత్సరాలనుంచి ఈ డిమాండు వస్తున్నది కాని జనాభాలో దాదాపు నూటికి 40, 49 మంది— ఈ హరిజనులు, వెనుకబడినవారు ఉన్నారు—. ఈ జనాభా నిష్పత్తి ప్రకారం ప్రతి సంవత్సరం బడ్జెటులో కేటాయిస్తూండాలి. ఆ రకంగా ప్రతి సంవత్సరం 1 కోటి రూపాయలు పెంచినా దాదాపు ఇప్పటికి ఈ పద్దు 16 కోట్లు అయినా పెరిగి ఉండవలసినది; అప్పుడు కొంతవరకు వీరి అభివృద్ధికి తోడ్పడేదిగా ఉండగలిగేదని అనుకొంటున్నాను. ఇప్పుడు ఈ డిమాండులోని మొత్తం ఏ రకంగానూ వారి అభివృద్ధి కార్యక్రమాలకు చాలదని అటు

వైపు శాసనసభ్యులకుకూడ మా కంటె ఎక్కువగా చెప్పారు. ఈ కులాలవారి ఆర్థిక స్థితి చక్కబరుచుటకు తగిన వృత్తులు కల్పించి, విద్యా వైద్య సౌకర్యాలు కల్పించి, సమూలంగా వారిని అభివృద్ధి చేయుటకు తోడ్పడేటట్లుగా ఈ డిమాండు ఉండాలి తప్ప ఏదో కొద్దిమంది విద్యార్థులకు భోజన సదుపాయాలు మామూలు కార్యక్రమాలు కాకుండా మొత్తంగా వారి జీవిత సమస్యలు పరిష్కారం చేసేట్లు ఉండాలి. ఇళ్ళ సమస్య ఉన్నది. ఇళ్ళస్థలాలకు పెట్టుకున్న అర్జీలు 15 సంగల కొకసారి శాంక్షన్ అవుతున్నవి. గుంటూరు జిల్లాలో మొత్తం 2 వేల అర్జీలు జిల్లాపరిషత్తులకువచ్చాయి. ఈ రెండు సంవత్సరాలలో పరిష్కారం చేయగలిగినది దాదాపు 7, 8 గ్రామాలలో ఇవ్వగలిగాము. ఏ గ్రామంతీసుకున్నా, 50 వేలు, 35 వేలు, 25 వేలకు పైన భూమి కొరత ఉంటోంది. ఈ దరఖాస్తులు పరిష్కారం చేయడానికి ఒక పైసా లిమిట్ లేకుండా ఉన్నది. ఒక్కొక్క దరఖాస్తు 10, 15 సంవత్సరాలు కూడ పట్టుతోందిగాని ఏ అయిదారు సంవత్సరాలకైనా రావడం అనేది మా జిల్లాలో లేదు. వీరి పరిష్కారానికి మంత్రిగారు ఒక పైసా లిమిట్ పెట్టాలి. మార్చిలోపల వచ్చిన అర్జీలకు కనీసం రెండు సంవత్సరాల పైసా కేటాయించి ఆ పైసాలోపల శాంక్షన్ చేయాలని, అందుకు ఉత్తర్వులు ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ఇళ్ళ స్థలాల సమస్యగురించి మరికొన్ని వివరాలు ఇస్తాను. ఒంగోలు తాలూకాలో రాచోళి పాలెం ఉన్నది. రెండుసార్లు వాగు వచ్చినది. ప్రధానంగా ఆ ఊరిలోపల ఒక వాగు ఉన్నది. అది ఆ పల్లెలమీద పడుతుంది. మంత్రులు రెండుసార్లు వచ్చిచూశారు; రెవిన్యూ అధికారులు వచ్చి పరిశీలించారు. అక్కడ వారికి వెంటనే ఇళ్ళస్థలాలు శాంక్షన్ చేస్తామన్నారుగాని ఇంతవరకు చేయలేదు. ఆ ఊరిలో రెండు పార్టీలు ఉండి ఆ పల్లెలుకూడ రెండు ముక్కలుగాచీల్చి రెండు రకాలుగా అర్జీలు పెట్టించారు. అది శాంక్షన్ కావాలని కొంతమంది, ఇది కావాలని కొంతమంది అర్జీలు ఇచ్చారు. ఆ రకంగా ఆ భూమికి ఇబ్బందులు వచ్చాయి. అది ఎవరికీ కాకుండ నిలబడిపోయి ఉన్నది. అక్కడ గ్రామాలలో ఉండే భూస్వాములకు ప్రభుత్వంకూడ తోడ్పడుచున్నందున, వీరికి ఇళ్ళస్థలాలు శాంక్షన్ కావడం కష్టమవుతోంది. కృష్ణాజిల్లా చినఓగిరాల గ్రామంలో 100 మంది 10 సంవత్సరాలనుంచి ఇళ్ళ స్థలాలుకోసం అర్జీలు పెట్టుకుంటే ఇల్లపు భూమి భవ్వడానికి వీలు లేదని కొంతకాలం, మెట్టభూమి భవ్వడానికి వీలులేదని కొంతకాలం, ఆవిధంగా నిలబడిపోయి ఉన్నది. రాజోలు తాలూకాలో శుక్లేశ్వరపల్లి అనే గ్రామంలో గవర్నమెంటు బంజర్లలో ఇళ్ళు వేసుకొని వ్యవసాయ కార్మికులు ఉండే వీరు ఉండటానికి వీలులేదని, భూస్వాములు వారిమీద కోర్టులలో కేసు పెట్టారు. కోర్టులో ఆ కేసు తోసివేసే వరకు హైకోర్టులో అప్పీలు చేశారు.

ఆక్కడకూడ, అది భూస్వాములకు సంబంధంలేదని అప్పీలు కొట్టేశారు. కాని రాజోలు తాశీల్దారు 6వ నెంబరు నోటీసులు జారీ చేశారు. Eviction notices ఇచ్చి వారిని బయటకు పొమ్మన్నారు. కనీసం ప్రభుత్వ భూములలోనైనా వారు ఉండేందుకు గ్యారంటీ ఇచ్చి, అక్కడనుంచి వెళ్ళగొట్టకుండ చేయుటకు చర్యలు తీసుకొనుట లేదు. చాల గ్రామాలలో ఈ రకమైన ఇబ్బందులు కలుగుతున్నాయి. సాంఘిక బహిష్కరణకూడ చేస్తున్నారు. మెట్ట తాలూకాలలో చాలచోట్ల కూలి చాలుట లేదని, కూలిరేట్సుకొరకు ఐక్యంగా ఉండి హరిజనులు నిలబడి 0–4–0 పెర గాలని అడిగితే, ఆపేరుతో వారిని బాయ్ కాట్ చేయడం ఊరిలోకిరానివ్వకుండ సరుకులు ఇప్పించకుండ చేయటం, సోషల్ బాయ్ కాట్ చేయడం జరుగుతోంది. తూర్పునాయుడుపాలెంలో హరిజనుల నీటి సమస్య వచ్చింది. అక్కడ హరిజనులు చాలకాలంనుంచి మంచినీరు పోయించుకునే పద్ధతి ఉన్నది. నీరు ముంచుకొనుటకు ప్రయత్నంచేస్తే అక్కడ ఉన్నవారు నీరుముంచుకొనుటకు వీలులేదని, ఈ రోజు– ఆ సమస్య పరిష్కారం అయినాకూడ– అక్కడ ఉండే గైకాంగం వారికి భూములలోకి రానివ్వకుండ ఉండటంవల్ల వారు బయటకు పోయి పనిచేసుకునే దుస్థితి పట్టింది.

స్కాలరుషిప్స్ విషయం జాప్యం జరుగుతోంది. మార్చి ఆఖరుకు స్కాలరు షిప్స్ రావడం లేదు. వారికి ఆ సౌకర్యాలు కలుగజేయకపోతే విద్యార్థులకు నష్టం జరుగుతోంది. హైస్కూలులో సీటు దొరికితే, హాస్టలులో సీటు దొరుకుట లేదు. విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోంది. అందువల్ల మొత్తంకలిపి హాస్టలు మేనేజి మెంటు కూడ హైస్కూలు హెడ్ మాస్టర్‌కో, ఎవరికో ఒకరికి కప్పజెప్పకపోతే ఇబ్బందులు కలుగుతున్నవి. హాస్టలులో భోజనమునకు స్టూడెంటుకు రు. 15 చొప్పున ఇస్తున్నారు. ఈనాడు ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగినవి. అందువల్ల ఆ మొత్తం పెంచి రు. 20, 25 చొప్పున ఇవ్వకపోతే లాభం లేదు.

వారికి భూములు పంచిపెట్టకపోయినా, ఇళ్ళస్థలాలు ఇవ్వకపోయినా చచ్చిన తరువాత ఆ శవాన్ని పూడ్చుటకు స్మశానం అయినా ఆడుగుతూంటే కొన్ని గ్రామా లలో అక్కడనే మనిషిమీద మనిషిని పాతిపెట్టవలసిన అవసరం ఏర్పడింది. కనీసం 4 గజాల స్మశానభూమి అయినా, చచ్చిపోయినతరువాత పాతిపెట్టుటకు ఖాళీ దొరుకు తుందా అంటే లేదు. అందువల్ల రామరాజ్యమని, సోషలిస్టుతరహా సమాజ నిర్మాణ మని, చెప్పుకుంటున్న రోజులలో, కనీస్తం మనిషి శవాన్ని పూడ్చిపెట్టుటకు జాగా, తినుటకు తిండి, ఉండుటకు ఇల్లు ఇవైనా కనీసం లేనప్పుడు మనం ఏ రకంగా సోష లిస్టు విధానంలో వెళ్ళుతున్నామో మీరంతా ఆలోచించవలసిన అవసరం ఉన్నదని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఆర్. నరసింహారామయ్య (పర్కాల్):—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు మీద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. హరిజన హాస్టలు విద్యార్థులకు ఇచ్చే రు. 15లుతోవారికి తిండి సరిపోక విద్యకు కొంత ఆటంకం జరుగుతోంది. అది రు. 20లు చేస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నాను. హరిజన హాస్టల్సు అని తీసివేసి పేదవారి హాస్టల్సు అనే పేరుతో నడిపించాలని ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉన్నట్లు తెలుస్తోంది. అది మంచిదేగాని, ప్రతి హాస్టలులోను హరిజనులకొరకు 50 శాతం సీట్సు రిజర్వేషన్ ఉండాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అంటరానితనంగురించి, మనకు 16 సంవత్సరాల సారథ్యం వచ్చినప్పటికీ ఏ మాత్రం ముందుకు పోలేదని, అస్పృశ్యతా నివారణ జరగలేదని ఖచ్చితంగా చెప్ప దలచుకున్నాను.

హరిజనులు ఇళ్ళస్థలాలనుగురించి ఎంతో బాధ పడుతున్నారు. ప్రతి గ్రామం లోను పెద్దపెద్ద రైతులు అక్కడ భూములు సేద్యం చేసుకొంటున్నారు. అది హరిజనులకు ఇళ్ళ స్థలాలకు కావాలంటే లేరంటున్నారు. అటువంటి భూములు ప్రభుత్వం వారు వెంటనే పరిశీలించి హరిజనుల ఇళ్లస్థలాలకు కేటాయిస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సబ్సిడీ బావులగురించి, 750 సబ్సిడీ, రు. 1250లలోను ఇస్తున్నారు. సరైన వాల్యుయేషన్ ఉంటేనే ఇస్తామంటున్నారు. వాల్యుయేషన్ చేయుటకు హరిజనులకు ఎవరూ కనబడుట లేదు; బ్లాకులోకూడా ఎవరూ లేరు. ఈ విషయం ప్రభుత్వమే చూస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ఖారిజ్ ఖాతా, పోరంబోకులు చేసుకొంటున్నవారికి వారిపేర పట్టాలు కాలేదు. ఈ వాల్యూ హరిజనులగురించి కొంత తగ్గింపుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఇప్పటికికూడ గ్రామాలలో వోటర్సులిస్టు తయారు చేయుటలో పటేలు, పట్వారీలు, హరిజనులుగాని వెనుకబడినవారుగాని వారి ఇంటిపేరు సరిగాలేక వర్గంపేరు, కులంపేరు పెట్టుకుంటే 'రాజిగాడు' అనే శబ్దాలు వాడుతున్నారు. అటువంటిది లేకుండ చేయాలని కోరుతున్నాను.

బంజర్ల పంపకంలో వ్యత్యాసములకు సక్రమంగా జరిగేటట్లు చూడవలెనని కోరుతున్నాను. లావోని భూములు ఖారీజ్ ఖాతా, బంజర్లు, పోరంబోకులు— హరిజనులకు

లభించుట లేదు; భూములున్నా రైతులకే దొరుకుతున్నవి. పట్టేలు పట్వారీలను హరిజనులు తృప్తి పరచలేక పోయినందున, వాటిని భూములున్నవారికే ఇచ్చారు. ఈ బంజరుభూముల విషయంలో హరిజనులకు న్యాయంజరిగేట్లు చూడాలని కోరుతున్నాను.

ఊరికి ఒకటి రెండు మైళ్ల దూరములో హరిజనవాడలు ఉంటున్నవి. అక్కడ వారికి ఒక స్కూలు కావాలంటే రెండు నిట్టూర్పు పాక వేస్తారు. గోడ ఉంటే కప్పు ఉండదు, కప్పు ఉంటే గోడలు ఉండవు; ఆ స్కూలుకు బిల్డింగు కావాలంటే కంట్రిబ్యూషన్ కావాలంటున్నారు. కంట్రిబ్యూషన్ విషయమై గ్రామ సర్ పంచ్ ను గాని, గ్రామ పెద్దలనుగాని విచారిస్తే వారు పట్టించుకోరు. హరిజనవాడలోని స్కూల్సుకు కంట్రిబ్యూషన్ లేకుండ బిల్డింగ్స్ నిర్మించాలని కోరుతున్నాను.

స్కాలర్ షిప్స్ సకాలంలో అందుటలేదు. మార్చి తరువాత ఇవ్వడం జరుగుతోంది. స్కాలర్‌షిప్స్‌కోసం సైరపీ చేసుకొనుటకు పట్టణాలకు వస్తే వారికి ఇచ్చే స్కాలర్‌షిప్స్‌కన్ని, వాటికోసం తిరిగే ఖర్చులు ఎక్కువవుతున్నాయి. సకాలంలో స్కాలర్‌షిప్స్ వస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ఇంతకుముందు గంగాధర్ గారు మాట్లాడుతూ ఈ సోషల్ వెల్ ఫేరు డిపార్టుమెంటులో మనం కాకండా హరిజనులకే ప్రత్యేకంగా యిస్తే బాగుంటుందేమోఅని అభిప్రాయం చెబుతున్నారు. మేము, మీరు,- అనే వాదన తెస్తున్నారు. అది సరైనది కాదు. ఈ సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు హరిజనులకే కాదు. ఇంకా వెనుకపడిన జాతులు ఉన్నవి. ఇందులో ఉపజాతి, ఉపకులం, ఉన్నవని ఆయన చెబుతున్నాడు. కాని, ఈ రెడ్లలోకూడ చిన్నరెడ్డి, పెద్దరెడ్డి అని ఉండవచ్చును; అది వారికి తెలియక పోవచు ను. ఈ విషయం వారు కొంత విచారంగా మాట్లాడారు. అది సరైనది కాదని అనుకొంటున్నాను.

గ్రాంట్స్ తక్కువ ఉన్నవని జిల్లాపరిషత్తులలోగాని, సమితులలోగాని ఉడిగిపోతే బాగుంటుందని అంటున్నారు; ఇక్కడ ఆడగడం మంచిది కాదని వారి అభిప్రాయం అయితే అది సరైనది కాదు. ఇక్కడనుంచి గ్రాంటు ఎక్కువ కోరితే అక్కడ విడుదల అవుతుంది. అక్కడనుంచి ఇక్కడ అయ్యేది కాదు. ఈ విషయంలో నేను దీనికి విచారం తెలుపుతున్నాను.

గ్రామాలలో ఇంతవరకు దేవాలయాలలో హరిజనులను ప్రవేశించనివ్వడంలేదు, అందుకొరకు ప్రభుత్వమువారు ఒక ప్రత్యేక కమిటిని వేసి అస్పృశ్యతానివారణ గురించి. హరిజనోద్ధరణగురించి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి జిల్లాలో తిరిగి ఈ హరిజనులకు

న్యాయంగా, సాంఘికంగా ఏవైతే హక్కులు జరగాలో అవి శ్రద్ధగా పరిశీలించి వారికి కలుగజేయాలని కోరుతున్నాను.

తెలంగాణా గ్రామాలలో హరిజనజాతికిచెందిన సిందువాళ్ళు అనేవాళ్ళు పల్లెటూళ్ళలో భాగవతాలు, నాటకాలు వేస్తుంటారు, వారికొరకై తబలా, హార్మన్, పెట్రోమాక్సు లైట్ – ఇటువంటివి బ్లాకులనుంచి కంట్రిబ్యూషన్ లేకుండ ఇప్పించాలి. ఆ విధంగా వారి కళసుపోషించి ముందుకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నంచేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న (ఊరవకొండ):– అధ్యక్షా, ఈ బడ్జెటును నేను సమర్థించ లేనందులకు విచారము తెలుపుతున్నాను. ఇది అన్ని డిమాండ్లకన్న ఉత్తమోత్తమమైనదని అంగీకరిస్తున్నారు. ఇప్పటికి 13 సంవత్సరాలునుంచి జరుగుతున్న ప్రణాళికల అనుభవాన్ని బట్టి చూస్తే వాటిఫలితం, సమాజంలో అట్టడుగున పడిఉండే వారికి, ఏమీ ఆస్తుపాస్తులు లేనివారికి లభించలేదని, వారు యథాస్థితిలోనే ఉన్నారనేది అగ్రనాయకులనుంచి అందరూ చెప్పుట జరుగుతోంది. కనీసం ఈ డిమాండు అయినా వారి అభివృద్ధికి అన్నిరంగాలలోను తోడ్పడేదిగా ఉన్నదా అంటే ఈ రు. 4,19,50,800 డిమాండు సముద్రంలో చుక్క–వేసినట్లున్నది. సముద్రంలో చుక్క–వేస్తే ఆనీరు ఎక్కువ అవుతుందా? అదేవిధంగా ఈ డబ్బు వీరి అభివృద్ధికి తోడ్పడుతుందని మనవిచేస్తున్నాను. కొంతమంది శాసనసభ్యులు చెప్పారు. ఈ మొత్తంలోకూడ పూర్తిగా అది ఉద్దేశించిన వారికి చేరకుండ అందులో రెండుభాగాలకు పైగా ఇతరులు కాజేయడం జరుగుతోందని, అది జరగకుండ చూడాలని చెప్పారు. మంత్రిగారు ఈ స్టేటుమెంటులో వ్రాశారు. "ఒక్క కలంపోటుతోగాని, మంత్రదండం ఉపయోగించిగాని, ఈ మార్పులు తేవడం సాధ్యంకాదు" అన్నారు. అయిత ఇరుపక్షాలనుంచి మాట్లాడిన శాసనసభ్యులు చెప్పారు–ఇది ఏ విధంగా దుర్వినియోగం అవుతోందో చెప్పారు. ఆ దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రయత్నం చేయాలి. ఈ allotments కూడ ఖర్చుచేయలేక పోతున్నారు. సాధక బాధకాలు ఏమిటో తెలుసుకొని rectify చేసి ఖర్చు చేయాలని కోరుతున్నాను. Beggar homes అని హైదరాబాద్‌లో పెట్టినారు. ఈ beggar homes పెట్టేదాని నుంచి దేశంలో ఆర్థిక విధానాన్ని అభివృద్ధిచేసే దానికి అవకాశం ఉన్నది. వాళ్ళంతా బోళాతురులుగా ఉండి వచ్చే ఆదాయంలో బొక్కవ్వ భాగం వాళ్ళే కాజేసేవారుగా ఉంటారు కాబట్టి beggar homes ఆర్థికాభివృద్ధి చేయడానికి చాల తోడ్పడుతున్నాయి. Leprosy ఎక్కువగా పెరిగిపోతున్నది. Beggar leprosy

ఉండే దానినుంచి దేశంలో leprosy పెరిగి పోయేదానికి అవకాశాలు ఏర్పడతాయి. కాబట్టి leprosy ని అరికట్టడానికి, వాళ్ళు ఆర్థికాభివృద్ధి పెంపొందించడానికి సోమరులుగా ఉండి ప్రజల ఆదాయంపైన ఆధారపడకుండా ఉండడానికి రాష్ట్రం మొత్తానికి ఈ department ను ఎక్కువ చేయాలని మనవి చేస్తున్నాను. స్త్రీల సంక్షేమ శాఖ చాల బాగా పనిచేస్తున్నది. దానికి కేటాయింపు చాలతక్కువ చేశారు. ఈ సంక్షేమ శాఖ అభివృద్ధి చెందడానికి ఎక్కువగా కేటాయింపు చేయాలని నేను కోరుతున్నాను. ఫ్రీ బేసిక్ తరగతులు అని ఉన్నవి. ఆ item క్రింద డబ్బు చాల తక్కువ కేటాయింపు చేశారు. Compulsory education పెట్టాము. బీద వాళ్ళ కుటుంబంలో పెద్దపిల్ల ఉంటే, ఆ పిల్లను schoolకి పంపించేదానికి వీలులేదు. ఆ పిల్ల స్కూలుకు వెడితే అంతకంటె చిన్నపిల్లను కాపాడేవారు ఉండరు. తల్లి తండ్రులు యిద్దరు పనికిపోతూ ఉంటారు. ఆటువంటప్పుడు చదువుకోవాలంటే చాల కష్టం. compulsory education fail అవడానికి ముఖ్యకారణం. తల్లులు పనికిపోయే వాళ్ళు పిల్లలను ఆ స్కూలులో విడిచిపెట్టిపోతే, ఆ తల్లులు వచ్చేవరకు వీళ్ళు చూచుకొంటూ ఉంటే పనిచేసే దానికి అవకాశం ఉంటుంది. గ్రైతుకూలీలకు ప్రణాళికలోగాని డిమాండులలో గాని ఏ విధమైన సహకారం సహాయం చేసేదానికి అవకాశం లేదు కాబట్టి కనీసం ఈవిధంగానైనా, ఈ schools ఎక్కువచేసి రాష్ట్రం మొత్తానికి ఆ అవకాశం కలిగిస్తే compulsory education fail కాకుండా ఉంటుంది. చాలమంది బీద కుటుంబంలో ఉండేవారంతా చదువుకొనే దానికి ఆ స్కూలు వీలవుతుంది. హరిజన కాలనీస్ అంటున్నాము. హరిజన కాలనీస్‌కు 750 రూపాయలవరకు డబ్బు యిస్తున్నాము. అనంతపురం జిల్లాలో ఉరవకొండ తాలూకాలో బ్రహ్మండంగా రెండు కాలనీలుకట్టారు. కొనకొండలో ఒకటి, ఉరవకొండలో ఒకటి. దానిలో 200 గదులవికొన్ని ఉన్నాయి. కొన్ని 300 గదులవరకు ఉన్నాయి కాని వాటిలో చేరినవారు ఎవరూ లేరు. కడుతూ ఉంటేనే ఒకటొకటి పడిపోతున్నాయి. కంట్రాక్టరులకయిస్తే ఆ కంట్రాక్టరులు డబ్బు ఖర్చుచేశారుగాని అవి మాత్రం సరిగా కట్టలేదు. వెంటనే పడిపోయినాయి. కలెక్టరుగారికి ఎన్నోదఫాలు చెప్పాను. ఎవరూ అందులోపోయి చేరడంలేదు. దానికిబదులు వీమిజరుగుతున్నదిఅంటే కష్టపడి వేసిన దూలాలు మొదలైనవి తీసుకుపోయి ఎవరంతటివారు అమ్ముకు పోవడం జరుగుతున్నది. ఇల్లు ఉన్నవారికే ఎక్కువభాగం allot చేశారు. ఇల్లు లేకుండాపోతే అందులోచేరి repair చేసుకొనేవారు, ఇల్లు ఉండేవారికి ఎక్కువగా యిచ్చినారు. అందులోకి పోతే శవాలు, అస్థిపంజరంతో ఎవరూ పోవరుగా ఉండేవారు. ఇటువంటి కట్టడాలు కట్టడంవల్ల నిష్ప్రయోజనమైపోయి వాటిని వేలం వేస్తు

కొనిపోయి అమ్ముకోవడం జరుగుతున్నది. కాబట్టి అవన్నీ పరిశీలనచేయించి యిండ్లులేని వారికి కేటాయించితే, వారుపోయి అందులో చేరడానికి అవకాశం వస్తుంది. గవర్న్ మెంటు డబ్బుకూడ వృధాకాకుండా సద్వినియోగం అవుతుంది. ఆవిధానం చేయాలని నేను కోరుతున్నాను. హరిజన house sites కొరకు బ్రహ్మాండంగా అర్జీలు పెట్టారు ఎవరికీ site యిచ్చిన పాపాన పోలేదు. కనీసం sites అయినా యిస్తే వాళ్ళైనా స్వంతంగా యిల్లు కట్టుకొనేదానికి అవకాశం ఉన్నది. ఉరవకొండ తాలూకాలో గడ్డికాల్ గ్రామం ఉన్నది. అక్కడ హరిజన sites acquire చేయడం జరిగింది. డబ్బు యివ్వడంకూడ జరిగింది. 6, 7 ఏండ్లు అయింది. మళ్ళీ ఆ possession వైతు తీసుకొని ఉంటే ఆ వైతునుంచి విడిపించి హరిజనులకు కేటాయించేదానికి ప్రభుత్వం పూనుకోకుండా ఉన్నది. ఎన్ని అర్జీలు పెట్టుకొన్నప్పటికీ నిష్ప్రయోజనంగా ఉన్నది. రాష్ట్రం మొత్తానికి Compensation యిచ్చి ఈ దినంకూడ హరిజన్స్‌కు కేటాయింపుచేసి వాళ్ళు యిండ్లు కట్టుకొనేదానికి అవకాశం లేకుండా ఉండే యిండ్లు ఎన్ని ఉన్నాయో దయ్యాప్తు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో నూటికి 6 వంతులు వెనుకబడిన వర్గం హరిజనులు, tribes, గిరిజనులు ఉన్నారు. Untouchabiltty పోవాలి అంటున్నారు. ఈ untouchability కలం పోటుతో, మంత్రదండంతో పోదు. హరిజనుడు స్వయంగా జీవించేదానికి ఆధారం ప్రభుత్వం ఏర్పాటు చేసినవాడు అతడు యితర మానవులతో సమానంగా మాట్లాడ గలుగును. తప్పు చేస్తే వ్యతిరేకించి, దండింప చేసేదానికిగాని తిరుగుబాటు చేసే దానికిగాని అవకాశం ఉంటుంది. ఎప్పుడూ ధనికుల చేతులలో భూస్వాముల చేతులలోపడి వాళ్ళ దయా దాక్షిణ్యాలపైన ఆధారపడి జీవించి ఉండేంతవరకు ఈ untouchability పోవడానికి అవకాశంలేదు. కాబట్టి Banjar lands మొదలైనవి 5 ఎకరాల వరకు యిచ్చి వాళ్ళు స్వంతంగా బ్రతకడానికి ఆస్కారం కలిగించిన నాడే, జంకుగొంకు లేకుండా పెత్తనదారులతో సరిసమాన హోదాతో బ్రతకడానికి అవకాశం ఉన్నది. Untouchability పోతుంది. పోలీసు సిబ్బంది పెడతాము. ఆ బాధలలో నీరు తెచ్చుకోండి, Other Castes తెచ్చుకొనే బాధలలోనుండి నీరు తెచ్చుకొనే దానికి అధికారం ఉన్నది. ఆది గవర్న్ మెంటుకాని హరిజనులను అందులో దిగమని ప్రభుత్వం హుకుం జేసినప్పటికి దిగలేకుండా పోతున్నారు. కారణం ఏమిటో ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం పోలీసు సిబ్బంది తో యిష్టుడు దింపి స్తుంది. పోలీసువాళ్ళు పోగానే వీళ్ళను ఎవ్వరూ మాలికి పిలవరు, వాళ్ళ యిళ్ళల్లో పని చేయించరు. వాళ్ళు తిరిగడానికి తిండిలేకుండా చేసిన వాళ్ళు అవుతారు. ఈ development అంతా show గా కనబడుతుంది. ఎన్నడు

యిది వాస్తవంగా జరుగుతుందంటే వాళ్ళు కాళ్ళమీద వాళ్ళు నిలబడి జీవించేదానికి అవకాశం ప్రభుత్వం కలుగ జేసినవాడు, ఎక్కువకులం అని చెప్పుకొనే వాళ్ళను ప్రతి ఘటించి వాళ్ళ హక్కులను నిలబెట్టుకొనే దానికి అవకాశం ఏర్పడుతుంది. అందాకా అవకాశం లేదని మనవి చేస్తున్నాను. లంబాడీలకు యిల్లుకట్టుకొనే దానికి 350 రూపాయలు యిస్తున్నారు. 350 రూపాయలతో ఎలా యిల్లు కట్టుకోగలుగుతాడు? హరిజనులకు యిది వరకు 750 రూపాయలు యిచ్చేవారు. ఇప్పుడు లంబాడీస్‌కు తక్కినవాళ్ళందరికి 350 రూపాయలు యిస్తే, 350 రూపాయలకు ఏమి వస్తుందో అర్థంకాకుండా పోతోంది. వాళ్ళకుకూడ కనీసం 750 రూపాయలు యిస్తే వాళ్ళు ఎక్కడైనా స్థలం చూచుకొని తక్కిన డబ్బు శ్రమ దానమో ఏదో చేసుకొని యిల్లు కట్టుకొనేదానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ఆహార ధాన్యాల ధరలు ఆకాశానికి ఎంటుకొనిపోయి ఉన్నాయి. డబ్బు పెట్టినా ఏమీరాదు. అటువంటప్పుడు హరిజన subsidised hostels లో పిల్లవాళ్ళు 1/2 రూపాయితో ఏ విధంగా జీవనం చేస్తారు. 1/2 రూపాయి తిండితిని ఏ విధంగా చదువుకోగలుగుతాడు. Marks ఎక్కువ రావాలి అంటున్నారు. ఇన్ని marks వస్తేనేగాని కాలేజీలలో సీట్లు యివ్వము అంటున్నారు. అర్ధకడుపు అన్నం పెట్టి ఇంటో అన్ని సౌఖ్యాలు, సుఖాలు అనుభవిస్తున్న పిల్లలతో సమానంగా marks తెచ్చుకొని వాళ్ళతో ఏవిధంగా compete చేయగలుగుతాడు? ప్రభుత్వం దీనిని గమనించి వారియొక్క అభివృద్ధికోరి నెలకు కనీసం 30 రూపాయలైన అధికం చేయకపోతే వాళ్ళు చదువుకోలేకుండా పోతున్నారు అని మనవి చేస్తున్నాను. హరిజనులు, మాల అనేదానికి ఒకమిత్రుడు చెప్పాడు. హరిజనుల యిండ్లలోకి మాలవాళ్ళను రానీయరు. మాలవాళ్ళ యిళ్ళలోకి హరిజనులను రానీయరు అని చెప్పుతున్నారు. ఉగ్రజాతుల లోనే ఒకరిపిల్లలను ఒకరు చేసుకోరు ఆర్థికంగా అభివృద్ధి చెందినారు. బ్రహ్మాండంగా చదువుకొన్నాము. అన్ని విజ్ఞానాలు సంపాదించుకున్నాము. అయితే మనకు కూడ ఆలోటు ఉన్నది. ఈదినం కూడ రెడ్డియింట్లో కమ్మవాళ్ళు చేసుకొనేట్లులేదు కమ్మవాళ్ళ యిళ్ళలో రెడ్డివాళ్ళు చేసుకునేటట్లు లేదు. బ్రాహ్మణుల యిండ్లల్లో క్షత్రియులు చేసుకొనేటట్లు లేదు. అయితే వాళ్ళల్లోమాత్రం యిదిలేదు. ఇది కొరతబడింది వాళ్ళు ఆ విధంగా సరిపడితేనే, ఆవిధంగా దిద్దుకొన్నప్పుడే అభివృద్ధి అవుతారు అంటే, ఆదితప్పు అని నా అభిప్రాయం మనమందరం వాళ్ళను ఆ విధంగా తీసుకురావాలని కోరుతున్నాను.

*Mr. Deputy Speaker*:—The House now adjourns to 4 P. m.

The House adjourned to meet again at Four of the clock.

The House reassembled at Four of the Clock.

(*Mr. Deputy Speaker in the Chair*)

***Discussion on the Statement made by the Minister for Planning and Panchayat Raj on 13th March 64 re: elections to Gram Panchayats, Reorganisation of Panchayat Samithi Blocks and elections to Panchayat Samathis and Zilla Parishads.***

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, గ్రామపంచాయితీబిల్లుచట్టం అయిపోయినతర్వాత regrouping of the villages పని బాధాపూర్తిఅయిపోయింది. చట్టంలోని నిర్ణయాల కనుగుణంగా, జిల్లాకలెక్టర్సు పంచాయితీరాజ్‌కు సంబంధించిన ఆఫీసర్సు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, డిస్ట్రిక్ట్ పంచాయితి ఆఫీసర్స్, వీరందరూ బాధాపూర్వకంగా ఆ నూత్రాలను అనుసరించి ఆపనిని పూర్తిచేయడం జరిగింది. రెండు కిలో మీటర్సుకు పైనవున్న అన్ని గ్రామాలనుకూడ సెపరేట్ పంచాయితీలుగా చేయడం, అంతేగాకుండా రెండు కిలోమీటర్సు లోపలవుండి, పాపులేషన్ వెయ్యికి మించివున్నట్లయితే దానిని సెపరేట్ పంచాయితీగా చెయ్యాలనే యీ నూత్రాలన్నిజిల్లాపరిషత్తు, పంచాయితీ సమితి జనరల్ బాడీ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఈపరిస్థితిలో మంత్రిగారు ఒక స్టేటుమెంటు యిచ్చారు. ఆ స్టేటుమెంటు చూడడంతోనే చాలా దిగ్భ్రాంతి కలిగింది. ఎందుకంటే 18—1—64 న గ్రామ పంచాయితీచట్టం అసెంబ్లీకి వచ్చింది. ఈ స్టేట్‌మెంట్ ప్రకారం 18—1—64 నాడు వీపంచాయితీలయితే యిదివరకే డిస్మిస్ అయివుండేనో వాటితోనే గ్రామపంచాయితీ పరిపాలన జరుగుతుండి. ఎన్నికలుకూడా అసెంబ్లీపై జరుగుతాయనే నిర్ణయం మంత్రిగారు Table పై పెట్టడంతో ఏ ఉద్దేశంతోనయితే చట్టం చేయడం జరిగిందో దానికంతా యిదొక గొడ్డలిపెట్టు అయినదని చెప్పవచ్చు. ఈ నాడు అనేక ప్రాంతా

లలో పరిస్థితులు అనేక రకాలుగా వున్నాయి. ఇది వరకు వాటి నిర్మాణం ఎలాజరిగి ఉన్నదో, మంత్రిగారు ఆయాజిల్లాలు, తాలూకాలు, గ్రామాలలో పర్యటించి అన్ని విషయాలు తెలుసుకుని వున్నారు. అన్ని విషయాలూ తెలుసుకునికూడా యీ విధంగా ఎందుకు చేయవలసి వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఉదాహరణకు మనవి జేస్తాను. నరసంపేట తాలూకాలో దాదాపు నాలుగుసంత్సరాల క్రిందట ఎన్నికలు జరిపారు. అక్కడ ఏజన్సీ ఏరియా వున్నది. అక్కడ గ్రామపంచాయితీ కమిటీలను నిర్మాణంచేసే సందర్భంలో ఏ ప్రాతి పదికపై చేశారు? ఏ ప్రిన్సిపుల్స్‌ను దృష్టిలో ఉంచుకుని చేశారు? అవన్నీ మంత్రిగారికి తెలుసు. అదే విధం ఖమ్మంజిల్లాలో ఇటువంటివి అనేక వుదాహరణలు వున్నాయి. నేను నరసంపేట నియోజకవర్గంగూర్చి చెబుతాను ట్రైబల్ ఏరియాకు పంచాయితీలలో ట్రైబల్ బ్లాకు ఏర్పాటుచేశారు. అలాగే ఖానుపురం పంచాయితీ వున్నది. దానికి సంబంధించిన map కూడా నేను తీసుకొన్నాను. మంత్రిగారు చూడదలచుకుంటే చూడవచ్చు. ఆ వివరాలు నేను యిస్తాను; నారు పర్యటిస్తున్న సమయంలో ఆ వివరాలన్నీ వారిదృష్టికి తీసుకురావడం జరిగింది. Regrouping అన్యాయంగా జరిగింది కాబట్టి, యిక ముందు సరిజేస్తామని కూడా అప్పుడు వారుచెప్పారు. ఈసందర్భంలో రెండు, మూడు పంచాయితీలకు సంబంధించి సభదృష్టికి తీసుకురా దలచుకున్నారు. వేములపల్లి అనేగ్రామం వున్నది. కోయ పాపులేషన్. ఆ గ్రామంక్రింద 27 గ్రామాలను కలిపి ఒకపంచాయితీ కమిటీని ఆ రోజున ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ఏ గ్రామంకూడా 10 మైళ్లకు లోపలలేదు. 30, 40 మైళ్ళు వున్న గ్రామాలుకూడా ఆ గ్రామపంచాయితీ కమిటీ క్రిందవున్నాయి. అలాగే ఖానాపురం కమిటీక్రిందకూడ 35మైళ్ళ గ్రామాలున్నాయి ఈ పరిస్థితులలో వీటన్నింటినీ మునుముందుకూడా యిలాగే కొనిసాగించాలి. ఇంత దూరంగా వుండడంచేత ఆ ప్రెసిడెంటు, ఆ మెంబర్సుకు ఆఫీసు ఎక్కడవున్నదో నయినా తెలుసా? ఆ విషయాలన్నీ సవినయంగా మంత్రిగారు వచ్చినప్పుడు చెప్పుకొనడం జరిగింది. రెండు సంవత్సరాలక్రింపటనే వారు అంగీకరించి వున్నారుకూడా దీనికి మంత్రిగారు యిప్పుడేమి సమాధానం చెబుతారు? ఇంకొక విషయం. ఇవన్నీ మల్టీ కాన్‌స్టిట్యూయన్సీస్. ప్రతి ఓటర్ ఆరువోట్లు వేయవలసి వుంటుంది. రిజిస్ట్రేషన్స్‌కూడా సరిగాలేవు. ఇటువంటిపరిస్థితులలో ఇంతదూరంనుండి రావడం ఎంత

కష్టమో ఆలోచించండి. అంతేగాక, ఈసందర్భంలో డిలిమిటేషన్‌కు సంబంధించిన రిపోర్టులో చెప్పిన భాగాన్నికూడా నాను దృష్టిలోకి తీసుకోమన్నాను.

"There are about 15,000 gram panchayats in this State. Under the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and the rules made thereunder, any revenue village or part thereof with a population of not less than 500 and a distance of more than 2 kilometers away from the main village, may be constituted into a separate gram panchayat. With the implementation of this provision it is expected that the total number of gram panchayats in the State may go upto about 19,000."

మంత్రిగారు తమ statement లో కూడ యీ విషయం చెప్పారు.

"Representations have also begun pouring in for and against such regrouping and also complaining that the criteria are not being uniformly followed in respect of villages now being regrouped. The Government found by a preliminary examination of the proposals sent by the Collectors that there is some substance in the apprehension.

Because there are two kinds of opinions, for and against, what is the apprehension that the Government is having ? Is it 'for' or is it 'against', I am unable to understand.

The hon. Minister further stated. "Hon. Members have also brought to the notice of the Government many pratical difficulties in the matter of implementation of

these rules especially in the Telangana area where the hamlets are not clearly demarcated in the revenue records.'' Clearగా demacrcate చేయని hamletsను దృష్టిలో పెట్టుకొని మొత్తం గ్రామాలను regroup చేయడం ఎట్లా సాధ్యం అవుతుంది? అదే విధంగా కొన్ని గ్రామాలలో ఒక్కొక్క గ్రామంలో 2 వేల జనాభా కలిగి లేకపోతే వేయి జనాభా కలిగివున్న గ్రామాలకు కూడా కలపడం జరిగింది. ఒకటి, రెండు గ్రామాలలో factions ఉన్నందువల్ల ఒక గ్రామంలోని పంచాయితీ కమిటి మెంబర్సు ఆ గ్రామ పంచాయితి కమిటీలో ఎన్నడూకూడ పాల్గొన్న పాపాన పోలేదు. వారిని గ్రామ పంచాయితీ చట్టంక్రింద cease చేయడం జరిగింది ఇక పంచాయితీ రాజ్ ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో మంత్రిగారే సెలవివ్వాలి. Regrouping చేయడం యిప్పుడు సాధ్యం కాదు అంటున్నారు. సమయం పట్టుతుంది అంటున్నారు. కాని, అది వాస్తవం కాదు. Regroupingకు process అంతా పూర్తయిపోయింది. గ్రామాలలో declare చేయడంకూడ జరిగింది. Hamletsను గ్రామ పంచాయతీ కమిటీల తీర్మానాలతోసహా, matsతో సహా, cessకూడ విభాగం చేయించి కలెక్టరులదగ్గరకు రావడం, తదుపరి జిల్లాపరిషత్తుల దగ్గరకు రావడం, చర్చించటం జరిగింది. ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వం యిప్పుడు యిది సాధ్యం కాదనే అవగాహనకు వచ్చించంటే కేవలం అది రాజకీయ ప్రయోజనాలదృష్ట్యా నచ్చినట్లే నేను భావించడానికి కారణాలన్నట్లు నేను చెప్పక తప్పదు. పంచాయతీ బిల్లు చర్చల సందర్భంలో మంత్రిగారు చాల clear wordsలో హామీ యిచ్చారు. ఆ హామీల ప్రకారం regrouping జరుగుతుందన్నారు. పంచాయతి సమితికి direct elections కావాలని పట్టుపట్టిన సందర్భంలో అనేక గ్రామాలలో కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయబోతున్నాము, అవి ఎక్కువ కావడంవల్ల పంచాయతి కమిటి ప్రసిడెంటునుకూడ ఎత్తుకొనిపోవడానికి సాధ్యంకాని పరిస్థితి వస్తుంది. భయపడవలసిన పని లేదు. Direct elections యిప్పుడు సాధ్యం కాదు, practicul difficulties వున్నాయని ఆ నాడు చెప్పారు. వాళ్ళి ఉపన్యాస భాగాలలో ఆ విధంగా వున్నప్పుడు వారు మాట నిలబెట్టుకోలేదని అంటుకోవో కారణాలున్నాయని అనుకోక తప్పదు. మంత్రిగారిపై కొన్ని pressures వున్నాయి. అవి ఎట్లా జరిగాయో నేను చెప్పను

డంసాధ్యంకాదు కాని ఒక నిర్ణయం జరిగి, కలెక్టర్లకు ఆదేశాలిచ్చి, వాటి ప్రకారం regrouping తయారైన స్థితిలో, అకస్మాత్తుగా యీ విధంగా ప్రకటించడం విచిత్రమనిపిస్తోంది. వారిచ్చిన report లోనే 2 opinions వున్నాయనిచెప్పారు. ఒకే ఒక opinion వున్నది. కలెక్టరులు, క్రింద staff, యీ పని చేయలేము అసాధ్యం అని ఎన్నడో తెలుపలేదు. తెలిపినట్లు మంత్రిగారు తమ ప్రకటనలో తెలియజేయలేదు. మరి, మంత్రిగారేమి చెబుతారో అర్థం కావడం లేదు. గ్రామాలు దూరంగా వుండి క్రొత్తగా పంచాయితీగా declare కావడానికి అర్హతలన్నీ వున్నప్పుడు వెంటనే చేయాలి. 9 పంచాయితీలు నర్సంపేటలో వుండే 28 పంచాయతీలు declare చేశారు. మళ్లీ original statusకు పోవలసిందే కదా. అట్లా అయితే ఏ ఉద్దేశంతో గ్రామాలన్నీ ఒక యూనిట్‌గా చేయాలనుకొంటున్నారో అది సాధ్యం కాదు. శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్లానింగ్ కమీషనులో ప్రముఖపాత్ర వహించివతరువాత 'Planning in India' అని ఒక పుస్తకం వ్రాశారు. ప్రతి గ్రామానికి గ్రామపంచాయతి కమిటీ, ఒక విలేజి కో-ఆపరేటివ్ సొసైటీ వుండాలని ఆ గ్రంథంలో వ్రాశారు. దానిని దృష్టిలో పెట్టుకొనే యీనాడు planning అంతా జరుగుతుంది. ఈవేళ మంత్రిగారు యిట్లా ప్రకటించడంతో ఏమనుకోవాలో అర్థం కావడం లేదు. గ్రామ పంచాయతీ ఆస్తులలో 34 పెక్షను ప్రకారం ప్రభుత్వం సర్వాధికారాలు చేతిలో పెట్టుకొని వుంటుంది. ఎప్పుడైనా ఏ గ్రామాన్నయినా విడదీయాలన్నా, కలపాలన్నా అధికారం వుంది. ప్రభుత్వం దానిని దుర్వినియోగ పరుస్తుంది అని చర్చ సందర్భంలో మేము ప్రభుత్వంతో దెబ్బలాడినవాడు మంత్రిగారు చట్టంలో పెట్టడానికి వీలు లేదు, రూల్సులో తెస్తానని హామీ యిస్తున్నారు. Rules తయారుచేసి గజిటులో కూడ ప్రచురించారు. Statementలో అంద చేయడం జరిగింది. ఈ పరిస్థితులలో యిది సాధ్యంకావడం ఏ విధంగా భావ్యమవుతుందో మంత్రిగారే చెప్పాలి. రీ-గ్రూపు కార్యక్రమం చేయకపోతే అనేక యిబ్బందులున్నాయి. గ్రామాభ్యుదయ కార్యక్రమాలలో ఆ గ్రామనివాసులకున్నంత శ్రద్ధ యితర గ్రామవాసులకుంటుందనుకోవడం అనుమానాస్పదము. Roads, drinking wells, school buildings

వంటి విషయం వచ్చినప్పుడు, కొన్ని గ్రామాలు కలిపి ఒకే పంచాయితీ కమిటీగావుంచే ప్రసిడెంటు అయినవారు తన గ్రామానికి చెందిన కార్యక్రమాలలో శ్రద్ధ తీసుకొని, మిగతా గ్రామాలను అశ్రద్ధచేయడం ఆచరణలో చూస్తున్నాము. అందువల్ల మంత్రి గారు యిప్పటికైనా తమ original stand కోశాలని, తమ అభిప్రాయం మార్చు కోవాలని మనవిచేస్తున్నాను. ఎన్నికల కార్యక్రమాలే ప్రకటించాము, electoral rolls publish అయిపోయాయి, nominationsకు dates వేశాం, election dates fix చేశాం, అనవచ్చు. రెండురోజులక్రిందట యిళ్ళకు వెళ్ళినప్పుడు electoral rolls బాగాడులపై అంటించారు. ఇంతట్లో telegram orders వచ్చాయి. V. L. Ws.కుకూడ అందాయి. విలేజి ఆఫీసర్సు అందరికీ electoral rolls publ sh చేయవద్దని చెప్పడం జరిగింది,ఆపేశారు. అన్నిటినీ publish చేసి regrouping జరిపి ఎన్నికలు జరపడానికి ఎంతకాలం పట్టుతుంది? ఒక నెలా, రెండు నెలలా లేక 4 నెలలా? Regrouping చేయకున్నా 18-1-64 పూర్వం పంచాయితీలను దృష్టిలో పెట్టుకొని చేయాలంటే ఎన్నికలు కొంతకాలం పొడిగించినా అభ్యంతరం లేదు. కాని, పాత పంచాయతీ పద్ధతులమీద ఎన్నికలు జరపడం చాల అన్యాయమని మనవి చేస్తున్నాను. Blocksను divide చేస్తున్నారు. Delimitation వల్ల area, population ఎక్కువ చేస్తున్నామని, existing blocks తగ్గించారు. ఇప్పడున్న blocks కాకుండా కొత్తగా High Power Committee recommend చేసిన blocks దృష్టిలో పెట్టుకొనిమాత్రం ఎన్నికలు జరుపుతామంటున్నారు. ఇంతవరకు blocks divide కావడం ఏ యే blocksలో ఏ యే గ్రామాలుంటాయో, ప్రాతిపదిక ఏమిటో తెలియలేదు. ఆ blocksను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు జరుపుతాము కాని పంచాయతీలుమాత్రం ఫెసకటివే వుంటాయని ప్రభుత్వం అంటోంది. మొత్తం 448 బ్లాకులుంటే 142 బ్లాకులు తగ్గిస్తున్నామని చెప్పారు. పాత పంచాయితీలతో ఎన్నికలు జరిపి 306 బ్లాకులతో పంచాయతీ సమితుల నిర్మాణంచేస్తారు, జిల్లా పరిషత్తు ఎన్నికలు జరుపుతామంటున్నారు, దానిని ఎందుకు ఆపులుపరుస్తున్నారో మాకు అర్థంకావడంలేదు. పాత పంచాయితీలు అట్లాగే ఉంటాయి. కొత్త

పంచాయితీలు రావు. కాని బ్లాకుల విభజన అయిపోతుంది, బ్లాకులసంఖ్య తగ్గిస్తాము అంటున్నారు. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని గ్రామపంచాయితీ నిర్మాణంవరకు మాత్రం తప్పనిసరిగా పునరాలోచించాలని మరొకసారి చెబుతున్నాను. నరసన్నపేట తాలూకా ములుగు, tribal areas, ఏజెన్సీ ప్రాంతాలలో చాల defective పంచాయితీలు ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు పునరాలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. పెద్దయ్య :—అధ్యక్షా, గ్రామ పంచాయతీ కమిటీలు, పంచాయతీ సమితుల విషయాలు తమద్వారా మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను. క్రొత్త పంచాయతీ చట్టం ప్రకారం పాత పంచాయితీలు ఒక్కొక్కటి మూడు పంచాయితీలుగా విభజన జరిగింది. దేవరకొండ తాలూకాలో గునవనపల్లి ఇప్పుడు మూడు పంచాయితీలుగా కావలసి ఉంటుంది. ఒక గ్రామానికి మరొక గ్రామానికి ఆరుమైళ్ళు, ఏడుమైళ్ళ దూరం ఉంటున్నది. అంత దూరంలోని గ్రామాలను విభజించి పంచాయితీ సర్ పంచ్‌కు పోలే గ్రామాలతో సంబ సంబంధం లేదని V. L. Ws.కు అప్పగించి సర్‌పంచ్‌కు నోటీసు ఇవ్వడంకూడ జరిగింది. ఆట్లా ఏర్పాటు చేసినతరువాత ఇప్పుడు మార్పులు తీసుకురావడం సమంజసంగా లేదని మనవి చేస్తున్నాను. ఒక గ్రామపంచాయితీ సర్ పంచ్ మూడు గ్రామపంచాయితీలకు సర్‌పంచ్ కావడం అంత మంచిగా లేదు. ఏ గ్రామానికా గ్రామం వేరుగా ఉంటేనే బాగుంటుందని అనుకున్నాము. చింతపల్లి పంచాయతీ సమితులో దాదాపు 20 మైళ్ళ దూరాన గ్రామాలున్నాయి. సమితి స్టాండింగ్ కమిటీలు కాని జనరల్ బాడీకాని మీటింగ్ జరిగినపుడు మారుమూల ప్రదేశాలలో ఉండే కుదాబత్తుపల్లి, శివన్నగూడెంలాంటి గ్రామాలకు ఉత్తరాలు పంపినా చేరడం లేదు. కరకరాలుగా ఇబ్బంది పడుతున్నారు. సమితి నాంపిల్లిలో ఉండాలని కొంతమంది చింతపల్లిలో ఉండాలని కొంతమంది ఇదివరకు తగాదాలు పడి రెండు గ్రామాల తగాదాలు 'టక్కీమ్' చేయకుండా ఉండిపోయింది. ఏరియా ఒక ప్రక్క, సమితి ఒక ప్రక్క అయిపోయింది. ఆ గ్రామం ఈ గ్రామం అని కాకుండా మంత్రిగారు పెంట్రరులో బ్లాకు ఉండేటట్లు చూడాలని చెబుతున్నాను. పాత రూల్స్ మార్చి క్రొత్తరూల్స్

తెచ్చారు. ఏ గ్రామానికి ఆ గ్రామం పంచాయితీగా ఉంటేనే బాగుంటుంది. లేకపోతే ప్రజలకు సర్పంచ్‌కు సంబంధం లేకుండా, సర్పంచ్ ఎవరైనది ప్రజలకు తెలియకుండా ఉండిపోతుంది. ఏ ఊరి కా ఊరు అయితే రెవెన్యూ లెవెల్‌లోకూడ బాగా ఉంటుంది. ఒక ఊరివనీషిపోయి మరొక ఊరిలో పెత్తనం చేయాలన్నా పన్నులు వసూలు చేయాలన్నా, రకరకాలుగా ఇబ్బందులు వస్తున్నాయి. క్రొత్త చట్టమే బాగా ఉంటుందని మంత్రిగారిదృష్టికి తెస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె: అప్పారావు (కైకలూరు) :— ఆధ్యక్షా, ప్రణాళికా శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన కోట్ పై కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఇప్పుడే మిత్రుడు మాట్లాడుతూ regrouping పని పూర్తి అయినది, రాజకీయ ప్రయోజనంతో చేసినట్లు కనబడుతోంది, అన్యాయం అంటూ చెప్పారు. ఆసలు ఒక విధంగా ఈ శివారులను చీలదీసి distanceను కాని జనాభానుకాని ప్రాతిపదికగా చేసుకొని పంచాయితీలుగా ఏర్పడడం చాలా అవసరమనే భావన అంతా అనుకున్నాము. అయితే తగాదాగా అనేక విషయాలలో అనేక సందేహాలు వచ్చాయి. దూరాలలో వ్యత్యాసాలున్నాయి. రెండు కిలోమీటర్ల దూరం అన్నపుడు నా నియోజక వర్గంలోని రెండు శివారుల విషయం నా దృష్టిలోనికి వచ్చింది– మలపరాజగూడెం, రావికుంట అనేవి రెండు కిలోమీటర్లపైగా దూరంలో ఉన్నాయని మలపరాజగూడెంవారు చెబుతారు, కలెక్టరుగారి లెక్కలలో 1.6 కిలోమీటర్లు ఉంది అంటున్నారు. తరిల్లి గ్రామంనుంచి అక్కడ ఏ పాయింటునుంచి కొలిచారనే విషయంలో తరిల్లి గ్రామంనుంచి కొలిచారా, దానికి దరిదాపులో కొంత మంది ఇండ్లు కట్టుకుంటారు కాబట్టి ఆ ఇండ్లదగ్గర నుంచి శివారులను కొలిచారా అనే విషయం చర్చలోనికి వచ్చింది. జనాభా విషయం వచ్చేసరికి ఈ శివారు అంటిపెట్టుకుని మరొక గ్రామం శివారు ఉన్నది. అది, ఇది కలుపుకుంటే వెయ్యి జనాభా అవుతుంది. Distance విషయం ఏమైనా కొదువగా ఉన్నా, ఒకే వీధి, ఒకేపుంత మధ్యగా ఉంది, ఊటుకూరు శివారు అది, తుమ్మిడి శివారు ఇది, రెండూ కలిపితే వెయ్యి జనాభాకుపైగా ఉన్నాము, తరతరాలుగా మేము పంచాయితీకి సోచుకోలేదా అనే విషయంగా చెబుతున్నారు. రావికుంట గ్రామంలో తుమ్మిడి శివారు,

వాడవల్లి శివారు రెండూ కలిపి ఉన్నాయి. మధ్య ఒక వీధి అడ్డం. ఒక గ్రామానికి రెండు కిలోమీటర్లు పైగా ఉంటుంది; ఒక గ్రామానికి మూడు కిలోమీటర్ల పైగా ఉంటుంది. అయిదువందలలోపుగా రెండు మక్కలు ఉంటాయి. రెండు కలిపితే ఎక్కువగా ఉన్నాయి. దూరాల విషయంలో కానివ్వండి, జనాభాలోలోని చిక్కుల విషయం కానివ్వండి– ఇవన్నీ చాలామంది మంత్రిగారి నోటీసులోకి తీసుకు రావడం, తరువాత కలెక్టర్లుకూడ కొంత చిక్కు లున్నాయనే విషయంగా అంగీకరించడం ఇవన్నీ జరగడంబట్టి వాయిదా వేయడం వాయిదా జరిగిందనే విషయం మంత్రిగారు సెలవిచ్చారు. చాలా సంతోషం. ఇందులో మరొక చిక్కు కూడా ఉంది. Unanimous resolution అని నాకు తెలిసిన ఒక పంచాయతీ కాదు అంటున్నారు. మాకు నోటీసులే అందలేదు, ఇది unanimous resolution కాదని ఇద్దరు మెంబర్లు సంతకంపెట్టి పిటిషన్ ఇవ్వడం జరిగింది. దూరాల విషయంలో జనాభా విషయంలో unanimity విషయంలో శివారులను కలిపి పంచాయతీ ఇవ్వడానికి అవకాశం ఉందనే విషయంలో పరిశీలన జరుగవలసి ఉంది. కలెక్టర్లు సహజంగా అనేక రకాలైన కార్యభారాలతో సతమతమవుతున్న సందర్భంలో అదనపు పన్ను పనుళ్ళ విషయంలో సతమతమవుతున్న సందర్భంలో ఏ D. P. O. గారో క్రింద ఉండే Extension Officer గారో తయారుచేసిన ప్రపోజల్సునే కలెక్టర్లు ప్రభుత్వానికి పంపడం జరిగింది. కొన్ని అప్పీల్సు చేయాలనుకున్నా వ్యవధి లేక పోయింది. కొన్ని ప్రభుత్వానికి సరాసరి submit చేశారు. కొన్ని మావద్దనే submit చేయడానికి సావకాశంలేని తరుణంలో ప్రభుత్వంవారే ఈ నిర్ణయం తీసుకోవడం చాల సంతోషం. కొంత నష్టం జరుగుతుందని కొన్ని కార్యక్రమాలు చేసుకోవాల్సిన్నని ఇవి వీర్వడతాయని కొంతమంది ఆశించారని మిత్రులు చెప్పారు. కొన్ని ఇబ్బందులు నిజంగా ఉన్నాయి. నా గ్రామం మంచి చెడ్డలు నేనుచూచు కొరటాను, నా ఆదాయం ఖర్చుచేసుకుంటాను అనే ఆశ కల్పించి ఒక నోటిఫికేషన్ ఇచ్చి ఈ రోజు లేకుండా చేశారు అంటే కొంత నిరుత్సాహం ఉంటుంది. ఒక న్యాయం చేకూర్చేముందు, ఒక బలీయమైన అన్యాయం ఉందని వారు చెప్పినప్పుడు ఆ అన్యాయాన్ని సవరణచేసికదా, న్యాయం చేసేది; రెండూ చెడ్డలే అయినా తక్కువ చెడ్డనే

కథా మనం ఏరుకోవాలి. ఈ విషయంలో మంత్రిగారికి ఒక మనవి చేస్తున్నాను. శివార్లలో రెండు కిలోమీటర్లుపైగా ఉండి, లోపలఉండి, పొచ్చు జనాభా ఉండి, చాలా neglect అయిన శివార్లు అవి; ఎక్కడా ఏ తల్లి గ్రామంకాని ఏనాడు ఈ శివార్లకు కలిపడ్డ ఖర్చు పెట్టలేదు. ఏడెనిమిది సంవత్సరాలుగామాలి చీలతీయండి అని అడుగుతున్నారు. కర్నూలులో ప్రభుత్వం ఉండగానే రాజకుంటవారు ప్రయత్నం చేయడం ప్రారంభించారు. ఈ నాటివరకు వారికి పంచాయతీ ఏర్పడ లేదు. ఈ కొలతబద్దలో ఈ లోపాలుండడంవల్ల ఏర్పడడానికి అవకాశం లేదు. ఇటువంటి విషయాలలోకూడా ఆపుచేసుకుంటున్నాము. మరల అయిదు సంవత్సరాల వరకు ఈ పంచాయితీలే పడి ఉంటాయి. అపుడు ఈ శివార్లలో ఏమి కావాలో దేని మాకుకూడా కష్టంగానే ఉంది, గతంలో అనేక సంవత్సరాలుగా వారు నష్టపోయి ఉన్నారు. Neglect కాబడి ఉన్నారు. ఈ నాడు అశచూపి ఏర్పడడానికి అవకాశం ఉంది అనుకున్నప్పటికి కొన్ని ఇబ్బందులు వచ్చాయి. మంత్రిగారు చెప్పిన పాయింట్లు గమనించాము, వాటిని సవరించడానికి అవకాశం ఉంది. ఎన్నికలు ఆపుచేయడంవల్ల వాటి విషయంలో ఒక నిర్ణయం మనం చేయవలసి ఉంది. అయిదు సంవత్సరాలవరకు మీ ప్రభుత్వం ఇంతే అని చెప్పకుండా వారికి ఉన్న జనాభా basis మీదనే అయిదు సంవత్సరాలలో మొత్తం గ్రామానికి వచ్చే అయిదేటులో వారికి ఉండే దామాషాలో ఖర్చు చేస్తామని ఆ శివారు గ్రామాలకు ఒక ఆర్డరు ఇస్తే బాగుం టుందని మనవి చేస్తున్నాము. ఇది చాలా అవసరం, ఆధ్యక్షా. శివారు గ్రామం జనాభా కానీయండి, వేరే దానికి ఉన్న ఆయకట్టు కానీయండి ఏదో ఒక దామాషా పెట్టుకుని (ప్రత్యేక పట్టం లేదు) ఆ దామాషా ఖర్చు పెడతాం, మా గ్రామంలో విధిగా ఖర్చు పెట్టిస్తాం అనే పద్ధతిగా ఉత్తరువు జారీ చేయవలసినదిగా విన్నవించుకుంటు న్నాము. నిబంధనలో ఉన్న ప్రొవిజోల్లో grouping ఉంది, అధ్యక్షా Reconsideration లో మరల గ్రూపింగ్ తలపెట్టవద్దు. డెల్టా ఏరియాలో పెద్ద అవసరం లేదు. వీలు చిన్న గ్రామం అయినా కొంత ఆదాయం కలిగినవి ఇవ్వడంగాని ఇవ్వ కూడదు అని ఆదాయం కలిగి ఉన్నాయి. ప్రయత్నం ఉంటుంది. గ్రూపింగ్ లేని సందర్భంలో ఒకటి రెండు పంచాయితీలకు ఈ ఖాతాలలో వ్రాయించబడే పద్ధతి

ళలో గ్రూపింగ్ పద్ధతి వదులుతున్నారు. 25 సంవత్సరాలనుంచి చిన్న గ్రామం అయినప్పటికీ ఏడెనిమిది వంశల ఆదాయం కలిగిఉండి వారి ఇండ్లను వారు చక్కబెట్టు కొని సమితిలో ఏదో రూపేణా వికేంద్రీకరణ కార్యక్రమాలలో భాగస్వాములుగా ఉన్నారు. భాగస్వాములుగా ఉన్నవారిని గ్రూపింగ్ పద్ధతి పెట్టి వారికి ఉన్న అవకాశం లేకుండా ఉండేటటువంటి పద్ధతి చేయవద్దని మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఈ మధ్య కొన్ని విషయాలు వచ్చినాయి, శివార్లలో ఆదాయం ప్రాతిపదికే తీసుకున్నప్పుడు చాలా ఇబ్బంది వస్తున్నది. కొన్ని శివార్లు వంద, రెండు వందల రూపాయల ఆదాయం రానివి ఉన్నాయి. ఇప్పుడు ప్రకటించిన నిబంధనలు ప్రకారం పరిచాయితీ ఏర్పడడానికి సావకాశం ఉంది. ఆదాయం లేనప్పుడు ఏమి చేస్తారనే విషయంగా తెలంగాణాలో, ఇతర చోట్ల కొన్ని విన్నాం. అయినప్పటికి ఆశ చూపించాము. ఆటువంటి వెనుకబడిన ప్రాంతాలలో కేవలం ఆర్థికం అనే విషయంలో కఠినమైన నియమం పెట్టకుండా కొంచెం ఉదారంగా చేయవలసిందిగా కోరుతున్నాను. హరిజనులకు షెడ్యూలు కులాలు ఉండే ప్రాంతం దూరం ఎక్కువైనా 300 జనాభా అయినా సరే పంచాయతీ ఏర్పాటు చేస్తాం అన్నారు. చాల సంతోషం. అటువంటిచోట్ల హరిజనులకు భూములు ఉండవు. ఆదాయం ఏర్పాటు చేయవలసి ఉంటుంది. పంచాయతీకి ఆవసరమైనవి ఏర్పాటు చేయవలసినదే. అందులో సందేహం లేదు. వారి ఇల్లు వాకిళ్ళు చక్కబెట్టుకోడానికి తగిన ఆదాయంకూడా కల్పించవలసి ఉంది. ఆస్తులు పంచటం విషయం జనాభా ప్రాతిపదికమీద ఉదారంగా వారిని [illegible] ఉంటుంది. సమితుల విషయంలో కొన్ని ప్రొపోజల్సు ముందు పెట్టారు. కమిటీ రిపోర్టు ఉన్నది. మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటులో ప్రస్తానించిబడిఉన్నది. చూసిచూసి ప్రభుత్వంవారు కడపటి నిర్ణయాలు చేసుకున్నారు. ఆర్థికంగా పరిస్థితి [illegible] stage one పోయి stage twoకి వచ్చి ఖర్చుకు సరిపడే వరుమానం లేదని కొన్ని సుందరాబ్దాలలో తీసుకున్నారు. ఏది ఎట్లా ఉన్నప్పటికీ పంచాయితీలలో మట్టుకు కొన్నే కొన్ని యిబ్బందులున్నాయి. అయిదు సంవత్సరాలు పొడిగించడం ఒక విధంగా మంచిదే. కాని ఈ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుతూ విరమిస్తున్నాను.

श्री रामचन्द्रराव देशपांडे (नारायणखेड) : अध्यक्ष महोदय। जब मैंने माननीय पंचायतराज मंत्री का बयान समाचारपत्रों में पढा तो मुझे आश्चर्य हुआ। हमने यहां पंचायतों के लिये एक बहुत बडा कानून बनाया। उसके नियम भी बने। ग्रामों में उनकी प्रसिध्दि भी होई और आज मंत्रीजी का एक बयान आता है कि पंचायतों के एलेक्शंस इस कांनून के अधीन नहीं होंगे बल्कि पुराने कानून के अधीन होंगे। यह बहुत ही आश्चर्य की बात है। जब मैं अपनी कांस्टिटुवेंसी में गया तो हमारे पास के लोग इस संबन्ध में पूछने लगे। जब यह कानून नहीं बना था तो उसी समय कुछ(Executive directions) के तहत (regrouping) की हवा चलने लगीथी। रीग्रुपिंग होकर पंचायत समिति लेवल पर यहा काम हुआ। और पंचायतें कम होंगी य ज्यादा होंगी यह सब बातें तैय हुअीं। इसके बाद कानून बनगया। रूल्स के तहत भविष्य में कितनी कम होंगी कितनी ज्यादा उनकी लिस्ट बनकर तैयार होगई फिर रूल्स बने और उनको गजेट में पबलिश किया गया। उनके तहत फाइनल लिस्ट भी बनगई। इसके बाद सेकशान ३ के तहत कलेकटरका नोटिफिकेशन भी गांव में चलागया। और जैसा कि अभी कुछ वक्ताओं ने कहा है एलेक्टोरल रोल्स भी बनकर पबलिश

होगये। और फिर मुझे यह देखकर बडी हैरानी हुअी जब कि मैं दो ग्रामों में गया मेरे साथ दो विलेज लेवल वरकर्स भी थे। हम वह लिस्ट लेकर ग्रामों में पब्लिसिटी के लिये जाते हैं - जब एक ग्राम से दूसरे ग्राम में पहुँचते हैं तो क्या देखते हैं कि हमारे पीछे एक चपरासी आता है और हमसे कहता है कि वह आर्डर्स (withdraw) करलिये गये हैं। इसलिये वह रूल्स वापस लेजाना चाहता है। यह देखकर मुझे पुराने जमाने की वह बात याद आगई जब कि कोअी अधिकारी कहीं आरडर्स लेकर अपने घोडे पर सवार होकर जाता था तो वह अपना मुँह घीडे के पीछे की ओर रखा करता था ताकि यह देखता रहे कि कहीं दूसरा सवार को और आरडर तो नहीं लारहा हैं। मुझे यह बात कहने पर क्षमा करे। यह वात मेरीं समझमें नहीं आती। लोगों से यह कहा गया कि अधिकार का विकेन्द्रीकरण होगा। इससे जनता को अधिक से अधिक अधिकार मिलेगा। ग्राम पंचायतें बनेंगी तो लोगों को अपने ग्रामों को सुधारने का अवसर मिलेगा। लौग इसके लिये तैयार होगये और यह समझा रहे थे कि जब हमारा ग्रामराज होगा तो इससे अधिक से अधिक स्वतंत्रता रहेगों। हम अपने लिये अच्छे से अच्छे काम करसकेंगे। लेकित अब मंत्रीजी को यह स्टेटमेंट

देखकर लोग बडे निरूत्साहित होरहे हैं। यह समझमें आनेवाली बात नहीं है। यहां यह बतलाया गया है कि

Representations have already been appearing for and against such re-grouping and also complaining that criteria are not being firmly followed.

क्या criteria है यह समझमें आनेवाली बात नहीं है। क्या रूल्स में जो criteria बतलायागया है वह follow नहीं होगा। यह नहीं बतलाया गया कि इसमें क्या त्रुटियां हैं। इसके बाद कहागया है कि सरकार को कुछ apprehension है कुछ practical difficulties हैं यह किस प्रकार है समझमें नहीं आता। एक नोटिफिकेशन जाता है। उसके संबन्ध में instructions दिये जाते हैं - उसके रूल्स बनाये जाते है। फिर लिस्ट बनाओ जाती है। पुराने और नये रूल्स को ध्यान में रखते हुओ यह सब काम किया जाता हैं। क्योंकि हमारे पास हैदराबाद में पुराना हैदराबाद ग्राम पंचायत एक्ट था और आंध्र मे आंध्र पंचायत एक्ट है। इन दोनों को सामने रखते हुओ जो draft rules बने उनमें अधिक से अधिक पंचायतों की गुंजाइस रखी गई। लेकिन अब कहजाता है कि कुछ प्रेक्टीकल डिफिकलटीज हैं। यह किस प्रकार हैं समझमें

आनेवाली बात नहीं है। मुझे इस संबन्धे में कुछ कलेक्टर्स से बात करनेका अवसर मिला तो उनसे पूछा कि इसमें क्या डिफिकलटीज हैं वह किस प्रकार है तो वे मुझे कोओ डिफिकलटी नहीं बतलासके - केवल इतना ही कहा कि हमको जो आरडर मिला है बस उसी की तामील करना है - ओर कोओी बात नहीं। मेरी समझमें नहीं आता कि आखिर क्या प्रेकटीकल डिफिकलटीज़ हैं। कमसे कम उनका कुछ (idea) दिया जाता तो उनपर विचार किया जासकता था।

एक और बात यह कि धारा ३ के तहत नोटिफिकेशन दिया जाता है- फिर बनते है। वह कनफर्म confirm होजाते है। फिर नोटिफिकेशन को withdraw किया जाता है। यह किस प्रकार होसकते हैं मुझे इस बारे में संदे हैं। विशेषत : ऐसी सूरत में जब कि कानून में लिखा हुआ है कि हर मौजे को अधिकार होगा कि वह इन नियमों के अधीन अलग पंचायत बना सकता है- अर्थात उसके लिये अलग अलग शर्तें बतलाओी गई है। वे इन शर्तों को पूरा करते है। लोगों को नोटिफिकेशन इश्यु होगया। लोगों को मालुम होगया कि हमारे ग्राम को पंचायत मिल रही है। जब इसके बारे मे नोटिफिकेशन इश्यु होगया तो मैं पूछना चाहता हूँ कि इस एक्ट के किस रुल के तहत with-drawing power of the notification किसी को प्राप्त है? यह होसकता है कि कोओी एकशन लिया गया है और उसको withdraw किया

जाये। लेकिन नोटिफिकेशन को withdraw करने का अधिकार कहीं भी नहीं है। रुल्स मेकिंग पावर है। लेकिन वह भी करना हो तो योग्य प्रकार से करना है। (Executive direction) के तौर पर भी उसको नहीं किया जासकता।

एक और चीज मैं यह अर्ज करुँगा कि पंचायतों की re-grouping की आवश्यकता है। और इसके लिये कई चीजों को ध्यान मे रखा गया है। उदाहरणार्थ मैं बतलाऊँगा कि मेरी कांस्टुटुवेनसी मैं नदी नाले-पहाड पत्थरों का एरिया है। वहां जो पुरानी पंचायतें थीं वह तीन चार मील के अन्दर के एरिया के अन्दर बनाओ गई। लेकिन उनमे दरमियान में कुछ औसे बडे नदी नाले या पेहाड हैं कि एक ही पंचायत मे इधर से उधर और उधरसे इधर आना जाना मुशकिल है। यह कठनाइयां हैं। इनको दृष्टिगत रखते हुये लोगों में एक्ट से एक प्रकार का समाधान होगया था कि हमारे ग्रामके लिये अलग पंचायत बनजायेगी। हमको अपने ग्राम के कारोबार अपने हाथ मे लेने का अधिकार मिलजायेगा। लेकिन आज यह स्टेटमेंट देखने के बाद यह मालूम करके बडा दुःख होता है पंचायत वैसी ही रहेगी जैसी कि पहले थी। यह समझमें आनेवाली बात नहीं है। एक तरफ तो नओ पंचायतें नहीं बनेगी और दूसरी तरफ पंचायत समितियों और ब्लाक्स के बारे में आप एक ऐसी रिपोर्ट को अमल में लाने के लीये तैयार हैं जिसके बारे में अभी निर्णय हीं नहीं

हुआ है। ओर आप re-grouping को जिसका पूरा प्रोपोज़ल आपके सामने है जिसके रुल्स बनचुके है - जिसका प्रासेस तैयार है उसको अमलमें लाना नहीं चाहते। यह क्या बात है समझमें नही आती। मैं तो नही समझता कि कोअी प्रेक्टीकल डिफिकलटीज हैं। इसमें तो कोअी संदेह नहीं कि राज कारोबार में विकेन्द्रीकरण की आवश्यकता समझी गई। और इसको कार्यान्वित करने के लिये निर्णय लियां गया। और फिर अब पंचायतें पुरानी ही ढंगकी की होना कोअी योग्य बात नहीं है।

कानडक्ट आफ एलेक्शंस के संबन्ध में भी एक बात संदेहात्मक है। Draft rules बनचुके हैं ओर वह नोटिफिकेशन मे भी आचुके हैं। लेकिन उसका नोटिफिकेशत अभी पबलिश नहिं हुआ है। लेकिन जो दूसरी बातों के बारे में नोटिफिकेशन अभी पबलिश नहीं हुआ है। लेकिन जो दूसरी बातों के बारे मे नोटिफिकेशन पबलिश भी होचुका है वह withdraw भी होरहाहै। यह प्रोग्रेम दिया जाता है कि एलेक्शन फलां तारीख को होंगे। क्या यह हैदराबाद रुल्स के तहत होंगे या मदरास रुल्स के तहत होंगे। स्टेटमेंट में इसकी कोअी रुपरेखा नहीं है। लोग इसको समझनेके लिये उत्सुक हैं। यह तमाम चीजें समझाने का प्रबन्ध होना चाहिये।

आखिर में मैं फिर एक बार यह कहूँगा कि re-grouping की आवश्यकता है। इसपर विचार कियाजाये तो ज्यादा अच्छा होया।

శ్రీ టి. సన్యాసినాయుడు (గజపతినగరం) :—అధ్యక్షా, మన ప్రణాళికా శాఖామాత్యులు యిచ్చిన స్టేటుమెంటుమీద కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకొని రాదలచుకొన్నాను. గ్రామ పంచాయితీలను పెద్ద పంచాయితీలుగా reconstitute చేయమని శాసనసభ్యులు చేసిన representation మీద గౌరవ మంత్రి గారు తగినచర్య తీసుకొనడము కలెక్టర్లకు తగిన ఆదేశాలుయివ్వడము రిపోర్టులు తెప్పించుకొనడము జరిగింది. రిపోర్టులు యింకావస్తున్నవి. ప్రభుత్వము పరిశీలన చేస్తుందని అన్నారు. నిర్ణీతకాలములో సమితి ఎన్నికలు చేసుకోలేమేమో అని పరిమత్తు ఎన్నికలు జరుపుకోలేమేమో అనే ఉద్దేశముతో అయివుంటుందను కొంటాను. జనవరి 1964 లేదీకి వున్న పంచాయితీలపైన ఎన్నికలు జరిపిస్తాము. అనే ఉత్తర్వులు జారీచేయడము దానిమీద గౌరవమంత్రిగారు స్టేటుమెంటు చేయడము జరిగింది. కాని ప్రతి చిన్నగ్రామముకూడ ఎన్నికలను జరుపుకొందాము, అనే ఉత్సాహముతో వున్నారు. ఈ ఆశాభంగము కలిగినందుకు చింతిస్తున్నారు. చిన్నపంచాయతీలు ఎందుకు కావాలని represent చేశారు అంటే ప్రతి గ్రామములోను అనేక రాజకీయ కక్షలువుండుటవల్ల కార్యక్రమాలు సరిగా జరుగుట లేదని కాని 5 సంవత్సరాలు పెద్దపంచాయితీలుగా ఏర్పాటు చేయటంవల్ల వారి శత్రువులతో బాధపడవలసినదేమో అనేది గుర్తించవలసివుంది. ఇప్పుడు ఎన్నికలను జరిపించినప్పటికి reconstitute కార్యక్రమము పూర్తి అయినతరువాత వాటికి separate గా ఎన్నికలను జరిపితే బాగుంటుందేమో అలోచించాలని మనవిచేస్తున్నాను. ఇదివరకు పంచాయితీ ప్రెసిడెంట్లే సమితి అధ్యక్షులుగా contest చేయవలసిన అవసరము వుంది అలా కాకుండా ఇప్పుడు శాసనసభ్యుడుగా పోటీ చేయడానికి అందరికి అర్హత వున్నట్లే పంచాయితీ సమితి అధ్యక్షుడుగా contest చేయడానికి ప్రతి సామాన్య ఓటరుకు అవకాశము వుంది అని పంచాయితీ లెఖలో వ్రాయించడము ప్రతివారు గుర్తించి ప్రతివారు contest చేయవచ్చుననే భావనలోకివచ్చి వందలాది nominations వస్తాయేమో, ఆలజడిగా ఉంటుందేమో అనే అభిప్రాయము వుంది. శాసనసభ్యునిగా పోటీ చేసే వారికి డిపాజిట్ కట్టాలని రూలు ఉన్నట్లే సమితి అధ్యక్షునిగా పోటీ చేసే వారికికూడ ఇటువంటి ఒకప్రమాణములను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. పంచాయితీ

మెంబర్సు అందరు ఓటువేసి సమితి అధ్యక్షుని గెలిపిస్తే బాగుంటుంది అనేనిర్ణయము ప్రభుత్వ దృష్టిలోవుంది. అలాంటప్పుడు పంచాయితీ బోర్డు మెంబర్సు అంతాకూడ సమితికి మెంబర్సు అవుతారా అనే సందేహం వుంది. అలా అయితే సమితులలో విపరీతమైన సంఖ్య పెరిగిపోయి సమితి మీటింగులు సరిగా జరగవు. వీలయితే పంచాయితీల అధ్యక్షులచేతనే ఎన్నిక జరిపించే యేర్పాటు చేస్తే బాగుంటుంది. Blocks reorganisationకి సంబంధించి High Power Committee ప్రభుత్వానికి రిపోర్టును ఇవ్వడం జరిగింది. పరిశీలనలో వుందనుకొంటాను. జిల్లా పరిషత్తుల అభిప్రాయముపైన reorganise చేస్తామని చెప్పారు. విశాఖ పట్టణము జిల్లాలోని ఏజన్సీ ప్రాంతాలలో వున్న బ్లాకులను అట్లాగే వుంచినందుకు చాల సంతోషము. Plain area లో 9 Blocks ని తగ్గిస్తున్నారు. Stage I block కి 5 సంవత్సరాలకు 12 లక్షలు గ్రాంటు ఇవ్వడము, దానితో అభివృద్ధి కార్యక్రమాలను జరుపుకోవడము జరుగుతున్నది. 4, 5 లక్షల రూపాయలు సిబ్బంది జీతాలకేపోతే అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు తక్కువ అయిపోతున్నదని blocksని reorganise చేస్తున్నారను కొంటాను. plain area లో వున్న 2 బ్లాకులను కలిపినపుడు 24 లక్షలు వచ్చి బ్లాకు అభివృద్ధి కార్యక్రమాలకు చేయించడానికి తోడ్పడుతారని మనవి చేస్తున్నాను. 2 బ్లాకులను కలిపినపుడు బ్లాకు హెడ్ క్వార్టరు తాలూకా హెడ్ క్వార్టరులో వుంచాలని మనవి చేస్తున్నాను. అన్ని ఆఫీసులు తాలూకా హెడ్ క్వార్టర్సులో వుంటాయి. కాబట్టి అక్కడికి వెళ్ళడానికి అన్ని సౌకర్యాలు వుంటాయి. ఇంకొకచోట బిల్డింగ్సు వుంటే అక్కడికి shift చేయవచ్చునని High Power Committee సూచించినది. అలాకాక తాలూకాహెడ్ క్వార్టర్సులోనే బ్లాకు హెడ్ క్వార్టర్సుకు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. వీరరాఘురావు :—అధ్యక్షా, గ్రామ పంచాయతీచట్టము గత సంవత్సరంనుంచి శాసనసభలో తర్జన భర్జనలు జరుగుతూ ఈ సంవత్సరము pass అయినది. Pass చేసుకొన్న చట్టాన్ని వెంటనే మార్పుచేసుకోవలసిన పరిస్థితులు ఎలావచ్చినవో అవిషయములో మంత్రిగారు ఎంతవరకు హోరాడారో నాకు తెలియకుండాని గ్రామ పంచాయతీ బిల్లును pass చేసినపుడు పంచాయతీ అధ్యక్షుని పేరు జనులు సర్వసాధా

అని మంత్రిగారు ప్రతిపాదిస్తే దానికి ప్రతిపక్షాలు సవరణ కోరినవి. ఏ పరిస్థితులలోను మంత్రిగారు సర్పంచ్ అనే పేరును తీసివేయడానికి ఒప్పుకోలేదు. అటువంటి మంత్రి పార్టీలో వున్నకొద్దిమంది వ్యక్తుల పట్టుదలమీద pass చేసిన order ను రద్దుచేశారు అంటే ప్రజలు ఏ విధముగా అనుకొంటున్నారో ఆనేది ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ కొత్తచట్టమువల్ల రాష్ట్రానికి 15 వేల పంచాయితీలు గాక ఇంకొ 4 వేలు ఉత్పన్న మవుతున్నవి అని High Power Committee వారుచెప్పారు. ఏ గ్రామానికి ఆ గ్రామమే ప్రజల సహకారములో అభివృద్ధి చేయాలని బ్రహ్మాండమైన ప్లానువేసి మాట్లాడారు. పెద్దపంచాయితీలతో ఒకసారి ఎన్నికలలో వచ్చిన కరువులు వచ్చేఎన్నికలవరకు వుంటున్నది. అవన్నీ తగ్గిపోయినవి అని ఉత్సాహముతో చిన్నగ్రామాల ప్రజలు ముందుకు వచ్చే పరిస్థితులలో sudden change వచ్చింది. అంటే ఇది చాల విచారించి తగ్గనిషయమని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు తూర్పు గోదావరి జిల్లాలోవి ప్రత్తిపాట తాలూకాలో జమిందారి అనే పంచాయితీ బోర్డు ఉంది. అక్కడ మూడు రెవెన్యూ గ్రామాలుకలసి వున్నాయి ఒక హాస్ లెట్ వుంది. నాల్గు గ్రామాలలో ఎన్నికలు జరిగినప్పుడు పార్టీలలో వచ్చిన కక్షలవల్ల దఫాలు దఫాలుగా హత్యలు జరుగుతూ వచ్చాయి, అనేక క్రిమినల్ కేసులు నడుస్తు వున్నాయి. ప్రజలు అనేక ఇక్కట్లు పాలౌతున్నారు. ఎటివల ఆ గ్రామాలు విడిపోవటం వల్ల ప్రజలు సంతోషపడ్డారు. కాని కొద్దిమందికి తగువు పెట్టటానికి నీలుగడదనే కారణంతో ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారని ప్రజలకు వెల్లడి అయినది. గ్రామాలు విడిపోయి ప్రత్యేకంగా వున్నందువల్ల గ్రామాలు అభివృద్ధిలోనికి వస్తాయని ప్రజలంతా సంతోషపడ్డారు ఇప్పుడు ప్రభుత్వం తీసికొన్న నిర్ణయం బాగ లేదని అసంతృప్తి పడుతున్నారు. ఆ పంచాయితీసమితులను 448 నుండి తగ్గించటంవల్ల రాష్ట్రానికి ముమారు 2కోట్ల 50 లక్షల ఖర్చు తగ్గుతుందని High Power Commission రిపోర్టు ఇచ్చింది. కాని 290 సమితులను ప్రభుత్వం 306 కు పెంచింది. ఒక్కొక్క పంచాయితి సమితికి స్టాఫ్, ఎస్టాబ్లిష్‌మెంట్ బిల్, ఆఫీస్ మైనటెనెన్స్ కొరకు 75వేల రూపాయలు అవుతుంది. 290 నుండి 306కు పెంచినందువల్ల ఆ 16 సమితులకు 12 లక్షల దుబారా పెంచటానికి ప్రపోజల్స్ చేశారు. ఈ విధంగా 16

సమితులను పెంచటానికి రాజకీయ కారణాలు తప్పితే ఏపీ లేవని గుర్తించలేని అమాయకత్వంలో ప్రజలు లేరు. కొంతమంది పెద్దలకు అధికారం వుండడమే doubt లో ఆ విధంగా పెంచారని భావిస్తున్నాను. ప్రభుత్వం నిర్ణయాలు ఇలా మాటిమాటికి మార్చటంవల్ల ప్రభుత్వ కీర్తికి ప్రతిష్టకు భంగంకల్గుతుంది. ప్రజాసామ్యం పేరుతో ప్రజాపరిపాలన సాగవలసిన ఈరోజుల్లో ఏ కొంతమంది లాభంకోసమో ఈ విధంగా పరిపాలనలో మార్పుచేయటం మంచిదికాదు. కనుక సక్రమ పద్ధతిలో న్యాయం కోసం ఏకదీక్షతో చేసుకొన్న నిర్ణయాలు అమలు జరగాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఇల్లందు) :—ఉపాధ్యక్షా! ఇవేళ ఈ సమస్య గురించి మనం చర్చించవలసిన పరిస్థితి రావటం దురదృష్టకరమైన విషయం పంచాయితీ ఎన్నికల గురించి చెన్నారెడ్డి మినిస్టరు అయిన దగ్గర నుండి ఆంధ్ర ప్రజానీకంలో చాలా ఆశలు రేకెత్తించారు. వారి కార్య దీక్ష, వారి పట్టు దలచూచిన తరువాత కేవలం ఆశగా గాక ఒక మేరకు అయినా ఆచరణలో పెట్టే దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళటానికి కృషి చేస్తారని ప్రజానీకం ఆశించింది. కాని వారి స్టేటుమెంటు ప్రజలను ఆశలను భగ్నపరిచిందని చెబితే దానికి మినిస్టరుగారికికాని మరొకరికికాని ఆశ్చర్యంతరం వుండదని అనుకొంటున్నాను 1962లో ఎన్నికలు అయిన మరుసటి రోజునుండి ఆంధ్రప్రదేశ్ మేగజైన్‌లో మంత్రిగారే పంచాయితి రాజ్ గురించి వ్రాసే వ్రాతలను, పంచాయతీరాజ్ అనే పత్రికలో లేఖలరూపంలో వచ్చిన వ్రాతలను పంచాయతీరాజ్య సెక్రటరీగారు పంచాయతి యాక్టులోని సుగుణాలను గురించి వ్రాసిన వ్యాసపరంపరలను ప్రజానీకం చదివారు. గతంలో లోపాలను సరిదిద్ది మంచిని తీసుకురావటానికి కృషి జరుగుతున్నదని, ఆచరణలో ఏ మేరకైనా లాభదాయకంగా వుంటుందని ప్రజానీకం అనుకొన్నది. కాని ఇవేళ ఈ స్టేటుమెంట్ చర్చించవలసిన దుర్దశలో ఎందుకు పడ్డామో మాకు అర్థంకాని విషయం. పాత పంచాయితీల ఎన్నికలు జరపటం అవసరమని ప్రభుత్వం భావిస్తే 2, 3 సంవత్సరాల క్రితమే ఎన్నికలు జరిపి వుండేది. నాకు తెలిసినంతవరకు తెలంగాణాలో కొత్త చట్టం వస్తున్నది కనుక దానిద్వారా మహోన్నతమైన విషయాలు సాధించబోతున్నామని ఎప్పటికప్పుడు time extend చేస్తూ ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చారు. అయితే

ఒక విషయం చెబితే కొంతమందికి ప్రత్యేకంగా మంత్రిగారికి బాధగా వుండవచ్చు. మంత్రిగారు ముందు ఒక మాట అనటం, తరువాత చిన్నగా జారుకోవటం అలవాటుగా పరిణమించింది. పంచాయతి సమితి బిల్లు డిస్కషన్ జరుగుతున్నప్పుడు పంచాయితి సమితి ఎన్నికల విధానానికి సంబంధించి, జిల్లాపరిషత్తు ఎన్నికల విధానానికి సంబంధించి రాడికల్ ఛేంజెస్ తీసుకురాబోతున్నామని సూచన ఇచ్చారు. Within Select Committee stageలోనే చిన్నగా వెనక్కు తగ్గారు. పంచాయితి చట్టం వచ్చింది అది వచ్చినప్పుడు నాకు కావలసింది రాజకీయాలు కావు అనిచెప్పారు. దేశాన్ని పంచి మార్గంలో ముందుకు తీసుకు వెళ్ళటమే ప్రధాన లక్ష్యం అని పదే పదే చెబుతూ వచ్చారు. వారిలో వున్న ఉడుకురక్తం అయితేనేమి, కార్యదీక్ష అయితేనేమో తప్పనిసరిగా రాడికల్ ఛేంజెస్ తీసుకువస్తారనే ఆశ దేశంలో కల్గించారు. మొన్న బిల్లుపై జరిగిన డిస్కషన్ సందర్భంలోకూడ పంచాయితీలలో ఇకపై అక్రమాలు జరగవు, అవి జరగటానికి నేను ఇక్కడ లేను ఇదివరకు జరిగినవి సవరించడానికి, మీరు మా దృష్టికి తీసుకువచ్చే లోపాలను సరిదిద్దటానికి ఇక్కడ వున్నారు అని మంత్రిగారు అనేకసార్లు చెప్పిన ఉదాహరణలు వున్నాయి. డిస్కషన్ జరుగుతున్నప్పుడుకూడా ప్రతిపక్షాలు చెప్పిన విషయాలను consider చేసినట్లు కన్పించింది. పంచాయతిరాజ్ పత్రికలో ప్రభుత్వం ఏమి చేయబోతున్నదో మంత్రిగారు ఒక వ్యాసం వ్రాశారు. వాసుదేవరావుగారు రెండు వ్యాసాలు వ్రాశారు. ఇట్లా వ్యాస పరంపరలతో ప్రభుత్వాన్ని మెప్పించారు. గ్రామానికి పంచాయతీ ఏర్పాటు కాబోతున్నది. దూరంగా ఉన్న గ్రామాలతో లింక్ పెట్టుకొని అభివృద్ధి కాకుండా, బాధ పడే అవసరం ఇకముందు వుండదు. మా గ్రామానికి నేరుగా పంచాయతి వస్తున్నది. మా గ్రామ పరిపాలనను మాకు కావలసిన సౌకర్యాలను మేమే నిర్వహించుకోవచ్చునని ప్రజలు ఆశించారు. అయితే ఇక్కడ ఒక చర్చ వస్తుంది. అసలు శివార్లకు ఇచ్చే సందర్భంలో అన్యాయం జరిగేటట్లుగా ఉన్నదని, ఆ శివారులను విభజించే సందర్భంలో మీరు చూపెట్టవలసినది- అసలు గ్రామాలకే లేదు మహాశయా అని మేమే మొత్తుకుంటూ ఉంటే శివార్లకు వచ్చే సందర్భాన్నిగురించి ప్రధానంగా ఆలోచించి దీనిని వాయిదా వేస్తామంటున్నారు. Statement చాల

చక్కగా draft చేయబడింది. తరువాత దాన్ని ప్రజానీకానికి నచ్చజెప్పే పద్ధతులలో మనం వ్రాసుకోవాలంటే మరి వ్రాయడంలో ఎవరు సమర్థులు కారు అని. వ్రాయడానికి సమర్థత అందరికి ఉన్నదికాబట్టి దానిని చక్కగా తయారు చేశారు. తాము ఈ వేళ వెనుకకు తగ్గుతూ ఉన్నారు అనే దానిని తమ మీద వేసుకోకుండా ఇతరులమీద, దేశంమీద నెట్టడానికి ప్రయత్నంకూడ జరిగింది దానిలో అని నేను అనుకుంటున్నాను. ఎందుకు అంటే ఇప్పుడు మా constituency వరకే నేను చెబుతా. చెన్నారెడ్డిగారికి బాగా జ్ఞాపకం ఉండవచ్చు. వారు పోర్టు ఫోలియో నేకరించడంతోనే నేను వారికి ఒక representationలో వ్రాసియిచ్చా. 1951లో concentrative camps ఉండె. అందుకని గ్రామాలు ఎంత పెద్దవి అయినప్పటికీ ఎక్కువైతే concentrative camps ఉండెనో ఆ గ్రామం మీదికి లీసుకొచ్చి పెట్టేసిన ఫలితంగా 1951లో సెన్ సెన్ ఎప్పుడైతే నేకరించారో అప్పుడు ఆ గ్రామాలు బే చిరాకుగా ఉండిపోయినాయి. అందుకని ఆ గ్రామాలకు పంచాయితీ బోర్డులు లవ్వలేదు. అందుకని ఏమిటంటే దూర దూరాన ఉన్నప్పటికీ ఈ వాళ్ళ వెళ్ళి మళ్ళీ ఆ గ్రామాలు అవి పునఃస్థాపితమై ఆక్కడ ప్రజానీకం ఉంటూ ఉన్నప్పటికి మీ పంచాయతి ఆక్టు కొయ్యి జనాభా ఉంటే మనం పంచాయితీ పెడతాము అన్నారు. కాని 2 వేలు, 3 వేలు, 4 వేలు జనాభా ఉన్నప్పటికీ ఆనాడు బే చిరాకుగా వ్రాసి ఉన్న కారణంగా వాటిని తీసుకొచ్చి ప్రక్కన 5, 6 మైళ్ళలో ఉన్న గ్రామముమీద వేసి ఈవేళ పంచాయతీలు చేశారు. అట్లాంటివి మాదగ్గర ఒక ఆరడజను ఉన్నాయి. వాటి విషయంలో నేను రిప్రజెంటేషన్ చేయడం, వారు వ్రాయడం, వాటి మీద తప్పనిసరిగా విభజిస్తాము అని వారు చెప్పడం, జిల్లా కౌన్సిల్‌లోకూడ అట్లాంటి బామీనాకు చొరకడం ఇవన్నీ జరిగిపోయినాయి. జిల్లాకు బోతే ఏమున్నారంటే ఎందుకండి కొన్ని పంచాయితీలు వస్తా ఉన్నాయి కదా తప్పనిసరిగా విభజన జరిగిపోతుంది కదా ఇప్పుడు ఈ కొద్ది కాలంకొరకు మనం విభజన చేసి వేరే పంచాయితీలు పెట్టడంఎందుకు, అందుకని కొంచెం ఓపిక పట్టరాదా అన్నారు. అంటే నేను ఓపికపట్టకపోతే నేను దూకుడుగాపోయినట్లు అవుతుందేమో అని ఓపిక పట్టాలన్నమాట. ఇప్పుడు ఏ మువుతా వున్నది. అంటే ఆ స్థాయిలోనే మళ్ళీ ఎన్నికలు జరుపుతాము అని చెన్నారెడ్డిగారు

చెబుతున్నారు. ఇది ఎట్లాంటి న్యాయం, ఏమిటి ఈ న్యాయం. ఈవాళ ఎన్నికలు జరపడం అనే దానిమీదనే కేంద్రీకరించి మనం ఏదైతే దేశానికి వాగ్దానం చేశామో ఆ వాగ్దానాలన్నిటిని మనం భంగపరచికూడ ఎన్నికలు జరపడం అనే దానిమీద ఎందుకు కేంద్రీకరించవలసిన అవసరం వస్తా ఉన్నదని నేను అడగదలచుకున్నాను. కాదు మన కార్యక్రమం మనం అనుకున్న పద్ధతులు తొందరగా పూర్తికావడానికి అవకాశాలు లేవా ? కొన్ని ఇబ్బందులు వస్తూ ఉన్నాయి. ఇంకా కాస్త కొంత సమయాన్ని తీసుకోవలసిన అవసరం ఉందంటే తీసుకోండి. తరువాత ఎన్నికలు చేయించండి. ఏమి 3 ఏళ్లు ఉండి మీరు ఈ పంచాయితీ ఆక్టును మాకు ఎరగా చూపిస్తూ మీరు 4 మాసాలు, 5 మాసాలు, 6 మాసాలు మీరు పంచాయితీ ఎన్నికలు వాయిదా వేసి ఆ regroupingకు– village levelలో– ఆ regrouping పూర్తిగా జరిగిన తరువాత ఎన్నికలు పెడితే బ్రహ్మాండంగా తలక్రిందులై పోయేది ఏమీ లేదే. ఈ లోపల ఎన్నికలు పెట్టినంతి మాత్రాన దేశం ఆధోగతిపాలై పోయే ప్రమాదం ఏమీ లేదే. ఆట్లాంటప్పుడు మనం ఇంత ఆశ దేశంలో ప్రజాస్వీకరంలో కన్పించిన తరువాత ఆ ఆశలన్నిటిని మనం ఆడియాసలుగా సృష్టించి ఈవాళ ఎన్నికలు ఒక్కటే ప్రధానంగా పెట్టుకొని తక్షణం. ఎన్నికలు చేయదలచుకున్నది అనగానే మేము మీకు ఇచ్చినటువంటి వాగ్దానాలన్నిటిని ఖాతరు చేయకుండా మేము రద్దు చేస్తున్నాము అనేటటువంటి line ఏదైతే ఈవాళ ప్రభుత్వం తీసుకున్నదో అది న్యాయం కాదని మీకు రాజకీయంగా అంతరంగికంగా మీ పార్టీలో ఎన్ని ఇబ్బందులున్నప్పటికి మీరు ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో, ప్రజాస్వీకరంలో పత్రికల ద్వారాను, ఇతరత్రాను మీరు ఏదైతే ప్రజాస్వీకారానికి వాగ్దానం చేశారో ఆ వాగ్దానాన్ని కనీసం కొంత per cent అయినా నిలబెట్టడానికి ప్రయత్నం చేయడం న్యాయము, ధర్మము అని నేను మనవి చేయదలచుకున్నాను. High Power Committee report అని ఒకటి మాకు ఇచ్చారు. దానిలో ఈ పంచాయితీ సమితుల redistribution అనేది ఒక తతంగం నడచినదని నేను అనదలచుకున్నాను. అయితే చాల సిద్ధాంతాలు చర్చించారు. ఆ కమిటీ చాల కష్టపడినది. ఆ కమిటీ చేసిన కృషికి నేను అభినందనలు తప్పకుండా అర్పిస్తున్నాను. కానీ అసలు ఈవి

main aim ఏమిటి అంటే ఈవాళ దేశంలో బ్లాక్సు ఎక్కువగా ఉన్నాయి, భుక్సు ఎక్కువగా అవుతున్నది, అందువల్ల ఖర్చు తగ్గవలె. అందుకని ఖర్చును తగ్గించాలి, కాబట్టి బ్లాకును తగ్గించాలి. ఖర్చు ఏమైనా తగ్గినదా? తగ్గలేదు. బ్లాక్సుమాత్రం తగ్గినవి; మరి ఇంతకాలం వారు — High Power Commission కూర్చొని పని చేసినది. చాల జిల్లాలు తిరిగింది. అక్కడ కొంత మందిలో సాత్యం సేకరించినది. ఇక్కడకూడ కొంతమందిని పిలిపించుకుని సాత్యం సేకరించినది. కాని ఏమి చేసినది అంటే, జిల్లాకు 2 తగ్గించాను, 3 తగ్గించాను అని మాత్రమే చెబుతా ఉన్నది. తన అవసరానికి తగినట్లుగా దానిని సృష్టించడం కొరకు అవసరమైన పద్ధతులలో మన ముందర పెట్టడమే జరిగినది తప్పితే ఈవాళ demarcation ఇది– ఎట్లాగంటే మన అసెంబ్లీ కాన్స్టిట్యుయన్సీగాని, లేకపోతే పార్లమెంటు కాన్స్టిట్యుయన్సీకిగాని Delimitation Commission ఎట్లాగైతే ఈ area అయినాకూడ ఒక బ్లాకుగా ఉంటుంది అని స్పష్టముగానే మన ముందు పెట్టి చూపుతూ ఉన్నదో అట్లా High Power Commission యొక్క రిపోర్టు మనం తీసుకున్నట్లైతే మనకు ఎక్కడా దొరకదు. మేము ఫలానా జిల్లాలో 2 తగ్గించాము ఫలానా జిల్లాలో 5 తగ్గించాము అనేది మాత్రమే చెప్పడానికి ప్రయత్నం చేశాము తప్పితే ఇదిగో ఈ కారణాలవల్ల ఈareaను మేము ఇట్లా delimit చేశాము, ఈ area కేవటినుంచి ఒక సమితిగా ఉంటుంది అని చెప్పడానికి ఎక్కడా ప్రయత్నము చేయలేదు. మేము దానినుండి ఒక conclusion draw చేయవలసిన పరిస్థితి ఏమి వస్తూ ఉన్నది అంటే ఈ పంచాయితీ ఎన్నికలకు ఏదైతే పోస్టాగ్రాం చేశారో దానినుంచి కొనుకు తగ్గించి కొత్త పద్ధతిలో మళ్ళీ పంచాయితీ ఎన్నికలను పాత పంచాయితీలకే జరుపుతూ ఉన్నారు. బ్లాక్సుకు ఏదైతే delimitation జరుపుతాము అని మీరు High Power Commission పెట్టారో అది ఒక అస్పష్టముగా రిపోర్టు ఇచ్చినదాని ఫలితంగా రెపు పంచాయితీ ఎన్నికలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని మీ పార్టీయొక్క ప్రయోజనాలకు అనుగుణ్యంగా వాటిని delimitation చేయడానికి మీరు plan వేస్తూ ఉన్నారు అంటే మేము తప్పు ఏమి చేస్తున్నట్లుగా మీరు చెబుతారు అని ఆడగదలచుకున్నాను. అందుకని

నేను అనేది ఏమిటంటే ఎప్పుడయినా సరే చెన్నారెడ్డిగారికి ఒక లైను ఉన్నది. Officers కాని, మరొకరుకాని తమ ప్రయోజనాలకు అనుగుణ్యంగా మార్చుకోడానికి వీలులేని పద్ధతులలో మన స్కీము తయారుచేసి ఉంచమని అనేది- ఎందుకంటే నాకు కొన్ని సందర్భాలలో వారితో సన్నిహితముగా ఉండి కొన్ని సమస్యలు స్వేచ్ఛగా చర్చించే అవకాశం చిక్కింది. అనేక సందర్భాలలో మేము ఒకలైను ఇస్తూ ఉండడం దానిని officers change చేస్తూ ఉండడం మాకు తలకాయ నొప్పిగా పరిణమించినతరువాత చెన్నారెడ్డిగారుతీసుకునే line ప్రతి విషయంలో ఏమిటంటే ఒక lineకు మనం demarcate చేసి అక్కడ పెట్టమని దానిని అమలు జరపమని అంటే తప్పితే మనం గడిచిన గడియకు మార్చడంద్వారా మన ప్రయోజనాలను ఏదో సాధించుకోడానికి మనం ప్రయత్నం చేస్తున్నామో అనేఅనుమానాన్ని ప్రజానీకంలో తీసుకొని వచ్చినట్లైతే మనం దేశాన్ని ముందుకు తీసుకుపోలేము అనే line వారిది. కాని ఈవాళ అది ఎక్కడా కనపడడం లేదు. ఎందుకని కనపడడం లేదు. మీకు మరి ఇంకా మెళుకలనివ్వమా ఇవ్వకపోతే ఈ గ్రామీణ విద్యుచ్ఛక్తి ఇచ్చే సందర్భంలోను, ఇట్లా అనేక సందర్భాలలో వారు అనేకం తీసుకున్నారు. కాని ఈ బ్లాక్స delimitation సందర్భంలో ఆట్లాంటిది తీసుకోవటం లేదు. పంచాయితీ ఎన్నికల విషయంలో ఏదైతే వాగ్దానం చేశారో దానినుండి తెనుకకుపోవడం ద్వారా వారికి పార్టీలో ఒత్తిడి వచ్చినదా లేదా అనేది నాకు అనవసరం. పార్టీలో ఒత్తిడి వస్తే అది ప్రజానీకాన్ని భంగపరచే ఒత్తిడిగా అయినప్పుడు ఆ పార్టీ ఒత్తిడినికూడ ఖాతరు చేయకూడదు అని ప్రజాపీకంముందు ఏదైతే వాగ్దానం చేసి నుంచున్నారో దానిని భంగపరచే పరిస్థితులలో ఒత్తిడి వచ్చినప్పుడు దానిని ఖాతరు చేయవలసిన అవసరం లేదని ప్రజలకు ఏదైతే వాగ్దానం చేశారో, Houseకు ఏదైతే వాగ్దానం చేశారో దానినిచిత్తశుద్ధిగా, భగవద్గీతలో మాత్రం తమ విద్యుక్త ధర్మంగా పెట్టుకోవాలని నేను మనవి చేయవలచుకున్నాను. అందుకని ఈవాళ మీరు ప్రధానంగా డీసిలో చెప్పినటువంటిది ఏమిటంటే మాకు ఈ సేక్ ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి ఆ ఇబ్బందులను తక్షణమే పరిష్కరించడానికి [illegible] లేదు కాబట్టి మేము తక్షణమే ఎన్నికలు [illegible]

కొన్నాను కాబట్టి మేము పాత పంచాయితీలకు మాత్రమే ఎన్నికలు జరపదలచుకున్నాము. System కొత్తది కావచ్చు. దానిలో కొంతమందికి అనుమానం ఉన్నట్లు నాకు ఏమీ అనుమానం లేదు. గత్పుడు ఎంగుకంటే ఆ date ఏదైతే మనకు చూపించారో మనకు ఏమిటంటే గుర్తుపట్టే పద్ధతిలోనే ఎన్నికలు జరుగవచ్చు. ఆనాడే సర్పంచ్ ఎన్నికలు జరుగవచ్చు. ఈ కొత్త రూల్స్ ప్రకారం ఎన్నికలు జరుగవచ్చు. దానిలో నాకేమి doubt లేదు. కాని నేను అనేది ఏమిటంటే ఈ delimitation సరైన పద్ధతిలో ప్రమాణాలు జరుగకుండా ఎన్నికలు జరపాలి అనే తహ తహ ఏదైతే మీరు ప్రదర్శిస్తున్నారో దానిలో ఎక్కడో కొంత లోపం ఉన్నదని నేను అనుకొంటున్నాను. అందుకనే మీకు time లేదు కాబట్టి ఎన్నికలు జరిపి, తరువాత delimit చేస్తాము అనే లైన్ తీసుకునేదానికన్న అవసరమైతే time తీసుకున్నాసరే ఈ delimitation complete చేసి ఆ తరువాతనే ఎన్నికలు జరపండి కాకపోతే ఇంకొక 6 మాసాలకు జరపండి మాకు ఆభ్యంతరం లేదు. ఇదివరకు 3 సంవత్సరాలు ఆగాము. ఇంకో 6 మాసాలు ఆగడంతో దేశానికి ఏమీ అభ్యంతరం లేదు. దేశం ఈవాళ మీరు జరిపిస్తేనే కాదు అని చెన్నారెడ్డిగారు బయటకు పోవడంతోనే గట్టిగా చుట్టెయ్యడానికికూడ సిద్ధంగా లేరు. అందుచేత ఏమిటంటే ఈ blocks delimitation విషయం మీరు ముందర చేయండి. ఇదిగో ఇవి బ్లాక్స్, లేదు పంచాయితీ ఎన్నికలు జరిగినతరువాత రాజకీయ పార్టీలకు వచ్చిన బలాబలాలనుబట్టి ఇవి తారుమారుగా కాబోవడం లేదు అనే అవగాహన స్పష్టంగా ముందే తెచ్చేయండి. పైగా ఈవాళ Delimitation Commission అంటే High Power Commission మా ముందర పెట్టినది. దానినిబట్టి మాకు అనుమానం ఏమి ఉన్నది అంటే మీరు పంచాయతి ఎన్నికలు జరిగినతరువాత మాత్రమే పార్టీ ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొనే మార్చుకోవడానికి పూర్తి అవకాశాన్ని దానిలో ఉంచుకున్నారు. అదిమాత్రం ఏ మాత్రం న్యాయం కాదు, సబబు కాదు అని మాత్రం నేను మనవి చేయదలచుకున్నాను. అందుకే నేను పదే పదే గట్టిగా చెప్పదలచుకున్నది ఏమిటంటే మీరు సదుద్దేశంతో దేశానికి ఆకాంక్షనకమైన వాగ్దానాలు చాలా చేశారు, ఏది పంచాయితీరాజ్య నిర్మాణ సందర్భంలో వాటి అన్నింటి

నుంచి వెనుకకుపోయి ఎన్నికలు అనే ఒకదానిని ప్రధాన సమస్యగా తీసుకొని ఈవాళ మీరు ప్రజాస్వామ్యాన్ని, మీ మీద ఆశలు పెట్టుకున్నవాళ్లను చాల అసంతృప్తి పరుస్తూ ఉన్నారో. వాళ్ళయొక్క ఆశలకు విఘాతం కల్పిస్తూ ఉన్నారు అది సరైనది కాదు. ఇని అవసరమైతే అవసరమైన సమయాన్ని తీసుకుని అయినా సరే ఈ delimitation న్యాయంగా సక్రమంగా జరిగినదనేటటువంటి satisfaction పొందినతరువాత మీరు గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరపడం న్యాయం అని ఆలా కాకుండా పాత పంచాయితీలకు ఏవైతే మనం January '64లో ఉన్న పంచాయితీలకు ఎన్నికలు జరుపుతామని ఏదైతే లైను తీసుకున్నారో అది మాకు అసమ్మతం అయిందని వెనుకటి లైనుకువచ్చి అవసరమైతే లైమ్ ఇంకా స్టే తీసుకుని అయినా ఎన్నికలు జరిపించడం కొరకు సిద్ధ పడాలనీ ఆలాగే సమితులకుకూడ మీరు నుండే కేటగారికల్‌గా de marcate చేసి ఇదీ సమితి అని ప్రతివాళ్ళూ అర్థం చేసుకొనే పద్ధతిలో మీరు పజలముందర పెట్టడం న్యాయంగా ఉండదని నేను మనవిచేస్తూ నేను ఈ చెప్పిన విషయాన్ని మినిస్టర్ గారు జాగ్రత్తగా consider చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె, వాసుదేవరావు :—ఆధ్యక్షా, గౌరవసభ్యులు చాలామంది మాట్లాడారు. మొత్తంపైన, పంచాయితి ఎన్నికలకు సంబంధించి కొత్త పంచాయితీల నిర్మాణానికి సంబంధించి మంత్రిగారు statement చేశారు. కొత్తపంచాయితీ గ్రామాలలో ఎన్నిక కాదలచున్నటువంటి అధ్యక్షులకుమాత్రం చాలా నిలాశకలిగించింది. అసలు ప్రభుత్వానికి ఏ ఇబ్బందులు వచ్చినాయి. అసలు ఏ పద్ధతిని అవలంబిస్తే, ప్రభుత్వానికి ఇబ్బంది రాదో మాబోటివాళ్లు అర్థం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాము. ప్రభుత్వము ఒక నారి స్పష్టంగా కొన్ని నిర్ణయాలు చేసింది. తరువాత కలెక్టర్లకు వాటి అనులుకు పంపించారు. పంపించిన తరువాత, గ్రామ గ్రామాలకు అందుకు సంబంధించిన అధికారులు ఈ కొత్త నిబంధనలను అనుసరించి ఎక్కడెక్కడ కొత్తపంచాయితీలు చేయాలి అనేదాండ్లో spade work చేయడం జరిగింది. తరువాత కలెక్టరు నోటీసులుకూడా issue చేశారు. గ్రామాలలోగాని, తదుపరి voters lists కూడా ఏశివారు గ్రామానిని అశివారుగ్రామానికి చేరుగా తీయడం

చేశారు. ఏ గ్రామంలో ఎన్ని constituencies ఏర్పడాలి అనేటటువంటి declimitation work కూడా చేశారు. చాలాపని పూర్తి అయిపోయిన తరువాత మొత్తంపైన చాలా విచారకరమైన విషయం ఏమిటంటే, ప్రభుత్వము ఏ practical difficulties,ను దృక్పథంలో పెట్టుకొని ఈ నిర్ణయాన్ని మార్చిందో గాని, ఈ మార్చినటువంటి పరిస్థితి మటుకు ప్రజలను మాత్రం impress చేయలేక పోతుందని మటుకు నేనుమనవి చేస్తున్నాను. ఆసలు ఏదో చెపితే ఏదో అయిందన్నట్లు, అయ్యా ఏదో ఇంతకుముందు ఉన్న ఏర్పాటు ప్రకారంగా మూడు Revenue గ్రామాలు కలసి ఒకపంచాయితీ ఉన్నది. 4 గ్రామాలు కలసి ఒక పంచాయితీ ఉన్నది. మేము ఇదివరకు ఏమి చెప్పుకొనేవాళ్ళము అంటే, కనీసం అయ్యా ఏ రివిన్యూగ్రామానికి ఆ రివిన్యూ గ్రామపంచాయితీగా ఉంటె బాగుంటుందని ఎక్కడెక్కడో 2మైళ్ళు, 3 మైళ్ళు దూరము ఉన్నటువంటి different revenue villages ను కలిపి ఒకేపంచాయితీ చేసినందువలన ఒక viable unit లేదు. ఏమాత్రము పనులు సక్రమంగా జరగడంలేదు అని మొరపెట్టుకొన్నాము. సరే, పంచాయితీ Act వచ్చింది. Act లో ముఖ్యమైన అంశాలు చేర్చి దానిపైన మంత్రిగారు చాలా కృషిచేశారు. సభవారు అభినందించారు. ప్రజలుకూడా చాలా ఘనంగా చెప్పుకొన్నారు. ఏది ఎట్లా ఉన్నప్పటికి, ఒకవిషయం మటుకు చాలా స్పష్టంగా కన్పడుతున్నది. మంత్రిగారు చాలా కార్యదీక్షతో ఏదైనాసరే, ఒక అభివృద్ధి దృక్పథం, యికనుంచి పని గట్టిగా చేయాలనేటటువంటి ఉత్సాహంతో చేశారు. అది చాలా ఆభినందించ దగినప్పటికీ, ప్రస్తుతం ఏ దైతే, ఈనిర్ణయం తీసుకొన్నారో, మళ్ళీ ఒకసారి దానిని పునరాలోచించి వలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటె practical గా వాటిని ఎదుర్కొనే ఇబ్బందులు వాటిని తొలగించే దారా, కొత్త పంచాయితీలు ఏపద్ధతులలో మళ్ళీ ఏర్పాటుచేయాలని ఆలోచిస్తారో లేకపోతే ఇప్పుడు ఉన్న Rules ప్రకారంగా కాస్తా తరువాతనైనా, గట్టిగానైనా ఈ పంచాయితీలు ఏర్పడుతాయని చెప్పుతారో ఆ విషయంకూడా మేము అవగాహన చేసుకొనే స్థితిలో లేకుండా ఉన్నాము, ఏదైనా ఒక నిర్దుష్టమైన నిర్ణయాన్ని రూపొందించి, ఇటుతరువాత కొత్తపంచాయితీలు ఏమీ ఉండవు... Regrouping

ఏమీ ఉండదు. ఇదిగో ఈ పంచాయితీలయొక్క పరిస్థితి ఇలాగే జరిపిస్తే బాగుంటుంది. అంతవరకు 2, 3 మాసాలు ఎన్నికలు వాయిదావేసి అయినా దీనిని గట్టిగా ఆలోచించి లేదా ఇప్పుడు ఉన్నంతవరకు ఉంటాము. మంత్రిగారు statement లో ఏమున్నదంటే ఇకముందు regrouping ఆవ్యవహారాలు ముందుచేసుకోవలెనని. ముందు చేసుకోవలసిన అవసరంలేదు, ఇప్పుడు చేసుకొందాము కావాలంటే. ఒక రెండుసెలలు వాయిదా వేయండి, లేదా practical difficulties ఉన్నాయి. గవర్న్మెంటు స్థిర్చలేనటువంటి ఇబ్బందులు ప్రభుత్వము ఎదుర్కొంటున్నది అన్నప్పుడు, గవర్న్మెంటుకు సహాయంచేయడానికి సిద్ధంగా ఉన్నారు. కాని నేనుమనవిచేసేది ముందు ఏదో కాస్తా విభజన జరుగబోతుంది. కొత్తవి ఏర్పడబోతాయిఅని ఇవన్నీకూడా ఒక విధమైన లేని పోని ఆశలు ప్రజలలో కల్పించడం అవుతుంది. ఇప్పటిదాకా ప్రభుత్వముయొక్క విధానాలకు సంబంధించినంతవరకు, ఈ కొత్త పంచాయితీలను ఏర్పాటు చేయడంలో మాబోటి వాళ్ళకు చాలా ఆశలు కల్పించడమేకాదు, కలెక్టరు ఆఫీసుచుట్టు సెక్రటేరియట్ చుట్టూ తిరిగి పైరవీలుకూడా చేసుకొన్నాము. చేసుకొంటే, department లో ఉన్నటువంటి Secretary, Assistant Secretary పర్యటన చేసిన సందర్భంలో మా నల్గొండ జిల్లాలో శుభ్రంగా అయ్యా ఈ విధంగా ఏర్పాట్లు చేయండి అని వారు instructions ఇచ్చి, అదివరకు కొంత ఇబ్బందులు ఉన్నాగాని, కాస్తా వ్యవహారాలు పూర్తిచేసి పనులు చాలా సానుకూలంగా చేశారు. ప్రభుత్వానికి ఇబ్బంది ఉన్నప్పుడు దానిని సవరించుకోవలసిన అవసరం ఉన్నది. దానిని మేము ఎవరం కాదనలేము. అందుకని, ఏ డైనాసరే ఇకముందు పంచాయతీల ఇంతకంటే ఇంకెక్కువ ఉండవు అనే పద్ధతిలో గట్టిగా ఆలోచించిచేస్తే బాగుంటుందే గాని ఈ వేళ కొన్నింటిని పెట్టేశాను. మళ్ళీ రేపు కొన్ని మార్చేస్తాము, ఎట్లంటే ఇంకా కొన్ని మార్చివేయాలి అనేటటువంటి అభిప్రాయాలు ప్రజలలో కలిగితే, దీనికి స్థిమిత ఉండదు. అని మనవి చేస్తున్నాను. అంతేకాదు, పంచాయతీ సమితి ఎన్నికలకు పాతపద్ధతే ఉంటుందని మంత్రిగారు సెలవిస్తే ఈ విషయంలో చాలా విచారం కలుగుతుంది. మాబోటి వాళ్ళకు గ్రామాలలో ప్రతి గ్రామపంచాయితీ సభ్యులు అంతా కూడాను చాలాఉత్సాహంతో ఉన్నారు. ఎందుకంటే, అందరికీ అవకాశాలు

ఉండవు. ఎవరికోఒకరికి ఉంటుంది. ఒకడే ప్రెసిడెంటు అవుతాడు. కానిడబ్బు ఉన్నవాళ్ళు అంతా మనుష్యులను ఎత్తుకొనిపోయి కొనుక్కొనే దానికి అవకాశాలు కొద్దిగా తగ్గిపోతుంది. లేకపోతే, ఈవేళ పదివేలు ఖర్చుపెట్టేవాడు లక్ష లు ఖర్చుపెట్టవలసి వుంటుంది. ఈ రెండిటిలో ఏదైనా జరుగుతుంది. కాని, మొత్తం మీద ఈ పద్ధతి బాగుందనీ, చెన్నారెడ్డిగారు చాలామంచి పద్ధతి ఆలోచిస్తున్నారని అభినందిస్తున్నారు. కాని దురదృష్టవశాత్తు ఆట్లాంటి పద్ధతిలో election జరపడానికి కొన్ని ఆటంకాలు కలుగుతున్నట్లుగా, ఇప్పుడు ఉన్న పాతపద్ధతే ఉంటున్నట్లుగా వింటున్నాము. అసలు ఈ పంచాయితీ సమితులు ఆజిల్లా పరిషత్తులు ఇవి సక్రమంగా పనిచేయాలన్నప్పుడు, వాటికి సంబంధించిన ఎన్నికలయొక్క ప్రాతిపదిక సరైన పద్ధతిలో మార్చనంతవరకు, అభివృద్ధి బొందాలో ఈ వ్యవహారాన్ని సరిదిద్దినంతవరకు, మొత్తంమీద పటుత్వమైన పరిపాలన ఏర్పడేదానికి అవకాశం ఉండదని నేను మనవిచేస్తున్నాను.

ఇక delimitation కు సంబంధించి, మాబోటి వాళ్ళకు కొన్ని స్పష్టమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఇవేమో కాస్తా, వందకు తగ్గించినంతమాత్రాన, కొన్ని కోట్లు తగ్గుతాయి అంటే, కొన్నికోట్లు ఖర్చు పెరిగిన విషయాలుకూడా ఉన్నాయి. High Power Committee ఒక పెద్ద Questionraires ను పంపించారు. దాని పైన అభిప్రాయాలు సేకరణ జరిగింది మాకు తెలిసినంతవరకు, majority అభిప్రాయము అసలు ఉన్నది ఉన్నట్లుగానే ఉంచవలసిందని, అసలు నాబోటివాని అభిప్రాయము అడిగితే, అసలు జిల్లాపరిషత్తుల అవసరమే కన్పడడంలేదని అనుకొనేవాళ్ళలో నేను ఒకడిని. అట్లాగే పంచాయితీ సమితులు చక్కగా ఉండాలన్నట్లయితే, ఖర్చు తగ్గించాలనే దానికి నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే పంచాయితీ సమితుల సంఖ్య కొంత తగ్గించారు. కొంత ఖర్చు తగ్గింది. అట్లాగే జిల్లా పరిషత్తులను తీసివేస్తే 1½ కోట్లు ఏమో తగ్గుతుంది. ఇప్పుడు ఉన్న ఏర్పాటు ప్రకారమే పంచాయితీసమితులను కాస్తా నడిపిస్తే, ఇంకా కొంతకాలానికైనా ఈ పంచాయితీ సమితులకు తగ్గించకపోతే ఇదంతా దుబారా అవుతుందనే అభిప్రాయానికి మున్ముందు ప్రభుత్వమువచ్చే అవకాశాలు ఉన్నాయని నేను అనుకొంటున్నాను. పంచాయితీలవ

*Discussion on the Statement made by the Minister for Planning and Panchayat Raj on 13th March 64 re: elections to Gram Panchayats, Reorganisation of Panchayat Samithi Blocks and elections to Panchayathi Samathis and Zilla Parishads.*

సుబంధించినంతవరకు కొద్ధిగా ఆలోచించి, మళ్లీ ఏవైనా అనుమానాలకు తావులేకుండా గట్టి పునాదులు వేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తు సెలవుతీసుకొంటున్నాను.

(*Mr. Speaker in the Chair.*)

శ్రీ జె. మల్లారెడ్డి :—అధ్యక్షా, ఈరోజు జరిగే చర్చలలో మనకు ఉండే ఇబ్బందులను, ప్రభుత్వం వుండే ఇబ్బందులను రెండూకలిపి చెపుతున్నాము. ఒకవైపు ఏమో, ఈబ్లాకులలో దుబారా ఎక్కువగా వున్నది. తప్పనిసరిగా ఈ దుబారా తగ్గించాలనీ చెపుతున్నాము. అది ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పుడు ప్రభుత్వము కొన్ని ప్రతిపాదికలమీద దుబారాఖర్చును తగ్గించే కొరకు తాలూకాను యూనిట్‌గా పెట్టుకొని Blocks ను తగ్గించినారు. ఆ ప్రాతిపదిక చాలా చక్కనిది. అది మంచి పద్ధతుల ద్వారా చేసిందని ఈ సందర్భంలో చెప్పుతున్నారు. మరి ఆటువంటప్పుడు, ఈ Blocks ను ఏపద్ధతులలో విభజించ వలసియుండెను. ఇందులో రాజకీయ ఎత్తు ఏమి వున్నది అనేది అర్థంకావడంలేదు. కొన్ని hard cases వుంటే వాటిని చూస్తామని ప్రభుత్వము చెప్పుతున్నారు. ప్రభుత్వము దగ్గరకు మనము ఎప్పుడూ పోతూనే వున్నామని, ప్రభుత్వము మన మాటలు వింటూనే వున్నది. కాబట్టి ఇందులో రాజకీయ ఎత్తు అనేమాట మాత్రం అర్థంకావడంలేదు. దానిని మిత్రులు స్పష్టీకరిస్తే చాలా బాగుంటుంది. ఇక్కడ తాలూకాను unit గా చేశారేగాని మరేమీలేదు. మంత్రిగారు పంచాయితీ Act రచించిన సందర్భంలోకాని తరువాత గాని ఎప్పుడైనా పంచాయితీలు గురించి అనుభవంగా మనముందర విషయాలు వుంచి ప్రాతిపదికలు చేసినటువంటి మాట వాస్తవము. ఆరోజు మన ఇబ్బందులనుకూడా, పంచాయతీలను గురించిన ఇబ్బందులనుగూడ మంత్రిగారికి నివేదించినప్పుడు, వారు కొన్ని promises మనకు చేసినమాట వాస్తవము, వాటిని అనుసరించి మనము ప్రభుత్వం దగ్గర proposals పెట్టి నప్పుడు, ఆ ఇబ్బందులను గుర్తులో పెట్టుకొని ఆ గ్రామాలలో ఎట్లు పంచాయితీలు వేరుగా ఉండాలనే విషయంలో నిర్ణయాలు ఎన్ని తీసుకొన్నారు. గాని, కలెక్టర్లు ఇబ్బంది పెట్టినద్వారా వాడు demarcation లో చిక్కులు ఉన్నవని చెప్పి, ఆ proposals ను వెనుకకు తీసుకొన్నాము. కాని ఈనాటి మన సభవారికెందుకు 18వ తేదీన మంత్రిగారు ప్రకటనచేశారు. దానిమీద

ఆపోహలు కలిగినాయి. ఇప్పుడు ఉంచే తీర్పు పంచాయతీలకు సంబధించినంత వరకు మంత్రిగారు ఆ పంచాయతీ Act సందర్భంలో చెప్పిఉంటిరి. ఒకటి ఏమిటంటె పెద్ద పెద్ద towns ఎక్కడైతే ఉన్నాయో, వాటిక్రింద కొన్ని revenue villages ఉన్నప్పటికికూడా ఆ Town Committees లో వాళ్ళు పాల్గొనక పోవడం, ఆ గ్రామాలు ఎప్పటికి అభివృద్ధి చెందక పోవడం, వాటికి పంచాయితీ పద్ధతిఅంటె తెలియకపోవడం అనే విషయం సెలవిచ్చారు. ఉదాహరణకు పెదవల్లి గ్రామానికి సంబంధించి వారు చెప్పారు. బండివల్లి అనేగ్రామం అది రివిన్యూ గ్రామంకాదు. Hamlet కాని అక్కడ population వెయ్యివరకు ఉన్నది. దానికి ఈ సారి delimitation వేరేచేసికూడా మళ్లీ ఇప్పుడు తీసివేశారని విని చాలా విచారిస్తు న్నాము, మరొక విషయం, హుజూరాబాద్ తాలూకాలోని విషయం వారు ప్రత్యేకంగా చెప్పిఉండిరి. Revenue Village, భావయ్యపల్లి అని అక్కడ ఉన్నది. అది Revenue village అయినప్పటికికూడా, అది చాలా నాళ్ళనుంచి అక్కడ పంచాయితీ లేనప్పటికి కూడా మళ్లీ ఈ సారి దానిని వేరేచేసి ఆ పద్ధతి తీసివేయడం విచారాన్ని కలిగించింది.

ఏమైనా ఇబ్బందులు ఉన్నా, మంత్రిగారు మన సభవారిముందర వివరంగా,అన్ని వివరాలు చెబుతారని ఆశిస్తున్నాను. కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కోరిన విషయం పూర్తి కాలేదు. అది యీనాటికి పూర్తి కావాలి. ఎలక్షన్ అవశ్యంగా జరిగినా, ఇప్పుడు జరిగినా, ఇంతవరకు ఏ ప్రాతిపదికపైన పంచాయతి ఎన్నికలు జరిగాయో, ఆ పాత పద్ధతిపైనసే ఎన్నికలు జరపటం ఉంచితి కాదని మనవి చేస్తున్నాను. ఈ ఎన్నికలలో చాలా అవాంఛనీయమైన పరిస్థితులు, అసంభవమైన సంఘటనలు, మంత్రిగారి అనుభవంలోకూడా చూడని సన్నివేశాలు ఏర్పడ్డాయని మంత్రిగారే ఉటంకించి చెప్పినారు. డైరక్ట్ ఎలక్షన్ద్వారా లేక, కొత్త పద్ధతి ద్వారా మనం ఎలక్షన్స్ జరిపించకపోతే మన రాష్ట్రమంతటా ఎన్నో అరాచకాలు మీర్రవడతాయని వారు అనుభవంతో చెప్పిన విషయము. ఇప్పుడు, దానినిమరించి ఏమి చిక్కు ఏర్పడిందో, యీ కొత్త పద్ధతిద్వారా ఎన్నికలు జరిపించకపోతే దానికి సంబంధించిన దుష్పలితాలు ఎలా రావు అని వారు అనుకొన్నారో మంత్రిగారు స్పష్టం చేయాలి.

*Discussion on the Statement made by the Minister for Planning and Panchayat Raj on 13th March 64 re: elections to Gram Panchayats, Reorganisation of Panchayat Samathi Blocks and elections to Panchayathi Samithis and Zilla Parishads*

వేరు వేరుగా ఉన్న రెవిన్యూ విలేజెస్— రెండు కిలోమీటర్స్ దూరంలో వేరుగా ఉన్న విలేజెస్ యూనాడుమూడ పూర్వపు పద్ధతులలో ఒకటే పంచాయితీగా ఏర్పాటు అయినవి. రెవిన్యూ విలేజెస్ వేరు వేరుగా ఉండి, దూరందూరంగా ఉండి ఒకే పంచాయితీలో ఉన్నవాటికి- మన అనుభవంలో— అభివృద్ధి జరగలేదు. కేడియోగురించి, నుంచి నీటిగురించి, రోడ్స్‌గురించి, తదితర విషయాలలో ఇబ్బంది వస్తుంది. గ్రామ పంచాయితీకి సంబంధించిన గ్రామసభ సంవత్సరానికి రెండుసార్లు సమావేశమై అందులో గ్రామస్థులు ఆ గ్రామ అభివృద్ధికొరకు ఆలోచించవలసి ఉంటుంది అన్నప్పుడు— వేరు వేరుగా విలేజెస్ ఉండి, ఒకే పంచాయితీ ఏర్పడివుంటే ఆ గ్రామసభ సమావేశాలకు, కక్షులు ఏర్పడి ఆ రెండు విలేజెస్‌లో ఏ ఒక్క విలేజ్‌కూడ లాభపడలేదు; అభివృద్ధి గాంచలేదు. కాబట్టి రెవిన్యూ విలేజెస్ వేరుగా ఉండి— వాటికి ఆర్థిక స్వాతంత్ర ఉండి— దూరంగా ఉన్నవాటికి ఇప్పటికైనా పంచాయితీలు వేరు వేరుగా చేసి యూ ఎలక్షన్స్‌లో ఆ పంచాయితీలు పాల్గొనేటట్లు చూడాలని మనవి చేస్తూ, మిమ్మల్ని వీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు (హూరూరు) :—ఆధ్యక్షా, ప్లానింగ్ మినిష్టరుగారు ఫిబ్రవరి స్టేట్‌మెంట్ మీద, ముఖ్యంగా వారు తీసుకున్నటువంటి నిర్ణయాలు చాల సమంజసమైన నిర్ణయాలు అని నా మిత్రులంతా నేను అనుకుంటున్నాను. పండితారాధ్యుల్, పంచాయితీ ఎలక్షన్స్ వేయకపోవడం వల్ల ఎన్నో రోజులనుండి కలసిమెలసివుండిన ఊళ్ళలో ఇప్పుడు ఎలక్షన్స్ వస్తాయని, మంచి పరిస్థితులను ఉధ్వేగపరుస్తున్నారు. మంచి కోసం ఆలోచన చేయకుండా వైఫరీతమ్ చేయటం మంచిదికాదని, ఇట్లాంటి ఫీలింగ్స్ ఏర్పడి వైఫరీతమ్ జరుగుతుందని వారి స్నేహ సంబంధాలనుగాని, పార్టీలకు చెడులను గావించుకోవడానికి ప్రస్తావించడం లేదు. కొన్నిటిని ఉదాహరణలు చేయదల్చుకున్నాను. ఈ రెవిన్యూ విలేజెస్ అనేటటువంటిది ఒక విలేజ్ వైఫరీతమ్ జరుగుతున్నది. అది ఇక్కడనుండి [illegible] కిలోమీటర్ దూరంలో ఉన్నది. ఆ సంబంధిత గ్రామానికి, ఇక్కడి సెంటర్‌కు రావడానికి రెండు కిలోమీటర్ల దూరం ఉన్నది. ఇక్కడ స్టేట్ బస్సులు [illegible] వైఫరీతమ్ జరుగుతున్నది.

ఆక్కడ ఉన్నటువంటి పంచాయితీవారు తొమ్మిదిమంది సభ్యులలో ఎనిమిదిమంది హాజరై "మాకు ప్రత్యేకంగా పంచాయితీ అవసరం లేదు", అని చెప్పటం జరిగింది. శివారు ఉండేటటువంటి గ్రామం గ్రామస్థులు సుమారు 80 మంది. ఆ శివారులోఉన్న మెంబర్స్ మొత్తం "మాకు పంచాయితీ అవసరం లేదు; మేము కలిసి ఉంటాము; మేమంతా ఏదవారమే, మాకు అదాయం చాలదు; మాకు శివారు వరకే– ఆ గ్రామం వరకే బైఫర్‌కేషన్ చేసినట్లయితే కనీసం 200 రు.లు ఆదాయంకూడ మాకు రాదు; యీ సంవత్సరం మేము కలిసిఉండి, 20 వేల రులతో రోడ్ వేసుకొన్నాము; మేము చీలినట్లయితే వంద సంవత్సరాలకూడ ఆ రోడ్ మేము సాధించుకోలేము; అని చెప్పిన సందర్భములలోకూడ, వారికి ఇష్టం లేకపోయినా, చీలటం అన్న పరిస్థితి కనబడుతున్నది. ఈ చీల్చేటప్పుడు– సక్రమమైన పద్ధతులలో ఆలోచించి చీల్చవలసిన అవసరం గుర్తించినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను.

ఈ సమితులను క్లబ్ చేసే విషయంలో చాల చిక్కులు ఉన్నవి. ఈ చిక్కులను గురించి ఆలోచించాలి. ఇంతవరకు ఉన్నటువంటి సమితులలో, ఆ సమితులకు రాకపోకల సౌకర్యాలు కొంత ఏర్పాటు చేసికొని ఉన్నారు. ఇవాళ ఉన్నటువంటి సమితికి రావటానికి, ప్రయాణానికి సంబంధించిన రోడ్స్ (యీ సమితులు శాశ్వతమనే ఉద్దేశ్యంతోటి) ఆ సమితికి కావలసిన రోడ్స్ తయారుచేసుకొని ఉన్నారు. ఇప్పుడు ఆ సమితిని మార్చి, వేరే ఇంకో సమితిలో క్లబ్ చేసినపుడు– ఇదివరకు ఒక ఊరికి రోడ్ వేసుకొంటే, ఇప్పుడు ఇంకో ఊరికి రోడ్ వేసుకోవలసిన అవసరం ఆ గ్రామస్థులకు పడుతుంది ఈ విధంగా ఇప్పటికన్నా వ్యయం ఎక్కువ కావటానికి అవకాశం కలుగుతున్నది. ఇవాళ సమితులకు రావలసిన రాకపోకల మార్గం వేరు; కొత్త క్లబ్ చేసినతరువాతి రావలసిన రాకపోకలకు మార్గం వేరుగా ఉన్నవి. మనం డబ్బును కూడబెట్టుకోటానికి ఏదైతే మార్పు చేద్దామని అనుకొంటున్నామో, దానివల్ల ఎక్కువ ఖర్చు అయ్యే ప్రమాదంకూడ లేకపోలేదు. కాబట్టి ఇప్పుడున్న సమితులను అట్లాగే ఉంచి, వాటిలో కొంత ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులు తగ్గించుకొంటే బాగుంటుంది. సమితులు ఇప్పుడున్న విధంగా ఉంటేనే మంచిదేమోనన్నే ఉద్దేశ్యం నాకు ఉంది. కాబట్టి

మంత్రిగారు ఇది పునరాలోచించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తూ యీ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులకు నా హృదయపూర్వక వందనములు.

శ్రీ ఎం. రామగోపాల్ రెడ్డి (మైదారం) :—అధ్యక్షా, మంత్రిగారు ఏవో సాధకబాధకాలు ఉన్నవని, ఇప్పుడు పంచాయితీలు వేరువేరు చేసే వీలులేదు అని అన్నారు. వారితో నేను సవినయంగా మనవి చేసుకొనే దేమిటంటే— Where there is a will there is a way. మనం ఎప్పుడైనా ఏ పని అయినా చేయదలచుకొంటే, చేసి తీరుతాము, సాధించదలచుకొంటే, సాధించి తీరుతాము. ఆ నిశ్చయంగా ప్రభుత్వం సాధించిన విషయాలు మూడు చెప్పదలచుకొన్నాను. ఆదనపు భూమిశిస్తు వేయాలని అనుకొన్నారు. ఆ భూమి క్వాలిటీ చూడాలా, వద్దా, అన్నది ఏదీ అవసరం లేదని అనుకొన్నారు. మహా సమర్థతతో, అతిత్వరగా, మహావేగంగా ఒకేసారి అదనపుపన్ను రైతులపైన వేశారు. రెండవది– మోటార్ వెహికిల్స్ టాక్స్ పెంచుకొంటూ వస్తున్నారు. కన్నుమూసి, కన్ను తెరిచేలోపల మోటార్ వెహికిల్స్ టాక్స్ పెంచివేశారు. అతివేగంగా లగ్జరీ టాక్స్, ప్రొఫెషనల్ టాక్స్ తీసుకువచ్చారు. ఇన్ని శుభసూచకాలు యీ ప్రభుత్వ ట్రెడిషన్ కు ఉన్నప్పుడు మామూలు యీ చిన్న విషయాలలో ఇంకా కేవలం డిఫికల్టీ అవుతుంది అని అంటే, నాకేమీ అర్థం కాదు.

This work can be entrusted to any Junior Deputy Secretary of our State. They can do it very efficiently to the satisfaction of all concerned.

దానికి రాజకీయంగా వీలైనా అటంకాలు రావటంవల్లనే ఇదంతా ఆగిపోతున్నదని నేను అనుకొంటున్నాను. ఇంత పెద్ద రభస చేసి, నానా ఉపన్యాసాలు చేసి, లేని పోని ఆశలు కల్పించి, ఇవాళ ఒక్కసారి నిండుకుండ తగులకొట్టినట్లు తగులకొడితే— అది మంచి విషయం కాదు. ఇది ప్రభుత్వములో ఉన్నవారికి ఉపయోగపడుతున్నదని అనుకొంటున్నాను. ఈ రాజకీయాలలో స్థిరత్వం, శాశ్వతం అన్నది ఏదీఉండదు. ఏవాళ్లో వారు ప్రభుత్వం చేయవచ్చునూ, లేదు ఇంకొకరు చేయవచ్చును, [illegible]

మేము ప్రభుత్వం చేయవచ్చును. ఈనాడు ఏదైతే వారికి లాభదాయకంగా ఉంటుం డని వారు అనుకొంటున్నారో, అది ఎదుటి పక్షాలకు లాభదాయకంగా పరిణమిస్తుండి. ఎప్పుడు ఏ పని చేసినా విశాల దృక్పథంతో చేయాలి. మన రాష్ట్రంలో మొదట కేడర్ ఎవరు అంటే– గవర్నర్. తర్వాత చీఫ్ మినిస్టర్. తర్వాత మంత్రులు. తరువాత జడ్జెస్. హైకోర్టు న్యాయమూర్తి హైకోర్టులో తీర్పు ఇచ్చింతరువాత ఇంటికిపోయి భగవత్ సాక్షిగా నేను న్యాయంచేసినాను; ధర్మం చేశాను; అనే తృప్తితో హాయిగా పడుకొంటారు. మన మంత్రులుకూడ చేంజ్ ప్రకారం అదే హాయిదాకు చెందినవారని మన కాన్‌స్టిట్యూషన్‌లో వర్ణించింది. కాబట్టి ఏ మంత్రి అయినా, తాను ప్రకటన చేసినప్పుడు– నేను న్యాయంగా ధర్మంగా పరిపాలించాను; నేను, ఎవరికి అన్యాయం చేయలేదు; అని అనుకొంటారా ? ఏ బ్లాక్స్, ఏ సర్కిల్స్, ఎందుకు ఏ విధంగా కలుపుతున్నారో ఇంతవరకు ఏ మెంబర్స్‌కూ తెలియదు. అయోమయంగా ఉంది. ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేయకండి. ఒక పార్టీకి ప్రతిష్ట రావాలంటే, కేవలం రాజకీయంగా ఒక సమితి క్రియేడెంటునో, జిల్లా పరిషత్ మెంబర్సునో వెంట పెట్టుకుంటే మాత్రం లాభం లేదు. జిల్లా పరిషత్ చైర్మన్‌లకు ఎంత పవర్ తమ కమాండులో ఉన్నా, మొన్న జనరల్ ఎలక్షన్స్‌లో ఐదుగురు జిల్లా పరిషత్ చైర్మన్‌లు ఓడిపోయారు. ఇది రాజకీయంగా మాకు లాభదాయకము అని అంటే లాభం లేదు. ఆర్థికంగా మనం విచారించవలసి ఉన్నది. ఇంతకుముందు వాసుదేవరావుగారు చెప్పినట్లు అన్ని తయారుగా ఉన్నవి; లగ్నానికి పూర్తిగా పరంజామా తయారుగా ఉంది. పిల్ల, పిల్లగాడు లగ్నం చేసుకొందామని తయారుగా ఉండి పెళ్ళిమందిరానికి వచ్చినారు. అప్పుడు పురోహితుడికి ఏదో అడ్డం [illegible], ఈజ్ నాట్ వెల్, నాట్ ఆల్ వాయిడ్– అని పెళ్ళి తప్పిపోకుండా ఫీ క్లియర్ చేసి [illegible]. మీమిట్ చూడాలా ? – మీరంత పెద్దవారు ఇది ? సాధక బాధకాలు చెప్పి [illegible]– ఇతనికర్థం అవుతుంది ఉతుపత్తి [illegible], సరిపించలేదా ? 4 కోట్ల 80 లక్షలకన్నా ఎక్కువ [illegible] డైతులమీద పడినట్లయితే పునరాలోచిస్తా మని చీఫ్ మినిస్టరుగారు చెప్పారు. ఇందులోకూడ ఏవైనా సాధక బాధకాలు ఉంటే ఎప్పుడంటే అప్పుడు దిద్దుకోవచ్చును. మనం సర్దార్ వల్లభాయి పటేల్

పంతానమని అనుకొంటున్నాను. 80 దినాలలోపల పశాన్‌కోట్ కోడ్, పశాన్ కోట్ బ్రిడ్జి కన్‌స్ట్రక్షన్ చేసినారు. అమెరికన్స్ జర్మన్స్ అదిమాని మేము ఇది కట్ట దలచుకొంటే, 180 దినములు పడుతుంది అని అన్నారు...

*Mr. Speaker* :—What is the point you are driving at ?

*Sri M. Ramagopala Reddy* :—The point is efficiency

*Mr. Speaker* :—What is it it that you want the Government to do ?

*Sri M. Ramagopal Reddy* :—My suggestion is they are quite efficient if they want to do any thing.

మనం సమర్థత కోల్పోయామని ప్రజలకు దేశానికి చూపించటానికే ఇటువంటి పనులు చేస్తున్నాము. మనం సమర్థత కోల్పోయామనే వాతావరణం దేశంలో సృష్టి చేయటం మంచిది కాదు. వారే మొదట చెప్పినారు. వారిని ఎవరు ఇవన్నీ మాకు చెప్పమన్నారు ? మేము ఎన్నడన్నా అడిగామా ? ఈ విధంగా కావాలని వారే చెప్పి, తిరిగి ఇవాళ అదంతా వాపసు చేసుకొంటామంటే కొంత ఆక్షేపణీయంగా ఉంది. అది దేశానికి గౌరవప్రదం కాదు. అందువల్ల ప్రజలలో నిస్పృహ వస్తుంది. ప్రజలకు దేశానాయకులమీద విశ్వాసం సడలిపోతే అది దేశానికి ప్రమాదం. ఇప్పుడు ప్రభుత్వం యీ నిర్ణయానికి రావటంవల్ల మన ప్రజలకు నాయకత్వం మీద నమ్మకం లేకుండా పోతుందని పునరుక్తిసారి చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల) :— అధ్యక్షా, పంచాయతీ పరిపాలన గురించి చెన్నారెడ్డిగారు చాలా ఉత్సాహంగా పనిచేశారని మాకే కాదు, ప్రజానీకానికి కూడా చాల ఆశగా ఉంది. ఆయన యీ మధ్య "ఇది చాలా కొత్తపని. అంతటిని మెప్పించడం అంటే చాలా కష్టమైన పని; నాకు యీ పోర్టుపోలియో శిక్ష వద్దు." అని ఒక తూటి వారు అన్నారని ఒక పుకారు ఉంది. వారే సమర్థులని మేము తలుస్తూ ఉన్నాము. ముందు, యీ పెద్ద పంచాయతీలన్నీ విచ్ఛిన్నం చేస్తామని చెప్పారు.

మళ్ళీ యీమధ్య యిప్పుడు చిన్నవి పెద్దవిగా ఎట్లా ఉన్నవో అట్లాగే రెవిన్యూ విలేజెస్ ఉండాలని వారు ఒక తీర్మానానికి వచ్చినట్లు పేపర్లలో వచ్చింది. ఇది మాకు చాల సంతోషముగా ఉన్నది. ఎందుకంటె 500 జనాభాకుకూడ ఒక పంచాయితీ అంటే, మా పల్లెలలో చాల ఆర్థికంగా ఇబ్బందిపడే ప్రమాదం ఉంది. కాబట్టి మంత్రిగారు తీసుకున్న నిర్ణయం హర్షదాయకంగా ఉంది; అని మనవి చేస్తున్నాను. పంచాయితీలు రెండు ఒకటి చేయటం అన్నది చాలా బాగుంది. అందువల్ల చాలా ఖర్చు తగ్గుతుంది. ఇప్పుడు వీటిలో డబ్బు వృధా అవుతున్నదని ప్రజానీకం అనుకొంటున్నారు. కాబట్టి ఈ రెండు పద్ధతులు చేయటం మాకు చాలా సంతోషంగా ఉన్నదని మనవి చేసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, మినిస్టర్ గారు మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. హైపవర్ కమిటీకూడ ఒక నివేదికను మనకు ఇచ్చారు. మొట్టమొదట సమగ్రంగా హైపవర్ కమిట్టీ రిపోర్టు చదివినపుడు ఏదో తెస్తున్నారు అని పించింది. కొన్ని జిల్లాలలో ప్రత్యేకంగా ఎక్కువ తగ్గించటానికి ప్రయత్నం చేశారు. దానికి కారణం ఏమిటో బోధపడటం లేదు. సమితులసంఖ్య తగ్గించే విషయంలో గుంటూరు జిల్లాలో ఇప్పుడు 35 బ్లాక్స్ ఉంటే, 20 ఉండాలని హైపవర్ కమిటీ రికమెండ్ చేసింది. ప్రభుత్వం ఆక్కడ 23 వరకే పెంచడానికి ఉద్దేశించారు. అంటే, అక్కడ దాదాపు 12 తీసివేయడానికి గల కారణం మాకు బోధపడలేదు. జనాభా ఎక్కువ ఉందనా? మొట్టమొదట ఉన్న మార్పులు— కొని [illegible] ప్రాతిపదిక ఏమిటి? కేవలం ఎడ్జెస్ట్‌మెంట్స్ మదర కన్వీనియన్స్ కోసమా? ఏ ఊళ్ళు కలుపుదామని ఆలోచించుకొంటే, మంత్రులకే [illegible] వచ్చినాయో వీరికి తెలియదు. దేనిమీద ఆధారపడి ఆయా జిల్లాలలో సమితుల సంఖ్య తగ్గించారు? కరీంనగర్, అనంతపురం, కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన మంత్రులు ఉన్నారు. చిత్తూరుజిల్లాలో 17కు మార్పు చేశారు. దేనిని ఆధారం చేసుకొని ఇవి మార్పు చేశారు? అన్నది వారు ఇచ్చిన రిపోర్టులో లేదు. తగ్గించాలి అన్నప్పుడు దానివల్ల ఉపయోగం ఉందా అన్నది మేము ఆలోచించాము. మొదట అనుకొన్నది— ఇక్కడ ఎలాగో కొంత మార్పు వస్తుంది కనుక హెచ్చు డబ్బు

ఇతర ఖర్చులకు ఉపయోగపడుతుందనుకొన్నాము. ఆవిధంగా ఉపయోగపడినట్లయితే, రికరింగ్ ఎకౌంట్ వస్తాయేమో అనుకొంటే— సేవింగ్స్ అండ్ కేపిటల్ వర్క్స్ టోటల్ వాన్ రికరింగ్ 2 కోట్ల 21 లక్షలని చెప్పారు. సేవింగ్స్ ఆన్ స్టాఫ్ పర్ యానమ్ 49 లక్షలు అన్నారు. ఈ 49 లక్షలు ఎక్స్‌చకర్ మొత్తాన సేవ్ అవుతుందా ? లేక బ్లాక్ ఎకౌంట్‌వరకే సేవ్ అవుతుందా, అన్నది ప్రధానమైన సమస్య. బ్లాక్ ఒక్కదానికే సేవ్ అయితే, స్టేట్ ఎక్స్‌చర్‌కు దానివల్ల వచ్చే ఘటఘువంటి ప్రయోజనం పెద్ద అగుపించదు. ఇప్పుడు ఉన్నటువంటి స్టాఫ్‌ను ఇంకో దానికి తీసుకొంటామన్నారు. వారికి saftey ఉంటుందన్నారు. ఇక్కడ ఉన్న వారిని ఇంకో చోటకు పంపించటం వచ్చినపుడు వారు ఇక్కడే ఉంటే వచ్చే చిక్కు ఏమిటి ? ఎక్స్‌చకర్‌పైన ఎటూ బర్డెన్ పడుతున్నది. ఎడమచేయితీసి పుర చేయి పెట్టి మన్నట్లు ఉన్నది. ఈ బ్లాక్స్‌వరకే పరిమితం చేసుకొని యీ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లో వాటిలో జరిగిన ఆపరేటస్ మాత్రమే లెక్క వేసుకొంటే లాభం లేదు. మనం గుట్టుపుట్టుపూపు చూస్తే లాభం లేదు. స్టేట్‌మెంట్ మొత్తము ఎక్స్‌చకర్ విషయం ఆలోచించవలసి ఉంది. ఇప్పుడు స్టాఫ్‌ను ఒకచోట ఉంచటంపోతుంది తప్పితే వేరే ఏమీ లేదు. వారు ఒక సమావేశానికి పిలిచారు. ఆక్కడే మేం డిస్కస్ చేశాము. అప్పటికీ రిపోర్టు కంప్లీట్‌గా మా దగ్గర లేదు. మొత్తంరిపోర్టు చదివితేగాని మాకు విషయం బోధపడలేదు. ఇప్పుడు మార్పుచేసినందువల్ల కొత్తగా వచ్చిన ప్రయోజనం ఏమిటి ? ఒక్కటే తగ్గుతుంది. బ్లాక్ సమితి ప్రెసిడెంట్స్ మాత్రం తగ్గిపోతారు.. దీనిలో స్టాఫ్ ఏమీ తగ్గదు. దానివల్ల ఎకానమీ [illegible], మీగతాసెక్టర్‌లు ఇతరడెవలప్‌మెంట్ వర్క్స్‌కు ఖర్చుపెడతామంటే అందుకు తప్పకుండా సంతోషిస్తాము. కాని స్టాఫ్‌ను తీసివేయటం లేదు. తీసివేయాలని చెప్పను. గవర్నమెంట్ ఏది చేసినా ఇటునుంచి అటు, అటునుంచి ఇటు మార్చటమే తప్ప చేసేక్ గా జరుగుతున్న ఖర్చును మార్చలేనపుడు దానివల్ల వచ్చే ప్రయోజనం ఏమిటి ? ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లోకి పోతే ఇండస్ట్రీస్ లెక్కలోకి వారి ఖర్చు వస్తుంది. దీనివల్ల వచ్చిన ప్రయోజనం ఏమీ [illegible]

*Mr. Speaker* :—That is so far as staff is concerned; what about the maintenance of jeep, maintenance of office buildings, rent and so many other things; not one or two.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది నాన్ రికరింగ్ అండి. అసలు ఎప్పుడూ ఎక్స్‌చకర్‌తో ప్రధానంగా ఆలోచించ వలసింది రికరింగ్ మీద ఆలోచించాలి కాని, రికరింగ్ మీద కాదు ఆలోచించ వలసింది. ఫైనాన్స్‌లో మనం ఆలోచించి నట్లయితే — రికరింగ్ మీద ఆలోచించి నపుడు recurring save ఏదైతే అవుతుందో అది ప్రధానంగా స్టేట్‌కు సేవింగ్ కానుంది. నాన్ రికరింగ్ avoidable expenditure ఉండేటట్లయితే ఎప్పుడైనప్పటికీ తగ్గించుకోవచ్చును. కనుక యిది avoidable expenditure అవుతుందా కాదా ? Avoidable expenditure అంటే building కట్టకుండా ఉండవచ్చు గదా ? తాలూకా head quarters లో బ్లాక్స్ పెడుతున్నాము. ఈ నడుంగా ఆపేశారు. మళ్ళీ ఖర్చుతగ్గుతుంది చాల సంతోషంగా ఉన్నది. తాలూకా head-quarters లో పెట్టే బ్లాక్స్ అన్నిటికి buildings కు కావలసిన 2 కోట్లపైచిల్లర ఖర్చు తగ్గించేస్తే సరిపోయింది. దాదాపుగా కోటిరూపాయలు కలిసి వచ్చేస్తుంది. రెండు లక్షలరూపాయలు అవుతుంది. 5 బ్లాక్స్ కట్టాల్సిన అవసరం ఉన్నది. దాదాపు ఒక కోటిరూపాయలు దానిలో వచ్చేసింది. క్రొత్తగా కొనేటటువంటిది ఏమిలేదు. బ్లాక్స్‌కు కావలసిన వాటిలో కారులుగాని, యితర equipment గాని వాటిల్లో avoidable expenditure ను యిప్పుడు un-avoidable గా వాడుతున్నాము. ఏమైన కాస్త economy observe చేస్తే పరిస్థితాము. అనేది basic గా అవుపడుతున్నది. మాకు report రాకపూర్వం picture కాస్త clear గా అవుపడ్డట్లు ఉన్నది. ఈ report రాగానే దీని మొత్తంగా కూడ basic గా వచ్చిన ప్రయోజనం అంత అవుపడలేదు. అనిపిస్తోంది. దీనిలో రెండు recommendation ఉన్నాయి. Recommendations of annual conference of Development Commissioners and

Development, Panchayat Raj held from 28th to 30th July 1963 at New Delhi. Extract of 17th para.

Considering the rising population and the intensive effort required for rural development, the Conference was strongly of the opinion that there should be no reduction in the existing number of blocks except for marginal adjustments. (The general consensus of opinion was that there should be no reduction in the existing number of blocks except for marginal adjustments,) This is essential not only to give permanency and finality to the block as the unit but also to ensure effective development. Directors, Administrative heads అందరూ సమావేశం అయినారు. 2nd August, 63 Main recommendations of the conference. The genaral consensus was that there should be no reduction in the existing number of blocks except for marginal adjustments. Ministers అంతా అక్కడ ఒప్పుకొని వచ్చారు. ఒప్పుకున్న తరువాత Ministers కు ఒక అభిప్రాయం వచ్చింది. Bombay వాళ్ళు Mysore వాళ్ళు observe చేయలేదు. మనం ఎందుకు చేయాలి అని అడుగుతున్నారు. మన బ్లాక్స్‌లో ఉన్నటువంటి చిక్కు ఏమిటంటే Stage (1), Stage (2) pre extension Block ఉన్నది. ఈ మొత్తంకూడ delimitation చేసేటప్పుడు ఏమి అవుతున్నది అంటే, ఈ మూడు బ్లాకుల్ ఏరియాలుకూడ ఒక area లో కలిసి పోయేస్థితి వస్తున్నది. Pre-extension కు development అంతా అయి పోయింది. post extension యిప్పుడే ప్రారంభం అవుతున్నది. pre-extension అంటే మొట్టమొదట ఆరంభించబోయేది. Post extension అంటే అఖరుది. అందువల్ల ఇప్పుడు ప్రారంభించ బోయేటటువంటి బ్లాకుకు యిప్పుడే development అంతా అయిపోయి normal stage కి వచ్చిన బ్లాక్‌లో వీళ్ళు వాళ్ళు

కలిసేటప్పటికల్లా—మనకు politics తెలుసు వాళ్ళు యిప్పటికే అలవాటుపడి ఉన్న వాళ్ళు వీళ్ళు కొత్తగా రాబోతున్నారు. Majorty కూడ అక్కడలేదు. పంచాయితీలలో ఉన్నటువంటి బ్లాకులవ 6, 5, 1 మెంబర్లతో కిర్‌కిర్ చేసేటట్లయితేయిక్కడ ఉన్నవాళ్ళు development మాకే కావాలని అడిగేటప్పటికి ఏమి అవుతుంది? విధిగా వచ్చేటటువంటి సౌకర్యం అంతా యిక్కడ యివ్వక పోయేటట్లయితే అసలు ప్రెసిడెంటు పడిపోయేస్థితి రావచ్చు. అందువల్ల development ఉన్నచోటనే యింకా development వస్తున్నది. ఈ point ను raise చేసినప్పుడు మంత్రి గారు దానికి మేము priority యిచ్చి తీరాలి అన్నారు. Priorities ఎన్ని యిచ్చినప్పటికి autonomous bodies అది మాకు చెపుతున్నారు. Autonomous bodies బాగా లేవు అని ఎవరికి యిచ్చారు. అంటే మమ్మల్ని ఏమిచేయమంటారు. Autonomous body ప్రతిదానికిపోయి మేము interfere అవుతామా? అంటున్నారు. అందువల్ల మా పరిస్థితి ఏమి అవుతుంది? General గా బాగా extent అయినచోట పలుకుబడి ఉండేటట్లయితే — యిందాక తమరులేరు మనవిచేశాను. Backward వారిని గురించి వ్రాసిన జయప్రకాశ్ కమిటి report తో clear గా చెప్పారు. నోరుగలవాడు, influence గలవాడు ఎవడు ఉన్నాడో వాడే ఈ block development యొక్క ప్రయోజనా లన్నిటిని పొందుతున్నాడు అని clear గా చెప్పారు. అది నాదగ్గరలేదు. ఉంటే చదివి వినిపించేవాడిని. ఇప్పుడున్నటువంటి బ్లాక్‌ల setup లో అంతా నోరుగలవాడికి చెందేస్థితి ఉన్నది. ఈ స్థితిలో political atmosphere వస్తున్నది. Autonomous body గనుక మీట్టుకోసే అధికారంలేదు. ఇది చేసినందువల్ల వీళ్ళకు వచ్చే over advantage మనం hold చేయగలమా అంటే చేయగలిగిన స్థితి అవుపడడంలేదు. ఈ పరిస్థితిలో ఆలోచించినప్పుడు దీనివల్ల అదనంగా వచ్చిన ప్రయోజనం ఏమిటో మాకు బోధపడడం లేదు. పంచాయితీలగురించి చెపుతాను, మొట్టమొదట చూసినప్పుడు కొంత ఖర్చు తగ్గిపోతున్నది. కనుక బాగానే ఉపయోగపడతాయి అనుకున్నాము. 2 కోట్ల రూపాయలు అక్కడ వస్తుంది, యిక్కడవస్తుంది అనుకున్నాము. Detailed గా ఆ report చదివిన తరువాత ఆర్థమైనది. క్రిందటి తడవకూడ యిదే అభిప్రాయం

న్నది. నేను personal copy యిచ్చాను. It is not fair on my part to reveal anything officially. అందువల్ల ఆఫీసు చెప్పలేదు. ఆ report యివ్వాళ బయటకు వచ్చినది కనుక చెపుతున్నాను. పంచాయితీల గురించి వచ్చినప్పుడు మొట్టమొదట ఏ విధంగా నిర్ణయిద్దాము. అనుకున్నారు. 5,6 సంవత్సరాల ప్రసవవేదన ఫలితంగా ఒకసారి ఒకకమిటి వచ్చినది. Final stage లో ఈ అసెంబ్లీకి వచ్చేటప్పటికి అదిరద్దు అయిపోయినందువల్లే ఆ బిల్లు

శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి :—ప్రసవ వేదన అనేభాష మాట్లాడినే ఆంత బాగుండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్రసవవేదన అనేది అర్థంచేసుకుంటే బాధలేదు. ప్రసవవేదన బాధపడ్డవాళ్ళకేగాని తక్కిన వాళ్ళకి కాదు.

శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి :—ఆది అసలు వారికి అర్థం కాదను కుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది నాకు అర్థంకాదు కాని బాధ అంటే ఏమిటో బోధపడ్డది. కనుక అల్లాంటిదే బాధపడి మనం యిక్కడ తయారు చేశాము. దానికి ఎంత కష్టపడ్డారో ఈ బిల్లు తయారుచేయటానికి కూడ అంత కష్టపడ్డారు అని చెపుతున్నాను. ఆ కష్టం వారు అర్థంచేసుకుంటే ఈకష్టం మేము అర్థం చేసుకున్నాము. రెండు బిల్లులకు కూడ ఎక్కువ కష్టపడ్డాము. అనేకమైన ఘట్టు వాదనాలు వివాదాలు వచ్చినాయి కాని ఒక stage కి వచ్చాను, దానితోటి redivision అవుతుంది గదా అనే అభిప్రాయముంది వచ్చినది. చాదాపుగా అమలు జరుగుతున్నదని, ఆ తరువాతి ఓట్లు స్వరూపం రాబోయేయిందు ఒక circular పంపిస్తే దానిని మనం బైట పెట్టడం జరిగింది. అంతటితో మంత్రిగారు ఏమి చెప్పారంటే మేము యిప్పుడప్పుడే redistribute చేయడంలేదు. Act వచ్చిన తరువాతనే మేము చేస్తాము అని చెప్పారు. అందుకు మేము thanks చెప్పాము. దానికి వారు కట్టుబడియున్నారు. అందువల్ల ఈ బిల్లు వచ్చిన తరువాతనే యివన్నీ

notify చేయువలసివచ్చినాయి కనుక యింతకష్టపడినది ఏది ఉంటుంది? వారికి కొన్ని యిబ్బందులు ఉండవచ్చు. కొందరికి బాధ ఉండవచ్చు, మాకుకూడ కొన్ని గ్రామాలు కలిపినందువల్ల యిష్టం లేకపోయింది. కొన్ని గ్రామాలు separate చేసినందువల్ల సతోషం కలిగింది. కాని basic point wider గా రావటానికి వీలు ఉన్నదిగదా అనుకొన్నాము. Wider గా రావడానికి వీలు ఉంటుందిగదా అని చేసినటువంటి పరిశ్రమ అంతా ఒక్కనిముషంలో రద్దు చేయడానికి కారణం ఈ Act వచ్చిన తారీఖు అనుకుంటాను. జనవరి 18వ తారీఖు నాటికి ఏవైతే ఉన్నాయో అవే ఉండాలి అన్నారు. దీనిలో ఒకటి మనవిచేస్తున్నాను. ఎవరైతే నోరు ఉండి జాగ్రత్త పడ్డారో వారిష్టు అంతకుమందే పంచాయితీలు అన్నీ devide చేయుచుకున్నారు. Statutory right సంపాదించుకునే అధికారం వచ్చేటప్పటికి మాకు లేదు అన్నారు. Secretariat దగ్గర కూర్చునో మంత్రులను పట్టుకొనో, యింకెవరినో పట్టుకొనో యిదిన్యాయంకాదు. Statutory right వచ్చినదిగదా అని సంతోషించి బిల్లుకోసం ఎదురు చూసినవాళ్ళకు లేకుండా చేశారు. ఒక్కటే లెక్క Statusquo ఉంచదలచు కున్నట్లయితే క్రిందటి elections నాడు ఏ లెక్కలు ఉన్నాయో ఆ ఊళ్ళకు వెళ్ళిపోదాము పదండి. ఈ మధ్య వచ్చిన పరిణామాలు ఏవీ తీసుకోవద్దు. Two years క్రింత మొట్టమొదట అసెంబ్లీ elections అయిన తరువాత ఏస్థితిలో పంచాయితీలు ఉన్నాయో ఆ పంచాయితీలు తరువాత పంచాయితీలు వచ్చినాయో అవి అక్కరలేదు అని చెప్పండి. ఈ Election politics ప్రభావంవల్ల అనేక గ్రామాలు విభజన చేయబడ్డాయి. అనేక గ్రామాలు club చేయబడ్డాయి. దీనిప్రభావం దీనిలోకి వచ్చేటప్పటికల్లా, కొంత reduction వచ్చినదిగదా అనుకుంటే అది కాస్త పోతున్నది నేనుయిప్పుడు చెన్నారెడ్డిగారితో శ్రీమతితో మాట్లాడేవిషయం ఒకటి ఉన్నది. వారు చాలా ప్రయత్నం చేశారు. వేతు direct election అడిగాము సమితులకు పంచాయితీ బోర్డుమెంబర్లు ఎవరైతే ఉన్నారో ఆ పంచాయితీ మెంబర్లు ఫంచీస్, direct గా election కు ఉండే టటువంటి అవకాశం చేస్తే బాగా ఉంటుంది అని వారు అభిప్రాయం చెప్పారు. దానిని అందరముకూడ నిజం అనుకున్నాము. ఈ పరిస్థితిలో అది తీసిపోచేయడం

అంటే మళ్ళీ పంచాయితీల తగాదాలు అట్లాగే ఉండాలని. ఈలారీలలో బస్సులలో, చిన్నకారులలో వేసి త్రిప్పడం అనే యాతనలన్నీ పంచాయితీ elections లో జరగాలని అన్నారు. ఇంకొకటి చేసినా నయమయ్యేది ఏమో. అది ఏమిటంటే – దీనిలో వచ్చినటువంటి చిక్కులు, అవన్నీ నేను తెలుసుకొన్నప్పటికి చెప్పడానికి వీలు లేనివి చాలా ఉన్నాయి. కాని, ఎవరెవరికి ఏమేమి యిబ్బందులున్నాయో యిప్పుడు చెప్పవలసిన అవసరంలేదు. సరాసరి పంచాయితీ ప్రెసిడెంటు ఎన్నిక కాగానే, సభ్యుల ఎన్నికకూడా ఆయిపోతుంది అన్నారు. అందువల్ల మనుషుల్ని మోసుకపోయే వ్యవహారం కొంతతగ్గుతుంది. ఒక క్లియర్ సెన్ వస్తుంది. జనానికి కొంత బాధ తప్పుతుంది. దీనికి ఒప్పుకొని వారు గ్రామంలో తమ పెత్తందారు తనాన్నికోల్పోతామేమోనన్న భయంతో ఒప్పుకోవడం లేదుతప్ప యింకేమీకాదు. అయితే తిరిగి యీ రోజున వారి పెత్తందారీతనాన్ని మరింత విస్తృతం చేయడానికి పూనుకుంటున్నారో పంచాయితీ ఎన్నికలతోపాటు సమితి ఎన్నికలను కూడా పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

డాక్టర్ యం. చెన్నా రెడ్డి:—ఆధ్యక్షా, పంచాయితీల నిర్మాణం సందర్భంలో నైతేనేమి, పంచాయితీ సమితుల రీ-ఆర్గనైజేషన్ సందర్భంలో నైతేనేమి 13వ తేదీన Statement చేసినప్పుడు, దానిపై యీ విధంగా చర్చ జరగవలసి వుంటుందని నేను ఆశించలేదు. ఎప్పటికప్పుడు, నిర్ణయాలు జరిగినా వీలయినంత త్వరలో, పశాస్ ముందు మనవి చేస్తానని, శాసనసభ సెషన్‌లో వున్నది. అటువంటప్పుడు శాసనసభ వెలుపల ప్రెస్‌లోగాని, యితరత్రాగాని చెప్పడం శాసనసభపట్ల మనం చూపించవలసిన గౌరవానికి లోటుగా ఉంటుందనే ఆలోచనతో నేను యీ అనుమతిలో 18వ తేదీన ప్రకటన చేసినసంగతి గౌరవసభ్యులందరికీ తెలుసు. అయినా, యీ పూట చర్చలు బయలుతున్నాయి. నాకు మొదట్లో చర్చలు అవసరం లేదని ఆనిపించినా, చాలామంది పెద్దలు చెప్పవలసిన విషయాలు చాలా సున్నితమైన భాషలో ప్రేమతోకూడిన దూషణతో, దూషణతోకూడిన భూషణతో అన్ని విషయాలు చెప్పడానికి అవకాశం వున్నదని, నాకు చాలా సంతోషంగా వున్నది. గౌరవ

సభ్యులు చాలా విషయాలు చెప్పారు. వివరంగా వాటిగూర్చి చెప్పడానికి నేను ప్రయత్నిస్తాను, ఆ ప్రకటన సందర్భంలో వచ్చినకొన్ని విషయాలు — ఒకటి— పంచాయితీలు ఎట్లా నిర్మాణం కావాలి, అని. ఇప్పుడు వుండే విధానంలో ఏవిధమైన మార్పులు చేసుకోవాలనేది మరొకటి. పంచాయితీ సమితులయొక్క రీ-ఆర్గనైజేషన్ ఏ విధంగా జరగాలి; అనే విషయమున్నది. హైపవర్ కమిటీవారుయిచ్చిన రిపోర్టుగురించి, ఏమి, ప్రభుత్వ రిపోర్టుయేమి అచ్చువేసి, కొంత ఆలస్యంగానైనా గౌరవ సభ్యులకు అందజేయడం జరిగింది. నేను మొదటనే చెప్పినట్లుగా, రెండుమాసాల ముందుగానే వీటిని అచ్చువేసి గౌరవసభ్యులకు అందజేస్తే యీ చిక్కు వుండేవికాదు. ఆలస్యంగా కావడం వాళ్ళకూడ బాధకలిగించినది. దీనివలన యిదేదో planned గా ఆలస్యంగా యిచ్చినట్లుగా కనబడుతున్నందుకు విచారిస్తున్నాను. దీనికి సంబంధించిన సభ్యులు, ముఖ్యంగా ఆఫీసర్లు చాలా కష్టపడి పనిచేశారు. వీలయినంతత్వరగా పెట్టడానికి ప్రయత్నించారు. కాని ఆలస్యం జరిగింది.

రెండవది పంచాయితీల రీ-ఆర్గనైజేషన్. మూడవది— పంచాయితీల ఎన్నికలు, జిల్లాపరిషత్ ఎన్నికలు, అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ ఎన్నికలు యీ విషయాలన్నింటికి సంబంధించి యీ నివేదిక వున్నదని నేను వారికి వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. ఇందులో రాజకీయ ప్రయోజనాలగూర్చి కొంతమంది సభ్యులు బాధతో చెప్పారు, వారికి యథార్థం తెలియక అట్లా బాధపడుతున్నట్లు అనిపిస్తున్నది. ఒక గౌరవ కాంగ్రెసు సభ్యులు అమోఘంగా, ప్రతిపక్షాన్నిమించిన శ్రుతిలో చెప్పారు వారు నా పరమ చాల రిలీఫ్ కల్గించారు. వారే మిత్రులు వాసుదేవరావుగారు. వారు నిష్కల్మషంగా చెప్పారు. వారిని అందుకు అభినందిస్తున్నాను. కొంతమంది గౌరవ సభ్యులకు మా నాయకత్వంపై విశ్వాసం వుండదు. కబడ్దార్ అనే మాటలతో చెప్పారు. ఆవిధంగానే ఏ శాస్తి చేసినా మా నాయకత్వంపై వారికి విశ్వాసం కుదురుతుందని అనుకుంటే ముందుగానే వారిని నా శిష్యులుగా చేసుకొనడానికి ప్రయత్నంచేసి వుండేవాడినేమో. అయితే, అటువంటిభావ సరియైనది కాదని చెబుతున్నాను. నరసంపేట సభ్యులు వెంకటేశ్వరరావుగారు యిందులోవున్న యిబ్బందులనుగూర్చి చెప్పారు. ఆనాడు నేను వెళ్ళినప్పుడుకూడా వారు చెప్పారు. అయితే

యిదొక స్టాటిక్ విషయం కాదని నేను మనవిచేస్తున్నాను. ఇది ఒకనాడుచేసి అంతటి తోవూరుకనేది కాదు. ఇది continuous process. అందువలన యిదేదో ఎన్నికలకొరకు చేసింది కాదని మనవిచేస్తున్నాను. దూర దూరంగా వుండడం వల్ల కోరం లేకుండాకూడా సమావేశాలు వాయిదాపడుతున్న విషయం మాకు తెలుసు. అన్నిభాషల్లోనూ దానిపై అక్కడివారు రిప్రజెంట్ చేయడం జరిగింది. ఆవన్నీ స్టైలులో వున్నాయని మనవిచేస్తున్నాను. నిర్ణయాలుచేసి ప్రకటించేసమయాన వారికి అంత బాధవుండేదికాదు, వారేకాదు ఇంకా కొంతమంది సభ్యులుకూడ వస్తారు అని చెప్పి నప్పుడు యింతబాధపెట్టి, అవస్థపెట్టడం ఎందుకులే, రీ-ఆర్గనైజేషను వచ్చినప్పుడు చేద్దామని వాయిదా వేశాముగాని, మరొకటి కాదు. ఇప్పటికీ ఆ వివరాలలో వారికి అంగీకారం లేకపోవచ్చు, అది వేరేమాట. కాని రీ-ఆర్గనైజేషను ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం ఆలోచించిన సంగతి మనవి చేస్తున్నాను. పంచాయితీరాజ్ నిర్మాణం— ఎన్నికల కొరకు చేద్దామనిచెప్పేది, సుల్తానాబాద్ సభ్యులు శ్రీ మల్లారెడ్డిగారు అన్నారు. పెద్దపెద్ద పట్టణాలచుట్టూ వుండే గ్రామాలను టౌన్ కమిటీలో చేర్చుకుందాం, మునిసిపాలిటీలో చేర్చుకుందామా అనే ఆలోచన వుంది. కాని చేర్చుకోలేకుండా వున్నాము; పంచాయితీలు కాకుండా వున్నాయి అని వారన్నారు. వాటికి చాల అన్యాయం జరుగుతోందని వారు బాధ పడ్డారు. అటువంటివి కొన్ని మాత్రం చేసుకుంటే రాజకీయ ప్రయోజనాలకోసం చేశారని చెప్పడానికి కారణమవుతుందని, ఆ వివరాలలోకి పోకుండా స్థూలంగా 18నాడు ఆక్ట్ ఎక్ భోర్స్ అయ్యేవరకు ఆ బేసిస్‌మీద ఎన్నికలు జరుపమన్నాము. ఈనాడు పంచాయితీలకు సౌకర్యాలు కలుగజేయడంలో— యీనాటితో యిది ముగియదు, ఇకముందుకూడ అవకాశాలున్నాయి, ఎన్నికల హద్దువరకు అప్రహెన్షన్స్‌కు, అనుమానాలకు, మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడానికి, కాంగ్రెసుపార్టీకో, ఫలాని పార్టీకో చేశారని చెప్పడానికి వీలులేకుండా ఫెయిర్ ఎలక్షనులు చేయాలని ఒకే ఒక ఉద్దేశంతప్ప మరొకటి లేదని స్పష్టపరుస్తున్నాము. టౌన్సుచుట్టూ వుండి, అక్కడ చేరని గ్రామాల్ని గురించి కవర్ చేయడానికి యీ స్టేటు పెయిములో రీ-ఆర్గనైజేషనుగురించి అప్పుడు చేసుకోడానికి వీలుంటుందని చెప్పాము కాని ఇదే ఫైనలింగ్ కాదు. అబద్ధమైన భాయాకా

కాదు. రీ-ఆర్గనైజేషనుగూర్చి కొన్ని మార్పులు చేయవలసివచ్చింది. మొట్టమొదట సెలెక్టకమిటీలో చర్చలు జరిగినప్పుడే కొన్ని ఇంప్రవెమన్స్ అన్ని పార్టీలకు సంబంధించినవారూ యిచ్చారు. ప్రత్యేకమైన, స్పష్టమైన దృక్పథాలున్నాయి పంచాయతీల నిర్మాణంలో. ఒకటి, ఆర్థిక స్థోమతవుండి, పెద్ద పంచాయితీలుగావుండి, బలంగా పనిచేసేవి వుండాలనేది ఒక వాదన. ఏమైనాసరే, వీలయినంతవరకు ప్రతి గ్రామంలో పంచాయితీ వుండాలనేది మరొక స్పష్టమైన వాదన. ఈ రకమైన అభిప్రాయాలు యీ పార్టీలోనివారిలోను, ఆ పార్టీవారిలోనుకూడ వున్నాయి. రెండు స్పష్టమైన అభిప్రాయాలమధ్య ఒక సామరస్యం తేవడానికి ప్రయత్నం— ఆర్థిక స్థోమత ఎంత వుంది, జనాభా ఎంత అనే వివరాలు చూడాలి. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పిన సబ్జక్ట్స్ చాటుగా యిచ్చినది కాదు. బహిరంగంగానే యిచ్చారు. అది వివరాలు సేకరించడానికిమాత్రమే యిచ్చారు. పంచాయితీరాజ్ అడ్మినిస్ట్రేషనులో ఎంత ఓపికతో ఎన్ని వివరాలు తీసినా యింకా కొన్ని వివరాలు తీసినా యింకా కొన్ని వివరాలు రావండా వుండే అసంతృప్తికరమైన పరిస్థితి వున్నట్లు – మా బలహీనత వల్లనో లేక అసమర్థతవల్లనోగాని – మా అనుభవంవల్ల తెలిసిందని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. కొన్ని పంచాయితీలు తగ్గిపోతున్నాయి. కొత్తగా వస్తాయనుకున్న పంచాయతీలు రాకపోతే చాలమందికి విస్మయం కలిగిందని కొంతమంది చెప్పారు. వీరికే నిస్పృహ కలుగుతూవుంటే కొన్ని సంవత్సరాలనుంచి వున్నవాటికి, అధ్యక్షులకు, మెంబర్సుకు, గ్రామస్థులకు – తమ పంచాయితీలు పోతున్నాయని బాధ కలగడం సహజం. వాటిని దృష్టిలో పెట్టుకొని క్లబ్బింగ్ చేయండా; డైఫుల్కేషనుకు వైద్రిడీరియా పెట్టితే బాగుంటుండా అని అసెంబ్లీలో చర్చలు జరిగినప్పుడు అందరితో సంప్రదించి – ఫలానావారు చెప్పినందుకు చేశామని కాదు, వారు చెప్పినది, మాకు తోచినది, డిపార్టుమెంటు ఎగ్జామిన్ చేసినది – దానిని బట్టి నిర్ణయం చేయిస్తున్నాము. ఒక ఏర్పాటు చేయటం జరిగింది. దీని అమలులో చాల చిక్కులు వచ్చాయని మనవి చేస్తున్నాను. ప్రశాంతమైన జిల్లానుంచి వచ్చిన గౌరవసభ్యులు అట్లా చెబుతారు. గౌ. శ్రీ దేశపాండేగారు మెదక్ జిల్లానుంచి వచ్చారు. ఆ కలెక్టరుతో మాట్లాడితే వారు అంతకంటే ఏమి చెబుతారు? అక్కడ పెద్ద సంచలనం, రిగ్రూపింగ్ తగాదాలు లేవు. సర్కారుజిల్లాలనుంచి వచ్చిన రిప్ర

*Discussion on the Statement made by the Minister for Planning and Panchayat Raj on 13th March 64 re: elections to Gram Panchayats, Reorganisation of Panchayati Samithi Blacks and elections to Panchayath Samathis and Zilla Parishads.*

జెంకేటివ్స్ – యిూస్ట్ గోదావరిజిల్లా, కృష్ణాజిల్లాలు, గుంటూరుజిల్లాలో ఆదాయాలు మీద, జనాభామీద ఆనేకం వస్తాయి. నేనొకసారి పర్యటనచేసే సందర్భంలో ఒకే హాస్లట్ గురించి 500 జనాభాఉమించి, 2 కిలోమీటర్లకంటె దూరంగాఉంటే పెట్టుకోవచ్చునని క్రైటీరియా అప్లయిచేయడానికి– విలేజి ఆఫీషియల్ దగ్గరకు వెళ్ళిరిపోర్టు తెచ్చినప్పుడు 450 అని ఒక సర్టిఫికేటు, 550 అని ఒకసర్టిఫికేటు 600 అని ఒకసర్టిఫికేటువుంది. విలేజి ఆఫీషియలు యివన్నీ వేరువేరుగాఇచ్చారు. సెన్సస్ రిపోర్టులో హాస్లట్స్ ఫిగర్స్ లేవు. తహశీల్దారు రికార్డులో వుంటాయి. కాంప్లెక్సిటీ కలగడానికి వీలుంది. ఒక సింపిల్, జూనియర్ డెప్యూటీ సెక్రటరీ యిూపనంతా చేయగలుగుతాడని–ఇదేమీ చిన్న వ్యవహారం కాదని మనవి చేస్తున్నాను. ఒక బల్లనుకొట్టి పది తుక్కడాలు చేసి పంచమంటే ఎవరైనా చేస్తారు కాని ప్రాణం వున్న బల్లను పంచేటప్పుడు ... ఇది కావాలి, ఇది కాకూడదు అని ప్రజా నాయకులు వుండి దురుద్దేశంతోకాదు – ఇన్సైరెంట్ పిట్యూయేషన్‌లో వుండే పాటెన్షియల్ ఫీలింగును, శక్తిని అర్థం చేసుకోకుండాపోతే ఇట్టి వీటో సింపుల్ ఆనుకోడానికి అవకాశం లేదు. నాదగ్గర రిప్రజెంటేషన్స్ ఉన్నాయి. ఒకే గ్రామంలో స్పెసిఫిక్ కేసు కావాలంటే – వెంకాయలపాడు పూపపాడు పంచాయితీలో వున్నది. సుబ్బారెడ్డిపాలెం అని యింకొకటి వున్నది. 1150 వుంటే రెండు కిలోమీటర్లు కంటె తక్కువవున్నా సెపరేట్ చేశారు. సుబ్బారెడ్డిపాలెం రెండు కిలోమీటర్లకంటె దూరంగా వుంది. 650 జనాభావున్నాగాని చేయలేదు. కలెక్టరు దుర్మార్గుడు, దురుద్దేశంతో చేశాడు, లేకపోతే ఆ డి. పి. ఒ. చేశాడు అని చెప్పడం కష్టం. క్రిందినుంచి విచారాలు వచ్చినప్పుడు కొన్ని చేస్తారు, అవి పైకి వస్తాయి. గ్రామాలలోవుండే మెంబర్సుకు ఆ ప్రాంతంలో ఎక్కువ కాంటాక్ట్ వుంటే వివరాలు తెలిసి రిప్రజెంటేషన్సు వస్తాయి. వెంకాయలపాడు చేశారు. క్రైటీరియా ఫుల్‌ఫిల్ అయింది, సుబ్బారెడ్డిపాలెమునకు క్రైటీరియా ఫుల్‌ఫిల్ అయినాకూడ చేయలేదు. కలెక్టరు గాని, డి. పి. ఒ. గాని దురుద్దేశంతో చేశారు అని చెప్పడానికి వస్తుంది. కాని తూర్పు గోదావరిజిల్లాలోని పది, పన్నెండు గ్రామాలు కలిసిన ఒక పెద్ద పంచాయితీ వున్నది. అవి ఒకచోట కలిసిపోవుచున్నాయి. ఒకచోట తాలూకా హెడ్‌క్వార్టర్సు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

వున్నాయి. దీనిని బ్రేక్ చేస్తామంటే ప్రమాదం వస్తుంది. పూర్తిగా డిస్రప్షన్ వస్తుంది అనివుంది. ఏకగ్రీవంగా తీర్మానం చేశారంటారు. గౌ. అప్పారావుగారన్నట్లు ఏకగ్రీవంగా చేశారన్నవి మాకు నోటీసులుకూడ రాలేదని చెప్పేదికూడ వున్నది. అయితే, ఇది నిజమా, అది నిజమాఁ ఒక్కొక్కప్రత్యయం ఇది నిజంకావచ్చు. కాకపోవచ్చు. విచారణచేయాలంటే నా హృద్దువరకు నేను హృదయపూర్వకంగా చెప్పగలిగే మాటఒకటే. ఏకగ్రీవంగా జరిగిందన్న దానిలో యథార్థంవుండేమో, లేక వారురాకుండా చేసి బ్రాసిపంపాశేమో అనేదాంట్లో అనుమానం వుంటుంది. ఇప్పుడు నేను ఒకటి బలపరిస్తే-కాంగ్రెసు కావచ్చు, కమ్యూనిష్టుపార్టీ కావచ్చు, లేక ఏపార్టీకి సంబంధం లేకపోవచ్చు. ఆ గ్రామంలో వుండే పార్టీకి సంబంధించిన మనుషులు కావచ్చు— వాని దానివల్ల చిక్కులు వస్తాయి. పెద్దెత్తున చేసేటప్పుడు — మాన్సూన్‌లోగానే చేద్దాము నేని ఫిట్ ఇన్ కాకుండా పోయిందని మనవిచేస్తున్నాను, మాన్సూన్‌లోగానే ఎందుకు చేయాలనేమాట కొంతమంది గౌరవ సభ్యులు చెప్పారు. మూడు సంవత్సరాలంటే 5 సంవత్సరాలు యిచ్చాను అని కె. ఎల్. నరసింహారావుగారు చెప్పారు. అప్పుడు చాల ఔదార్యంగా ఒప్పుకున్నారు. హార్ట్‌ను యింకా కొంచెం పెంచితే— హార్ట్ ఎన్‌లార్జుమెంటుకు కూడ ఒక లిమిట్ వుంటుంది. హార్ట్ పెద్దగా పెరిగితే పాత లాజికల్ హార్ట్ అయిపోతుంది. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల ఆక్టులోకూడ డేట్స్ పెట్టుకున్నాము—అప్పటినిద్ధాంత ప్రకారం మిడ్ టరం ఎలక్షనులు కావాలము కున్నాము. ఇప్పుడు సత్యాగ్రహం జరుగుతున్నందుకు కాంగ్రెసువారు ఎన్నికలు జరపడం లేదని, సత్యాగ్రహం జరుగుతున్నందుకు ఎన్నికలు జరుపుతున్నారని — ఇది ఎట్లా వుందంటే — తండ్రి కొడుకు గాడిదను మోసుకు పోతుంటే వుండే అవస్థ నాకు జ్ఞాపకం వస్తోంది. మేము ఇది చేస్తే అది చేయలేదని చెబుతారు. వారకు నేను, Government as a whole వాటిని mid term elections చేద్దాము, రెండు ఫేజుల్లో ఎలక్షన్లు మధ్య పెడితే బాగుంటుందనే ఆలోచన పెట్టుకొని జూన్లో ఒకటికి పెట్టుకుంటే బాగుంటుందని అనుకున్నాను. ఇది disturb అవుతుందనేది మమ్ము prompt చేసినది తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. పంచాయితీలకు తరువాత చేసుకోడానికి కూడా వీలున్నది. ఎన్నికల కొరకే మనం emphasize చేసే

వాడంకాదు. వ్యక్తిగతంగా గౌరవసభ్యులెవరికీ అటువంటి ఆలోచనలేదు. అందరము ఆయా ప్రాంతాలను ప్రాతినిధ్యం వహించి దేశాభివృద్ధిగురించే దీర్ఘంగా దూరంగా ఆలోచించేవారమే. అనుభవంగలవారము. ఎన్నికలు జరిగిన తరువాతకూడా పంచాయతీల సౌలభ్యం, సౌకర్యం దృష్టిలో పెట్టుకుంటూ ఎప్పటి కప్పుడు మార్పులు చేసుకోవడానికి అవకాశాలుంటాయనే దృష్టితో ఆ పేరా చెప్పబడింది. రేడియో సెట్లకు ఇబ్బంది అవుతుంది, మూడు గ్రామాలు కలిసిఉంటే ఒక్కగ్రామంలో రేడియో పెడితారంటే ఒక రేడియో కాదు. రెండు రేడియోలైనా గ్రామాలకు కలుగచేయాలనే ప్రయత్నం చేస్తే ఆది ఉపయోగపడుతుంది. మూడు రేడియోలు కావలసి ఉంటాయి కాబట్టి ఇప్పుడే సెంబడే పెట్టడమంటే రేడియోల విషయం ఎన్నిసంవత్సరాలనుంచో పరిశ్కారం చేస్తున్నాము; చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ ఇబ్బంది ఉండదు. గౌరవనీయులైన దేశపాండేగారు నన్ను అపార్థం చేసుకోరనినాకు తెలుసు. అంగుకే ఈమాట అంటున్నాను. వారు అడ్వకేట్; ఆ అనుభవంతో చెప్పాలి. నిన్ననే మేము ఆలోచన చేసి లా డిపార్టుమెంటు సెక్రటరీ గారితో discuss చేశాము. ఒక్కసారి నోటిఫికేషన్ issue చేస్తే తిరిగి నోటిఫికేషన్ కాన్సిల్ చేసుకోగలుగుతామా లేదా అనేమాట వారికి ఎందుకు అనుమానం కలిగిందోతెలిసి, వారు అడ్వకేటు కాబట్టి నేను చెప్పేమాట సులభంగా అర్థమై పోతుంది. సెక్షన్ 3 (2) (c) లో to cancel notification issued under sub-section (1) ఉంది. సెక్షన్ 3 (1) ఏమిటంటే—

"The Commissioner may, by notification, and in accordance with the rules made by the Government in this behalf. declare any revenue village or part thereof or any part of a revenue taluk to be a village for the purpose of this Act and specify the name of the village."

ఇదే మేము చేశాము. దానికి నోటిఫికేషన్ ఇచ్చాముకూడా ఏదైనా legal lacuna వుంటే local గ్రామ పొలిటిక్స్‌లో writs ఇవి పోవడానికి ఉద్దేశాలు రావడానికి

అవకాశం ఉంటుంది. కాబట్టి మనం అందరం దూరంగా ఆలోచించి ఈ ప్రొవిజన్ పెట్టుకున్నాము. ఉపుడే ఏ చిక్కులు legal impediments లేకుండా చేసుకున్నాము. పంచాయితీలు ఎక్కువ కాకూడదని చెప్పేవారు చాలామంది ఉన్నారు. గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులనే quote చేయాలంటే వ్యక్తి గతంగా నాకు కూడా అదే అభిప్రాయం ఉన్నది. పెద్ద పంచాయితీలుండాలి, ఆర్థిక స్థోమత ఉండాలనేది ఉద్దేశం వావిలాల గోపాలకృష్ణయ్యగారి ఉద్దేశం చిన్నచిన్న గ్రామాలకు కావాలని, ఈ రెండింటిలోను మంచిమాట లున్నాయనే సంగతి దృష్టిలో పెట్టుకుంటే ఇంకా ఆలోచన చేసుకోడానికి ఎన్నికలు వాయిదా వేయకుండా ఇది చేస్తే బాగుంటుం దనే భావన నాకొకటి కాదు. ఇందులో apprehensions, practical difficulties, criteria అంటే ఇవే apprehensions ప్రతి చోటనుంచి ఎన్నో రిప్రజెంటేషన్లు వచ్చాయి. నిన్న ఉదయం పోస్టుచూస్తుంటే కూడా కొన్ని రిప్రజెంటేషన్లు వస్తున్నాయి. ఇన్ని ఇబ్బందులుండడంవల్లనే ఈ విధంగా చేయడం జరిగింది. దీనిని గౌరవసభ్యులు, ప్రజలు సహృదయంతో అర్థంచేసుకుంటారని చేసుకోవాలని ప్రార్థిస్తున్నాను. పంచాయతీ సమితుల organization విషయం మహా ఇబ్బందిగా ఉంది. బ్లాకులు చాలా ఉన్నాయి, staff చాలాఉంది, అని ఎంతో తీవ్రంగా నేను మంత్రిగా ఉన్న రెండుసంవత్సరాలుగాను చాలామంది గౌరవసభ్యులు ఈ ప్రక్క ఆ ప్రక్కకూడా చెప్పారంటే ఆ విషయం ఎవరూ కాదనరు. ఈ విషయాలన్నీ అనుభవం గల వారితోకూడిన ఒక High Power Committee ఆలోచనచేసి రిపోర్టు సిద్ధంచేశారు. ఇందులో మరింత గాఢిద, తండ్రి కొడుకు కథ జ్ఞాపకం వస్తోంది. ఎందుకు పెళ్ళారని వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రశ్నవేస్తున్నారు. వారు. retrench కాకూడదు అంటారు; economy కావాలంటారు; వారు లేబర్ లీడర్ కూడాకాదు; సర్వోదయ లీడర్—multi purpose leader. అందుకే వీరిని దృష్టిలో పెట్టుకుని చాలా జాగ్రత్తగా ఆలోచిస్తుంటారు. ఒకమాట వదలివేశారు కాబట్టి lacuna కనబడుతోంది. మేము ఈ staff తగ్గించడం జరిగిందంటే non-recurring expenditure తగ్గితే ఆది అంత లెక్కలోనిదికాదు, అన్నారు. అది అంత లెక్కలేనిది అని తుడిచిపారేసేది కాదు; రెండు కోట్లకు

మించిన డబ్బు. అది బిల్డింగులు మొదలైన వాటికి సంబంధించిన commitment. avoidable కాదు. అటువంటి unavoidable expenditure ను eliminate చేస్తున్నాము. Recurring expenditure లో 40, 50 లక్షలు తగ్గుతుంది. 159మంది S. E. Os. ను తగ్గిస్తున్నారంటే — తగ్గించి వారిని బజారులో వేస్తే retrench చేశారని వామిలాల వారికి కోపం వస్తుంది; తగ్గించలేదంటేనూ కోపం వస్తున్నది, వారికి ఎక్కడో ప్రొవైడ్ చేస్తున్నారుకదా చెన్నారెడ్డిగారి బడ్జెటు డిమాండులో తగ్గవచ్చునుకాని చివరకు ఆర్థిక మంత్రిగారి కోశములో లెక్కకు వస్తూ ఉంటుంది కాబట్టి economy ఎట్లా ఉంటుంది అంటున్నారు. గౌరవ సభ్యులు ఒక పొరపాటు పడ్డారు; ఉదాహరణకు S. E. Os ను తగ్గిస్తే వారికి appropriate places ఏమిఉంటాయి Industrial Extension Officers ఉంటారు. వాయ సైన్సు గ్రాడ్యుయేట్లు అయివుంటారు. ఇప్పుడు వుండే స్కూల్సు లోను సైన్సు గ్రాడ్యుయేట్ల కొరత కొంతఉంది. అక్కడ వారిని వేసుకుని fill up చేస్తే ఎడ్యుకేషన్ బడ్జెటు పెరిగింది. అనేది నిజమేకాని Industrial Extension Officers గా అక్కడే వుండే కొందరిని బడ్జెటు పెరగడానికి అవకాశం ఉంటుంది. స్థూలంగా ఒకమాటలో చెప్పాలంటే ఒకచోట పదిమందిఉన్నపుడు వారు చేసేపనివల్ల ప్రయోజనంలేకపోతే వారికి మరొకచోటికి తీసుకుపోయి అధికంగా పనిచేయిస్తే economy కాదా? Economy అంటే డబ్బు తగ్గించడమేకాదు డబ్బుతోబాటు పనియొక్క volume, efficiency పెంచడంకూడా economy అవుతుంది అంటే ఎవరికి భేదాభిప్రాయంలేదు అనుకుంటాను. ఇందులోకూడా రాజకీయ ప్రయోజనం — గౌరవనీయులైన వాసుదేవరావుగారు. అన్నింటి గురించి చెప్పారు . ఈ రిపోర్టు వచ్చినతరువాత House ముందు పెట్టడం చాలా అవసరమని ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా అర్థించి లోందరలోనే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని democratic conventions ప్రకారం మంత్రివర్గం final నిర్ణయం తీసుకోవాలి అనుకున్నాను. జవరల్ గా పాలసీ విషయాలకు సంబంధించి ఈ నివేదికలోని చాలా అంశాలపై ప్రభుత్వం concerned department అలోచన చేయాలి. Administrative staff ను retreach చేస్తే ఎక్కడ

పెట్టాలని ఆలోచన చేస్తున్నాము. ప్రత్యేకంగా ఒక డిప్యూటీ సెక్రటరీకి ఈ పని అప్పగించబడింది. క్రొత్తగా ఒక డెప్యూటీ సెక్రటరీకాదు, ఉన్నవానికే ఇది కూడా అప్పగించాము. కాబినెట్ ఆలోచించేటపుడు మంత్రులకు అనుగుణంగా ఉండడానికి చేసుకోవలసి వచ్చిందేమో అని మాటవరసకు భావిలాలగారు అన్నారు. అనుకోండి, సీరియస్‌గా కాదనుకుంటాను, వారు చెప్పినప్రకారం అయితే—మంత్రులు లేని జిల్లాలలో పెంచ్చు చేయవలసి వచ్చింది. మాకు సంబంధమా అంటే అన్ని జిల్లాలతోను సంబంధం ఉందని చెప్పడానికి వీలున్నది. ఏజిల్లానుంచి వచ్చిన మంత్రి ఆ జిల్లా కొరకే ప్రాకులాడుతున్నాడు. అందుకొరకే బేరాలు పెట్టి గ్రామాలు సర్దుకోడానికి చేసినపని అని మాటవరసకు అన్నారుకాని ఆ విధంగా ఆనరని వాకు తెలుసు. నేను మనవిచేసిన marginal basis కొన్ని ఉన్నాయి. ఒకచోట 325 వేలు, 390 వేలు ఉంటే రెండుబ్లాకులు పెట్టారు. మూడు బ్లాకులు పెట్టడానికి అవకాశాలుంటాయి. ఆటువంటి marginal cases ఉంటాయి. ఈ రిపోర్టు final mandate కాదని మొదటనుంచి చెబుతున్నాం. ఏ basis ఏ critenria అంటే distance, population, Total area, backward లో ఇవన్నీ ఉన్నాయి. గుంటూరుమీద కత్తికట్టి కోపంతో ఒకేసారి తగ్గించామని చెప్పడంలేదు. వాపిలాలగారికి తెలుసు density of population లో గుంటూరు మనరాష్ట్రంలోని అన్ని జిల్లాలతోనే కాని ఇండియాలోని కొన్ని జిల్లాలతో పోటీచేస్తుంది, మించిపోతుందని మనరాష్ట్రంలో నెంబరు I వారు వచ్చిన సత్తెనపల్లి అటువంటిది కాక మాబోటి మెత్తని ప్రాంతమేగాని density of population బాగానే ఉంటుంది. అది దృష్టిలో పెట్టుకునే చేశారు. తూర్పు గోదావరిలో ఒక్కటే పెంచాను. ఎందుకు పెంచారనేకాని ఎక్కడ పెంచారనేమాట చెప్పలేదు. రాజకీయ ప్రయోజనాల [illegible] మూడుఅయితే క్రొత్తపేట రెండుఅయితే పెద్దాపురం మూడయితే [illegible] అంటే మాటఅయితే అదికూడా చెసి ఉందుము.

పీరియాలో జనాభా చూసుకుని, ఆవస్నీ చూసుకున్నతరువాత ఇంతచేస్తే బాగుంటుందని marginal cases adjustment చేస్తే బాగుంటుందని కలెక్టర్లుdetail geographical conditions, river మిగతా facilities అస్నీ చూసుకొని

వారు సలహాలు చెబితే వారు ప్రొపోజల్స్ work up చేయాలని ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. మేము ఏదో కూర్చుని తొందరపడి చేసినది ఏమీ లేదని సవరి చేస్తున్నాను. ఇందులో తగ్గించినది economy కావడానికే చేసినాము. దీనివల్ల పెరుగుతుందని ఒక గౌరవసభ్యుడు చాల విచిత్రమైన logic చెప్పినారు. ఇది చేసినాము మంచిది. కాని అక్కడికి పోవడానికి రోడ్లు కావలసి ఉంటుంది. రోడ్లమీద డబ్బు ఖర్చుపెడతారు. బిల్డింగ్సు తగ్గించుకున్నారు. రోడ్లమీద ఖర్చుపెడతారు. ఇది ఎట్లా economy అవుతుందన్నారు. సరిగ్గా అదే చేయదలచుకున్నాం. బిల్డింగ్సు మీద ఖర్చుకాకుండా గౌరవ సభ్యులు ఊరినుంచి వారిబ్లాకు కుడి పక్కకువుపోయి, హెడ్ క్వార్టర్సునుంచి ఎడమపక్కగా బ్లాకు ఉంటే అక్కడికి రోడ్డు ఉంది ఇక్కడ లేదే అంటే ఇక్కడకూడ రోడ్డు పడుతుంది. అన్ని గ్రామాలకు కావలసిన సౌకర్యాలు జరుగుతాయి. Recurring expenditure గాని, non-recurring expenditure గాని తగ్గించగా మిగిలినదానిని జనరల్ రివిన్యూస్‌లోకి లెక్కపెట్టకుండా development activities కొరకే ఖర్చుపెట్టాలని మంత్రివర్గంలో నిర్ణయమైనది. కాబట్టి గౌరవసభ్యులు చెప్పినట్లు పంచాయితీ బిల్డింగుకు 90 వేలు ఖర్చు అయేబదులు ఆ డబ్బుతో ఇంకో రోడ్డు వేస్తారు. ఇంకా కొన్ని గ్రామాలు open up అవుతాయని అదీ మా ఉద్దేశం. ఏ పాయింటుమీద criticism చేస్తున్నానో ఆ పాయింటే ground గా పెట్టుకుని చేయబడినదని మనవి చేస్తున్నాను. దేశపాండేగారు కొన్నికోట్ల రూపాయలు తక్కువయితే నేమి పెరిగితే నేమి అన్నారు. అంత పెద్ద హృదయం మాకు లేదే, మేము దమ్మిడి దమ్మిడీ చేస్తున్నాం. కష్టపడుతున్నాం కొందరు కోపానికి వస్తున్నారు. మామూలుగా ఎందుకు చేస్తున్నారని ఒక ప్రక్క చెబుతున్నారు. కొన్నికోట్ల రూపాయలు ఎక్కువయితేనేం కొన్ని బ్లాక్సు ఉంటే సరిపోతుందనే మాటకు మేమయితే పార్టీ కాదలచుకోలేదు. కాజాలము. అంత ధైర్యం లేదు. రామగోపాలరెడ్డిగారు ప్రజలదగ్గరనుంచి డబ్బువసూలు చేయడంలో మా సమర్థతనుంచి చాల చక్కగా చెప్పారు. మాదు చన్నులు వేశారు. Motor Vehicles taxation నిమిషాలలో అయిపోయిందన్నారు. పంచాయితీ ప్రజలలోని కదలిక వారికి కొంతమంది గాని ఎక్కువ అనుభవం వారికి లేదు.

ఇవ్వడే వారికి అనుభవం కలుగుతోంది కాబట్టి అర్థం చేసుకున్నారు. ఎప్పుడో మంత్రి అవుతారన్నారు. అప్పుడు ఇంకా జాగ్రత్తగా ఆలోచన చేస్తారనే విశ్వాసం నాకుంది. అట్లా కాదు. ఈ విధముగానే చేయడం అవసరం. చాలా మంచిదని నేను మనవి చేస్తున్నాను. పంచాయితీ ఎన్నికలు ఎట్లా జరిపినారు అనే మాట చెప్పినారు. పంచాయితీ ఎన్నికలు వెంబడే ప్రెసిడెంటు ఎన్నికగురించి చెప్పినారు. పంచాయితీ ఎన్నిక పంచాయితీ అధ్యక్షుని ఎన్నిక జరిగినరోజే పంచాయితీ సమితి ప్రెసిడెంటు ఎన్నిక గురించి చెప్పినారు. తమ అనుమతితో నా వ్యక్తిగతమైన అభిప్రాయం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. చాలా మంచిదనిపిస్తోంది. నేను వ్యక్తిగతంగా రాజ్యం చేసే వాడిని కాదు. లొంగిపోయానని చెప్పమంటే వ్యక్తిగతంగా అందరి అభిప్రాయాలు తీసుకోవడమే లొంగిపోవడమైతే డెమాక్రసీముందు లొంగిపోవడానికి సిద్ధముగా ఉన్నాము. పార్టీ ప్రయోజనాలకొరకని కాదు. కొందరు ఏమిటంటారంటే ఈ విధముగా చేసినంత మాత్రాన main voters కు ఎన్నిక కాకపూర్వం డబ్బు ఖర్చు పెట్టుకునే అవస్థ పడ్డదా అనిచెప్పేమాట వ్యక్తిగతంగా ఉన్నవారి అభిప్రాయం దృష్టిలో పెట్టుకున్నా అనుభవం దృష్టిలో పెట్టుకున్నా పంచాయితీ సమితి అధ్యక్షుని ఎన్నిక యిప్పుడే మార్చడంఈ విధముగా ఉపయోగపడదు అనే విశ్వాసంతో ఈ విషయం ఈ House ముందు మనవిచేయడం జరిగింది. అయితే ఈవిషయం ఆలోచన చేస్తున్నదని చెప్పాను గాని decision కాదు. దానికి ఆక్టును amend చేసుకోవాలి. ఆ విధముగా చేసుకున్నప్పుడుగాని ముందుకు తీసుకొని పోలేం. చెప్పిన దానికి వెనక్కుపోయి చాల అపహాస్యానికి పాలైనారని గౌరవమిత్రులు అపరిమితమైన అభిమానంతో చాల బాధ కలిగినందుకు వారికి నా వ్యక్తిగతమైన అభినందనలు కృతజ్ఞతలు తెలుపుకున్నాను. దానికి సమగ్రంగా ఆలోచన చేసుకోవలసిన అవసరమున్నది. రాజకీయ ప్రయోజనాలు ఉంటుందనేమాట రాకూడదని చేసినాము. అంతే తప్ప మరొకటి కాదు. తరువాత పంచాయితీ సమితి ఏ విధముగా adjust చేసుకొనడానికి వీలుకలుగజేయడానికి ప్రభుత్వం తప్పకుండా పూనుకుంటుందని విశ్వాసం కలుగజేస్తున్నాను. గ్రామస్థులలో మా ఊరికి పంచాయితీ రాలేదనేకోపం ఎవరికి ఉందనుకుంటున్నారో ఎన్నిరోజులనుంచి ఉన్నా మాపట్ల అన్యాయంచేసి విడ

దీపినారు, అన్యాయంగా కలిపినారు. అనే మాటలకు అవకాశాలుంటాయి. రెండో టిసి తూచి జోకినతరువాత balanceలో ఆ విధముగా వచ్చినటువంటి చెడ్డ వాతావరణంకంటె యిది చాలా ప్రమాదంగా ఉంటుందనే ఆలోచన తాత్కాలికంగా constitution of Panchayatsను ఆపడం పంయతీ సమితులను reorganise చేసి పెట్టడం, reorganise చేస్తూకూడ All India Ministers Conference గురించి చెప్పాను. మదరాసు మంత్రిగారుకూడ ఉన్నారని వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. ఆ మినిస్టర్ల కాన్ఫరెన్సులో మదరాసు మంత్రి, మైసూరు మంత్రి, బొంబాయి మంత్రి, ఆంధ్ర మంత్రి ఉన్నారు. మేము అన్ని బ్లాక్స పెట్టుకుని కారు వెనక్కు పోతే ఇంకో జీపు తగులుతుంది. అట్లా దగ్గరదగ్గరగా ఏడు మైళ్ళలో నాలుగు బ్లాకు హెడ్ క్వార్టర్సు ఉండడం బాగుండదు అని తగ్గిస్తున్నాం: కొందరి భయం ఏమంటే వీటిని తగ్గించడంవల్ల సెంటరునుంచి వచ్చే డబ్బు తగ్గిపోతుం దేమోనని. దానిగురించి మదరాసు, బొంబాయి, మైసూరు రాష్ట్రాలలో ప్రాతిపదిక ఏ రకంగా ఉందనేదానితో నిమిత్తం లేకుండా రాష్ట్రం మొత్తం జనాభా దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం ఆర్థికసహాయం చేస్తుంది. ఈవాడుకూడా చేస్తుంది. కేంద్రప్రభుత్వం ఇంకొక విధమైన ఆలోచన చేయదు, అనే విశ్వాసం మాకు ఉంది. ఈ విధముగా నచ్చచెప్పడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. అన్ని రకాలుగాచూచి సమగ్రంగా ఉన్న ఈ స్టేటుమెంటుని ఉదారంగా గౌరవసభ్యులు ఆశీర్వదించాలని కోరుతున్నాను. గౌరవసభ్యులు ఆశీర్వాదంతో ఎన్నికలు సక్రమంగా జరుగుతాయని సక్రమంగా జరుగుతాయనే సంతృప్తి ప్రజలకు ఉండాలని ఆశీర్వదించాలని కోరుతూ ఈ స్టేటుమెంటును మరొకసారి అంగీకరించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకట్రావు:— ఇప్పుడు మంత్రిగారు ఏమన్నారంటే staticగా ఉండదు. అప్పుడు కావాలంటే re-grouping చేసుకోవచ్చును. ఎన్నికలుకారక కాదన్నారు. సరసం కొమరగిరి 20-30 మైళ్ళ దూరంలో ఉన్న గ్రామాలగురించి మీరు నిర్ణయం చేస్తారో చెప్పండి. వారు ఈ సాలుగు పంచాయతీలకే కాకుండా ఇంకా అయిదు పంచాయతీలు ఆదికి ఉపసంహరించాలి. లేక 18-1 అని

నిబంధన లేకుండా యిప్పుడు కలెక్టరు ఆ గ్రామాలకు క్రొత్త పంచాయతీ కమిటీ ఏర్పాటు చేశారా; ఆ రకంగా నిర్ణయాలు తీసుకుంటారా ?

డా. ఎం. చెన్నా రెడ్డి :—అధ్యక్షా, గౌరవనీయులైన వెంకటేశ్వరరావు గారు చెప్పిన మాటతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారు చెప్పింది నిజమే. కాని ఇది ఒక్కటే వేరుగాతీసి ఆలోచనచేయడం సాధ్యం కాదు. పక్షపాతం చూపించానని వెంకటేశ్వరరావుగారికే కోపం వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి అయిదు సంవత్సరాలవరకు ఉండవలసిన అగత్యం లేదు. ఎన్నికలు అయిపోయిన తరువాత ఎట్లా reorganise చేయాలో స్పష్టంగా యిప్పుడు చెప్పడం కష్టం. గ్రామాలలో దూరదూరంగా పోయిన పంచాయితీలు లేకుండా ఎట్లా re-grouping చేసుకోవలసిన అవసరముందో హైదరాబాద్ ఏరియాలో చాల కష్టంగా ఉందని నేను పూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఎంత తొందరలో వీలుపడుతుందో చెప్పలేను. అయిదు సంవత్సరాలవరకు ఎట్లా ఉండాలనే మాట సరియైనది కాదు. ఆట్లా ఉండవలసిన అగత్యం లేదు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—వారు వోటింగులో పాల్గొనడానికి సాధ్యం కాకుండా పోతుంది నుప్పటి మైళ్ళనుంచి రావడం, వచ్చి పోలుచేయడం ఎట్లా సాధ్యం అవుతుంది.

డా. ఎం. చెన్నా రెడ్డి :—ఆటువంటిచోట్ల ఇంత ఉంటే పోలింగు స్టేషను ఉంటుంది అనేమాట కాకుండా అడ్మినిస్ట్రేషనుకు వీలయినంతవరకు ఎక్కువ పోలింగు స్టేషన్లను, పోలింగు ఆఫీసర్లను పెట్టి సౌకర్యం కలుగజేస్తాం కాని ఈ ఎన్ని కల్లో కొన్ని ఏరియాలకు వేరుగా ఆలోచన చేయడం చాలా కష్టం.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— చాలా అన్యాయం. 30 మైళ్ళనుంచి. గ్రామాలను తీసుకొనివచ్చి కలపడం అసాధ్యమైన విషయం కలెక్టర్సు అంగీకరించారు, నోటిస్తే చేశారు, సెపరేటు పేశారు. ఆ రకంగా 18-1 పూర్వంగా భావించి

చేయండి మూడు సంవత్సరాలు అయిపోయింది. పంచాయతీ అనుభవించలేదు. సర్పంచి ఎరుకలేదు. ఇవన్నీ ఈ రకంగా ఉన్నప్పుడు దాని గురించి అంగీకరించక పోవడం మంచిది అనిపించదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—మంత్రిగారు లా పాయింటు చెప్పారు. ఒకటి, నోటిఫికేషను యిచ్చిన తరువాత కాన్సిలు చేసుకొనడానికి హక్కు ఉందన్నారు. హక్కులేదని అనలేదు. ఏ circumstances లో reasonable causes ఉన్నాయో నోటీసులో ఉంటే బాగుంటుంది. హక్కు ఉంటుంది గాని ఇవ్వాళ పాసుచేసి మరునాడు కేన్సిలుచేస్తే మంచిదికాదు. Adjectives use చేయవలసిన అక్కరలేదు. పంచాయతీ మెంబర్లు ఎలక్షను తేదీన అధ్యక్షుని ఎన్నికకు ఆక్టు amend చేయాలన్నారు. అందుకు ఆక్టును amend చేయవలసిన అవసరం ఏముంది. ఎలక్షను షెడ్యూల్సు వేసుకొనడానికి rule-making power ఉన్నది కదా అది చేసినట్లయితే వారుకూడా agree అవుతున్నారు, చాలా సుట్టుక అరాచకాలు తగ్గుతాయి. కొంచెం ఆలోచిద్దురూ.

డా. యమ్, చెన్నా రెడ్డి :—అధ్యక్షా, గౌరవనీయులైన విశ్వనాధం గారికి ఒక misunderstanding వున్నట్లు వుంది. పంచాయిసీ సమితి ప్రెసిడెంటు ఎలక్షను కొరకు పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తు ఆక్టులలో ప్రత్యేక ప్రొవిజన్సు వున్నవి. Nominations, co-options, 15day notices ఇవన్నీ వున్నవి. వాటిని amend చేసుకొనవలసివుండేది. ఆ కారణంబట్టే చేశాము అని ఆనడంలేదు, ఆది చేయలేదు. ఎప్పుడూ చెప్పలేదు. Act ను amend చేయవలసివుంది. ఆ విధముగా అన్ని ఆలోచన చేసిన తరువాతనే ఈ నిర్ణయానికి వచ్చాము. అని వివరించి చేశాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అధ్యక్షా, పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక ఎలక్షను రోజునే అవుతుంది.

డా. యమ్. చెన్నా రెడ్డి :—ఆది ఆక్టులోనే వుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—భంగులో ఒకచిన్న విషయము. Unanimous election అయితే డబ్బు ఇస్తాము అని అన్నారు. ఎలక్షను అనేది వుండనే వుండదు. వుండక పోయినపుడు అధ్యక్షుని ఎన్నిక కోసము పోలింగు date ని చివర ఎక్కడో వేయకుండా declaration అయిన 24 గంటలలో అధ్యక్షుని ఎన్నిక కోసము ఆలోచిస్తారా ?

డా. యస్. చెన్నా రెడ్డి :—15 రోజులు, 1నెల మొదలే ఆలోచన చేశాము Nominations file చేసిన తరువాత ఎలక్షను వుండదు అనుకోండి. On the day of the election of the members, the election of the panchayat president will also be held అని రూల్సులో పెట్టాము. రూల్సులో మేము administrative instruction ఇచ్చుకొంటూ on that day అంటే on the day when the polling is scheduled to be held the election of the panchayati president will be held అని clarify చేశాము.

శ్రీ కె. యల్. నరసింహారావు :—అధ్యక్షు, regrouping కి సంబంధించి సర్కారుజిల్లాలలో ఇబ్బంది వచ్చింది అన్నారు. తెలంగాణాలో 1951 సెన్సస్ ఇబ్బంది కారణముగా దూరదూరముగా వున్న గ్రామాలను కలిపి పంచాయితీలను చేయడము జరిగింది. 1961 సెన్సస్ను దృష్టిలో పెట్టుకొన్నపుడు 1000 1500,2 వేల జనాభావున్న గ్రామాలను పంచాయితీలుగా ఏర్పాటు చేయడములో వస్తున్న ఇబ్బంది ఏమిటి ? Act అమలులోకి వచ్చిన 18-1-64 తేదీ నిమిత్తము లేకుండా 1000, 15 వందల జనాభా వున్న గ్రామాలను పంచాయితీలను ఏర్పాటు చేయడములో వస్తున్న ఇబ్బంది ఏమిటి ? Regrouping పూర్తి అయ్యేదాక ఎన్నికలను వాయిదా వేస్తే ఏమి నష్టమును ప్రభుత్వము feel అవుతున్నది ?

డా. యస్. చెన్నా రెడ్డి :— ఈ criteria region-wise district-wise, వేరు వేరుగా పెట్టడము అనేదికాదు. తెలంగాణాలో 1000

జనాభా ఆనే పరతు నిర్బంధముగా పెట్టినమాట నిజమే ఈ రోజునజనాభా పెరిగిన అవకాశాలున్నా వేరువేరు regions కి వేరువేరు criteria పెట్టడము అంటే ఇబ్బందిగా వుంటుంది. అటువంటి సౌకర్యము ఎన్నిక తరువాత కలుగచేసుకోడానికి అవకాశము వుంటుంది. General గా మాకు difficulty వచ్చింది కాబట్టి ఆ decision తీసుకొన్నామని మనవిచేశాను. ఈ difficulty ఏ జిల్లాలో వచ్చింది. ఆ జిల్లాలో వేరేవేరే పెడదాము అంటే కష్టము uniformity వుండదని ఇది మనవి చేయడము జరిగింది.

ఒక గౌరవసభ్యుడు :—అధ్యక్షా, పంచాయతీలకు ఎన్నికలు జరుగక ముందే delimitation కార్యక్రమము పూర్తి అయితే బాగుంటుందని అనుమానాలకు ఆస్కారము వుండదని మనవిచేస్తున్నాను.

డా. యమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, వివరాలన్నీ కలెక్టర్లకు, జిల్లా పరిషత్తులకు పంపించాము. వారినుంచి proposals రాగానే ఏప్రిల్‌లో finalise చేస్తాము. 16th May nominations కి ఆఖరుతేది బాగా టైమువున్నపుడు చేస్తాము. ఆ ఎలక్షను చూసుకొని దానిని adjourn చేయము.

శ్రీ వై. పెద్దయ్య :—అధ్యక్షా, చింతపల్లి బ్లాకు ప్రక్కగా వుందని, అది నాగిరెడ్డిపల్లికి మారాలని అక్కడున్న క్రైతాంగము అంతా విజ్ఞప్తి చేశారు. దానికి మంత్రిగారు సమాధానము చెప్పాలని మనవిచేస్తున్నాను.

డా. యమ్. చెన్నారెడ్డి :—గౌరవ సభ్యులు ఒక పంచాయితీలో వున్న కొన్ని పంచాయతీ గ్రామముల గురించి చెప్పినట్టుగా అర్థము చేసుకొన్నాను. నల్గొండ జిల్లాలో కొన్ని బ్లాకులు reorganise అవుతున్నవి. అవి జరిగినపుడు within the block కొన్ని గ్రామాలు adjust చేసుకొనే అవకాశము జాగ్రత్తగా ఆలోచించాలని కలెక్టర్లకు పంపించిన ఆదేశాలలో వుంది. ఏమైనావుంటే అక్కడ సర్దుకొనడానికి కలెక్టరుకు represent చేయవచ్చు తరువాత సాకుతూడ పంపిస్తే

finalise చేసేటపుడు within the block headquarter ఎక్కడ పెట్టాలి పేరు ఏదిపెట్టాలి అనికాని, చేస్తాము చేయము అనే అభిప్రాయము కాదు. వివరాలు పంపిస్తే ఆలోచిస్తాము అని మనవిచేస్తున్నాను.

*Mr. Speaker* :-The House will now take up discussion on the Annual Financial Statement for the year 1964—65 of the Andhra Pradesh State Electricity Board.

## DISCUSSION ON THE ANNUAL FINANCIAL STATEMENT FOR 1964-65 OF THE ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :—అధ్యక్షా, State Eelectricity Board యొక్క statement చట్టరీత్యా మన ఎసెంబ్లీ ఎదుట పెట్టాలని వుంది కాని వాటిని సకాలంలో పెట్టటం జరగటం లేదు. సకాలంలో మాకు reports అందటం లేదు. బహుశా క్రిందినుండి రావటం ఆలస్యం కావటంవల్ల సెక్రటేరియట్ లెవెల్‌లో ఆలస్యం అవుతున్నదో, లేక ఇక్కడ పెట్టటమే ఆలస్యం అవుతున్నదో తెలియటం లేదు. ఇప్పుడు electricity బలంగా సరఫరా చేయాలనీ, ముఖ్యంగా ఎగ్రికల్చర్ విషయాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని తెలియ చేస్తున్నారు. కాని ఆచరణలో అది సరిగా జరిగటంలేదని మనవి చేస్తున్నాను. అప్పుడు కొంత మందిని రిట్రెంచ్ చేస్తున్నారు. ఇందులో కొంతమంది staff వుంది, సెక్రటరీ వున్నారు. వీరుగాక సూపరింటెండెన్షియల్ ఎడ్వైజర్ వున్నారు. వీరు కేవలం ఏని జరగకుండా ఆలస్యం చేయటానికే వున్నారని నేను feel అవుతున్నాను. క్రిందనుండి రిపోర్టు వస్తుంది. Office అనుకూలంగా వుంటుంది. కాని ఈయన సీరీ ఆఫ్ కొర్రిస్ పేసి త్రిప్పి పంపటం, సంవత్సరాలతరబడి ఆలస్యం చేయటం జరుగుతున్నది. అతన్ని తీసివేస్తే డబ్బు మిగలటమేగాక development అందంగా, అధికంగా అవుతుందని నేను feel అవుతున్నాను. మిగిలిన staff వుంది. చాలామంది కొంపొరరీగా వుంటున్నారు N. M. R. క్రింద చాలామందిని పెడుతున్నారు. వారి service కి సెక్యూరిటీ వుందని చెప్పటానికి చర్యలు తీసుకోవాలి. N. M. R. scheme క్రింద సంవత్సరాల తరబడి వుంచకుండా బోర్డు త్వరగా చర్యలు తీసికొని ప్రోగ్రాంప్రకారం కొంపొరరీగా వున్నవారిని రెగ్యులరైజ్ చేయాలని, కన్‌ఫరమ్ చేయాలని అనేకసార్లు చెప్పటం జరిగింది. ఇలా చెబితే too general అనిఅంటాను.

Specific cases చెప్పమంటారు. Specific cases గురించి చెబితే వారివీడ డిసిప్లైనరీ యాక్షన్ తీసికొంటారు. సర్వీస్ కమీషన్‌కు, బోర్డుకు, ప్రభుత్వానికి లింక్స్ వున్నాయి. అందువల్ల ఏదీ final గాక delay అవుతున్నదని మనవి చేస్తున్నాను. ఎగ్రికల్చర్‌కు సంబంధించి చిన్న చిన్న స్కీములు అనేకం వున్నాయి. నా దృష్టికి 12 వచ్చాయి. ఎస్టిమేషన్స్ అయ్యాయి. అయినా ఎందుకు ఆలస్యం అవుతున్నదో నాకు అర్థం కావటం లేదు. నెల్లూరునుండి కాగితాలు విజయవాడకు వస్తాయి విజయవాడనుండి హైదరాబాదుకు వస్తాయి. విజయవాడ ఆఫీసు ఉద్యోగస్థులంగా కన్పిస్తున్నది. ఆక్కడకు వెళ్ళి అడిగితే హైదరాబాద్‌కు పంపించామని అంటారు. హైదరాబాదు ఆఫీసులో అడిగితే మాకు రాలేదని అంటారు. కరెంట్ ఇవ్వటానికి ఈ విధంగా మమ్మల్ని తిప్పటం తప్పితే కాగితాలు ఎక్కడ వున్నాయో కూడ తెలియదు. మార్చి ఒకటవ తేదినుండి కరెంట్ చార్జీలు పెరిగాయి. ఇండస్ట్రీస్ పెట్టుకొనే వారు, లాభం సంపాదించాలనుకొన్నవారు, వ్యవసాయం కోసం కరెంటును వాడుకొనేవారు అనేకమంది కరెంటుకోసం వున్నారు. వారినుండి కాగితాలు చీఫ్ ఇంజనీరుకు, అక్కడనుండి బోర్డుకు వస్తాయి. అక్కడ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్కౌంట్స్ వున్నారు. క్రింద వారంతా ఒప్పుకొన్నా ఆయన ఒప్పుకోరు. ఇది బోర్డుకు సంబంధం లేదు, నేనే చూస్తాను అంటారు. ఎగ్రికల్చర్‌కు సంబంధించి ఎలాంటి ఆలస్యం జరుగకూడదని ఎగ్రికల్చర్ మినిస్టరుగారు చెప్పినా అక్కడ ఆయన అడ్డం రావటంవల్ల ఆలస్యం అవుతున్నది. టారిఫ్ కావాలి, రేట్లు పెంచమని అంటారు. అయితే మనకంచరగూ కూడ తెలుసు, అభ్యర్థన. ఈ శాసనసభలోనే ఎలక్ట్రిసిటీకి రేట్లు పెంచారు. వ్యవసాయానికి హార్సుపవర్ ఎక్కువ అయిపోయిందని చెప్పి ఈ శాసనసభలో చెప్పినప్పుడు ఇమిడియట్‌గా మంత్రిగారు లేచి ఇది తగ్గిస్తున్నామని చెప్పి హార్సుపవర్‌కు 20 పెట్టారు అది బాగానే ఉన్నది. 45 నుంచి 20 రూపాయలకు ముఖ్యంగా వ్యవసాయ పంటలు పండించుకొనేవానికి ఇచ్చామన్నారు. అది సంతోషమే కాని మిగతా విషయాలలో కూడ అగ్రికల్చర్ విషయంలో వచ్చేటట్లుచేయటానికి ఎందుకు చేయలేదని చెప్పి నా ప్రశ్న. ఎక్కడ ఇవ్వడంలేదని ప్రశ్న వేసినప్పుడు ఇవ్వడం కొన్ని విషయాలలో మంత్రిగారు, అట్లా ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్ళు చాల దీర్ఘంగా ఆలోచించాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు ఉదాహరణకు పల్లెపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కోఆపరేటివ్ సొసైటీ ఉన్నది. దాని విషయంలో చాల ఉదారంగా మేము ఇచ్చామనికూడ బహుశా చెబితే చెప్పవచ్చు. అది గెజెట్ కూడ పడింది. ఆ హార్సుపవర్ ఉంటే మోటార్ జి. ముండి ఎల్. టి.కి కూడ కన్వర్ట్ ఇవ్వడానికి మా కేమీ అభ్యంతరం లేదు. కాని మీరు అగ్రిమెంట్‌లో రిజర్వేషన్ అయిన

రోజునుంచి తీసుకుంటామని చెప్పికూడ 20 రోజుల క్రిందట గజిట్‌లోకూడ పడింది. అది అందరు చూచి ఉంటారు. అది జనరల్‌గా బాగా కనపడుతుంది. అదిమాడ డానికి బాగానే ఉన్నది కాని అది లోతుకివెళ్ళి అక్కడ అనుభవించినటువంటిది ప్రాక్టికల్‌గా చూచినట్లైతే అది ఎలాంటి లాభసాటిగా కూడ కనపడడం లేదు. అసలు మొట్ట మొదట ఈ హెచ్. టి. ఎల్. టి. అంటే ఏమిటో రైతులకు అర్థం కాదు. ఎల్. టి. తీసుకోవలసిన వాళ్ళు పొరబాటుగా అక్కడ ఇంజనీర్ల సలహా మేరకు, వాళ్ళు కావాలని చెప్పారో, కాని డిపార్ట్‌మెంటుకు మేలు చేయాలని లేక పోతే రైతులకు మేలుచేయాలనో అది వేరే సంగతి. ఇది హెచ్. టి. కాకుండా ఎల్. టి. తీసుకుంటే లాభం అని చెప్పారు. ఆధ్యక్షా; వాళ్ళు ఎన్‌టర్ అయినారు వాళ్ళు ఎన్‌టర్ అయితే వాళ్ళకు ఎంతవరకు లాభం ? నిజముగా వాళ్ళు లాభం అనుభవిస్తూ గవర్నమెంటుకు ఏమన్నా ఈ నష్టం చేస్తున్నారా అని మీరు ఎక్కౌంట్సు అంతా బాగా చెక్ అప్ చేయండి. ఇది 80 హెచ్. పి. తీసుకున్నప్పుడు, అది 80 హెచ్. పి. అయ్యా మేము పొరపాటు తీసుకున్నాము, మాకు కన్‌సంప్షన్ అంతా చూస్తే వెయ్యి రూపాయలు ఉన్నది, వెయ్యి రూపాయలు మేము కరెంటు ఉపయోగించుకుంటూ మాకు 4 వేల రూపాయలు మినిమమ్ గారంటీ ఇచ్చాము కాని ఈ రోజున మీరు ఎన్‌హాన్సుమెంటు మార్చి 1వ తేదీనుంచి పెట్టినప్పుడు వెయ్యి రూపాయలకు మాకు కన్‌సంప్షన్ ఉంటే 10 వేల రూపాయలు కట్టమంటున్నారు. వేయి రూపాయలు ఎక్కడ, మినిమమ్ గారంటీ 3 వేలు ఎక్కడ. కట్టమనేటటువంటి డబ్బు ఇప్పుడు 12 వేలవరకు పడుతున్నది అన్నమాట. ఈ విధంగా నిజముగా వాళ్ళు ఎంతవరకు దానిని ఉపయోగించుకుంటున్నారు ? దీనిలో ఈ రిప్రజంటేషన్‌లో నిజంగా యథార్థం ఉన్నదా లేదా; ఇది జీవనల్‌గా చాడుకుంటున్నారా ? లేకుంటే సంవత్సరం అంతా వాడుకొని ఇన్ని దినాలు లాభం లేక పోయే సరికి ఇప్పుడు ఈ రేట్లవల్ల లాభం అనుభవించలేక మళ్ళీ ఇంకా లాభంకోసం ఇట్లా [illegible]తున్నారా అనేది ఖచ్చితంగా చెక్ అప్ చేయాల్సినది. నిజంగా లాభం వచ్చినన్ని రోజులు దీనిని ఉపయోగించుకొని ఇప్పుడు నష్టం అనగానే ఎల్. టి. కన్వెక్షన్ కోరుతున్నారా అనేది మీరు తప్పకుండా ఇటువంటి కేసులలో చెక్ అప్ చేయాలి. నిజంగా ఇది వ్యవసాయంచేసే రైతులు బాధపడుతున్నారు. పొరబాటున వాళ్ళు ఇట్లాచేసుకున్నారు. ఈ రేట్లు వాళ్ళకు సహాయం చేయాలని చెప్పి అది బోర్డు దృష్టిలో పెట్టుకోవాలని మంత్రిగారు ఈ విషయంలో చాల ఉదారంగానే చెప్పినందుకు వారిని [illegible] అభినందిస్తున్నాను. ఇది అగ్రికల్చరిస్టులకందరకు సంబంధించిన విషయం. దీనిని [illegible] అగ్రికల్చరిస్టులకు ఎన్‌హాన్సుడ్ రేట్సు చేయడం న్యాయం కాదు. అది

తప్పకుండా ఇవ్వాలని మంత్రిగారు బోర్డుకు కూడ సలహా ఇచ్చారు. అది అమలు జరగాలని చెప్పి ఆ విధంగా ఈ హెచ్. టి. వాళ్ళకు కూడాను కన్వర్షన్ ఇస్తూ, ఎక్ హాస్టడ్ రేట్సు ఎప్పటినుంచి వచ్చాయో అప్పటినుంచికూడ రెట్రాస్పెక్టివ్‌గా ఎఫెక్టు తప్పకుండా ఇవ్వాలని నేను కోరుతున్నాను. ఇంక ముఖ్యంగా ఈ ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు మిగతా కొన్ని డిపార్టుమెంట్సుకు కోఆర్డినేషన్ కూడ కనపడడం లేదు. కొన్ని ఉదాహరణలు చెబుతాను. కొన్ని ఇండస్ట్రీస్ అక్కడక్కడ ఉన్నాయి. కొన్ని రైస్ మిల్సు ఉన్నాయి. కలెక్టరు యొక్క లైసెన్సు లేనిదే రైస్‌మిల్సు రన్ కావు. కాని మన ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటువాళ్ళు అంతా హెచ్. పి. కి అని ఇస్తున్నారు. అక్కడ ఏమో కలెక్టరు లైసెన్సు లేకుండానే ఈ రైస్‌మిల్సులో ఈ కరెంటు ఉపయోగించుకుంటున్నారు, ఆడుతున్నారు, అక్కడకుపోయి అడిగితే మాకు రైస్‌కు లైసెన్సులేదు. మేము ఆడటంలేదు అంటున్నారు, ఆడడంలేదంటే ఆ కరెంటు బిల్లులు ఖచ్చితంగా చెబుతాయన్నమాట, నిజంగా ఆడుతున్నాడా? లేదా అని. కాని ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటువాళ్ళు మీరు ఏవిధంగా ఇచ్చారు, కలెక్టర్ లైసెన్సు లేదు అంటే ఇది మాకు సంబంధంలేదు; ఇది ఏమి, ఎవరు చేయాలని చెప్పి రెవిన్యూ డిపార్టుమెంటువాళ్ళను అడిగితే ఇది చేయడానికిలేదు అని వాళ్ళు అంటారు. ఈ కరెంటు—మన ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటును అడిగితే ఇది మాకేమీ సంబంధంలేదు, మాకు డబ్బు రావడమే ప్రధానం. మాకేమి అర్థం కావడంలేదు. దానినిగురించి యాక్షన్ తీసుకోవాల్సినది, అది మేము ఇచ్చేశాము తప్పితే వాళ్ళకు. వాళ్ళు రైస్, అది పిండిమిల్లు కోసమని, లేక సీళ్ళకని తీసుకున్నారు, రైస్ మిల్సు ఎటాచ్ చేశారు అని ఈ విధంగా జరుగుతున్నది అది ఈ రెవిన్యూ డిపార్టుమెంటు, ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఈ కోఆర్డినేషన్ లోపంవల్లనో మరి దేనివల్లనో చూడాలి. ఇప్పుడు ఖచ్చితంగా ఈ ఇండస్ట్రీస్ విషయంలోకాని యంకేపై నాభిసిటెస్ విషయంలోగాని వాటికి ఒక వేళ ఈ హెచ్. టి. ఎల్. టి. కన్వర్షన్ ఉంటున్నప్పటికిని, వ్యవసాయానికి సంబంధించినటువంటి వాటికి తప్పకుండా ఈ హెచ్. టి. కోసినటువంటివాటికి తప్పకుండా ఎల్. టి. కన్వర్షన్ కూడ మీరు ఇవ్వాలి. అదేకాకుండా హెచ్. టి. ఎల్. టి. విషయంలో ఒక విషయంకూడ తెలుస్తున్నదిఆధ్యక్షా, 60 కోట్ల రూపాయలతోటి మనం హెచ్. టి. ఎల్. టి. ఇన్‌స్టలేటర్సు తయారుచేసుకోవడానికి మనకు జెకొస్లేవేకియా కంపెనీతో సంబంధం వస్తున్నది, 64వ సంవత్సరంలో మనకు హెచ్. టి. ఎల్. టి. ఇన్‌స్యులేటర్సు తయారుకు చేసే టటువంటి ప్రాజక్టు తప్పకుండా రావడానికి ఉన్నట్లుగా కనబడుతున్నది. కచ్చి సప్పుడు అయినా ఈ రేట్సువిషయం ఇప్పుడు ఉన్న రేట్సుకంటె ఇంకా తగ్గించాలి.

తగ్గిపోయినప్పుడు వ్యవసాయానికి ముఖ్యంగా ప్రిఫరెన్సు ఇచ్చేదానికి ప్రయత్నం చేయగలనిచెప్పి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*(Sri K. Punnaiah in the Chair.)*

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎన్నిటికండి ఈవాళ ఎజెండ్లీ..... ఇది కంటిన్యుయేషన్ అండి ఈ డిస్కషన్ ఈవాళతోటి ఆగిపోయేది కాదు.

చెంపొరరీ చైర్మన్ :—మీరు మాట్లాడినతరువాత మినిస్టర్‌గారు రిప్లై యిస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—లేదండి. స్పీకర్‌గారు అన్నది...

చెంపొరరీ చైర్మన్ :—స్పీకర్‌గారు చెప్పినది ఏమిటంటే, ఇప్పుడుమీరు మాట్లాడినతరువాత మినిస్టర్‌గారు రిప్లై యిస్తారు. If members are prepared to sit further, it can continue.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు రిప్లై చెప్పినతరువాత ఇంకేమి ఉన్నదండి.

చెంపొరరీ చైర్మన్ :—రెండవదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రెండవది కాదండి.

*Temporary Chairman* :— Discussion on the annual report of the Andhra Pradesh Industrial Development Corporation Ltd.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు ఇది చేయడానికి కారణం ఏమిటంటే బహుశ ఆ డిస్కషన్ కంప్లీట్ అవుతుందేమోనని.

చెంపొరరీ చైర్మన్ :—మీరు మాట్లాడినతరువాత వారు రిప్లైయిస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంకా సభ్యులుఎవరైనా మాట్లాడాలంటే ఫ్ ఆందువల్ల 7-1/2 వరకు కూర్చుంటే..,

*Temporary Chairman* :— That is left to the hon. members.

*Sri Vavilala Gopalakrishnayya* :— It is left to the Chair.

*Temporary Chairman* :—మీరు మాట్లాడిన తరువాత if any hon. member wants to speak, he can speak. నాకు ఇంకో ఇన్‌స్ట్రక్షన్ లేదండి. నాకు చెప్పినది ఏమిటంటే వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతారు ఆనేది లిస్టులో లేదు. వేమయ్యగారు మాట్లాడతారు, వాగు రిప్లైయిస్తారు. పోనీ ఇప్పుడు మీరు మాట్లాడండి. Now you can speak.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ సంవత్సరం కాస్త లేట్‌గా అయినా స్టాట్యూట్‌ని గౌరవించినందుకు ఎలెక్ట్రిసిటీ బోర్డును అభినందించాలి. ఇన్నాళ్ళనుంచి ఏమన్నా లా బ్రేక్ చేశారని చెప్పి అనలేను కాని గౌరవించలేదు. ఈ ఎలెక్ట్రిసిటీబోర్డువల్ల మనకు వస్తున్నటువంటి వాటిల్లో ఈ డబ్బు లెక్క-వేస్తే 31 కోట్ల రూపాయలు గవర్న్‌మెంటు లోన్సు ఏమన్నా ఇచ్చినట్లు తెలుస్తుంది. గవర్న్‌మెంటు లోన్సు ఇచ్చినటువంటిదానికి వడ్డీ గవర్న్‌మెంటు ఏధరకైతే లోన్ తీసుకుంటున్నదో ఆ లోన్‌కన్న 1-1/2% ఏమైనా ఎలెక్ట్రిసిటీబోర్డు ఆడనంగా ఇస్తున్నది. ఆ తరువాత గవర్న్‌మెంటుకు ఉన్నటువంటి ఎలెక్ట్రిక్ పవర్ స్టేషన్సు ఏవైతే ఉన్నాయో వాటికి వచ్చేటటువంటి ఎలెక్ట్రిక్ ఎనెర్జీ అంతా కూడాను ఇప్పుడు దానికి 2% తయారు అవుతూ ఉంటే– రెండు నయాపైసలు యూనిట్‌కు తయారు అవుతూ ఉంటే గవర్న్‌మెంటునుండి ఎలెక్ట్రిసిటీబోర్డు ఏమన్నా 6%కు పర్చేజ్ చేస్తున్నది కనుక ఇక్కడ ఏమన్నా కొన్నందువలన నష్టం, అక్కడ ఏమన్నా అది నష్టం. రెండూ కలిపేసి ఎలెక్ట్రిసిటీ బోర్డు ఏమి చెబుతున్నదంటే మాకు నష్టం అయినదని చెబుతున్నది. ఈ రెండూ కలిపేటట్లయితే మేజర్‌గా ఉన్నటువంటి కన్‌స్యూమర్ ఎవరైతే ఉన్నారో వాడినెత్తిన హెవీబర్డెన్ పడేసి ఇతరరాష్ట్రాలకన్నాకూడా మనం చాల హై పవర్ ఉన్నదో లేదో కాని హైరేట్ మాత్రం వేస్తున్నాం. అందువల్ల ఇర్‌క్సంగా ఉన్నాను. 5 నిమిషాలలోపల పూర్తిచేయాలి చాలాకూడా జవాబు చెబుతారు అంటున్నారు.

చైర్మన్ :—మీరు మరో 5 నిముషాలు తీసుకోండి.

*Sri A. C. Subba Reddy* :—It is not a votable thing... If they want a reply, they must give me time before 7-00 P. M.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ attitude గవర్నమెంటు తీసుకొంటే, మేము మాట్లాడ నవసరం లేదు.

చెంపసరీ చైర్మన్ :—లేదుశెండి, మీరు మాట్లాడండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు ఇతర రాష్ట్రాలలోకి వచ్చే టప్పటికల్లా, వాళ్లకు మద్రాసు 11 న. పైసలు వసూలు చేస్తూఉంటే, మైసూరు 10 న. పైసలు మనము 28 న. పైసలు వసూలు చేస్తూఉన్నాము అదే యూనిట్‌కు H. P. supply లో వాళ్ళు 20 వసూలు చేస్తూఉంటే, మైసూరు 20 వసూలుచేస్తున్నది. ఒరిస్సా 20, బొంబాయి 50, మనము అంతకన్నాపైన 70 వరకు వెళ్ళుతున్నాము. కనుక ఈ వివరాలన్ని చెప్పడం అంత అవసరంలేదు. ఉదాహరణకు చెప్పితేచాలు, అసలు గవర్నమెంటు Electricity Board ను పెట్టడం వల్లనే నష్టం వచ్చిందని నా అభిప్రాయం. గవర్నమెంటు డబ్బుతప్పితే. ఇక ఈ Electricity Boardకు డబ్బులేదు. Loans వసూలు చేయాలంటే, మొన్న ఏమైనా మూడుకోట్ల రూపాయలకు, ఎంతో, Loans float చేసినారు. అది ఎవరు వసూలు చేశారంటే Village officers నుండి Revenue Departments మొత్తము ఆస్నికూడ వసూలు చేశారు. ఆ పాతరోజులలో ఎట్లాగైతే, war loans వసూలు చేశారో, గ్రామాలకు వెళ్ళి, ఆ విధంగా అయ్యా మీరు loan కొంటారా, అయితే ఆ difference ఇవ్వండని difference ఏమిటంటే, బస్తీలలో ఉన్నటువంటి పెద్ద వ్యాపారస్తులకు, business people కు, దానికి దీనికి ఉండేటటువంటి difference లో 2 రూపాయలు, 2½ percent ఉంటే, ఆ 2½ percent ను సరిపోయేటట్లుగా కుదరక కొంత, 5, 6 రూపాయలు చొప్పున వస్తుంది. అది మొత్తము, కూడా వసూలు చేసేసి, దాదాపు ప్రతి ఊరిలోకూడా 50, 60 చొప్పున బక్కొక్కరు లాలూకాకు అదనంగా కొన్ని లక్షలు వసూలు చేసినారు. కనుక consume చేయాలంటే ఇచ్చేది తక్కువ, వసూలు చేసేది ఏమైనా ఎక్కువ, paper calculations లో interest ఏమైనా వచ్చేది ఎక్కువ. అసలు ఇది Central Government పెట్టనివ్వండి, మనము పెట్టనివ్వండి లేనిపోని భారము మనము వేసుకొంటున్నాము. దీనిని మార్చేపద్ధతి ఆలోచించక పోతే లాభంలేదు. ఆ తరువాత consumers కు మనము ఇచ్చేటప్పుడు, వారు money order చేసినాగాని, అదినాకు తెలియదు.

నాకు రాలేదు. అందుకని disconnect చేసినారని అమాంతంగా పీకి పారేస్తారు. సైజాంగారు electricity కొరకు చెల్లించవలసి నటువంటి మొత్తము చాలాఉన్నదని ఈ మధ్య వింటున్నాము. అది నిజమో కాదో మంత్రిగారు చెప్పుతారు. కనుక అటువంటి పెద్ద మొత్తాలు వసూలు చేయకుండా ordinary consumer కు వచ్చే టప్పటికి అతనికి connection అమాంతంగా లాగిపారేయడానికి కారణం ఏమిటిలో ప్రజల డబ్బులో ప్రజలకు సౌకర్యము ఇవ్వవలసి యుండగా, vested interests ఎందుచేత సౌకర్యము ఇస్తున్నారని నేను అడుగుతున్నాను. ఖర్చుల విషయంలో ఒక విజయవాడ మునిసిపాలిటి తీసుకొండి. పూర్వపు రోజులలో అయిన ఖర్చున్ను, ఇప్పుడు పేరి ఖర్చున్ను చూస్తే, ఇంత పెద్ద తేడా రావడానికి కారణం ఏమిటో బోధపడడం లేదు. Over head ఖర్చులు చాలా ఎక్కువ అయిపోతున్నాయి. ఈ మార్పు వచ్చేటప్పటికి autonomy అనే పేరుతోటి,ఉన్న list ఎవరిని అడగాలంటె, మరి వారిని అడిగితే, మంత్రిగారిని అడిగితే తెలుస్తుంది. మేము ఏమి చేస్తాము అని వాళ్ళు అంటారు. మంత్రిగారు ఏమో అది autonomous body. ఏ ఊరు తీసుకోవలెనో, మేము priority చెప్పలేము అంటారు. అందువల్ల ఈ priorityని ఎవరు నిర్ణయిస్తారని నేను అడుగుతున్నాను. Priority లో లేనటువంటి ఊళ్ళలో electricity కన్పడుతున్నది. మరి ఈ power ను ఉపయోగించుకొనే మరో power అది ఏదో చెప్పితే, ఆ power ను మేము కూడా బలిమాలుకోవలసి వస్తుంది. అది political power. అది ఎక్కడ ఉన్నదో మాకు బోధపడడంలేదు. కనుక మనమూ ఊరికే నామకహ మాట్లాడే పరిస్థితి రావడం చాలా దురదృష్టం పైగా ఈవేళ ఇది last minute లో రావడం అంతకంటె దురదృష్టముగా ఉన్నది. కనుక ఈ డబ్బును మనకు గవర్నమెంటు అప్పులు ఇస్తూ ఈ విధంగా ఎందువల్ల మనం చేసుకోవలసి వచ్చిందో నాకు బోధపడడంలేదు. ఇప్పటికి కూడా Central Government ను ఒత్తిడిచేసి అయినా సరే, ఈ Electricity Board అనేటటువంటి autonomy లోటి ఈ భారము వేసుకొని, ఈ Accounts లో లేదా over head charges, interest, loans consumption లో ఖరీదులు, ఇవన్నీ వేసుకొని చేసే చార్జీల్లో కొంత తగ్గించినట్లయితే—పైగా మన రాష్ట్రంలో industrial development లేదను కొంటున్నాము. Electricity fail అవుతుందని అనుకొంటున్నాము. అది అందరికీ తెలుసు. చాలా మార్లు అసెంబ్లీలోకూడా Power Minister గారు మాట్లాడేదానికి లేకుండాపోయింది, సరిగా ఆ కరెంటు కొస్తా ఆగిపోయింది. కరే Power Minister గారుకూడా powerless అను కొన్నాము. అంతకంటె ఏమీలేదు. ఇది ఎందువల్ల అవుతున్నదో తెలియడంలేదు. ఎన్నిమార్లుచెప్పినా విచారించేదిక్కులేదు. Elections

వచ్చేటప్పటికల్లా, తీసుకొనిపోయి ఇచ్చినాకూడా తీసుకోరు. Careless గా disconnect చేస్తారు. ఈ administration ను సరిచేయడానికి పద్ధతి ఏదైనా ఉన్నదా ? ఇప్పుడు ఈ గవర్న మెంటు level లో చేయగలిగింది ఏమైనాఉన్నదా? లేకపోతే autonomous body అని చెప్పి ఈ burden అంతా మోయడమే ఉన్నదా ? తరువాత కొన్ని system ఏమైన గవర్న మెంటుక్రింద ఉన్నాయి. కొన్ని supply system ఏమైన Electricity Board క్రింద ఉన్నాయి. మరి ఈ dual system ఎందుకు వచ్చిందో మాకు బోధపడడంలేదు. కనుక ఇవన్నీ చూస్తే ఈ electricity కి power generate అయి ఆంధ్రపరిశ్రమాభివృద్ధికి అవకాశం లేకుండా ఇది ఒక administrative ప్రతి బంధకం అవుతున్నది కనుక దీనికి ఏదైనా solution ఉన్నదా లేదా అని అడుగుతున్నాను.

తరువాత projects కట్టేది ప్రభుత్వమైతే ఆ తరువాత దానిని అప్పజెప్పేది, తీసుకొనేది Electricity Board అవుతుంది. కనుక దానికి కావలసినటువంటి preliminaries అన్నీకూడా తీసుకువచ్చే టప్పటికల్లా అది మారిందేమో నాకు తెలియదు. ప్రాజెక్టు కట్టేంతవరకు గవర్న మెంటుది. ఆతరువాత supply కి వచ్చే టప్పటికల్లా Electricity Board తీసుకొంటుంది. అందువల్ల ఏమవుతున్నది ? ఇక్కడ వీళ్ళు పెంచడం కొన్ని స్కీములను అక్కడ వాళ్ళు వేసుకొనే స్కీములకు సంబంధం లేదు. వాళ్ళు autonomous body అని చెప్పి తక్కివాళ్ళు చెప్పింది, వినకుండా సర్వస్వాతంత్ర్య ఆధిపత్యము ఏమైనా వారికి వచ్చేస్తుంది. ఈ ఉన్న పరిస్థితులలో ఆంధ్రరాష్ట్రానికి Electricity లేదని భయపడ్డాము. నిజంగా మద్రాసువాళ్ళు చాలా తెలివిగలవాళ్ళు అయినారు. వాళ్ళు మొట్టమొదట electricity కి ప్రాధాన్యత ఇచ్చి చేశారు. మనకు తగాదాలు వచ్చేశాయని అనుకొంటున్నాను. తగాదాలలో లాభము పొందామా, నష్టము పొందామా అంటే, దాదాపు మన గవర్న మెంటు లెక్కలప్రకారమే 7కోట్లు రూపాయలు తేడాగా నష్టపడ్డాము అంతకంటె ఎక్కువ జరగలేదని సంతోషము తప్పితే, మొత్తముమీద ఇప్పుడు జరుగుతున్నది—ఇంకొక మాటచెప్పి ముగిస్తాను. బిర్లా గవర్న మెంటు ఈ బలెమెల ప్రాజెక్టు విషయంలో డబ్బు పెట్టుబడికి మేము మీకు 3కోట్ల రూపాయలు అప్పు ఇస్తామని చెప్పారు. మరి ఆ అప్పు ఇచ్చారా లేదా అంటే ఆదేమో నాకు తెలియదు అన్నారు. మంత్రిగారు, మరి ఆది Electricity Board కు సంబంధమా? లేకపోతే మంత్రిగారికి సంబంధమా ? లేకపోతే ఇప్పుడప్పుడే మనకు తెలియకుండానే అందువల్ల, దానికి మళ్ళీ మనము ఏమైనా డబ్బు ఇచ్చుకోవలెనా, లేకపోతే Electricity Board ద్వారా ఇచ్చేటట్లయితే, మనము అప్పు తెచ్చే డబ్బు మళ్ళీ వాళ్ళకు

ఇచ్చేది, మళ్ళీ ఏమైనా గవర్నమెంటుకు $1\frac{1}{2}$ Percent ఏమైనా Electricity Board వసూలు చేసేది ఈ రెండిటిని కలిపి consumer మీద వేయడము ఉండే టట్లయితే, చాలా అవకతవకలుగా ఉంటుంది, ఇదేదో steady గా ఉండే పద్ధతి ఆలోచించక పోతే లాభములేదు అని తెలియజేస్తు ఇంతటితో నేను ముగిస్తున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—అధ్యక్షా, మొట్ట మొదటి point ఈ report ఏదో జాప్యం జరుగుతూంది. ప్రభుత్వంముందు పెట్టడంలేదు అని. దీన్ని గురించి కొద్దిగా చదువుతాను.

In February of each year, the Board shall submit to the State Government a statement in the prescribed form of the estimated capital and revenue receipts and the expenditure of the ensuing year, and the State Government shall as soon as may be, after the receipt of the said statement cause it to be laid on the table of the House or as the case may be the Houses of the State Legislature, and the said statement shall be open for discussion therein but shall not be subject to vote.

సాధారణంగా ఈ రిపోర్టు ఫిబ్రవరి end లో వస్తుంది. దానిని తనిఖీచేసి మార్చిలో పెడుతున్నాము. ఈ సంవత్సరం కూడా పెట్టినాము. అందువల్ల ప్రభుత్వము దగ్గర ఆలస్యం అయింది కనుక ఈ report ఇక్కడికి ఆలస్యంగా వచ్చిందని చెప్పడం న్యాయం కాదేమోనని నా అభిప్రాయము. తరువాత, మేము మ్యూగారు మాట్లాడుతూ rural electrification విషయంలో ఏదో estimates అన్నీ sanction అయినాయి. మొదట్నుండి వీటికి సంబంధించి agreements అన్నీకూడా తీసుకొన్నారు. ఇదివరకు ఇవ్వడంలేదని చెప్పుతున్నారు. ఈ estimates sanction అయిన తరువాత, ఈ Board లో sanction అయ్యే ముందుగా ఈ agreements అన్నీకూడా కావాలి, తెస్తారు, తెచ్చి sanction చేస్తాము అటువంటి, అయిదుకోట్లకు సంబంధించిన స్కీములు ఇప్పుడు Board లో sanction అయ్యేవి ఉన్నాయి ఇంకొక అయిదు కోట్లకు sanction కావడానికి తయారుగా ఉన్నాయి. అందువల్ల పదికోట్ల డబ్బు ఎక్కడైనా కేటాయించుకో గలిగితే, ఇప్పటివరకు sanction చేసినవి, చేయడానికి పూర్తిగా తయారుగా ఉన్నటువంటివి, ఇవన్నీకూడా చేయడానికి వీలుగా ఉంటుంది. అందువల్ల ఇవన్నీకూడా తెచ్చి దగ్గర పెట్టుకోవలసి

న్నాము. Sanction చేసిపెట్టుకొంటున్నాము. As and when funds are available, వాటిని మనము చేసుకొంటున్నాము. తరువాత ఈ Financial Adviser గురించి చెప్పారు. ఇది general గా ఒక pattern గా ఉన్నటు వంటిది. ఇది అన్ని Departments కు ఉన్నది. Financial Adviser అని ఈ Board కే కాదు. మన గవర్నమెంటు work కూడా కొంత చేస్తారు. కాని, ఈ Financial Adviser pattern అనేది స్వరాజ్యం వచ్చిన తరువాత ఇది ఉండవలెనా లేదా అనే సంశయంతో ఉండేవారిలో నేనుకూడా ఒకడిని మీతో పాటు, అందువల్ల ఆ pattern ను మార్చేవరకు వాళ్ళు మనకు ఉండక తప్పదు. వాళ్ళు ఉన్నప్పుడు, కొంత check కూడా ఉంటుందేమో అనే అభిప్రాయము పెద్ద లకు లేకపోలేదు. అందువల్ల ఆ structure మారనిదే, ఇప్పుడు ఈ Financial Adviser పద్ధతి మనకు తప్పదు.

సైజాముగారు చాలా బాకీ ఉన్నారు, అయినా వారిని అడగడంలేదు. బీద వాళ్ళు కడతామన్నా తీసుకోకుండా వారిని disconnect చేస్తున్నారు. అని కొంత ఆక్షేపణ వచ్చింది. సైజాంగారు ఇంతకుముందు ఒక ఫర్మానా ఇచ్చుకొన్నారు. ఆ ఫర్మానా valid అవునా కాదా అనేది తర్జన భర్జనలలో ఉన్నది తప్పితే మనకేమి కాదు. Legal advice తీసుకొంటున్నదితప్ప మన ప్రభుత్వం వచ్చిన తరువాత, అటువంటి సైజాము అయినా ఒకటే లేక ఒక poorman అయినా ఒకటే. తప్ప కుండా సైజాముగారిని గాని, మరెవరిని గాని వదలి పెట్టేదిలేదు, poor man కు నెంటనే వానిని disconnect చేసేదిలేదు.

తరువాత construction of project విషయంలో, ప్రభుత్వము ఏమో కట్టుతుంది. ఆ తరువాత Board కు handover చేస్తుంది అన్నారు. ప్రభుత్వము constructions అన్నీకూడా inter-State కు సంబంధించినది. ఇప్పుడు శ్రీశైలం మీదలైనటువంటి ప్రాజెక్టును కొత్తగూడెంగాని, రామగుండంగాని, నెల్లూరు థర్మల్ స్టేషన్‌గాని, ఆబోర్డు కట్టుకొంటున్నారు. Inter states సంబంధించి, రెండు రాష్ట్రాలకు సంబంధించిన విషయాల్లో మన ప్రభుత్వమే కట్టుతోంది. ప్రభుత్వం చేతుల్లో మాచ్‌ఖండ్, తుంగభద్ర, అప్పర్ సీలేర్, శ్రీశైలం ఉన్నవి. వాటిని కట్టు కొంటున్నాము. బలిమెల, గుంటివాడ, వల్ల 7కోట్లు నష్టం అంటే; ఆదిమొందుగా కాంట్రాక్ట్ అయిఉండి అనుకున్న సంవత్సరములో పూర్తిఅయిఉంటే అప్పటినుంచి ఆ electricity ని అమ్ముకొని ఉంటే, ఈలాభం వచ్చేదికాబట్టి, ఆ విధంగా జరగ నందున 7కోట్లు నష్టం అని లెక్క-వేశారు. కాని రెండుస్టేట్సు మధ్య తగాదా పరి

ప్కారం అవవలసియుండే అది తీర్మానంకానప్పుడు ఇటువంటి లెక్కలు వేస్తే ఏడు కోట్లేశారు, 70 కోట్లు అనికూడా లెక్కలు వేసి చెప్పవచ్చును.

గుంటివాడ విషయంలో 3కోట్లు లోను విషయం చెప్పారు. అసలు Compromise ఏమంటే మనం ఈ ప్లానులో కేటాయించుకున్న డబ్బు ఇచ్చినతరువాత దానికంటె జాస్తి ఖర్చు అవుతుంది, దానికి 3కోట్లు అప్పుఇవ్వాలి అన్నాము. అంతే గాని మనం డబ్బు ఇవ్వడం లేదని, వెంటనే వారిని అప్పు ఇవ్వండి అని చెప్పినదికాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—First extent లో 3కోట్లు పెడ తామని చెప్పారు—ఆ అగ్రిమెంటులో.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—కాదు. ఇప్పటివరకు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వ వలసినదే. ప్లానులో కేటాయించినదానికన్న extra ఖర్చు పెట్టితే 3 కోట్లు లోనుగా ఇవ్వవలసినదని, మా వద్ద లేదని చెబితే, దానికి 3 కోట్లు ఇస్తామనిచెప్పారు. ఇవన్నీ నాకు బాగా తెలుసు. మొట్ట మొదటినుంచి ఆ compromise తర్జనభర్జ నలు జరిగినప్పటినుండి నేను ఉన్నాను.

ఈ Electricity Board తీసివేయాలని, లాభం లేదని, చెప్పేవారు చాలా మంది ఉన్నారు. అయితే ఈ బోర్డు సెంట్రల్ ఆక్టు ననుసరించి స్థాపించబడినది. మన ప్రభుత్వం అఖరున విధిలేని పరిస్థితులలో దీనిని ఏర్పాటు చేసింది. ఇరమిదట సెంట్రల్ గిర్డ్స్, రీజియనల్ గిర్డ్స్, ఇవన్నీ [illegible] ఉన్నారు. ఇతర దేశాలలోకూడ, సెంట్రల్ యూరప్ అంతటికీ ఒకటి ఉన్నది. వీటిని commercial bodies క్రింద convert చేస్తేగాని లాభం లేదు అనే attitude కూడ లేకపోలేదు.

Tariffs గురించి చాలమంది చెబుతున్నారు. మద్రాసులో ఇంత ఉన్నదని, బొంబాయిలో ఇంత ఉన్నదని, మన రాష్ట్రంలో ఇంత జాస్తి ఉన్నదని అన్నారు. మద్రాసు రాష్ట్రంలో మనకు తెలుసు— పాతకాలంలో మన డబ్బుతో కట్టుకొన్నారు; అక్కడనుంచి మనం ఊట్టి చేతులతో బయటకు వచ్చాము; ఇదివరకేవారు కట్టుకొన్నారు కాబట్టి అవి వారు అనుభవిస్తున్నారు దానికి పెట్టిన ఖర్చుకూడ ఇప్పటికివారు ఎత్తివేసి ఉంటారు. అందువల్ల వారు cheapగా సప్లై చేయగలుగుతున్నారు. మనం ఇప్పుడు థర్మల్ స్టేషన్సు, హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్సు కొత్తగా కట్టుకొంటున్నాము. ఇప్పుడు cost of materialsకూడ చాల

ఎక్కువయినది. కనుక ఇప్పుడు మనం, మద్రాసువారి పాతశాలపు రేట్లు ప్రకారం సప్లై చేయలేము. కొత్తగా కట్టుతున్నటువంటి ఇతర రాష్ట్రాల tariffsతో మనం compare చేసుకొనుట మంచిది. సెంట్రల్ గవర్నమెంటుకూడ చెబుతున్నారు— గైతులకు tariff ఇంత ఉంటే బాగుంటుందని. కొంత advance అయిన రాష్ట్రాలు— మద్రాసు, మైసూరువంటివి— తక్కువకు సప్లై చేస్తే ఇండస్ట్రీస్ జాస్తిగా వస్తాయనే భావంతోకూడా వారు చేస్తున్నారు. మన ప్రభుత్వంయొక్క అభిప్రాయం ఏమంటే— ఈ బోర్డువల్ల నష్టంరాకుండా ఉంటే చాలునని అన్నారు. మనకున్న నష్టం పూర్తిచేసుకొనకుండ, ఇంకా నష్టం వస్తున్నప్పుడు, tariffs జాస్తి చేయక పోతే ఇంకా నష్టం వస్తుందని, అంగువల్ల ఇంకా కొంత పకడ్‌బందీగాచేసి lossesని భూస్కుకొని నష్టం లేకుండా చేసుకోవాలనే ప్రయత్నంతో ఇంతవరకు జరుపుతున్నాము. జాస్తి profit: సంపాదించవలసిన ఇండస్ట్రీయే, తప్పకుండ profit రావాలి. Electricityగాని, water గాని, commercial scaleలో చూడాలి. Profit లేకుండ చేసుకుంటూ పోవుట మంచిది కాదు. Latestగా మద్రాసుగాని, బొంబాయిగాని, tariffs revise చేసుకొంటున్నారు. వారుకూడ new projects కట్టాలి. మనంకూడ డెవలప్ చేసుకొని 500 M.W. Powerలో తయారుచేసుకోవలసి స్థితిలపడిన తరువాత tariffsలో కొంత reduction చేసుకునే విధంగా ఆలోచించుట బాగుంటుంది. Power ఉత్పత్తి ఎక్కువ చేసుకొనకుండ revise చేయమంటే ఇంకా మనం లోన్సుకు పోవాలి. ఇప్పుడు మనకు కొత్త డెవలప్‌మెంటుకు లోను ఇచ్చుటకు World Bank వారు చాల కండిషన్సు పెట్టారు వారి conditions వప్పుకుంటేనేగాని ఇవ్వము అన్నారు— బోర్డు అనేది ఉండాలని దానికి ganeration, distribution— అవన్నీ వప్పజెప్పాలన్నారు. మన tariff వల్ల ఇంత loss వస్తోంది కాబట్టి అది జాస్తిచేస్తేనే ఇస్తాము అన్నారు. కావాలంటే ఆ records అన్నీ ఉన్నవి. అందువలన వారిని satisfy చేయడానికి కొంత మేము జాస్తి చేయవలసి వచ్చింది. Loss కూడ జాస్తి ఉన్నది, పూడ్చుకోవాలి, నష్టం వస్తుందంటే ఎట్లా అప్పు తీసుస్తారు అని ఎవరైనప్పటికీ అనుకొంటారు. అంగువలన వారి అగ్రిమెంటు కండిషన్సు fulfil చేయడానికి ఇది చేశాము. దీని కంటె tariffను తక్కువ చేయడం బదరదు. గైతులకు high tension tariff ఉన్నీ, కొంత ఇబ్బంది వచ్చింది. అది నా నోటీసుకు వస్తే వెంటనే ఆఫీసర్సుతో చెప్పాను. అవి చూస్తున్నాము. అటువంటివి ఎక్కడైనా ఒక కేసు అరకేసు ఉంటే తగ్గిస్తాము. జనరల్ కేసెస్ కాదు. ఒకరికి తగ్గించి ఇంకొకరికి తగ్గించక పోతే discrimination అంటారు. ఇటువంటివన్నీ చేస్తున్నాము. బెజవాడకు రావడంకాని, నెల్లూరు పోవటంకాని— ఈ తిరగటంలో మొత్తము అవస్థపడుతున్నాము.

అంటున్నారు. ఇటీవల ఒక కమిటీని వేశాము. ఆయా విధంగా రాకూడదని, ఏ జిల్లాలోని విషయాలు ఆ జిల్లాలో తీర్మానం కావాలనే ఉద్దేశంతో వెంకటకృష్ణయ్యగారని ప్రెసిడెంటుగా వేసి ఒక కమిటీ వేశాము. వారన్ని కొన్ని రూల్సు- జూనియర్స్‌కు ఏ పవర్స్, అసిస్టెంటు ఇంజనీర్స్‌కు ఏ పవర్స్, ఏ ఇంజనీర్‌కు ఏ పవర్స్- ఇవన్నీకూడా తీర్మానంచేసి వారు ఒక రిపోర్టు ప్రాశారు. అదికూడా 1-3-64 నుండి అమలులోకి వచ్చింది. ఆది అమలులోకి వచ్చినతర్వాత ఈ ఇబ్బందులు చాలావరకు పోతాయని అశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గవర్నమెంట్ లోన్స్‌కు వారికి ఇచ్చే దానికి ఇంటరెస్టు 1-1/2% ఎడిషనల్‌గా pay చేయమంటున్నారు. గవర్నమెంట్ జనరేట్ చేసినదానికి 2 నయాపైసలకు తయారవుతుంటే, 6 నయాపైసలకు కొనేసి మనకు ఇస్తున్నారు. ఈ డిఫరెన్సుకూడా కన్జూమర్స్ నెత్తిన పడుతుంది. ఓవర్ హెడ్ చార్జెస్‌లో అది- కన్‌సంప్షన్ ఖరీదు ఎక్కువ అవుతుంది. గవర్నమెంట్ లోన్సు ఇస్తున్నప్పుడు- గవర్నమెంట్ ఏ లోన్సు అయితే తీసుకొంటున్నదో ఆ లోన్సుకు 1-1/2% add చేసి, అది వారికి credit చేస్తున్నారు. మనం ఎప్పుడైతే అప్పు తీసుకు వస్తున్నామో, ఆ అప్పుకన్నా ఎక్కువ ఎలెక్ట్రిసిటి బోర్డునుండి ఇంటరెస్టు వసూలు చేస్తున్నాము. గవర్నమెంట్ పవర్ యూనిట్ ఎంతైతే జనరేట్ అవుతున్నదో, అది యూనిట్ 2 నయాపైసలకు తయారవుతుంటే 6 నయాపైసలు దానికి కడుతున్నారు- ప్రతి యూనిట్‌పైన 4 నయాపైసలు వాళ్ళు ఇచ్చే టప్పుడు నెత్తిన వేయాల్సివస్తుంది. [illegible] కేపిటల్ ఇన్ వెస్టుమెంట్‌లో వస్తున్నది. ఈ రెండూ ఆయ్యేటప్పటికి బరువు ఎక్కువ అవుతున్నది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—1-1/2% జాస్తి కాదు collect చేసేది. 1/2% జాస్తి collect చేస్తున్నాము. రేట్ ఆఫ్ జనరేషన్ 2 నయాపైసలు అంటున్నారు. ఓవర్ హెడ్ చార్జెస్ ఇవన్నీ లెక్కవేసుకొంటే జనరేషన్ కాస్ట్ యూనిట్‌కు 12.9 నయాపైసలు అవుతుంది, అనేది నా information.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గవర్నమెంట్ ప్రొడ్యూస్ చేస్తున్న జనరేషన్ కాస్ట్ ఎంత ? వీళ్ళు కొన్నపుడు వీళ్ళ ఎకౌంట్‌లోకి ఎంతవస్తున్నది ఆ డబ్బు ? ఆ నడుమలో కొంత డిఫరెన్స్ ఉంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— గవర్నమెంట్ కాస్ట్‌కాని, వారు ఇచ్చేది కాని– so many units‌కు గవర్నమెంట్ spend చేసింది, so many units గవర్నమెంట్‌కు వచ్చింది– అంతడబ్బు వాళ్ళు కట్టుకోవలసిందే కాని; గవర్నమెంట్‌కు ఒక పతూ పైసా extra కట్టటం లేదని నేను చెబుతున్నాను. ఇది 1/2% యే కాని 1-1/2% కాదు. 10% గిట్టుబాటు ఇవ్వవలసిందే అంటున్నారు. 12.5% గిట్టితే ఇపుడు ఇవ్వమని order వేసినాము. న్యాయంగా each item లెక్క వేసుకొంటే 18.5% గిట్టితేగాని బోర్డుకు లాభం లేదు. అంతేగాని బోర్డుదగ్గర ఏదో లాభం ప్రభుత్వం పుట్టించాలని కాదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— మేము ఇట్లా అర్థం చేసుకోవచ్చునా ? ప్రొడక్షన్ కాస్ట్‌కు 18% కలిపితేకప్ప– అది లాభసాటి లేదని.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ప్రొడక్షన్ చార్జీతోకూడా కలిపి. అందు వల్ల మనంకూడా ఇతర రాష్ట్రాలతో సమానంగా తూగటానికే ప్రయత్నం చేస్తున్నాము. ప్రజలనుకాని, రైతులనుకాని కష్టపెట్టి మనం ఏదో రాజ్యానికి కట్టబెట్టాలనే దుర్దేశ్యం కాదు. రైతులకుగాని ప్రజలకుగాని ఉపయోగంగా ఉండేటట్లు మన రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి జాస్తి చేసుకొనటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎలక్ట్రిసిటీ జాస్తి అయినపుడు, మనంకూడా మంచి పొజిషన్‌లోకి వచ్చినపుడు మనం ఒకరికంటే జాస్తి చేయవలసిన అవసరం ఉండదేమోనని ఆశిస్తున్నాను.

చెంపొరరీ చైర్మన్ :—సభ రేపు ఉదయం 8-1/2 గం॥వరకు వాయిదా వేయుడమైనది.

7 25 P.M. The House then adjourned till Half past Eight of the clock on Friday, the 20th March 1964.